
ఆంధ్ర త్రవారపత్రిక



10-5-61



ఎలపుకొలనులో కలువచెలువ

ఫొటో—పి. సి. ఎం. [illegible] (మద్రాసు)

ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదవండి!



తోటలో నాటది - అసలైన
ఇండియా కాఫీ, ప్రత్యేకంగా తారతమ్య
మెరిగినవారికై తయారైనది. మరియు
ఇతర సాంప్రదాయముల
ననుసరింపగోరువారికై
ఫ్రెంచి కాఫీ.



PURE INDIAN COFFEE

STANES FRENCH

THE UNITED COFFEE SUPPLY COMPANY LIMITED, COIMBATORE.

కార్టూనులు

19—4—61 తేది సంచికలోని ఉమెన్‌గారి వ్యంగ్య చిత్రములు చాల చక్కగా చిత్రించినారు. మన రాష్ట్రములో జరుగుచున్న మంత్రుల తగాదా లను బాగా బయటపెట్టినారు. ఇప్పటికయినా వారి తగాదాలు విడిచి చేసికొని రాష్ట్ర అభివృద్ధికొరకు పాటుపడుతారని తలంచుచున్నాను. ఉమెన్‌గారికి నా అభినందనలు.

ఎం. హృషీకేశరావు (గుంటూరు)

* * *

ఉత్తరాలు

మీరు వేసిన 80 వ నెంబరు ఎప్పుడూ ఇంతే ఏమీ బాగా లేదు. ఇదిగో ఉత్తరం వచ్చింది నాకు అక్షరాంట్లో అర్థమేమిటో నాకు తెలియుటంలేదు. ఇటువంటి కార్టూనులువేసి పత్రికను పాడు చేయ వద్దని నా ప్రార్థన.

కె. శివరామకృష్ణారావు (గుల్బర్గా)

* * *

26—4—61 తారీఖు నాటి పత్రిక యందు ప్రచురించిన ఎప్పుడు ఉంటే—31 వ కార్టూన్ చాలా బాగున్నది. శంకర్ గారికి నా అభినందనలు.

లింగమపల్లి సత్యనారాయణమూర్తి (విల్లివాకం.)

* * *



చూడండి, రహస్యము ఏమిటంటే...
అందరూ టినోపాల్ వాడుతున్నారు!

మీ బట్టల మాటేమిటి? మీ తెల్ల నూలు మరియు రేయాన్ బట్టలకు టినోపాల్ వేరతారా? తెల్ల బట్టలను ఉతికితే ఉతికితే సరిపోదు. మీరు వాటిని ఉతికిన తరువాత కొంచెము టినోపాల్ కలిపిన నీళ్లలో ముంచి తీస్తే ఎంత తేడా వస్తుందో చూడండి! మీ చాకలితో కూడ దానిని వాడమని చెప్పండి! టినోపాల్ ఎంతో పొదుపుచేకూరుస్తుంది ఇంట్లో అందరి బట్టలు ఉతుకునపుడు కొంచెము వాడితే చాలును. దానిని నేడే కొనండి!



టినోపాల్ జె. ఆర్. గెయిగీ ఎస్. ఏ. బాస్లె, స్విట్జర్లెండ్ వారి రిజిస్టరుచేయబడిన ట్రేడు మార్కు.

కొంచెము
టినోపాల్
తెల్లని దుస్తులను అన్నిటికన్న తెల్లగా చేయును

తయారుచేయువారు
సుహృద్ గెయిగీ లిమిటెడ్
వాపి వారి తరోళ్లు

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు :
సుహృద్ గెయిగీ ట్రేడింగ్ లిమిటెడ్ పి. ఓ. బాక్సు నెం. 965, బొంబాయి 1

SISTA'S-SG-137-TEL

విడాకులు

3—5—61 తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో పి. గణపతిశాస్త్రిగారు రచించిన "విడాకులు" వ్యాసం చాలా బాగుంది. కాని మన హిందూ సంప్రదాయములో కులస్త్రీ తన భర్తకు విడాకులు ఇచ్చుటకు ఒప్పుకొనదు. చక్కగా సంసారము చేస్తున్న దంపతులకు విడాకులఅన్న మాట వెగటుగా ఉంటుంది. వీరి విడాకులవల్ల పిల్లలు మాతృప్రేమకు, పితృప్రేమకు నోచుకోరు. అందువల్ల మన హిందూ సంప్రదాయమునకు విడాకులు తగదు.

ఎ. లక్ష్మీనరసింహారావు (విజయవాడ)

* * *

కెన్నెడీ ప్రభుత్వం

19—4—61 తేది సంచికలో "కెన్నెడీ ప్రభుత్వం" శీర్షికలో అమూల్యమైన విషయములను, అధినేతల చిత్రములతో సహా ప్రచురించి చదువరుల కృతజ్ఞతలనందుకొన్నారు. ఇదేవిధంగా ముందు సంచికలో ఇతర దేశాలకు సంబంధించిన వైజ్ఞానిక పారిశ్రామిక, ఆర్థిక, వాణిజ్య, వ్యవసాయ విధానాలను, ఆ యా శాఖలలో పనిచేసే నిపుణుల చిత్రములతోపాటు ప్రచురిస్తే పత్రిక ఇంకా ఎక్కువ ప్రజాదరణ పొందగలదని నా నమ్మకం.

సి. కె. మూర్తిరావ్ (మహబూబ్‌నగర్)

* * *

ఢిల్లీ లేఖ

శ్రీ కృష్ణగారు వ్రాసే "న్యూఢిల్లీ" లేఖ అతి వాస్తవిక విషయాలను వివరించి పాఠకులను అభ్యుదయ పథములో నడిపించుటకు దోహదము చేస్తుందని నిస్సంశయముగా చెప్పవచ్చును. శ్రీ కృష్ణగారి అభ్యుదయ రచనలను నిర్విఘ్నముగా కొనసాగించవలెనని కోరుచున్నాను.

బి. ఎస్. శంకరరావు (చల్లపల్లి)

సందేహం

ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రచురింపబడుచున్న రేఖ(బొ)మ్మలు బొ. మ్మనుపోలి, నాకొక సమస్యను సమర్పించాయి! రేఖ, బాపుయొక్క 'యిన్ కార్నేషనా'? లేక 'డిస్సైపిలా?' తెలిపితే సంతోషిస్తా!!

తుమ్మపాల సుందరరాజకుమార్ (రాజమండ్రి)

మాకే తెలియదు!

వివాహకాలపు విక్రయములు:

సిందుగా

కొత్త స్టాకులు!!

పెండ్లి చీరలు

మా ప్రత్యేకత.



ఆర్డర్లుప్రకారం వెంటనే అందచేస్తాము

Kathayee Silk Emporium,
4, Sannidhi Street, Mylapore,
(Phone : 71905) Madras-4.

మా సరకులన్నియు మద్రాసు శాఖకే ఈ క్రింది స్థలములో కూడా లభించును

'Meenakshi Peetam'
110, Bharadwari East,
JAMSHEDPUR.

ముచ్చటైన అయిన జుట్టు రహస్యం...





ప్రతిరోజూ జాగ్రత్తగా తల దువ్వుకొనడమే గాక, జాగ్రత్తగా తగిన తలనూనెను ఎన్నుకొనడం కూడా జుట్టును అందంగా వుంచుకొనే రహస్యాలలో ఒకటి.

పొడుగుగా, ఒత్తుగా, అందంగా జుట్టును పెంచి, అకాలంలో జుట్టు నెరవకుండాను, ఊడిపోకుండాను నిరోధించడంలో పేరెన్నికగన్నదని తెలుసుకున్నవారు కొల్ కెమికో కాస్టొరాల్ ఎన్నుకుంటారు.

ఆహ్లాదకరమైన సువాసన కలిగిన ఈ తలనూనె పరిశుద్ధం చేయబడిన ఆముదంతో తయారు చేయబడింది కనుక తలకు రాచుకుంటే జుట్టుకు వన్నె తెస్తుంది.

కార్టన్ గలచిన్న సీసాలలోను కార్టన్ లేని పెద్ద సీసాలలోను లభించును.

CAS 1/56 Tamil


కాస్టొరాల్

సాటిలేని నాణ్యత గల తలనూనె

ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29.

CAS-1/56 Telugu సౌత్ ఇండియా ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాస్-1.

హోమ్ సినీప్రొజక్టర్ 15రు/లకే



అద్భుతమైన గృహవినోద సాధనము, ... ప్రేమ, సాహసము, అద్భుతముగల సన్నివేశము లెన్నో యీ ప్రొజకరుతో మీ యింటియందే చూడండి. ఇది టార్చితో లేక ఎసి/డిసి ఎలెక్ట్రిసిటితో పనిచేయును. ఉపయోగించదగు ఫిల్ము 35 ఎం.ఎం. బొమ్మలు తెరపై సజీవముగా పలురంగులలో నటించును. మీకు ఆశ్చర్యము కలుగును అనేకులు ఆకర్షింపబడుదురు. ధర రు 15/- 40 అ॥ ఫిలిం 4' × 8' సైజు స్క్రీను. దాని పనిచేయించే విధము, ఫిలిములపట్టి ఉచితం. పోస్టేజి రు 4-50 అదనం. డీలక్స్ స్పెషల్ ప్రొజెక్టర్ ధర రు 25/- 60 అ॥ ఫిలిం & 4' × 8' సైజు స్క్రీను. దాని పనిచేయించే విధము, ఫిలిములపట్టి ఉచితం. పోస్టేజి రు. 5 అదనం. అందరు కోరుచున్నారు! నేడే ఆర్డరు పంపండి.

HOLLYWOOD CINEMA CORP. (Regd)
2194 Kalyanpura, Turkman Gate, (12)
DELHI-6.

ఉత్తరాలు

కథలు

3—5—61 తేది వార పత్రికలో ప్రకటింపబడిన "అంతిమ విజయము" అనే కథానిక అత్యంతాకర్షణీయంగా నున్నది. కాలేజీ జీవితంలోని అనవసరమైన సంఘటనను కడు రమ్యంగా చిత్రీకరించిన రచయితకు నా ధన్యవాదాలు.

కె. అనురాధ (విజయవాడ)

* * *

26—4—61 తేది ఆంధ్ర సచిత్ర వార పత్రికలో శర్మగారు వ్రాసిన "సంఘసేవ" చాలా బాగా ఉన్నది. మొగవాళ్ళంతో ఎదురు వ్యక్తి పెట్టుకున్న బాధలు ఇచ్చితముగా తప్పని చెప్పలేక కాంతమ్మ మూరివంటుడు తమలో తాము పడే బాధ వాస్తవికంగా జరుగుతున్నట్లుగానే కథ నడుచుచున్నది. ఎప్పుడు ప్రేమ కథలే ప్రచురించకుండా, ఇలాంటి కథలు కూడా ప్రచురిస్తారని ఆశిస్తూ, ఈ కథ వ్రాసిన రచయితకు నా అభివందనలు తెలుపగోరుచున్నాను.

నూతవనేని వెంకటపున్నారావు (ఆగిరిపల్లి)


26—4—61 తేదిన మీ (మా) పత్రికలో ప్రచురించిన సంఘ సేవ చాలా బాగుంది. సంఘంలో 'సత్తెమ్మ'లాంటివారు తరుచుగా తటస్థించుచుంటారు. సరిగ్గా ఇటువంటావిడనే మా వూళ్ళో ఒకామెను చూచాను. రచయిత 'శర్మ'గారికి నా ధన్యవాదములు.

సయ్యద్ రసూల్ (జబ్బల్‌పూర్)

* * *

"26—4—61 తేది సంచికలో 'ఉషశ్రీ'గారి "కలహాంతరిత' ఎంతో బాగుంది. లేని పోని అపోహలకులోనై బాధ పడటం ఆడవారికి అలవాటు. మల్లితీగల మాటున నిజం తెలుసుకుంది.

టి. పారిజాత (గట్టు) ★



ఆంధ్రసచిత్ర వారపత్రిక

★

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితము
1908

★

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపాదకుడు:
శి. రాధాకృష్ణ

★

సంపుటము 55
సంచిక 35

10-5-61
బుధవారం

ప్లవ సం॥ వైశాఖ బ॥ ఏకాదశి

★

విడిప్రతి వెల 25 న. పై.
సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి,
మదరాసు-1.

విషయానుక్రమణిక

ముఖచిత్రం: లలితకళానికేతన్ వారి
"భక్తజయదేవ"లో సంధ్య


నాలుగు వడ్డిస్తేగాని నీతికథ వదలదు!
సుస్లోవ్ నివేదిక
మనలో మాట చెబుతున్నా వినండి అట్టే! భారత కమ్యూనిస్టు పార్టీకి పరిపాలనాదక్షత హుళక్కి!
సుస్లోవ్
'సరిహద్దులలో కమ్యూనిస్టుల విద్రోహక చర్యలను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వ సంసిద్ధత
భారత కమ్యూనిస్టు పార్టీ
OOMMEN

ఢిల్లీ ఉపఎన్నికలో కాంగ్రెసు పరాజయానికి

మూల కారణం

స్వతంత్రభారతంపైన దేవుళ్ళందరికీ దయ తప్పిందనే మాట నిజం. రెండేళ్ళ క్రిందటవిపరీత వర్షాలవల్ల వరదలు న్యూఢిల్లీ నగరాన్ని ముంచేశాయి. వెంటనే ప్రధానమంత్రి ఈ విషయం పరిశీలించేందుకని వర్క్స్ మంత్రి అధ్యక్షులుగా ఒక ఉన్నతాధికారసంఘాన్ని నియమించారు కూడా. ఈ సంఘం రెండు నివేదికలు సమర్పించింది. తుది నివేదికలోని సిఫార్సుల అమలు జరిపేందుకు సుమారు ఒక కోటి రూపాయలు ఖర్చు జరుగులోంది. అయితే ఇప్పటికీ తెలియని కొన్ని కారణాలవల్ల ఈ సంఘం, అధిక వర్షాల వరదలు పాతఢిల్లీని ఎందుకు ముంచ లేదనే విషయాన్ని మాత్రం చెప్పలేకపోయింది. ఇప్పుడు కొత్తఢిల్లీ విద్యు సరఫరాకి ప్రతిబంధకం ఏర్పడింది. నీటిపారుదల, విద్యుత్ శాఖల ఉపమంత్రి శ్రీ హాథీ, "పెద్ద ఇసుక తుఫాన్లవల్ల ట్రాన్స్‌మిషన్ తీగెల స్తంభాలు మూడు కొట్టుకుపోయాయని" ప్రకటించారు. మద్రాసు, ఉత్తర ప్రదేశ్‌లలో యుద్ధానికి పూర్వం వేసిన స్తంభాలు కూడా ఇలాంటి తుఫానులపాలిట పడ్డాయా, వాటి కూడా ఈ గతే పడుతుందా అన్న విషయం మాత్రం ఆయన వెల్లడి చేయలేదు.

మాటలసందర్భంలో మరోమాట జ్ఞాపకం వచ్చింది. అది : న్యూఢిల్లీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి పరాజయం. ఈ పరాజయానికి కారణం బడ్జెటులో అదుపు లేకుండా పన్నులు విధించటమే నని మొరార్జీ వ్యతిరేక వర్గం వాళ్ళంటారు. తమ చిన్నారి న్యూఢిల్లీ రాష్ట్రం రద్దుచేసి పారేయటమే ఈ పరాజయానికి కారణమని చౌదరీబ్రహ్మ ప్రకాశ్ వాదిస్తారు. ఇంక మూడోవర్గం వారు, అన్య రాష్ట్రం వాళ్ళను నిరక్షత లేకుండా ఢిల్లీ పైన రుద్దటమే కాంగ్రెస్ పరాజయానికి కారణమని ఆరోపిస్తారు.

వైశాల్యం, జనాభాను బట్టి చూస్తే ఢిల్లీకి పార్లమెంటులో అన్నిటికన్న ఎక్కువ స్థానాలున్నాయి. రాజ్యసభకు మూడు, లోక్ సభకు ఐదు స్థానాలు దానికున్నాయి మంత్రి శ్రీ ఎస్. కె. దే రాజ్యసభలో ఉన్న ఢిల్లీ ప్రతినిధుల్లో ఒకరు. లోక్ సభలో సభ్యురాలు శ్రీమతి సుచేతా కృపలాని సభ్యత్వానికి రాజీనామా చేసి ఉత్తరప్రదేశ్‌లో మంత్రి అయ్యేందుకు పోవటంతో లోక్‌సభ స్థానానికి ఉపఎన్నిక జరగాల్సి వచ్చింది. ఈ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థి ఎవరో తెలుసా ? శ్రీ జంగ్ బహాదూర్ రాణా అనే ఉత్తరప్రదేశ్ పౌరుడు. ఇప్పు డాయన పంజాబ్‌లో స్థిరనివాసం ఏర్పరచుకున్నారుకొండి.



పండిత మోతీలాల్ నెహ్రూ శతవార్షికజయంతి ఈ 6వతేదీన వైభవంగా జరుగుతుంది.

నాలుగేళ్ల క్రిందట ఈయన కాంగ్రెస్ అభ్యర్థికి ప్రతిస్పర్థి.

ఈయన ఆ రోజుల్లో ఒక గంట, కొంతరు చేత బుచ్చుకొని, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల మేల్కొల్పి, మార్గదీపిక చూపిస్తున్నా నంటూ వీధులవెంట పడేవాడు. అయితే కాంగ్రెస్ పరాజయానికి ఇంతకన్న అగాధమైన కారణం ఒకటుంది. పిదో నిమ్నజాతుల ప్రతినిధులు, శ్రీ నవల్ ప్రభాకర్ తప్పితే ఢిల్లీ ప్రతినిధుల్లో ఒక్కరు కూడా నగర విషయాల్లో ఆసక్తి చూపించలేదు. అయితే లోకసభలో ఢిల్లీని గూర్చి విస్తుడూ ప్రశ్న వస్తూనే ఉండేది కాని ఆ అడిగిన వాళ్ళు ఎవరు ఢిల్లీ ప్రతినిధులు మాత్రంకాదు.

నగరంలో విద్యుత్ ఆగిపోయినప్పుడు నగరానికి ప్రాతినిధ్యం వహించిన వారిలో ఒక్కడు కూడా ప్రశ్నిస్తే ఒట్టు. శ్రీ రాధారమణ్ ఉన్నాడనుకోండి. ఆయన ఎప్పుడు తమ స్థానంలోనే కనపడినా, ఢిల్లీ ప్రజల విషయంలో వాళ్ళేట్లా పోతే మనకేం అని తాపీగా కూర్చునేవాడు. ఈ విషయంను కమ్యూనిస్టులు సోషలిస్టులు వేలెత్తి చూపించారు కూడా. ఇంతపెద్ద భాగవతం వెనక పెట్టుకొని, ఢిల్లీ ప్రజలు తమ అభ్యర్థికే ఓటిస్తారని కాంగ్రెస్ ఎలా

(54-వ పేజీ చూడుడు)



స్నేహితురాల్ని వెంటబెట్టుకుని వెయిటింగ్ రూమ్ నుంచి ఆఫీసురూమ్‌కి బయలుదేరిన మాలతి కాలేజీమెయిన్ గేటులోంచి లోపలికి వస్తున్న వ్యక్తిని చూసి ఆగిపోయింది. మాలతి అనబడే పంజాబ్ మెయిల్‌తో పరిసమానంగా నడవలేక అవస్థ పడుతున్న స్నేహితురాలు పద్మ ఆ విసురులో నాలుగు అడుగులు ముందుకువేసి మెయిలు ఆగిందని గ్రహించి తత్కారణ విశేషాన్వేషణాపేక్షతో ఆగి, ఆమె (మాలతి) చూపు గేటు వైపు కేంద్రీకృతం కావడం చూసి తానూ అటు చూసింది.

సంగతి అర్థం అయి "ఓహో !" అంది వెటకారంగా.

సారథి సరదాగా కబుర్లు చెబుతూ ఓ కుర్ర వాడిని వెంటబెట్టుకు వస్తున్నాడు. ఆడపిల్ల లిద్దర్నీ చూసి వాళ్ల దగ్గరకు వచ్చాడు

"నమస్తే" అన్నది పద్మ నవ్వుతూ.

"ఏమిటీ విశేషాలు ?" అన్నాడు సారథి సమాధానంగా.

"ఏమున్నయ్ ? .... ఎప్పుడొచ్చారు ?" అన్నది పద్మ.

"అంతా రెండుగంటలయింది. భోజనం కాంగానే మా చెల్లెలు విచిత్రమయిన కబురు చెప్పింది. నిజానిజాలు కనుక్కుపోదామని వచ్చాను. లక్ష్మీనారాయణగారుక్లాసుకు వెళ్లారా?" అన్నాడు సారథి.

"లేదు. స్టాఫ్ రూమ్‌లోనే ఉన్నట్టున్నారు" అన్నది పద్మ అటువేపు చూస్తూ.

"మీ రెక్కడికి బయల్దేరారు ?"

"ఆఫీసురూమ్‌కి. జీతం కట్టి రావాలి."

"వెళ్లరండి. మేం మాస్టారితో మాట్లాడు తాంటాం" అన్నాడు సారథి. ఆడపిల్లలిద్దరూ కదిలాక "రావోయ్ మూర్తి !" అన్నా డతను స్టాఫ్‌రూమ్ కేసి దారితీస్తూ.

స్టాఫ్‌రూమ్‌లో లక్ష్మీనారాయణగా రొక్కరే [illegible] కుర్చీలో ముడుచుకుని ఉన్నారు. ఆయన వాలకంచూడగా నేనిందాక్క లేదేవి అన్నదాంట్లో అతిశయోక్తి ఏమీ లేదనిపించిం దతనికి. ప్రాక్టికల్స్ కోసం కాకపోయినా వాటిని అనుమానించేవారిమీద కలిగే కోపంతో పట్టుదల సాధిద్దా మనుకోవటంలో గల అమాయకత్వానికి, అత్యుక్తికీ లక్ష్మీనారాయణగారు అతి సహజమయిన ప్రతినిధి అనిపించింది.

అలికిడికి కళ్లు తెరచిన లక్ష్మీనారాయణగారు బావమరిదినీ, శిష్యుణ్ణీ చూసి "రండోయ్ !" అన్నారు లేచి కూర్చుంటూ.

సారథి బల్లమీద కూర్చున్నాడు అతనితోబాటు వచ్చిన మూర్తి ఓ వారగా నిలబడ్డాడు.

"ఎప్పుడొచ్చావు ?" అన్నారు లక్ష్మీనారాయణగారు.

సారథి చెప్పాడు. చివరికి "ఏమిటీ గొడవంతా" అన్నాడు.

"మామూలే. గురు శిష్య సంబంధాల ప్రదర్శన" అన్నా రాయన పేలవంగా నవ్వుతూ.

"ఇంతవరకూ ఏం జరిగింది ?"

"ఏమీ జరగలేదు. ఇందాక అతని తండ్రి వచ్చి వెళ్లాడు. తన కొడుకు చేసిన పని కరెక్టయినదే నంటాడు. దీనికోసం నే చేస్తున్నదంతా అనవసరపు రభస ! అది మానుకోమనీ, లేకపోతే అనవసరంగా నా మర్యాదే పోతుందనీ హెచ్చరిక చేసి వెళ్లిపోయాడు."

"ప్రిన్సిపాలుగా రేమన్నారు ?"

"ఏమంటారు ? పట్టుదల తగదంటారు. తప్పైనా ఆ పని చెయ్యమని చెప్పారు" అన్నారు లక్ష్మీనారాయణగారు.

"బావుంది" నిట్టూర్చాడు సారథి.

"బావుండకేం ? .... అమాయకురా లయిన అమ్మాయికి ప్రేమలేఖ వ్రాయటం అదేమంటే ఆవిడగారి కులగోత్రాలు తీరుతెన్ను తెన్నటం, మందలించబోయిన మాస్టర్ని మడతపేచీలు వెయ్యటం .... అన్నీ బాగానే ఉంటాయి సారథీ ! విద్యావిధానంలో ప్రబోధవమయిన మార్పులు చేశా మంటారు. విద్యార్థుల్లో ప్రశ్నించటం పెరగా లంటారు. జరుగుతున్న దేమిటి ? .... అభ్యాస రాసి తండ్రి ఏమిటో తెలుసా ? పిల్లకాయ పెద్దమెంబరు" అన్నారు లక్ష్మీనారాయణ గారు ఆవేశంగా.

"మళ్లీ వోసారి పిలిచి చెప్పకపోయారా ?"

"అదేం చెయ్యదలచుకోలేదు సారథీ ! అతను క్షమాపణ పత్రం రాసి యిచ్చితీరాలి. అంతదాకా వదల్ను. లేదా 'డి. పి. ఐ' కి, రిజిస్ట్రారుకీ రిపోర్టు చేసేది ఖాయం. నా ఉద్యోగం పూడగొడతారు మహా అయితే. పోతే పోనివ్వు. ఈ అవమానంతో బ్రతుకుకన్నా అదే మంచిది."

బావగారిలో కలిగిన పట్టుదల ధోరణి అర్థం చేసుకోగలిగాడు సారథి. అతనిలో రకరకా లయిన ఆలోచనలు కలుగసాగాయి.

తాను సైన్సు ఫైనలియరు చదువుతున్నప్పుడు ఒక రోజున కాలేజీలో ఒక సంఘటన జరిగింది. ఆ రోజున కాలేజీలో ఏదో ఫంక్షను. అతిథులూ, విద్యార్థులూ అంతా వచ్చి కళా సదనంలో సమ కూడారు. లక్ష్మీనారాయణగారు మాత్రం రాలే దని తెలిసి సారథి ఆయన కోసం గ్రౌండ్‌లోకి వచ్చాడు. టెన్నిస్‌కోర్టు దగ్గర ఆయనా, మరో నలుగురు లెక్చరర్లూ మాట్లాడుకుంటూ నిల్చుని ఉన్నారు. సారథివెళ్లి రండి అని పిలవబోయే టంతలో—

ఆ కాలేజీలో ఒక కుటుంబానికి చెందిన నలుగు రైదుగురు ఆడపిల్లలు వరుసగా చదివారు. ఆ ఆడ పిల్లల్లో మొదటి అమ్మాయికి పెళ్లి సంబంధం నిశ్చయ మయింది. ఆ అమ్మాయికి కాబోయే భర్తా, ఆ అమ్మాయీ ఆమె తండ్రీ కలిసి వాళ్ల ముందుగా నడిచి వెళ్లారు.



వాళ్ళు వెళుతూండగా "హతోస్మి" అన్నా రెవరో.

"ఏం కథ ?" అన్నాడు మరో లెక్చరరు నాగేశ్వరరావు.

"ఏముంది ఒక మెంబరు డెబిట్టు" అన్నా రాయన.

"ఫర్వాలేదులెండి. ఇంకా ముగ్గు రున్నారు కదా ?" అన్నాడు నాగేశ్వరరావు.

ఈ సంభాషణకు విజయసారథికి కలిగిన అసహ్యం అంతింత కాదు. కాని వాళ్ళు తమ గురువులు. తమకన్నా అన్నింటిలోనూ అధికులుగా ఎంచబడినవారు. అందువల్ల అతనేమీ అనలేక పోయాడు.

తమ చమత్కారానికి, హాస్యప్రియత్వానికి నాగేశ్వరరావు అండ్ కో పగలబడి నవ్వుకుంటుంటే తానూ, లక్ష్మీనారాయణగారూ కళావదనం చేరుకున్నారు.

ఆరోజునుంచీ సారథికి ఆ లెక్చరరంటే ఒక రకమయిన అసహ్యం, కోపం. క్రమశిక్షణ నేర్పి, విద్యార్థుల నైతిక స్థాయిని పెంపొందించవలసిన అధ్యాపకులు అతి దయనీయమైన స్థితికి దిగజారి దారుణమయిన విధంగా ప్రవర్తిస్తుంటే కళాశాలలు ప్రేమ పాఠశాలలుగా, బేఖాతరీఖానాలుగా తయారవక ఏం చేస్తాయి ? విద్యార్థుల్లో కొంత నిర్లక్ష్యం ఉంటుంది. నిజమే. కాని, సోషియబుల్ బిహేవియర్, అండర్ స్టాండింగ్ మూవ్‌మెంట్ పేరుతో జరుగుతూన్న ఈ దారుణానికి ఆ నిర్లక్ష్యం ఎన్ని వెర్రితలలు వేస్తోంది ? అధ్యాపకులు ఏమాత్రం రిజర్వుడుగా ఉన్నా ఇది జరుగుతుందా ?

ఇప్పుడే జనార్దనరావు—సరళల వ్యవహారం ఏమిటి ? ఆ అమ్మాయి సరళ ఏ దిక్కూ మొక్కూ లేని కుటుంబంలోంచి వచ్చిందట. ఆ అమ్మాయి తండ్రి కులం వేరు. తల్లి కులం వేరు. అందుకు తోడు సదరు పితృదేవుడు పెళ్ళాన్ని, పిల్లని వదిలేశాడు. ఏం జరిగింది ? అవస్థలు పడుతూ స్కాలర్‌షిప్పులతో ఆ అమ్మాయి చదువు ఎలాగో సాగుతోంది. సంఘం దానిని విచిత్రంగా చూస్తోంది.

ఈ జనార్దనరావు ఆ అమ్మాయికి ప్రేమలేఖ వ్రాశాడు. ఆ సంగతి ఆ అమ్మాయి క్లాసుకి వెళ్ళి మేడమ్‌కి తెలిపింది. ఆవిడగారు తప్పంతా సరళదే నని తీర్పు ఇచ్చి ఆ అమ్మాయికి వార్నింగు ఇచ్చింది. లక్ష్మీనారాయణగారు ఆ ఉత్తరం రాసింది జనార్దనరావేనని రూఢిపర్చుకుని అతన్ని పిలిపించి అడిగితే అతను "అంత మహాపతివ్రతామతల్లేం కాదులెండి మాష్టారూ! ఫరవాలేదు" అన్నాడు.

లక్ష్మీనారాయణగారికి సహజంగా ఒళ్ళు మండింది. మాటా మాటా పెరిగింది. ఆ కుర్రాడిని తన ప్రవర్తనకి, ఆ అమ్మాయికి క్షమాపణ వ్రాసి ఇవ్వమన్నా డాయన.

ఇవ్వనన్నా డతను.

ఆరోజు సాయంత్రం లోపల ఇవ్వకపోతే అతని ప్రవర్తన గురించి విశ్వవిద్యాలయ రిజిస్ట్రారుకీ, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్స్‌కీ రిపోర్టు చేస్తానని చెప్పేశాడు లక్ష్మీనారాయణగారు.

గుండె జబ్బు

జనార్దనరావు నిర్లక్ష్యంగా తలెగురవేసి వెళ్ళిపోయాడు. లక్ష్మీనారాయణ పట్టుదల పెరిగింది.

"పైగా ఇది అతి సామాన్యమయిన విషయమనీ దీనికోసం బాధపడటం అవివేకమనీ సలహాలు .... తల్చుకుంటుంటే ఒళ్ళు మండిపోతోంది సారథీ!" అన్నాడు లక్ష్మీనారాయణగారు.

అవర్ అయిపోయినట్లు గంట కొట్టారు. సారథితోబాటుగావచ్చిన మూర్తి "ఇప్పుడే వస్తాను సారథిగారూ!" అంటూ బయటికి వెళ్ళాడు. అతను వెళ్ళిపోయాక "అత నెలా తెలుసు మీకు ?" అనడిగాడు లక్ష్మీనారాయణగారు బావ మరదిని.

"నా ఎలక్షన్‌లో నాతోబాటు తిరిగాడు కదూ ? అన్నాడు సారథి.

పెద్ద మనిషి - అబ్బాయీ! లోపల ఎడిటరుగారు ఏం చేస్తున్నారు?

ప్యూన్ - చాలా ముఖ్యమైన పనిలో వున్నారండీ!

పె. మ. - ఏమిటది?

ప్యూన్ - అమ్ముడుపోని పత్రికలు లెక్కపెట్టుకుంటున్నారండీ.

వి. ఆర్. (చిలకలపూడి)

"నిజమే" గుర్తు తెచ్చుకున్నారు లక్ష్మీనారాయణగారు.

సారథి గుమ్మంవైపు చూశాడు. మాలతి, పద్మ లోపలికి వచ్చారు.

"మీమీద పూహా కోప్పడిపోతోంది సారథిగారూ మీ ఆవిడ!" అన్నది పద్మ లోపలికి రాగానే.

"ఏం కథ ?" అన్నాడు లక్ష్మీనారాయణగారు నవ్వు తెచ్చుకుంటూ.

"ఒక్కేముందు ఉత్తరమన్నా రాయటలేదుట" అన్నది పద్మ.

"పాయింటే."

"మాలతీ! మాట!" అంటూ బయటికి దారి తీశాడు సారథి. ఇద్దరూ బయటికి వచ్చారు.

"ఆ జనార్దనరావు ఎలాంటివాడు ?"

సారథి అడిగే ఆ ప్రశ్న అడగటంలో ప్రత్యేకత లేకపోలేదు. తోటి విద్యార్థుల మంచి చెడ్డలను విచక్షణగా గ్రహించగలశక్తి ఆమెలో ఉన్నంతగా చాలా తక్కువమందిలో ఉంటుంది. గత రెండేళ్ల తమ పరిచయంతో అత నా విషయం గ్రహించగలిగాడు.

"చాలా మొరటు మనిషిలా ఉంటాడు" అన్నది మాలతి.

"సరళ ?"

"ఆ అమ్మాయి అమాయకురాలు. ఆరోజు నుంచీ ఆ అమ్మాయి కంటతడి పెడుతూనే ఉంది."

"కథ చాలాదాకా రావచ్చున్నమాట ?" అన్నాడు సారథి.

"అదే భయంగా ఉంది."

మూర్తి తిరిగి వచ్చాడు. తాజావార్తలు వినిపించాడు. దాని సారాంశం : జనార్దనరావు అండ్ కో వారు లక్ష్మీనారాయణగారి మీద బలప్రయోగం చేసయినా సరే ఆ కాయితాలు పైకి పోకుండా చెయ్యాలనే నిర్ణయంతో ఉన్నారుట.

"మువ్వూ, పద్మా క్లాసుకు వెళ్ళండి మాలతీ .... మిగతా విషయాలు తరువాత చెబుదువుగాని. ఇలా రావోయ్ మూర్తి" అని అతన్ని తీసుకుని గేటు వైపు బయలుదేరి వెళ్ళిపోయాడు.

* * *

సారథి సరాసరి రోడ్డుమీదికి వచ్చి ఎదురుగా ఉన్న కాఫీ హోటల్లోకి వచ్చి కూర్చున్నాడు మిత్రుడితో సహా. అతనికి కొంచెం దూరంలో మరొకతనితో కబుర్లు చెబుతూ కూర్చున్న ఒక సిల్కుచొక్కా కుర్రాడిని చూపించి "అతనే జనార్దనం" అన్నాడు మూర్తి రహస్యంగా.

సారథి అతనివంక చూశాడు. అతను ఎర్రగా సన్నగా ఉన్నాడు. నున్నగా దువ్విన క్రాపులోంచి ముందువైపు ఒక చిన్న కేశగుచ్ఛం వేలాడుతోంది. నిర్లక్ష్యానికి చిహ్నంగా చొక్కా తాలూకు మొదటి మూడు గుండీలూ లేవు. మెళ్లో సన్నటి బంగారు గొలుసూ, వేళ్ళకి ఉన్న ఉంగరాలూ, చేతికి ఉన్న రిస్టువాచీ అతని ఆర్థిక స్థాయిని వెల్లడిస్తున్నాయి.

అతని పక్కన ఉన్నవాడు కాలేజీ విద్యార్థి అనిపించలేదు సారథికి.

"అతను గణపతి అని ఓ రౌడీ" అన్నాడు జనాంతికంగా మూర్తి.

సారథి కాఫీకి ఆర్డరిచ్చాడు. సర్వర్ అది తెచ్చి బల్లమీద పెట్టాక "జనార్దనరావంటే ఎవరోయ్ మూర్తీ ?" అన్నాడు సారథి.

మూర్తి ఉలిక్కిపడి చిత్తరపోయాడు.

అవతల కూచున్న వాళ్ళమాటలు ఆగిపోయాయి. గణపతి సారథివంక చూస్తూ కూర్చున్నాడు.

"మా సరళకి ఉత్తరం రాశారటే ; కనుక్కుందామని" అన్నాడు సారథి స్థిమితంగా.

మూర్తికి ముచ్చెమటలు పోశాయి. సారథి అంటున్నదేమిటో అతనికి విశదపడటం మానేసింది. చేతులారా కుంపటి కొనితెచ్చుకున్నాడా దేవుడా అని విచారంలో పడ్డాడు.

(49-వ పేజీ చూడండి)

ఆసియా సారస్వత జ్యోతి రవీంద్రుని అమరమూర్తి

పి. గణపతిశాస్త్రి

"షహజహాన్ చక్రవర్తీ! మహాసామ్రాజ్యం రూపుమాసిపోతున్నా నీవుపేక్షించావు! కాని ఒక ప్రేమాశ్రుకణానికి శాశ్వతత కల్పించాలని సంకల్పించుకొన్నావు!

"మానవహృదయం పై కాలపురుషుని కేమాత్రము జాలిలేదు. సంస్మరణ కోసమై దాని పెనగులాట గమనించి కలకల నవ్వుతున్నా డాతడు.

'అయినా నీ వాతనిని సౌందర్యవాగురతో సమాకరించి, బంధించి కైవసం చేసుకొన్నావు! ఆకారహీన మృత్యుదేవత నెన్నడు చెరగిపోని స్వరూపానంతో అలంకరించావు!

'గభీర నిశాప్రశాంతతతో ప్రేయసి నీమలో వినిపించిన నీ రహస్యం నిరంతర శిలా మౌనంలో నిక్షిప్తమై నిలిచినది!"

'సామ్రాజ్యాలు సామ్రాజ్యాలే పెంధూళితో రూపు మాసిపోవచ్చును! శతాబ్దాలు శతాబ్దాలే నీడల అడుగులలో మరుగుపడి పోవచ్చును. కాని నీవు నిర్మించిన చంద్రకాంత శిలాసౌధం తారకలపై నవలోకించి "సుహృద్వరా! నేను మరిచిపోలేదు. జ్ఞాపక ముంచుకొన్నాను" అని నిట్టూరుస్తున్నది.'

కాని జీవితమహావాహిని విస్మరిస్తున్నది. తన మహనీయభారా లోకటోకటే నిస్సహాయ సౌందర్యమూర్తులలో నిక్షేపించి ఎడతెగని అనంత యాత్రలో పురోగమిస్తున్నది.'


తాజమహల్ పై టాగూరు రచించిన ఈ ఖండ కావ్యం చదివినప్పుడు ఆ మహాకవి ఆజానుబాహు మూర్తి తాజమహల్ లాగే మన సమక్షంలో సాక్షాత్కరిస్తున్నది.

చాలాకాలం శ్రీ తం ఆంధ్రవిశ్వవిద్యాలయం స్నాతకోత్సవ సమయంలో టాగూరు 'మానవుడు' అన్న విషయంపై ఉపన్యసించాడు. ఆ సమయంలో శ్రీ రాధాకృష్ణపండితులు, శ్రీ జయపురం మహారాజా సవినయంగా కవిని సభాస్థలికి తీసుకొని వచ్చారు వారిద్దరి భుజాలమీద ఆనుకొని విచ్చేసిన విశ్వకవిని సందర్శించినవా రెన్నడు ఆ మహాన్నత సముజ్జ్వలమూర్తిని విస్మరించలేరు.

వెంకట పార్వతీశ్వరకవుల కాలంనించి మన ఆధునిక వాఙ్మయం మీద రవీంద్రకవి ప్రభావచ్ఛాయ ప్రసరించింది. మన కవులలో శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు శాంతినికేతనంలో అంతేవాసులు. శ్రీ గురుజాడ అప్పారావుగారికి రవీంద్రునికి మధ్యన ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తూండేవి అయితే గురుజాడ గేయాలలో మాత్రమే రవీంద్రుని కవితాభావచ్ఛాయ స్పష్టస్పష్టంగా గోచరిస్తుంది.

ఆనలా రోజులలో కాల్పనికోద్యమం (Romantic movement) ఆంధ్రప్రదేశం గాలిలో అంతట అలముకొన్నది. ఆంగ్ల వాఙ్మయంలో షెల్లీ, కీట్సు మొదలయిన ప్రముఖుల రచనలతో బాటు రవీంద్రుని కవిత మన కవుల కొక వినూత్నోత్సాహం కలిగించింది. కృష్ణశాస్త్రి, వేదుల సత్యనారాయణశాస్త్రి, నండూరి సుబ్బారావు, నాయని, బసవరాజు అప్పారావు మొదలైన కవులీ ఆవేశం వెల్లువలో పడి కొంగ్రొత్త రచనలతో ఆధునికాంధ్రసరస్వతి నారాధించారు.

రవీంద్రుని జనకులు శ్రీ దేవేంద్రనాథ ఠాకూరు బ్రహ్మసమాజ ప్రవర్తకులలో ప్రముఖులు. తాత ద్వారకనాథుడు రామమోహనరాయల ఆప్తమిత్రుడు. శ్రీ వీరేశలింగ కవి కాలంలో వంగ బ్రహ్మసమాజం తెలుగునాట వేర్వేరు సంఘ సంస్కరణల కనేకవిధాల చేయూత యిచ్చింది. దాక్షిణాత్యు లందరికన్న సంఘసంస్కరణలో తెలుగువారు



బాగా ముందడుగు వేశారు. దీనికి మన దేశంలో పాదుకొన్న బ్రహ్మసమాజమే ప్రధాన కారణం.

రవీంద్రకవి మీద పాశ్చాత్య కాల్పనికోద్యమ ప్రభావం పడినా ఆయన అంధప్రాయంగా దాని ననుసరించలేదు. కొంతప్రాయం వచ్చినదాకా రవి కవి విద్యాభ్యాసం ఆంగ్లదేశంలో జరిగింది. ఆ రోజుల్లో—అంటే 19 వ శతాబ్ది కడపటిభాగంలో—పాశ్చాత్య వాఙ్మయము, సంస్కృతి ఆయన కూలంకషంగా అవగాహన చేసుకొన్నాడు. టాగూరు కుటుంబం భారతీయ సంస్కృతి కాలవాలము. అంతేకాదు. ఆ వంశీయు లందరు మన సంస్కృతి కొక నవనవోన్మేషం కలిగించారు. అవనీంద్రనాథ ఠాకూరు మన చిత్రకళకు తిరిగి నవజీవం కలిగించాడు. ఆయన మన భారతీయ చిత్రకారులలో ప్రథమ గణనీయుడు.

రవీంద్రుడు బాల్యంనించి వాఙ్మయ వ్యాసంగం ప్రారంభించాడు. క్రమక్రమంగా ఆయన ప్రతిభా పాటవం వంగీయు లందరు గుర్తించారు. అనాటి నుండి ఇంచుమించుగా మరణించే పర్యంతము ఆయన లేఖినినుండి నిరంతర గ్రంథ పరంపర వెలువడింది. ఖండకావ్యాలు, గేయాలు, కీర్తనలు, నవలలు, కథలు, రూపకాలు, నృత్య నాటికలు, బాలగేయాలు, శిశుగాధలు, విమర్శనవ్యాసాలు ఆ పరంపరగా వెలువడాయి.

ఆసియా కవి

అయితే గీతాంజలికి నోబెలు బహుమతి 1913 లో వచ్చేవరకు ఆయన ప్రతిష్ఠ విదేశాలలోను, మిగిలిన భారతదేశంలోను అంతగా వ్యాపించలేదు. రవీంద్రుని గీతాంజలి 'నైవేద్య' మొదలుగా గల రెండు, మూడు వంగ ఖండకావ్య సంపుటాల ఆంగ్ల వచనానువాదము. ఈ సంపుటి మొట్టమొదట పరిశీలించినప్పుడు అనంత తన్మయతతో మైమరచావని ప్రఖ్యాత కవి ఏట్సు పీఠికలో ప్రశంసించాడు గీతాంజలి వాఙ్మయంలో నోబుల్

(61 వ పేజి చూడండి)

తాబేళ్లు, కుందేళ్లు చేపలు

ఈ జంతువులు సామాన్యంగా అంతా పెంచేవి కావు కాని, పెంపుడుజంతువుల సరదా కలవారికి ఇది పెద్ద ఆటంకం కాదు. ఇష్టంగా ఉంటే ఎటువంటి జంతువునైనా పెంచవచ్చు.

[తాబేళ్లలో ఎన్నో రకాలున్నాయి. కొన్ని అంగుళాల నుంచి అడుగుల వరకూ పరిమాణం కలవి కనిపిస్తాయి. 870 పౌన్ల బరువు కల ఒక తాబేలు లండన్‌లో ఉండేది. తరాల తరాలలో తాబేలు పోటీ అనే విషయం అందరికీ తెలిసినదే. సాధారణంగా సముద్రాలలోని తాబేళ్లు పెద్దవిగా ఉంటాయి.

కుందేళ్లు స్పెయిన్, ఇటలీ మొదలయిన దేశాల ప్రాంతాలనుంచి ప్రపంచంలోని తదితర ప్రాంతాలకు వ్యాపించా యుంటారు. అమెరికాలో కుందేళ్ల చర్మాలు అందంగా ఉంటాయని వాటిని విరివిగా పెంచుతారు. ఒక కుందేలు సంవత్సరానికి 64 పిల్లల వరకూ పెట్టగలదు! ఏడెనిమిది సంవత్సరాలు బతికిన కుందేళ్లున్నాయి.]

తాబేళ్లు

ఇంటి పరిసరాలలో చెరువు కాని, కొలను కాని ఉన్నవారే తాబేళ్లను పెంచడం మంచిది. ఇది వీలుపడనప్పుడు తాబేలు కొరకు చిన్న 'కొలను' ఏర్పాటు చేయాలి! చేపలకు వాడినట్లే ఒక గాజు పాత్ర వాడితే తప్పులేదు.

కాని చేపలకు మార్చినట్లే నీరు అప్పుడప్పుడు మార్చితీరాలి.

తాబేళ్లు ఎక్కువసేపు ఎండలో ఉండలేవు. ఇదికూడా గమనించతగ్గ విషయం.

ఆహారం : తాబేలుకు కావలసిన ఆహారం (సాధారణంగా) వానపాములు, చిన్నచిన్న పురుగులు, నత్తలు, మాంసం (పచ్చిది), చేప మాంసం.

వారానికి మూడుసార్లు భోజనం ఉంటే తాబేళ్లకు చాలు! పది రోజులవరకూ కూడా ఆహారం లేకుండా జీవించగలవంటారు. పైన చెప్పిన ఆహారాలేవీ నిలవ ఉన్నవి పెట్టకూడదు. తాజా సరుకే వాడాలి.

అంతేకాక ఆహారం అప్పుడప్పుడు మారుస్తూ ఉంటే మంచిది. కొన్ని తాబేళ్లు కూరలు, అరటి పళ్లు తింటాయి.

అస్వస్థత : పైన చిన్న మెత్తపడటం తాబేలుకు జబ్బు వంటిది. కాల్షియం దేహంలో తక్కువయితే ఇది జరుగవచ్చు. కొన్ని సమయాలలో పశువులకు వాడే 'బోన్‌మీల్' (Bone Meal) ఆహారంతో కలిపి ఇస్తే మంచిది. లేదా 'డై కాల్షియం ఫాస్ఫేట్' (Di-calcium posphate) మాత్రలు కొని వారాని కొక మాత్ర పొడి ఆహారానికి కలిపి యివ్వాలి.

కొన్ని తాబేళ్ల కళ్లు మూసుకుపోవచ్చు. తలమీద కొన్ని చుక్కల కాడ్లివర్ నూనె (Codliver oil) వేస్తే చాలు. ఈ నూనె చప్పరించి తాబేలు కోలుకుంటుంది.

చేపలు

ఈమధ్య 'ఎక్వేరియం' ల కోసం ఖరీదైన చేపలు అమ్ముతున్నారు. వాటిని కొనేవారు ఎందరున్నా మామూలుగా దొరికే చిన్న చిన్న చేపలు పెంపకానికీ, వాటి పెంపకానికీ పెద్ద భేదంలేదు.

ఒకటి రెండు చేపలు విడిగా 'పెంచటం' కన్న కనీసంరెండైనా ఒక 'పాత్ర' (Tank) లో ఉంచితే మంచిది.

ఎక్వేరియం : అంటే 'పాత్ర'. ఇది సులభంగా దొరుకుతుంది. కనీసం ఒక అడుగు పొడవూ, ½ అడుగు వెడల్పూ 9 అంగుళాల ఎత్తూ ఉండాలి. గాజు 'గోడలు' ఉండేవాటికి ఇనుప పట్టాల అంచు లుంటాయి.

ఈ 'ఎక్వేరియం' వీలైనంతవరకూ జలాశయాలను పోలి ఉండాలి. అందుకనే, దీని నేలమీద (a) ముందు చిన్నచిన్న ముక్కలుగా చేసిన రాళ్లను పరవాలి. (b) దీనిపైన రెండు, మూడు రాళ్లు అందంగా అమర్చాలి. (c) శంఖాలు, గవ్వలు మొదలైనవి వాడకపోవటం మంచిది.

గమనిక : ఇష్టం వచ్చిన రాళ్లు వాడకూడదు. సున్నంరాయి అసలు పనికిరాదు. చేపలుండే కోనేటిలో దొరికే రాళ్లు వాడటం మంచిది.


నీరు : ఇష్టంవచ్చిన నీరు వాడకూడదు. కొళాయి నీరు పోస్తే కొన్ని చేపలు చనిపోతాయి. నూతి నీరు, లేక కోనేరులోని నీరు ఉపయోగించాలి. ఇది వీలుకానప్పుడు కొళాయి నీటినే మూడు రోజులుపైన నిలవ ఉంచి వాడితే తప్పు లేదు.


ప్రతిరోజూ, లేక రెండు, మూడు రోజుల కొకసారి నీరు మార్చాలి ఒక రబ్బర్ గొట్టంతో సగంపైన నీరు తీసివేసి క్రొత్తనీరు పోయటం తేలికైన పద్ధతి.

నీరు ఎంత నిర్మలంగా కనిపిస్తే అంత మంచిది. చేపలు వదిలివేసే ఆహారంవల్ల, లేక మరేదైనా కారణంవల్ల నీరు మలినమయినప్పుడు చేపలు బాధపడి పైకి వస్తూ ఉంటాయి నీరు వెంటనే మార్చటం అవసరం.

సాధారణంగా సుమారు ఒక అంగుళం పొడవున్న చిన్న చేపకి దాదాపు 300—400

(60 వ పేజీ చూడండి)





కమ్యూనిస్టుపార్టీ మహాసభ ఇటీవల లుముంబా నగర్ (విజయవాడ)లో జరిగింది

కమ్యూనిస్టు మతగురువుల్లో సందిగ్ధస్థితి: విజయవాడ మహాసభ తీరుతెన్నులు

పి. వి. నరసింహారావు

విజయవాడ లుముంబా నగర్‌లో భారత కమ్యూనిస్టుపార్టీ మహాసభ పదిరోజులు జోరుగా జరిగినా 1951 నుంచి నేటివరకు కమ్యూనిస్టుల్లోని భావసంఘర్షణ ఇప్పటికీ ఒక కొలిక్కి రాలేదు. పదేళ్ళుగా కమ్యూనిస్టు నాయకులు భారత దేశ నిజపరిస్థితులను సవ్యంగా అవగాహనచేసుకొనలేకపోతున్నారు.

ఆ మహాసభ పాలఘాట్‌లో జరిగినా, అమృత్‌సర్‌లో సాగినా జోషి—రణదివే, నంబూద్రిపాద్, అజయఘోష్, సుందరయ్య రాజేశ్వరరావు అంటూ కొందరు నాయకుల పేర్లమీద కొన్ని "వర్గ విధానాలు" చర్చల్లో ఉంటున్నాయి. రివిజినిస్టులు, సెక్టేరియనులు, సెంటరిస్టులు అంటూ సిద్ధాంత ప్రవచనాలు వినవస్తున్నాయి. చివరకు చైనా వర్గం, రష్యావర్గం అనే కొత్త నినాదం కూడా బయలుదేరింది. ఇవన్నీ ఇంతవరకు "తెలుస్తున్నవి" అనే పేరుతో పత్రికల్లో వచ్చేవి. కాని ఇప్పుడు కమ్యూనిస్టు "ప్రతినిధులు" బాహాటంగా ఈ అభిప్రాయ భేదాలను పత్రికలకు అందజేస్తున్నారు. అందులో కొందరు కావాలని తప్పుడు సమాచారాన్ని, తమ వర్గం ధోరణిని మాత్రమే వివరించే స్థితికి వచ్చారు. చివరకు లుముంబా నగర్‌లో ప్రతినిధులకు బసల ఏర్పాటు "గ్రూపుల" వారీగా జరిగింది. అధికార పత్రికలలో వచ్చిన వార్తలను పరిశీలనతో గమనించినప్పుడూ, దేశంలోని అన్ని పత్రికలూ దాదాపు ఒకేరకంగా పార్టీలో చీలికలను ప్రచురించాయి. ఈ సమాచారం పార్టీలోని రెండు వర్గాలు ఒకరిమీద ఒకరు పోటీగా యిచ్చుకున్నారు. ఇదివరలో ఈ స్థితి ఎన్నడూ లేదు. పైగా ఈ వార్తలు నిజంకాదని, తమకు పదవులనుగురించి పోరాటం లేదని కార్యదర్శి శ్రీ అజయఘోష్ చివరిరోజున విజయవాడలో జరిగిన బహిరంగసమావేశంలో చెప్పారు. అయితే పార్టీ జాతీయకార్యవర్గంలోని పదవులను 101 నుంచి 110 కి పెంచవలసిన అవసరం ఎందుకు వచ్చిందనే ప్రశ్నకు ఆయన సమాధానం చెప్పుకోవలసి ఉంది.

కమ్యూనిస్టుపార్టీ మహాసభ అనేది అసాధారణ పరిస్థితుల్లోనే జరుగుతుంది. చిల్లరమల్లరగా సమావేశం కాదు. ఇంతవరకు ఈ మహాసభ నాలుగు సార్లు జరిగింది. "క్విట్ ఇండియా" ఉద్యమం రోజుల్లో ఈ పార్టీ కార్యదర్శి పి. సి. జోషి అప్పుడీ పార్టీతో జాతీయోద్యమాన్ని వెన్నుపోటు పొడిచి పొంచి బ్రిటిష్ పాలక వర్గాలతో చేతులు కలిపి, ముస్లింలీగును బలపరుస్తూ ఒక మహాసభ జరిపించారు. 1948 లో రణదివే వర్గం పార్టీ నాయకత్వాన్ని చేబట్టి తెలంగాణాలో రక్తపాతం జరిపించింది. 1952 లో మూడవ మహాసభ జరిగినప్పుడు "యూనిటీ ఫ్రంటు" ల పేరుతో కాంగ్రెసేతర పక్షాలతో చేరి ఎన్నికల్లో పోటీ చేయాలని తీర్మానించింది. గత ఏడాది అజయఘోష్ నాయకత్వాన "జాతీయ ధనిక వర్గాలను బలపరుస్తూ, ప్రభుత్వ అభివృద్ధి పథకాలలో పాల్గొంటూ అవినీతిని, అసమర్థతను ప్రతిఘటించాలి" అంటూ నిశ్చయించింది. ఇక ఇప్పుడు కాంగ్రెసుతో ఎవ్వరితో సహకరించాలి. నెహ్రూ ప్రభుత్వాన్ని ఎంతవరకు సమర్థించాలనే వివాదంతో సతమత మవుతున్నది.

ఈ వివాదాలు, నినాదాలు మధ్య భారత కమ్యూనిస్టుపార్టీ రెండు రకాలుగా రూపాంతరం చెందింది. ఒకటి కత్తి యుద్ధంతో కూడిన విప్లవ మార్గం. అది జోషి నాయకత్వాన జాతీయోద్యమం మీద, రణదివే నాయకత్వాన తెలంగాణాలోను కొనసాగించారు. ప్రజల ఆదరాభిమానాలను కోల్పోయారు. రెండు, ఓట్ల యుద్ధంతో కూడిన పార్లమెంటరీ మార్గం. ఇది అజయఘోష్ నాయకత్వాన సాగిస్తున్నారు. ఇందులోను కమ్యూనిస్టుపార్టీ నైతికంగా దెబ్బతిన్నది. ఓట్ల బలం సంపాదించాలని, కాంగ్రెసును ఓడించాలని అన్నిరకాల అభివృద్ధి నిరోధకవర్గాలతోను చేతులు కలిపింది. తమిళనాడులో డి. ఎం. కె. తో పంజాబులో అకాలీలతో నేస్తం కట్టింది. పార్లమెంటరీ వ్యవహారాల్లో పొందవలసిన అపకీర్తులన్నీ పొందింది. చివరకు కేరళలో కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని కూడా ఏర్పరచింది. అది ఆ పార్టీ ఓట్ల యుద్ధ కార్యక్రమానికి విజయ పతాకంగా ఉంది. కాని అక్కడ ప్రజల తిరుగుబాటు నంబూద్రిపాద్ మంత్రివర్గ పతనం తరువాత అతివాద వర్గం తిరుగుబాటుకు అవకాశం కలుగలేదు. ఈవిధంగా అటు "తెలంగాణాలో కమ్యూనిస్టు రాజ్యం" నుంచి ఇటు "కేరళలో కమ్యూనిస్టు మంత్రి

(62-వ పేజీ చూడండి)



లేరింగ్సు

ఉచ్ఛ్వాస నిశ్వాసములలో, శబ్దపేటికలోని నిర్మితులు ఒక స్థితిలో ఉన్నప్పుడు శబ్దం ఉత్పత్తి అవుతుందని ఇదివరకే తెలుసుకున్నాము. ఇప్పుడు లేరింగ్సు (శబ్దపేటిక)ను గురించి తెలుసుకొందాము.

"లేరింగ్సు" అంటే "గొంతు" అని అర్థము. కంఠం ముందు భాగంలో కొంతమందిలో కోణాకృతిగల శల్య నిర్మితి కనిపిస్తూ ఉంటుంది. దీనిని కొందరు లింగకాయ అంటారు. ఇంగ్లీషులో దీనిని "ఆడమ్సు యాపిల్" అంటారు. కాని చాలామందిలో ఇది ప్రత్యేకంగా కనుపించదు.

లేరింగ్సు ఒక గొట్టము వంటి నిర్మితి. దీని ఊర్ధ్వద్వారము ఫేరింగ్సు క్రింది వైపున ఉంటుంది. ఫేరింగ్సు అంటే నోటి వెనుక భాగము అని యిదివరకే తెలుసుకున్నాము. లేరింగ్సుపై ద్వారమును, "గ్లాటిస్" అంటారు. ఈ గ్లాటిస్ అనే లేరింగ్సుపై ద్వారమును "ఎపిగ్లాటిస్" అనే మాంసలమైన నిర్మితి మూసిఉంటుంది. పెట్టె మీద మూతలాగా ఈ ఎపిగ్లాటిస్ పైకీ, క్రిందికీ ఆడుతూ ఉంటుంది. "ఎపి" అంటే పైన ఉన్న అని యిదివరకే చెప్పేను. గ్లాటిస్ పైన ఉండేది గనక దీనికి ఎపిగ్లాటిస్ అని పేరు వచ్చింది. ఎపిగ్లాటిస్, గ్లాటిస్‌ను కప్పి ఉన్నప్పుడు అందులోకి నీరే పోదు. ఆహార పదార్థములు అసలే పోవు. కాని పరధ్యాన్నంగా వుండి మింగినప్పుడు నీరు, ఆహారవు తునకలు శ్వాసకోశంలోకి పోవచ్చును. అప్పుడు పెద్ద దగ్గు వచ్చి ఆ తరాయి వస్తువు బయటికి పోయేదాకా శ్వాసకోశం పూరుకోదు. అప్పుడు మనం "పొరమారింది" అంటాము. కొన్ని నరములలో, నరముల మూలకేంద్రములో రోగగ్రస్తమయినప్పుడు, ఈ గ్లాటిస్‌ను పైకి క్రిందికీ ఆడించే కండరములు పనిచేయవు. అప్పుడు గొంతులోకి పోయిన నీరూ, ఆహారమూ అంతా శ్వాసకోశంలోకి ప్రవేశించి నెమోనియా వస్తుంది. ఈ స్థితి పోలియోమయిలైటిస్‌లో తరచు ఏర్పడుతుంది. 9 వ శిరోనరం ఫేరింగ్సు భాగములలో కండర సంచలనానికి కారణభూతమైనదని యిదివరకే చెప్పేను.

లేరింగ్సు క్రింది ద్వారం, కంఠం ముందు భాగంలో ఉన్న "ట్రాకియా" (Trachea) అనబడే ప్రధాన శ్వాసనాళములోకి తెరుచుకుంటుంది. అంటే లేరింగ్సు నోటి వెనుకభాగ మయిన ఫేరింగ్సును ఊపిరితిత్తులతో కలిపివుంచే ఉపాంగము అన్నమాట. ఇల్లాగే జీర్ణాశయమును నోటి వెనుక భాగంతో ఈసొఫెగస్ అనే నాళము కలిపి ఉంచుతోంది. ఫేరింగ్సు ఈవిధంగా జీవనాధారము అయిన అన్ని వాయువుల రవాణాకు మూలద్వారం అవుతుంది.

చిన్న ఉపాంగమయినా లేరింగ్సుతో చాలా భాగములు ఉన్నవి.

శరీరంలో శల్యములు రెండు రకములు. ఒక రకం కరోటి, (Skull) కాలు, చేయి వీటిలో ఉండే కఠినమైన, వంచితే వంగని రకం. వంచితే వంగే శల్యములు రెండవ రకం. ఇటువంటివి, ముక్కు పుటములలో పై చెవిలో ఉన్నవి. ఈ రకమయిన శల్యము ధాతువును (Tissue) కార్టిలేజ్ (Cartelege) అంటారు. లేరింగ్సు, కార్టిలేజ్ తో ఏర్పడిన కొన్ని శల్యములు, కొన్ని కండర

మాటలు

(గతసంచిక తరువాయి)

కంఠ భాగంలో ఏడు, ఉదర భాగంలో 12, జఘన భాగంలో 5, సేక్రంలో 5, వాలంలో 4—మొత్తం 33 శల్యములు వెన్నులో ఉన్నవి. ఈ సంఖ్యలన్నీ భారతీయవేదాంతంలో యోగశాస్త్రంలో చాలా ముఖ్యమైనవి. ఆయా భాగములలో ఉండే కేంద్రములను మనవారు చక్రములనీ, పద్మములనీ వర్ణించారు. ఆ విషయం చర్చించడానికి ఇది తరుణం కాదు. సెరిబ్రంలో ఉన్నట్లే వెన్నుపాములోనూ గౌర పదార్థము, ధవళ పదార్థము ఉన్నది. అయితే సెరిబ్రములో గౌర పదార్థము వెలిప్రక్కన ధవళ పదార్థములోపలి ప్రక్కన ఉంటే వెన్నుపాములో గౌర పదార్థంలోపల ప్రక్కన ధవళ పదార్థం పైన ఉంటుంది. ఆ గౌర పదార్థం రెండు నెలవంకలు, కలిసి ఏర్పడిన X లాగా ఉంటుంది. వెన్నుపాము ముందుభాగంలో ఒక పెద్ద గాడి, వెనుక భాగంలో ఒక సన్నని గాడీ ఉంటవి. కరోటిలో ఉన్న నరాశయ భాగములను మెనింజస్ అనే పొరలు చుట్టి ఉన్నట్లే, వెన్నుపామును చుట్టి ఉంటవి. ఈ పొరలకు వెన్నుపాముకు మధ్యన సెరిబ్రో స్పైనల్ ద్రవం ఉంటుంది. వెన్నుపాము ముందు కొమ్ముల నుంచి వెన్ను నరంలో మోటారుశాఖ ఆరంభించి కండరములకు, గ్రంధులకు పోతుంది. వెనుక కొమ్ముకు సెన్సరీ శాఖ వచ్చి చేరుతుంది. ఈ కలయికకు ముందు కొన్ని న్యూరాముల సమూహం (గేంగ్లియాన్) సెన్సరీ భాగంలో ఉంటుంది. X ఆకారంలో ఉన్న వెన్నుపాము గౌర భాగం మధ్యలో ఒక నాళం ఉన్నది. దీనిని మనవారు సుషుమ్నద్వారము అన్నారు. వెన్నుపాముకు ఇరుప్రక్కల ఉన్న అనిచ్ఛాధీన నరాశయ భాగములలో ఎడమదానిని 'ఇడ' అని, కుడిదానిని 'పింగళ' అని అన్నారు. ఈ నరాశయభాగములను ఇంగ్లీషులో "ఆటానమస్ నెర్వస్ సిస్టం" (Antonomous Nervous system)

"ఆటానమస్" అంటే స్వేచ్ఛ కలిగిన అని అర్థము. ఇందులో సింపతెటిక్ (Sympathetic) పేరాసింపతెటిక్ అని రెండు భాగములున్నవి. అవి అనిచ్ఛాధీన కండరముల సంకోచ వికోచనములకు సంబంధించినవి. రక్తనాళములు సంకోచించినప్పుడు నెత్తురుపోటు అధికమవుతుంది. నాలుకలో రక్తనాళములు ఇల్లా సంకోచించినప్పుడు నాలుక మొద్దుబారి ముద్ద మాటలు వస్తవి. అంతకుముందు ఇష్టంవచ్చిన శబ్దం ఉచ్చరించగలవారు అప్పుడు ఉచ్చరించలేరు. రక్తనాళములతో కండరములు ఇచ్ఛాధీన కండరములు కావు. వాటి సంకోచ వ్యాకోచములు, సింపతెటిక్ నరములవల్ల జరుగుతుంది.


వెన్నుపాము ఆద్యంతము కొళ్లజెర్రి ఆకారం కలిగి వుండదు. అన్ని భాగములలో ఒకే సైజులోనూ వుండదు. ఉదర భాగంలోనూ, జఘన భాగంలోనూ ఇది ఉబ్బి వుంటుంది. అందులో జఘనభాగంలోవున్న ఉబ్బిన భాగమును మనవారు మూలాధారము అన్నారు. ఇది మల మూత్ర విసర్జనములకు వీర్య స్ఖలనమునకు సంబంధించింది. జఘనభాగంలో రెండవ వెన్నుపూసవద్ద వెన్నుపాము మొనదేరివుంటుంది. ఈ భాగంలో అత్యంత శక్తివంతమయిన గౌర పదార్థము వున్నదని కన్నింగ్‌హామ్ అనే శాస్త్రజ్ఞుడు కనిపెట్టేడు. ఈ ప్రదేశంనుంచి వెన్నుపాము గుర్రంతోకలాగా అనేక నరముల కట్టగా వుంటుంది. ఆ నరములుతోటి అవయవములకు, కాళ్ళకు పోతవి.

ఇందులో వక్షోదర భాగములలోనుంచి జఘన భాగంలోనుంచీ వచ్చే నరములు ఉచ్ఛ్వాస నిశ్వాసములకు కారణభూతములయిన కండర చలనములకు హేతువునై పరోక్షంగా మాటలకు సంబంధించినవవుతవి. కదుపు కదిలితే బాధ కలిగే పెరిటొనైటిస్ వంటి వ్యాధుల్లో గట్టిగా మాట్లాడలేరు. వెన్ను నరములు మొత్తం 31 లో మొదటి 24 చాలా ముఖ్యములు.

ములు తాళ్ల వంటివి నిర్మితులు, మ్యూకస్ మెంబ్రేను పొరలు కలిసి నిర్మింపబడ్డది.


కంఠం ముందుభాగంతో రెండు ప్రక్కలా పలకలలాగే తగిలే కార్టిలేజిలను థైరాయిడ్ కార్టిలేజ్ అంటారు. ఈ శల్య ప్రభేదం మీదనే సీతాకోకచిలుక శరీరం వంటి ఆకారం గల థైరాయిడ్ గ్లాండు ఉన్నది. అది చాలా ముఖ్యమయిన అనాళికా గ్రంధి. (DucTless Gland) దానిని గురించి తరవాత వివరిస్తాను.

ఈ థైరాయిడ్ కార్టిలేజి రెండు రెక్కలకు పైన ఉన్న కొమ్ములకు సంబంధించి, ఉంగరం ఆకారం గల క్రైకాయిడ్ కార్టిలేజి ఉంటుంది. (Cricoid Cartelege) "క్రైకోస్" అంటే ఉంగరం. అయితే ఇది కేవలం ఉంగరంలాగా ఉండక ఒక ప్రక్క పెద్దదైన శల్య ఫలకంగా ఏర్పడుతుంది. ఈ ఫలకం పైనైవు నుంచి "ఎరిటినాయిడ్" (Arytenoid) కార్టిలేజిలు క్రైకాయిడ్ కార్టిలేజితో సంబంధం కలిగి ఉంటుంది. ఈ ఎరిటెనాయిడ్ కార్టిలేజిలకు కూడా రెండు కొమ్ము లున్నవి. లేరింగ్సు లోపలి వైపున దానిని క్రిమ్మల్పి మ్యూకస్ మెంబ్రేను మడతలు రెండు వైపులా రెండు త్రాళ్లలాగా ఏర్పడి ఒక చివర యీ ఎరిటినాయిడ్ కొమ్ముకూ మరొక చివర థైరాయిడ్ శల్య ఫలకములు V లాగే కలిసే చోట అతుక్కుని ఉంటవి. ఈ శల్యములను తమ సంకోచవ్యాకోచములవల్ల దగ్గరగానూ, దూరంగానూ ఉంచే అనేక కండరములున్నవి. ఆ కండరముల సంకోచ వ్యాకోచముల వల్ల ఎరిటెనాయిడ్ కార్టిలేజి కొమ్ములు, దగ్గరగానూ దూరంగానూ వస్తవి. అల్లా వచ్చినప్పుడు వీటిని అంటి, త్రాళ్లలాగా ఏర్పడివున్న మ్యూకస్‌మెంబ్రేను పొరలు వీణ తీగలలాగా బిగునుకోడం, వదులు కావడం జరుగుతుంది. ఈ మ్యూకస్ మెంబ్రేను ఏర్పడ్డ నిర్మితులను "వోకల్ కార్డులు" (Vocal cords) అంటారు. (Vocal) అంటే కంఠస్వర సంబంధమైన, కార్డ్ అంటే 'తాడు'. వర్ణన కోసం వీటిని తాళ్లన్నా ఇవి తాళ్లలాగా గుండ్రంగా ఉండవు. వీటి ఆకారం కత్తి ఆకారంగా ఉంటుంది. కత్తికి పదునున్నవైపు మందమైన వైపు వున్నట్లే ఈ శబ్దరజ్జువులూ వెలుపలిప్రక్క మందమూ, లోపలి ప్రక్క వాడి కలిగి ఉంటవి. పటంలో చూపించినట్లుగా ముందు వైపున యివి థైరాయిడ్ కార్టిలేజికి అతుక్కుని ఉంటవి. అక్కడ వాటిమధ్య ఉండే దూరం మారదు కాని, మరొక ప్రక్కన ఎరిటెనాయిడ్ కార్టిలేజిలకు క్రైకాయిడ్, థైరాయిడ్, కార్టిలేజిలకూ ఉండే కండరముల సంకోచ వ్యాకోచముల వల్ల, శబ్దరజ్జువుల మధ్యదూరం మారుతూ ఉంటుంది. ఈ రజ్జువులు దూరమైనప్పుడు వాటి మధ్య ప్రదేశము తల్లక్రిందులుగా వ్రాసిన 'V' లాగా ఉంటుంది.



(1) థైరాయిడ్ కార్టిలేజ్
(2) శబ్ద రజ్జువులు
(3) ఎరిటినాయిడ్ కార్టిలేజ్‌లు

శబ్దరజ్జువులు విడివడి ఉన్నప్పుడు గ్లాటిస్‌లో నుంచి గాలి, ఈ రజ్జువుల మధ్యప్రదేశం నుంచి శ్వాసకోశంలోకి పోయినా అక్కడనుంచి బయటకు వచ్చినా ఏ శబ్దమూ ఉత్పత్తికాదు. కాని యీ శబ్దరజ్జువులు దగ్గరగా అనుకొని ఉన్నప్పుడు వాటిమధ్య ఖాళీ అతిస్వల్ప మైనప్పుడు, ఉచ్ఛ్వాస నిశ్వాసములలో వాయువేగానికి అవి స్పందనం పొంది శబ్దం ఉత్పత్తి అవుతుంది. చిన్న పిల్లలు, బొటనవ్రేలూ, చూపుడువ్రేలు చాచి, ఆ మధ్యన ఉండే చర్మాన్ని నోటిముందు నిలువుగా ఉంచి, గాలి వూదుతూ బెండు వాయించినట్లు శబ్దాలు ఉత్పత్తి చేయడం చాలామంది చూచిఉంటారు. లేరింగ్సులో వాయువేగానికి సాగివున్న శబ్దరజ్జువులు స్పందించడం వల్లనే శబ్దోత్పత్తి అవుతుంది. శబ్దరజ్జువుల స్పందనంవల్ల కలిగిన శబ్దమును కంఠస్వరము" (Voice) అంటారు. నాలుక, బుగ్గలు ఇటువంటి అవయవములు, ఊపిరితిత్తులలోకి పోయే గాలి వేగము, శక్తి ఒకే విధంగా ఉన్నప్పుడు శబ్దరజ్జువులనుంచి వచ్చే స్వరము ఎప్పుడూ ఒకమాదిరిగానే ఉంటుంది. శబ్దరజ్జువుల మధ్య దూరమును బట్టి దాని స్థాయి మాత్రం మారుతుంది. అవి దూరమైనకొద్దీ కంఠస్వరం స్థాయి తగ్గుతుంది. అవి సమీపించిన కొద్దీ దాని స్థాయి హెచ్చుతుంది. ఇంతేకాదు, శబ్దపేటికలో కండరములు, ఈ రజ్జువులను వీణ తీగెలలాగా ఎంత బిగుతుగా ఉంచగలిగితే అంత ఉన్నతస్థాయిలో కంఠస్వరం వస్తుంది. శబ్ద



శబ్దరజ్జువు సమీపించిన వైఖరి

రజ్జువుల అంచులు, క్రిమిదోషంవల్ల, ఎల్లర్జీ వల్ల కణుతులు, కేన్సరు మొదలయిన వ్యాధుల వల్ల చెడినప్పుడు అవి శ్వాసవాయువేగానికి స్పందించవు. ఆ వ్యాధి పరిమాణాన్ని బట్టి గొంతు బొంగురుపోవడమో, అసలు శబ్దమే ఉత్పత్తి కాక పోవడమో జరుగుతుంది.

ఈ శబ్దరజ్జువుల మధ్య ఏర్పడే దూరమూ వాటిలో ఏర్పడే బిగుతూ (Tension) అందరిలో ఒకమాదిరిగా ఉండవు. ఈ భేదాన్నిబట్టే కొందరు గాయకులు కావడం, యితరులు సాధన చేసినా కాలేకపోవడం జరుగుతుంది. లేరింగ్సులో యీ భేదం, సౌందర్యంలో భేదంలాగే, మన ప్రయత్నానికి అతీతమైన భగవత్ ప్రసాదము. ఏస్థితిలో శబ్దరజ్జువులను ఉంచి ఎంతగాలి, ఎంత వేగంతో శబ్దపేటికనుండి పంపితే ఏ స్వరం ఉత్పత్తి అవుతుందో గ్రహించి, ఆ కండరములను ఇచ్ఛాధీనములుగా ఉంచుకొని, ఆయా స్వరములను ఒక క్రమంలో ఉత్పత్తి చేయడమే గాత్రసంగీత కళ.

కొందరిలో గొంతు సన్నగా ఉంటుంది. మరి కొందరిలో కొంచెం బొంగురుగా ఉంటుంది. ఈ భేదం లేరింగ్సు ఆకారాన్నిబట్టీ, శబ్దరజ్జువుల పొడుగు సాగుదలలనుబట్టీ ఏర్పడుతుంది. సాధారణంగా పురుషులలో కంఠస్వరం స్థాయి స్త్రీలలోనూ, బాలురలోనూ ఉండే స్థాయి కంటె హెచ్చుగా ఉంటుంది. పురుషుల శబ్దపేటిక పెద్దదిగా ఉండి, అందులో శబ్దరజ్జువుల నిడువూ, సాగే గుణమూ అధికంగా ఉండడమే ఇందుకు కారణము.

శబ్దపేటికలో నుంచి శ్వాసవాయువు పోయినప్పుడు శబ్దం వస్తుందని తెలుసుకున్నాము. కాని యీ శ్వాసవాయువు పరిమాణాన్ని, వేగాన్ని ఉచ్ఛ్వాసనిశ్వాసములకు కారణమైన అవయవాలు నిర్ణయిస్తవి. అనిశ్వాసకోశవ్యాధులు చర్చించేటప్పుడు విపులంగా చర్చిస్తాను. ప్రస్తుతం శబ్దోత్పత్తిని అర్థం చేసుకుంటానికి కావలసిన విషయాలు తెలుసుకోవాలి. ★


రాళ్లగుట్టలు

వెళ్ళిందాకన గుప్పుమని నవ్వుతుంది మల్లి,
యెందుకు. ఎవర్రా అనుకుంటూ తల త్రిప్పాడు. మల్లమ్మ తన స్నేహితురాండ్రతో దసరావేషా లను చూస్తూవుంది.

పకపక నవ్వుతున్నారు వెల్లమ్మ, ఎల్లమ్మలూ.

మల్లమ్మ తన రెండుచేతులను గంగమ్మ మీన వేసి కిలకిల నవ్వుతుంది. ముందుకూ, వెనక్కూ ఊగుతూ నవ్వుతున్నారు. ఒక్కొక్కరి తల్లోంచి ద్రాక్షగుత్తుల్లాగా మల్లెపూలు వ్రేలాడు తున్నాయి.

"భల్లూవా .... భల్లూవా" అంటూ ఆడిపిస్తు న్నాడు, గడ్డాంసాహెబువేషంలోవున్న కంకా ళయ్య. ఎలుగ్గొడ్డువేషంలో రసకయ్యున్నాడు. ఒకటి చెపితే ఒకటి చేస్తున్నాడు. ఎగరమంటే దూకుతున్నాడు. దూకమంటే ఎగురుతున్నాడు. పల్టీలు కొట్టమంటే గుంజిళ్ళు, గుంజిళ్ళుపెట్ట మంటే .... మధ్యలో ఎలుగ్గొడ్డువేషం ఆడ వాళ్ళకు సలాములు పెట్తుంది. మల్లయ్య కంకా ళయ్య, రసకయ్యలను గుర్తించాడు. తన చెలియ, మల్లమ్మను వాళ్ళు ప్రేమిస్తుంటారు. కానీ మల్లమ్మ తననే ప్రేమిస్తుంది. మల్లయ్య ధీమాగా నవ్వుకున్నాడు.

మల్లయ్య ఈల వేసుకుంటూ గంగిరేణి చెట్టుకు నడిచాడు.

ఆ యీలపాట మల్లమ్మకే అర్థమవుతుంది. మల్లబావ తనతో అదేపాట పాడుతుంటాడు. నవ్వును ఆపివేసింది. నెమ్మదిగా తన స్నేహితు రాండ్రను వదలి వెనక్కు వచ్చింది.

ఓరగంటి చూపుతో, చెట్టుకానుకొని ఆ ప్రక్కకు తిరిగి పాడుతున్నాడు.

మల్లి, బావవెనుకగా పోయి రెండుచేతులతో కళ్ళుమూసింది.

మల్లయ్య ఆమె చేతివ్రేళ్ళను మృదువుగా తాకుతూ "మల్లీ, మల్లీ .... మల్లెమ్మా" అన్నాడు.

"మల్లబావ, మల్లబావా .... మల్లబావయ్యా" అతని చెవిలో అన్నది మల్లమ్మ.

ఇద్దరూ ఎదురెదురుగా పెద్ద బండలమీద కూర్చున్నారు.

"ఏంలెన నవ్వుతుండావు" అన్నాడు మల్లయ్య.

"ఏం, ఎలుగ్గొడ్డువేషం చూడకూడదా" మల్లమ్మ తిరుగుప్రశ్న వేసింది.

"ఇదుగో, ఆ కంకాళయ్య నిన్నెప్పుడో మింగే స్తాడు. లేకుంటే నీకు దణ్ణాలు దసకాలెందుకూ."

"ఏందిబావా నువ్వనేది. నేను నీకేగదంట బావా" అన్నది మల్లి. బావకళ్ళల్లోకి సూటిగా చూస్తూ.

మల్లివైపే చూస్తున్న మల్లయ్య, ఆ చూపును తప్పించుకుంటూ గబుక్కున జడ లాగాడు, తుర్రున పారిపోయ్యారు.

కంకాళయ్య కొంతసేపటికి తేరుకొని చూసే సరికి మల్లమ్మ కనిపించలేదు. రసకయ్య చెవిలో ఏదో ఊదాడు. ఇద్దరు తమ ప్రదర్శనను ఆపి వేశారు జనమంతా ఒక్కొక్కరుగా ఆ స్థలాన్ని వదిలి వెళ్ళారు.

* * *

"మల్లి...మల్లి..." పిచ్చిగా ఎలుగెత్తి కేకేశాడు. రాళ్ళగుట్టలు ప్రతిధ్వనించాయి.

వెన్నెల కురుస్తుంది. చంద్రుని చూచి నక్ష త్రాలు భయపడి ప్రకాశింపను మానివేశాయి. చెట్లనీడలు కదులుతున్నాయి.

మల్లి, మల్లయ్యలు సరదాగా కబుర్లు చెప్పు కుంటున్నారు.

"మల్లీ, నాకో ముద్దియ్యవే నిన్ను పెళ్ళి చేసు కుంటాను" అన్నాడు మల్లయ్య ముద్దుపెట్టుకొన బోతున్నట్లు ముందుకు వంగాడు.

"ఏంది బావా ఆ పని. పెళ్ళిచేసుకుంటే అన్నీ ముద్దులే గదాంట" అంటూ వెనక్కి జరిగింది మల్లమ్మ.

"అయితే సరేగానీ, మల్లీ, నీ పెళ్ళెప్పుడు" గంగరేణిఆకులను తుంచుతూ.

"నీ పెళ్ళెప్పుడైతే" ఎదురుప్రశ్న వేసింది కళ్ళను వంకరటింకరగా త్రిప్పుతూ.

"నేను పెళ్ళిచేసికోను" నవ్వుతూ అన్నాడు.

"అయితే నేనుకూడా చేసుకోను" అన్నది గంటలగలగల నవ్వుతో.

మల్లయ్యకూడా తననవ్వును పెద్దగా కలిపి వేశాడు.

దూరంగా మనుషులు మసులుతున్నారు. వెన్నెల నీడలు వాళ్ళపై కదులుతున్నాయి.

"నాకు పెళ్ళి రేపు" మౌనాన్ని చీల్చుకుంటూ అన్నాడు మల్లయ్య

ఒక మందులకంపెనీ ఏజంటు డాక్టర్ దగ్గరికి వెళ్ళి, మూలు గుతూ ఇలా అన్నాడు: సార్! మేము అమ్ముతున్న ఈ కడుపు నొప్పిమందును, మీదగ్గరికివచ్చే రోగులకు ఉపయోగించవలసి నదిగా కోరుతున్నాను."

డాక్టర్: మందు మాట అటుంచండి. మొదట మీ మూలుగుకు కారణమేమిటో చెప్పండి!

ఏజంటు: మరేం లేదు. ఉద యం నుంచీ కడుపునొప్పి బాధతో చచ్చిపోతున్నానండీ!

కె. గోపాలరావు (మద్రాసు)

"నాకూ రేపే" అన్నది పొడుగాటి జడను వ్రేళ్ళకు పెనవేస్తూ.

"నిన్నెవడు చేసుకుంటాడు ?"

"మల్లబావ చేసుకుంటాడు" క్రీగంటి చూపుకు నవ్వుపెట్టింది.

"మల్లబావే" అంటూ చేతిని తీసి గభాలున ముద్దుపెట్టుకున్నాడు.

ఒక్కసారి ఒళ్ళంతా పులకరించినట్లయింది మల్లమ్మకు.

"పొద్దుపోతంది, పోదాం బావా" అన్నది.

"అయితే ఎందు కొచ్చినావు."

"అందుకే వచ్చాను" చిలిపిగా నవ్వింది.

అది సరే, ఎలాగొచ్చావు ?"

"మెల్లగా అడుగుమీద అడుగేసుకుంటూ ఎల్లమ్మయింటికని నీ దగ్గర కొచ్చాను" రాగం తీస్తూ నిలబడింది.

వెన్నెల నీడల్లో కలిసిపొయ్యారు.

గోరీకాడి సక్కలాగా వీళ్ళ గుట్టంతా దూరాన చెట్లసందులోంచి పొంచి చూస్తున్నాడు కంకా ళయ్య. భగ్గుమని మండుతుంది హృదయం. కానీ సమయము రావాలిగా !

* * *

మామిడితోపు పచ్చగావుంది. పూతా పిందె లతో నిండివుంది. కాలవలోని నీళ్ళు జలజలా పోతున్నాయి.

గట్టుమీద మల్లమ్మ నిలబడి కూనిరాగంతో మామిడికొమ్మలు వంచుతూ, పెద్ద పిందెల్ని వెతికి తుంచుతుంది.

కంకాళయ్య మంచి అదుననుకున్నాడు. ఒకకంట ఆమె అడుగుజాడలను వెతుకుతుంటాడు. పిందెల్ని కోస్తున్నట్లు మెల్లగా వచ్చాడు.

"ఎందుకే మల్లీ, నాతో సరిగానే పలకవు?" అంటూ మొదలుబెట్టాడు కంకాళుడు.

"ఇపుడేం అవసరమొచ్చింది" తేళ్ళూ, జెర్రులు ప్రాకినట్లయింది.

"అవునులే నువ్వు ఆ మల్లిగాడితో చేరావు. అంతే నా ముఖమే చూడ్డంలేదు."

"నీ కెందుకు నా సంగతి. మల్లయ్య మంచివాడు. మంచి మనసుంది."

ఆకాశాన్ని అందుకోబోతున్నట్లున్నాడు. చిగు రాకులు తుంచుతూ వలపుదృష్టులు ప్రయో గిస్తున్నాడు.

"ఏం మంచిలే. గౌరమ్మను వెంటాడుతూ వుంటాడు. ఎవరితోనంటే వాళ్ళతో తిరగతాడు. నేను నిన్నే నమ్ముకున్నాను" ముందుకు జరుగుతూ, కల్పించిన అబద్ధంతో అన్నాడు.

ఎడ్లను వడివడిగా తోలుకుపోతున్న మల్లయ్య వీళ్ళిద్దర్నీ చెట్లమాటుగా చూచాడు.

మల్లమ్మ నమ్మలేదు. "అయినా ఏమోలే" అను కుంటూ వెనుదిరిగింది.

రాళ్లగుట్టలు

"నువ్వు 'ఫూ' అంటే చాలు వాయింటిదానిగా చేసుకుంటా" దిక్కులుచూస్తూ అన్నాడు.

కోపంతో కళ్లెర్రబడ్డాయి. ముఖం చిట్లించింది. మూతి ముడుచుకుంది.

"ఆ సంగతి నువ్వు చెప్పబల్లేదులే" ఒక విసురు విసిరి ముందుకు సాగింది.

దగ్గరగా మనుష్యులెవ్వరు లేరు. అదునంటే అదునే అనుకున్నాడు. ఆతృత హెచ్చింది. శరీరం కంపిస్తుంది.

"మల్లీ, ఇటు చూడు" అంటూ వెంటాడి గిరుక్కున జడ లాగాడు.

చంప ఛెళ్ళుమంది కంకాళయ్యకు.

ఒంటరితనమయాన్ని ఉపయోగించ ప్రయత్నించాడు. ఆమె రెండుచేతుల్ని పట్టుకుంటూ తనచేతుల్ని నడుముదగ్గరకు పోనిచ్చాడు.

విదిలిస్తుంది మల్లమ్మ. ఆలోచించింది. పెద్దగా కేకేస్తే రచ్చకెక్కాల్సి వస్తుంది. అతని చేతిని పట్టుకొని కసకస కొరకపోయింది. తప్పించుకుంటూ ఆమెచేతుల్ని పట్టుకున్నాడు.

అతనిచేతిని తాకుతున్నట్లు తాకి గభాలున వెనక్కి తోసింది మల్లమ్మ. గట్టుమీదినుండి పిల్ల కాలువలో పడ్డాడు.

మామిడిపిందెలన్నీ అక్కడే పడిపోయాయి. మల్లమ్మ గబగబా పరుగెత్తింది. రాహువునోటి నుండి తప్పించుకొన్న చంద్రుడిలా, ఇంటికి.

"ఏమే మల్లా, రొప్పుతూ వచ్చినావు. మామిడి పిందెలేయి." అన్నాడు తండ్రి. "ఎల్లమ్మతో శికార్లు కొట్టొచ్చాను" అంది కంకాళుడి చేష్టల్ని కప్పిపెడుతూ.

* * *

మల్లమ్మ ఒక్కగా ఒక్కకూతురు. తండ్రి ఒక్కడే ముద్దుగా పెంచుతూవచ్చాడు. ఆమె మాటలనే లెక్కచేస్తాడు. ఆ పల్లెలో అరవైకిపైగా గుడిసెలున్నాయి. మల్లమ్మ తన వయసుకాండ్రతో పెద్దగ వ్యవహరిస[illegible] వా రామెమాటను జవదాటరు. అందరూ ఆడుకుంటూ పాడుకుంటుంటారు. వేసవికాలం. పనులెక్కువ లేవు, కారణం— కోతలు అయినాయి.

సూర్యుడు నెత్తిమీదున్నాడు. చెట్లు గుబురుగా వున్నాయి. చెట్లకొమ్మలు నేలకు తగులుతూ వూగుతున్నాయి.

దాగుడుమూత లాడుతున్నారు మల్లమ్మ, మల్లమ్మ స్నేహితురాండ్రు. కొమ్మలెక్కుతూ దూకుతున్నారు.

కొమ్మలు రెపరెప మంటున్నాయి.

నవ్వులు పకపక మంటున్నాయి.

చెంగులు మొలలో దోపారు. కోకకుచ్చిళ్ళను ముందునుంచి వెనక్కులాగి బిగదీశారు. వాళ్ళ సౌకుమార్యమంతా కండలుగట్టి ఉబికినట్లున్నది. వాళ్ళ ఇకఇకలు, పకపకలుతో గుబురుచెట్లు గగ్గోలుమంటున్నాయి.

కొంగజపం చేసుకుంటున్న కంకాళుడికి గుంపు చేపల్లో 'జల్లచేప' కనిపించినట్లయింది. చేతికి ఒకమారు దొరికితే, ఇక తనమాటే సీటు.

చచ్చినపామును తీసి వాళ్ళమధ్య విసిరాడు ఆకాశముమీదినుండి గ్రద్ద విడిచినట్లు. మల్లమ్మ, స్నేహితురాండ్రు, తుపాకిదెబ్బకు తప్పించుకున్న పక్షుల్లాగా పారిపొయ్యారు. ధైర్యంగల మల్లమ్మ వెనక్కు తగ్గిచూచింది. కదలకుండా పడి వుంది. ప్రక్కన నున్న రాయి వేసింది. కదల్లేదు. చచ్చిన పామని నిర్ధారణచేసి ఎల్లమ్మ, గంగమ్మలను కేకేసింది.

ఈనరికే కంకాళుడు విషపు నవ్వు నవ్వుతున్నాడు.

"మల్లీ, నా పొరపాటు క్షమించే"

తత్తరపడింది మల్లమ్మ. జంకు చూపులు చూచింది.

యముడులాగా, రాక్షసుడులాగా — కనుపిస్తున్నాడు.

పగపట్టిన పామై బుసలు కొట్టుతున్నాడు.

తడబడుతున్న అడుగులతో, బెదిరిన గొంతుతో ఎల్లమ్మ, గంగమ్మలను మళ్ళీ కేకేసింది.

ప్రళయకాల రుద్రునివలె మల్లమ్మను వొడిసి పట్టుకున్నాడు.

కోపం, భయం — ఆవహించింది. అగ్నిజ్వాలలు దహించివేస్తున్నాయి.

"మల్లీ" అంటూ దగ్గరకు తీసుకుంటున్నాడు.

గిలగిల తన్నుకుంటూ, పెనుగులాడుతూ — మళ్ళీ మరోకేక.

మల్లమ్మ చెలియలు కలవరపొయ్యారు.

"దగా.....పాడ........" చేతులను తప్పించుకుంటూనే కేకేసింది.

కంకాళయ్య బెదిరిపోయాడు. ఆమెను విడిపించుకొని పరుగులంకించాలి అనుకున్నాడు.

మట్టిగడ్డలు వీపుమీద దభదభమని పడ్డాయి. మల్లమ్మ అలిసిపోయి కూర్చుంది. అందరూ చుట్టుమూగారు.

* * *

మల్లమ్మ తన దురవస్థను మల్లయ్యతో చెప్పలేదు. హృదయం భారంగా వుంది. అలంకారానికి ప్రాముఖ్యత నివ్వలేదు. ఆమె తనతో ఎప్పుడూ వుండేటట్టుగానే వుండుటకు చేసే కృత్రిమ ప్రయత్నాన్ని గమనించాడు మల్లయ్య.

ఒక స్నేహితుడు ఇంకొకడితో: అదేమిటయ్యా ఆమందు సీసా పట్టుకొని అలా వణుకుతావ్."

"అదేనయ్యా మరి షేక్ వెల్ బిఫోర్ యూజ్ అని ఉందిగా? ఉపయోగించడానికి ముందు వణకవద్దూ?"

డి. వి. రమణారావు (వాల్తేరు)

అనాటి మామిడితోపులోని సంఘటన గుర్తొచ్చింది.

"ఏందో ఇలే కొత్తగా అగపిస్తున్నావు" మామూలుగా అన్నాడు మల్లయ్య.

"ఏంవుంది కొత్త" రత్నాలనవ్వు వచ్చింది, మల్లమ్మనుంచి.

ఆ నవ్వుతో అనుమానాలకు తావులేకుండా పోయింది.

మల్లమ్మ కంకాళుడి దుష్కార్యములను ఎల్లమ్మ, గెల్లమ్మలతో కట్టుదిట్టం చేసింది. మల్లబావకు కూడా ఆ విషయం తెలియలేదు. దానికెంతో లోపల సంతసించింది.

"ఎన్నిరోజులిలా వూరికే గడపాలి, మల్లు బావా" పెళ్ళి జరిగితే కంకాళుడు తనమీదకి రాడని ఆలోచిస్తూ అన్నది. సిగ్గు పుట్టింది.

"నువ్వే యింకా నీ అబ్బకి చెప్పుకోవాలి. నే నెప్పుడైనా సరే, ఎప్పుడో సోడమ్మ జాతరకంటివిగా" తనదేమీ తప్పులేనట్లు అన్నాడు.

"చూడు బావా మా అబ్బ నేజెప్పినట్లే వింటాడుగా" అన్నది. గిలిగింతలతో.

* * *

పెళ్ళి వారంరోజులకు కుదిరింది.

కంకాళుడి మనస్సు చివుక్కు మన్నది. అవమానంతో కుంగిపొయ్యాడు. ఓడిపోయినట్లు భావించాడు. ఉన్నట్లుండి పళ్ళు పటపట కొరికాడు. కళ్ళు నీలిగాయి. కంటిరెప్ప లాడాయి, పైకి నిక్కబొడుచుకున్నవి. రోషం పొంగింది. అప్రయత్నంగా అస్పష్టపు మాటలు పలికెను "హుం.. పెళ్ళి....చూస్తా....." అంతు తేల్చాలని పట్టుబట్టాడు. తాటి చెట్టు నొక్క గుద్దు గుద్దెను మట్టి దిబ్బను తన్నెను. మీసాలమీదికి ప్రేళ్ళుపోయెను. ఒక్క నీల్గు నీల్గి, కాళ్ళు చేతులు విదిలించాడు. రోషపు నవ్వుతో తాటిచెట్లు మ్రోగాయి.

* * *

గుడిదగ్గర గుసగుసలు విన్పించాయి మల్లయ్యకు.

"కంకాళయ్య, మల్లమ్మలు ప్రేమించుకున్నారు. అదే మల్లయ్యను పెళ్ళి చేసుకుంటుంది. ఎంత మోసగత్తె."

కళ్ళు తిరిగినట్లైంది. వట్టి అబద్ధమనుకున్నాడు. తనను మోసం చేస్తుందా అనుకున్నాడు. గుడినుండి వెనుకకు మరలినాడు. రచ్చకాడ కూడా అదే విన్నాడు. "కంకాళయ్య, మల్లమ్మల రహస్య ప్రేమలు."

తన చెవులను తనే నమ్మలేకపోయాడు. కళ్ళ నీళ్ళ పర్యంతమైంది. చమట కారసాగింది. గడగడ వణికాడు. ముందుకు సాగాడు. నడవలేకపోయాడు. మనసు కలత చెందింది. భగ్గుమంటుంది.

కానగచెట్టుకి ఆనుకున్నాడు.

పిచ్చిపిచ్చి ఆలోచనలు బయలుదేరాయి.

శరీరాన్ని సూదులతో గ్రుచ్చుతున్నట్లుంది.

మల్లమ్మమీద ద్వేషం పొంగింది. బావా అని పిలుస్తూ తనను నమ్మించి తేనె పూసిన కత్తాయి కూర్చుంది. మల్లి.......ఎంత నీచానికి పాల్పడింది. చిన్నప్పటినుండి నాదే అనుకుంటున్న మల్లి......

కాదు రక్కసి తనకు ఆశజూపకుంటే. తనను నీళ్ళలో దిగమని నమ్మించి బురదలో తోసింది. నిజంగా మల్లేనా ....నిజంగా తనపాలిటి కాళి, తాటకి. పెళ్ళి రోజు దగ్గరకొస్తుంది. అదుగో. అవిళంబితో.......తన పెళ్ళి. ... .తనా పెళ్ళిచేసుకొనేది. వంచకి.....ధూర్తకి. మోసాల పుట్ట. తన జీవితాన్ని బలిజేయడానికి పూనుకుంది. ఆనాటి కృత్రిమ ప్రయత్నం గుర్తుకొచ్చింది. తను అడిగాడు ఏందో బలే వింతగా వుండావని. అదుగో....... అప్పుడే కప్పిపుచ్చింది. తేనెమాటలను నాపైన చల్లింది. భూతం..... బావా అని పిలిచేది తనను మ్రింగడానికి. జడలు విరబోసుకున్న దయ్యం. అదా తన పెళ్ళాం ...తనా చేసుకొనేది లేదు. దాన్ని నరికెయ్యాలి. పాతి పెట్టాలి.

శరీరమంతా చెమటతో తడిచిపోయింది. పండ్లు పటపట అదురుతున్నాయి. తల త్రిప్పి వేస్తుంది.

నాడు ...ఆ కంకాళుడు .. దొంగ.... గజదొంగ, కిలాడి తన మల్లిని........ఛీ, నిజంగా వాడే మామిడి తోపులో... ..లేదు. ఆ తేనె పూసిన మల్లి రక్కసి మల్లి. వాడ్ని వల్లో వేసుకుంది. తను ముందే హెచ్చరించాడు. తనతో మాయమాటలు చెప్పింది తనను ముంచింది. మింగింది. దాన్నా......తను పెళ్ళిచేసుకొనేది. అసంభవం. కనిపిస్తే దాన్ని చీల్చిపారెయ్యాలి. దొంగది. దొంగముండ.

తన క్రోధాన్నంతా ఒకేసారి ఒకే అలలో వెళ్ళగ్రక్కాడు

ఆకాశాన్నంతా నక్షత్రాలు పాలిస్తున్నాయి. రాజులేని రాజ్యంలాగుంది ఆపరిపాలన. చంద్రుని వెతుకుతున్నాయి.

తడబడుతూ, తూలుతూ తిన్నగా యిల్లు చేరుకున్నాడు.

"ఆ పెళ్ళి నాకొద్దు."

అంతే. మారు మాట లేదు.

గుండెలు పగిలినట్లయింది తల్లికి.

"ఏరి కోరి నువు తెచ్చుకున్న మావకూతురే గదంట్రా నీ పెళ్ళాం. మళ్ళీ ఈదరువుకు తిరిగావు" బావురుమన్నది.

ఒక్కమాటలేదు. జవాబు అంతకంటె లేదు. మంచానికి అతుక్కుని పండుకున్నాడు. ఎంత బతిమాలినా—కసిరికొట్టాడు.

ఎప్పటికో నిద్ర పట్టింది.

పంజవేళ......

ఎర్రని కిరణాలు సెలయేటినుండి తప్పించుకొని గట్టుమీద నున్న ఒంటి కొబ్బరిచెట్టు మీదికి ఎగ్రబాకుతున్నాయి. ఆ కిరణాలతో పంతమేసుకున్నట్లు మల్లయ్య ఒక చేతిలో కొడవల్ని పట్టుకొని చెట్టెక్కాడు.

కొబ్బరిమట్ట సాయంతో మొదల్లో కూర్చొని చుట్టూ కలియజూశాడు.

ఆ గట్టున. . . . .

కంకాళుడ్ని పెనవేసుకుంటుంది మల్లమ్మ.

ద్వేషం, రోషం, కోపం—అగ్నిజ్వాలలైనాయి.

అప్రయత్నంగా చేతి కొడవలి కొబ్బరిగెలమీద పడింది.

కుండ పెంకులవలె చిందాయి నీళ్ళు.

కంకాళుడు, మల్లమ్మ ఏకంగా పరుగెత్తు

ఒడుదుడుకుల నీళ్ళల్లో గుభాలున పడ్డాడు మల్లయ్య

కుదిపినట్టు మెలకువ వచ్చింది.

ఎప్పుడు ఆరిపోయిందో గూట్లోని గుడ్డిదీపం. చీకటి తాండవం చేస్తోంది.

గుండెలు వేగంగా కొట్టుకున్నాయి. భయం ఆవరించింది. అయోమయం—ఏందో, ఏమిటో—ఏమీతెలియలేదు. అతికష్టంమీద లేచి కూర్చున్నాడు.

"కల్లో కనిపించింది......రక్కసి మల్లి" మెల్లగా గొణిగాడు కొంతకాలానికి.

మనసు ఆరాటపడుతోంది. నిద్ర పట్టలేదు. దుప్పటిని పైన వేసుకున్నాడు. వాకిట్లోకి వచ్చాడు. చీకటి పల్చంగా ఉంది. నల్లపిల్లి కళ్ళు మిలమిల మెరిశాయి దిమ్మెమీద కూర్చున్నాడు.

ఊరికి చివరనుంది మల్లయ్య గుడిసె — ఎడారిలో గుడారంలాగా. తల్లి ఒక్కటే వుంది.

ఆలోచనలతో తల దిమ్మెక్కి పోతుంది.

ఏకాదశి వెన్నెల అప్పుడే చెట్లగుండా వస్తున్నది ప్రశాంతమంతా నిండి వుంది. ఆ ప్రశాంతాన్ని భంగపరుస్తూ పక్షుల కదలికలు, దూరాన్నుండి నక్కకూతలు వినిపిస్తున్నాయి.

ఆర్తనాదం వినవచ్చింది.

చెవులు రిక్కించి, కనుబొమ్మలు ముడిచి పరికించి చూశాడు మల్లయ్య.

దూరంగా ఒక దృశ్యం కన్పించింది.

గిలగిల తన్నుకొంటున్న దృశ్యం.

మసక వెన్నెలలోంచి తీవ్రంగా చూశాడు మల్లయ్య

ఒక స్త్రీని బలవంతంగా తీసికొని పోతున్నట్లున్నారు ఇద్దరు వ్యక్తులు.

నూతనమైన శక్తి మల్లయ్యను ముందుకు లాగింది. దుప్పటిని రెండు భుజాలమీదుగా కప్పుకొన్నాడు. అదృశ్యం అలాగే పోతూ వుంది.

పెద్ద పెద్ద అంగలు వేశాడు.

"మల్లబా . ..బావా......" అసహాయతతో విన్పించాయి.

గిలగిల గుంజుకొంటుంది.

మల్లమ్మగొంతును గుర్తుపట్టాడు. నిద్ర మత్తు పూర్తిగా వదలింది.

"ఛీ.....యెదవ మల్లి చావనీ" అనుకున్నాడు.

ఇద్దరు వ్యక్తులను పసికట్టాడు — కంకాళుడు, రసకడు.

తొక్కతొక్కిన త్రాచైనాడు. మల్లమ్మమీది అపనిందను వాళ్ళే వేశారేమో. అవును....ఆ దుర్మార్గులే చేసివుంటారు తన మల్లిని తనకు దక్కనీకుండా చేస్తున్నారు. కుట్రపన్నారు. ధూర్తులైనారు నీచులు. బుసలుకొట్టాడొక్కసారి.

"మల్లీ......" అని మార్మోగింది.

ప్రశాంతత మళ్ళీ భగ్నమైంది.

వేగంగా దౌడు తీశాడు. దుప్పటి జారిపోయింది.

అంకుశముతో పొడిచిన ఏనుగువలె ఘీంకరించాడు మల్లయ్య.

తెల్లబొయ్యారు—కంకాళయ్య, రసకయ్యలు.

ఒక్క వూపుతో కంకాళుడి ముఖాన్ని గ్రుద్దాడు. వెల్లకిలా పడ్డాడు. రసకయ్య మల్లమ్మ నడుము పట్టుకొని ఈడ్చుకుపోతున్నాడు. మల్లయ్య

మల్లమ్మ స్పృహతప్పి వుంది. చలనం లేదు. చినిగిన రైక.....పగిలిపోయిన గాజులు విరబోసిన జుట్టు. మల్లయ్య ఒక్కసారి గమనించాడు.

కంకాళయ్య లేచాడు. రాతికి మోటుకుని తల నుంచి రక్తం కారుతుంది. బొడ్డునుంచి కత్తి తీశాడు మూగ వెన్నెట్లో ఒక్క మెరుపుమెరిసింది.

పళ్ళు పటపట కొరికాడు మల్లయ్య. బలంగా రాయి విసిరాడు.

కత్తి " ఖంగు " మంటూ పడింది. కంకాళయ్య చెయ్యి పూర్తిగా దెబ్బతగిలింది — ఒక్కక్షణంలో జరిగిపోతున్నాయి.

కంకాళయ్యతో తలపడ్డాడు మల్లయ్య.

విరహవేదనను తీర్చుకోవలసిన వెన్నెట్లో ఘోరమైన పెనుగులాట జరుగుతోంది. చంద్రుడు చూడలేక చూస్తున్నాడు చెట్ల మాటుగా.

మల్లయుద్ధంగా మారింది. చావు బతుకులకు తెగించి ఒకరిపైన ఒకరుపడి, పోరాడుతున్నారు. మల్లయ్యకు మంచి అవకాశం చిక్కింది. ప్రక్కనున్న రాతితో ఈడ్చికొట్టాడు నెత్తురు ఎగజిమ్మింది. స్పృహ లేకుండా పడిపొయ్యాడు

రసకయ్య మల్లమ్మను ఈడ్చుకుపోతూ వెనుదిరిగి చూస్తున్నాడు మదగజంవలె తన వైపే వస్తున్న మల్లయ్యను జూచాడు. గుండెలవిసిపొయ్యాయి. కాళ్ళు గడగడ వణికాయి. "ఎవడికొచ్చిన ఖర్మ" మెల్లగా గొణిగి మల్లమ్మను ఎత్తివేశాడు. కాలికొద్దీ పరుగు లంకించాడు


రాతిబండమీదపడ్డ మల్లమ్మ "అమ్మో...." అని కెవ్వున అరిచింది. రక్తం ఎగిరి చిమ్మింది. మడుగైంది. మల్లయ్య ఆమెమీద వ్రాలాడు.

"మల్లీ......" అని అరిచాడు. ముఖంలో ముఖం పెట్టాడు.

"మల్లీ......మల్లీ......" పిచ్చిగా ఎలుగెత్తి కేకేశాడు. రాళ్ళ గుట్టలు ప్రతిధ్వనించాయి. ముఖం మీద చేతులు వేశాడు. "మల్లీ" పిలిచాడు. బరువైన కనురెప్పలు వోరగ తెరిచింది.

"బావా.....మల్లి బావా" అస్పష్టంగా గొణిగింది. కళ్ళు తేలబడ్డాయి. "మల్లీ.....మల్లీ" అని పిచ్చిగా మళ్ళీ అరిచాడు. రాళ్ళగుట్టలే ప్రతిధ్వనించాయి మళ్ళీ.ఆబండలకేతలబద్దలుగా కొట్టుకున్నాడు.

"మల్లీ" రాళ్ళగుట్టలు మార్మోగాయి — ఇంకెక్కడి మల్లి... ★



"నిదానమే ప్రధానం, అని నిన్ననేగా, చెప్పింది సార్....!...!"

—చి. తం. ఎగోని శ్యామసుందర్. గుత్తి.



రోజుకి **17 నయాపైసల** ఖర్చుతో

మీ యింట్లోకూడా ఒక గ్రంథాలయం నెలకొల్పుకోవచ్చు

నెలనెలా 5 రూ.ల చొ॥ 18 నెలలు (మొత్తం 90 రూ.లు మాత్రమే!) కడితే:

* మీరు ఏరి కోరుకునే 100 రూ.ల మంచి తెలుగు పుస్తకాలు

* ఉచితంగా మరో 9 పుస్తకాలు

* పుస్తకాభిమానుల అభిమాన పత్రిక 'పుస్తక ప్రపంచం' 18 సంచికలు మీకు లభిస్తాయి

* పోస్టేజి ఖర్చులు ఉచితం

* ఇవికాక యావజ్జీవితం మీరు మరో 5 విధాల సౌకర్యాలు పొందుతారు

ఈ సౌకర్యాలవల్ల మీకు 38 రూ.లు కలిసొస్తుంది

'ఇంటింటా స్వంత గ్రంథాలయం ప్రణాళిక'కు

చందాదారులుగా చేరండి

ఇంతవరకూ 4,000 పుస్తకాభిమానులు చేరారు

'ఇంటింటా స్వంత గ్రంథాలయం ప్రణాళిక' గురించి పూర్తి వివరాలు తెలిపే చిన్నిపుస్తకం **ఉచితంగా** కావాలంటే ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి

ఇంటింటా స్వంత గ్రంథాలయం ప్రణాళిక
c/o ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
రాష్ట్రపతి రోడ్
సికింద్రాబాద్. ఎ.పి.

పుస్తక ప్రచురణలో 87 ఏండ్ల అనుభవంగల ఎం. శేషాచలం అండ్ కంపెనీ (బందరు, సికింద్రాబాద్, మద్రాసు) వారు 'ఇంటింటా స్వంత గ్రంథాలయం ప్రణాళిక'ను ప్రారంభించి నిర్వహిస్తున్నారు

అనుభవించేవారు

నండూరి రాజ్యలక్ష్మి

ఆమధ్య మా ఊరు ఒక పెద్దమనిషి చుట్టం చూపుగా వచ్చాడు. మహానుభావుడు. అప్పుడు ఆయనను గురించి ఇట్లా ఒకవ్యాసం వ్రాస్తాననిగాని, వ్రాయాల్సివస్తుందనిగాని అనుకోలేదు. అన్నీ కలిసి రావడంతో వ్యాసరూపంలో ఇలాంటివాళ్ళగురించి నాలుగు ముక్కలు వ్రాయాలనిపిస్తోంది.

మధ్యాహ్నం పన్నెండుగంటల సమయమయింది. ఇంకా అప్పటికి మా ఇంట్లో వంట కాలేదు. నేను ఏదో నవల చదువుకుంటూ పడుకున్నాను. మా నాన్నగారు వ్రాసుకుంటున్నారు. మా అమ్మ వంటింట్లో ఉన్నది. అటువంటి సమయంలో ఆ చుట్టం మహాశయుడు చేతిసంచీ— గొడుగుతో పట్టెవర్ధనాలు పెట్టి సాక్షాత్తు వెంకటేశ్వరస్వామిలాగ మా ఇంట్లో అడుగుపెట్టాడు. "ఏరా! బావా బాగున్నావా? ఎన్నాళ్ళయిందిరా నిన్నుచూసి...అయ్యో! ఎంత చిక్కిపోయావురా. ఊఁ ఏమిటి విశేషాలు ? అంతా బాగున్నారా ? మన విరల్‌కు ఎంతమంది పిల్లలు? ఇది ఎవరూ ? నీ చిన్న కూతురుగాదూ ! పెళ్ళి చేశావా? అహఁ—లేదులాగుందిలే. మర్చిపోయా. పాపం! ఆమధ్య మీ అమ్మ పోయిందటగా...వద్దామనుకున్నానురా ఏమిటో రావడం కుదరలేదు. ప్చ్ ఏమిటీ! మనవన్నీ లంబాడీ చుట్టరికాలలాగ ఉన్నాయ్. ఏం చేస్తాం! ఆఁ. ..ఏవమ్మా చెల్లాయ్! ఏం చేస్తున్నావ్! వంటయిందా!"అంటూ ఆయన ఒక్క అంగలో వంటింట్లోకి జొరబడి చొరవగా పీట వాల్చుకు కూర్చున్నాడు పులుసులో తిరగమోత పెడుతున్న అమ్మ, లెక్క తేలక అవస్థ పడుతున్న నాన్నగారు, లీల చావుకు రాధ ఎంతవరకూ బాధ్యురాలు అని ఆలోచిస్తున్న నేను, ఆ పెద్దమనిషి రాకకూ, ఆయన అయాచిత ఆప్యాయతకూ తెల్లబోయాము. గరిటలో ఆవాలు పెట్టబోతున్నా అమ్మ లక్ష్యం చెయ్యలా. లెక్క తేలకపోయినా నాన్నగారు బాధపడలేదు. లీల చచ్చినందుకు నేను విచారించలేదు. కానీ ముగ్గురం మూడు నిముషాలు 'ఈయన ఎవరా?' అని దీర్ఘంగా ఆలోచించాం ఎంత ఆలోచించినా ఎవరికీ అర్థం కాలేదు నేను అమ్మకేసి చూశాను. అమ్మ నాన్నగారికేసి చూసింది. 'అంతా లీల!' అన్నట్టు నాన్నగారు వైరాగ్యంగా ఇంటికప్పుకేసి చూశారు. ఈ మూడు నిముషాలలోనే ఆవచ్చినాయన ఈ పరిస్థితి గ్రహించినవాడై "ఒరేయ్! నన్ను గుర్తు పట్టలేదట్రా! ఓరినీ!.....నేనురా ! మీ చిన్నతాతయ్య మనవడి తోడల్లుడికి స్వయానా పిన్ని కొడుకుని. దూరపు చుట్టరికంటరా ! కలుసుకోక ఇట్లా అయ్యాంగాని — అవునులే గుర్తుపట్టలేదంటే అది మీ తప్పా? ఎప్పుడన్నా వచ్చానా — పెట్టానా? ఎప్పటికప్పుడు వద్దామనుకుంటూ. ఏదీ—వెధవది—తీరుబడి అయితేనా? ఊఁ బాగుంది: నన్నే గుర్తుపట్టలేదన్నమాట! భలేవాడివేరా!" అంటూ ఆయన ఇంటికప్పు ఎగిరిపోయేలాగ నవ్వాడు.

నాన్నగారు కూడా ఇబ్బందిగా నవ్వారు. మా నాన్నగారికి ఎంత ప్రయత్నించినా ఆయన అర్థం కాలేదట్టుంది. ఆయన అంత వివరంగా చుట్టరికం చెప్పినా అర్థం కాలేదంటే బాగుండదని— మర్యాదకు 'స్నానం చేశారా?' అన్నారు. 'ఆఁ! ఏలూరులోనే చేసి బయలుదేరా! జపం అదీ చేసుకుంటానా మరి! అందుకని చీకటితోనే చేస్తాను' అన్నాడు ఆయన.

(మధ్యలో ఒక్కమాట! ఇది సారాంశం తేలేంత వరకూ ఆ మహానుభావుడిని 'ఆయన' అని వ్యవహరించటం బాగుండదూ—కష్టమూ గాబట్టి సాక్షాత్ వెంకటేశ్వరస్వామిని తలపింపజేసేట్టు ఉన్నాడు గాబట్టి — ఆయన్ని ఆ నామధేయంతోనే చెప్పుకుందాం,

'ఏమే! వంటయిందా! అయితే వడ్డించు' అన్నారు మా నాన్నగారు. 'అయిపోయింది. ఇదిగో!' అంటూ అమ్మ ఒక పావుగంటలో విస్తళ్ళువేసి వడ్డించింది. ఈలోపుగా వెంకటేశ్వరనామధేయుడు సరిహద్దు సమస్య వివరించి దాన్ని చిక్కుముడి విడదీసినట్టు విడదీశాడు. ధరలు పెరిగిపోయిన అపరాలను ఆర్థిక ఇబ్బందుల రీత్యా వివరించాడు. వరకట్నాలమూలంగా ఎంతమంది బాధ పడుతున్నారో—ఎంతమంది ఆడపిల్లల జీవితాలు నాశనమవుతున్నాయో హృదయవిదారకంగా విశదీకరించాడు. సాహిత్యం గురించి సంస్కృతిగురించి అనర్గళంగా అందంగా విప్పిచెప్పాడు. సంగీతం గురించి అమూల్య అభిప్రాయాలు అందిచ్చే లోపలే అమ్మ భోజనాలకు పిలిచింది. అంతటితో వెంకటేశ్వరస్వామివారు తన ప్రసంగానికి ఫుల్‌స్టాప్ పెట్టి 'లేరాబావా! అన్నాలుతిని మాట్లాడుకుందాం!' అన్నాడు. ఆయన వాగ్ధోరణికి నేనూ—నాన్నగారూ గూడా ఆశ్చర్యచకితులమయ్యాము. 'ఈ మహానుభావుడిని గనక మంత్రినిచేస్తే ఈ బాధలన్నీ ఉండవేమో!' అనే భావం నాకు మెరుపులాగ తట్టింది. వెంటనే నా చేతకానితనానికి ఒక వేడి నిట్టూర్పు విడిచి ఊరుకున్నాను. కూరా—పచ్చడీ పప్పూవేసి వడ్డించిన విస్తరిముందు చదికిలబడి 'శ్రీమతే రామానుజాయనమః' అని ఆపోసనంపట్టి— పప్పంతావేసి అన్నం కలుపుతూ "అమ్మాయ్! ఇంకాస్త పప్పు వడ్డించమ్మా! నాకు మొహమాటం లేదమ్మోయ్, ఆహారంలోనూ — వ్యవహారంలోనూ మొహమాటం కూడదని పెద్దలు ఊరికే అనలేదు" అని చిద్విలాసంగా చిరునవ్వు చిందించాడు. ఎవరిమాట ఎట్లా ఉన్నా నాకుమటుకు ఆయన్ను చూడగానే భగవంతుడిని చూసినట్టుగా ఒక పూజ్యభావం ఆవరించింది. అమ్మ మరింత పప్పు తీసుకొచ్చి వడ్డించింది. ఇంతలోకి వంటింట్లోకి పిల్లి రావడంతో అటువెడుతూ 'అమ్మాయ్! వారికి నెయ్యి వడ్డించవే!' అంది అక్కడే కూర్చున్న నన్ను. నేను అక్కడున్న నేతిగిన్నె తీసుకోబోయా? వెంటనే వెంకటేశ్వర్లుగారు 'ఆఁ.....ఆఁ..ఆగమ్మాయ్' అన్నారు. నేను తెల్లబోయి ఆగిపోయా. మా అమ్మ గూడా వంటింట్లోంచి వచ్చింది. "చూడమ్మా చెల్లాయ్! చిన్న పిల్లలకు గనక నేతిగిన్నెఇస్తే మిల్లిగరిటెడు వేస్తారు. నాకు నెయ్యి ఎక్కువ వేస్కోందే అన్నం తిన్నట్టే ఉండదు. నువ్వు వెయ్యమ్మాయ్!" అన్నాడు. మా అమ్మ నవ్వుతూ ఇద్దరికీ వడ్డించింది. ఆయన అన్న మాటతో నాకు ఆయనమీద ఏర్పడ్డ పూజ్యభావంలో ఒక వంతు ఎగిరిపోయింది. ఏమీ మాట్లాడకుండా కూర్చున్నాను. వడ్డన జరిగిపోతోంది. వెంకటేశ్వర్లవారి వాగ్ధోరణి సాగిపోతోంది. "ఏమండీ ! మజ్జిగలోకి కొద్దిగా అన్నం పెట్టమంటారా అంది అమ్మ. 'అబ్బే వద్దమ్మా!!'అన్నాడు ఆయన. అమ్మ పెరుగుగిన్నె తీసుకొచ్చింది. స్వామివారు చూసీ చూడనట్టు పెరుగుగిన్నెకేసి ఓరకంటితో చూశారు.


"చూడమ్మా! నాకు మజ్జిగ ఎక్కువ కావాలి" అన్నాడు. 'పెరుగుఅంతా మా బావగారికి వెయ్యి. నేను మ జ్జి గ పో సు కుం టా ను' అన్నారు మా నాన్నగారు. 'అరే! పెరుగున్నదా! ఇంకేం..... ఇంకాస్త అన్నం వడ్డించమ్మా!" అని మరింత అన్నం పెట్టించుకుని పెరుగు వేసుకుతిని 'బ్రేవ్' మని

బిచ్చగాడు:అయ్యా మూడు రోజుల నుంచి పచ్చి మంచి నీళ్లు కూడా త్రాగలేదు. ఒక్కకానీ దయచేయండి.

ధనికుడు-అయ్యో పాపము నా దగ్గర కానిలేదే. నీకు యివ్వటానికి రూపాయి చిల్లర వుందా?

బిచ్చగాడు:చిల్లర లేదండి. నాకు రూపాయి యిచ్చేయండి. ఇకపైన మీరు యీ దారిలో పోవునప్పుడు నాకు కానీలు యివ్వ నవసరం వుండదు.

ఇ. ఆర్. విరలప్రసాద్ (బళ్లారి)



అనుభవించేవారు

త్రేనుస్తూ లేచాడు. తమలపాకులు వేసుకుని కాసేపు విశ్రయించాడు. పడుకొనేముందు అమ్మతో చెప్పాడు 'మధ్యాహ్నం టిఫెన్ ఉప్మా చెయ్యి'మని. ఆవిడ చేసిన టిఫెన్ కాఫీ స్వీకరించి 'మనవాళ్ళందర్ని చూసివస్తానురా!' అని మా నాన్నగారితో చెప్పి ఎదురుగాఉన్న వాళ్ళింటికి వెళ్ళాడు. ఆ ఎదురింటాయన మంచి పండితుడు. అన్నీ తెలిసినవాడు. వెంకటేశ్వర్లుగారు రెండు అంగల్లో అరుగుమీద కూర్చున్న ఆయన దగ్గరకు వెళ్ళి 'ధొమ్మ'ని బోర్లగిలా పడుకొని సాష్టాంగ దండ ప్రణామాలు ఆచరించి—గట్టిగా లెంపలు వేసుకొని—వంటినంటిన దుమ్ము దులుపుకొని ఆయన ప్రక్కనే ఉపవిష్టు అయ్యారు. ఎదురింటాయన ఈ అకస్మాత్ సంఘటనకు విస్తుబోయి అంతలోనే తేరుకొని ఆయన ఊరూ—పేరూ వివరాలు అడిగారు. వెంకటేశ్వర స్వామివారు వినయంగా సమాధానాలు చెప్పిన మీదట ఒక పావుగంటలో ప్రపంచ సమస్యలన్ని చర్చించి ఆయనచేత నాలుగు రోజులు మా ఇంట్లో గూడా ఆతిథ్యం స్వీకరించమని కోరేలాచేసి—ఎదురింటాయన దగ్గర సవినయంగా సెలవు తీసుకొని ఇంక తతిమ్మా ఇళ్ళకు బయల్దేరారు. అట్లా బయలుదేరిన పెద్ద మనిషి రాత్రి ఎనిమిదింటికి తిరిగి మా ఇంట్లో అడుగు పెట్టాడు. ప్రతి ఇంట్లోనూ మర్యాదగా పాలు ఇవ్వడంవల్ల తప్పనిసరిగా త్రాగాల్సి వచ్చిందనీ, అందుకని ఈ పూట భోజనం చెయ్యనని చెప్పాడు.,

అందరి బలవంతంవల్ల వెంకటేశ్వర్లు మా ఊళ్ళో ఒక నెల రోజులు మకాం వేశాడు. మొహమాటం లేకుండా తనకి ఏవేమి కావాలో అన్నీ చేయించుకుని తిన్నాడు. పిల్లల్ని—పెద్దల్ని అందర్ని మంచి చేసుకున్నాడు. చివరకు ఒక తెల్లవారు జామున మూ -ముల్లె సర్దుకొని—అందరిదగ్గరా వీడ్కోలు మా ఊరినుంచి నిష్క్రమించాడు [illegible] ఆయనకు ఆతిథ్యం ఇచ్చినా, పంచ భక్ష్య పానాలు పెట్టినా—జరిగిన తమాషా ఏమిటంటే ఆయన ఎవరో— ఎవరి తాలూకో మా ఊళ్ళో ఒకళ్ళకు అర్థం కాలేదు అంతే! ఆ సంఘటన అట్లా ఉండిపోయింది.

ఇట్లా అనుకోని అతిథులు మన గృహాలు పావనం చెయ్యడానికి విచ్చేస్తూ—అందరి ఆదరాభిమానాలు పొందటానికి ప్రయత్నిస్తూ ఎన్నాళ్ళు ఆ పూరి నీళ్ళు ప్రాప్తమో అన్నాళ్ళుఉండి చివరకు ఒక రోజున హఠాత్తుగా వెళ్ళిపోతారు మొహమాటంవల్ల మనం ఊరుకుంటే ఆ మహానుభావులు తన పర భేదాలను విసర్జించి—ఇంట్లో అన్ని వస్తువులను స్వంతవాటిలాగ వాడుకుంటూ ఉంటారు. చాలీచాలని అద్దె కొంపలూ — ప్రతి నెలా అప్పు చేసినా సరిపోని జీతంరాళ్ళు — నీళ్ళలాంటి చల్లా—పాలతో అవస్థ అనుభవిస్తున్న మధ్య తరగతి కుటుంబాలమీదకు నెలాఖరు సమయాన, ఈ అతిథులు అంతులేని ప్రేమాభిమానంతో దాడి చేస్తారు. అటువంటి ఆపత్సమయాలలో గృహస్థు ఏం చెయ్యడానికి పాలుపోక కాసేపు వేదాంతం చెప్పుకొని వైరాగ్యంలో పడతాడు. ఆ కాసేపయినా కూర్చోనివ్వక ఇంటావిడ అతిథి మర్యాదకు కావలసిన అవరాలు వెగైరాలకోసం ఆరాటపడిపోతుంది.


పూర్వపు రోజుల్లో అతిథులను గౌరవించేవారు. వాళ్ళు గూడా ఆ గౌరవాన్ని తిరస్కరించక నెలల తరబడి ఉంటూ ఉండేవారు. అట్లా వాళ్ళని పోషించడం పుణ్యమూ, పురుషార్థమూ అనుకొనేవారు. అంతవరకూ బాగానే ఉందికానీ—ఇప్పుడు వెనకటి రోజులు కావు ఆ అగ్రహారాలూ—జమీందారీలూ అన్నీపోయాయి. ప్రతివాళ్ళకు మిగిలింది ఇంక రెక్కలు మాత్రం. వాటితో భార్యాపిల్లల్ని పోషించుకోవడమే కష్టంగా ఉంది. అటువంటి రోజులలో అనుకోని ఈ అతిథుల ఆగమనాలు ఎంత ఇబ్బందిని కలిగిస్తాయో వాళ్లే గ్రహించకలగాలి.

[illegible]యినవాళ్లేకాక—మా పూరు వచ్చిన పెద్ద మనిషిలాగ ఊరూ — పేరూలేని మహానుభావులు గూడ విచ్చేస్తూ, కొన్నాళ్ళు గడిచినా గడిచినట్టే అని ఒకనెలో—రెండు నెలలో ఉండివెడుతుంటారు. ఇట్లా ఉండి వెళ్లేవాళ్ళల్లో తమకు ప్రీతికరమయిన వస్తువులను ఇంటాయన సమ్మతిలేకుండానే బొడ్డున దోపుకువెళ్లే మహానుభావులు అక్షౌహిణీ భైమంది. వాళ్ళు వెళ్ళాక చూసుకుంటే కలాలు—చేతి వాచీలు—కాస్త కూస్త రొక్కం మాయమవుతూ ఉంటాయి. ఇట్లా చేతివాటితనం ఉన్నవాళ్ళు ఎంతోమంది ఉన్నారు ఇట్లా వచ్చే అతిథులవల్ల అనేక బాధలుపడ్డ ఒకానొకాయన ఇంటికెవరన్నా రాగానే "ఓహో! వచ్చారా! ఏంపనిమీద వచ్చారేమిటి? ఊ—భోజనం చేశారా! చేస్తారా? ఆఁ—మా ఇంట్లో ఎక్కడ చేస్తారులెండి. ఏ హొటల్లోనే తింటారు. మాబోటి ఇళ్ళల్లో తింటారా? పోన్లే పాపం! ఎక్కడో అక్కడ వెళ్ళిరండి. ప్రొద్దెక్కింది" అని వాకిట్లో ఆయన్ను వాకిట్లోనే సాగనంపేవాడుట. ఆ వచ్చినాయన గనక కాస్త మొండిఘటం అయితే "అబ్బే అట్లా అంటారు ఏమిటండీ! మీ ఇంట్లో తినక ఎక్కడ తింటాను మీ కింతకోపం వస్తుందని తెలిస్తే, అసలు ఆ వెధవ హొటల్లో తినకనేపోదును ఏం చేస్తాం? ఆరోజు అట్లాంటిది. సరే! ఏమైనాసరే! ఇవ్వాళ తింటాగా. వడ్డించమనండి" అంటాడు యుక్తిగా. ఇంటాయనమటుకు తెలివితక్కువవాడా ఏమిటి? "ఆఁ అట్లా అంటారుగానీ — మీకు మటుకు తెలియదా ఏ[illegible]'' ఒక ఇంటి ఇల్లాలిని కాని సమయంలో కష్ట[illegible] పి[illegible]—! ఇట్లాంటి వాటికి మీరు ఒడిగట్టరని తెలియదూ! మీ మనస్సు నాకు తెలుసు. ఈ కాలయాపన ఎందుకు? పాపం. ప్రొద్దుపోయింది. వెళ్ళిరండి" అని కూర్చున్నాయనలేచి వాకిట్లోకి వస్తాడు. ఇంక ఆ అతిథి ఎంత మొండిఘటమయినా లేచి వెళ్ళక తప్పదు. ఒకవేళ లేవకపోతే ఇంటాయన రిక్షాను గూడా పిలుచుకొస్తాడు. ఆ ఇంటాయనకు 'పిసినిగొట్టు' అని పేరు వచ్చినా ఆయన సుఖపడుతున్నాడు. ఏదైనా అనుకోని సమయాలలో ఈ అతిథుల రాకలు చాలా బాధాకరమయినవి. అది ఆ వచ్చేవాళ్లే తెలుసుకొని గృహస్థులను బాధపెట్టకుండా తెలివిగా తప్పుకోవాలి. ఎన్ని వందలు వచ్చినా చాలని ఈ రోజుల్లో భగవంతుడు ప్రత్యక్షమయి "మీ ఇంట్లో నాలుగు రోజులు ఆతిథ్యం ఇవ్వండ్రా!' అని అరిచి గీపెట్టినా ఇవ్వలేని రోజుల్లో—ఈ చుట్టాల రాక ఎంత విచారించవలసిన విషయం? అది అనుభవించే వాళ్ళకే తెలుస్తుంది. ★

క్యూబాలో పరిణామాలు

క్యూబాను 1492.. లో క్రిస్టోఫర్ కొలంబస్ కనిపెట్టాడు. 1898 వరకూ క్యూబా స్పెయినుకు వలసప్రదేశంగా ఉండేది. ఆ సంవత్సరం లో అమెరికా స్పెయినును ఓడించి క్యూబాద్వీపాన్ని ఆక్రమించుకున్నది. 1901 లో క్యూబా స్వతంత్రమయిన రిపబ్లిక్ అయినా 1902 కి గాని అమెరికా ఆక్రమణ వదలలేదు. అంతేకాక 1906 నుంచి 1909 వరకు క్యూబా మళ్లీ అమెరికా అధీనంలోనే ఉంది.

1933 లో బాటిస్టా అధికారంలోకి వచ్చాడు. అతని ఆధ్వర్యంక్రిందనే క్యూబాకు (1940 లో) రాజ్యాంగమనేది ఒకటి తయారయింది. కాని 1944 నుంచి 1952 వరకూ అతను పదవి నుంచి విరమించుకొనవలసివచ్చింది. 1952 లో రాజ్యాంగాన్నే రద్దుచేసి క్యూబాకు 'ప్రెసిడెంట్' అయ్యాడు. రెండు సంవత్సరాల తర్వాత 'ఎన్నికలు' జరిపి 'ఏకగ్రీవంగా' తనే ఎన్నిక అయ్యాడు ఇతని పరిపాలన అమానుషంగా ఉండేది. పోలీసులు 19—20, వేలమందిని చంపివేశారని ప్రతీతి.



డా॥ జె. ఎం. కార్డోనా

క్యూబా ముఖ్యోత్పత్తి చక్కెర. సాగుబడిలో ఉన్న భూమిలో 56% వరకూ దీనికే ఉపయోగిస్తారు. దేశం మొత్తంమీద ఉన్న చక్కెర మిల్లులలో 61% క్యూబాకు, 39% అమెరికా పెట్టుబడిదార్లకు కేటాయించారు.

ఫీడెల్ కాస్ట్రో: ఇప్పటికి మూడు సంవత్సరాల క్రితం ఫీడెల్ కాస్ట్రో నాయకత్వంక్రింద ఒక విప్లవం బయలుదేరింది. బాటిస్టాపై 1959 జనవరిలో విజయం సాధించింది. కాస్ట్రోని చాలా కాలంవరకూ ఎవరూ ఎదిరించలేదు. కాని, మొదట అతని అనుచరులుగానే ఉన్న కొందరు ఆయనవిధానాలు నచ్చలేదని ఎదురుతిరిగారు. దీనికి తోడు కాస్ట్రో కమ్యూనిస్టురాజ్యాలతో స్నేహంచేయడం అమెరికాకు ఇష్టంలేకపోయింది. ఈ నెల కార్డోనా అనే అతని నాయకత్వం క్రింద కాస్ట్రో శత్రువులు క్యూబాపై 'దండెత్తారు'. చేయకపోయినా వీరికి అమెరికాలో కొందరి ప్రోత్సాహం ఉందనడంలో సందేహంలేదు. కెన్నెడీ చేసిన ప్రకటనలు ఈ అనుమానాల్ని బలపరుస్తున్నాయి.

కాస్ట్రో అధికారంలోకి రావడం ఒకవిధంగా చూస్తే అమెరికాఖండాల చరిత్రాంశాల పరిణామమే ననిపిస్తుంది. కెనడా, అమెరికా సంయుక్త రాష్ట్రాలెంత సంపన్నమైనవో క్యూబా, మెక్సికో, బ్రెజిల్, అర్జెంటినావంటి లాటిన్ అమెరికన్ దేశాలు అంత వెనుకబడి ఉన్నాయి. మొదటినుంచీ అమెరికా వాటివిషయంలో అవలంబించిన విధానం అసంతృప్తికరంగానే ఉంటూ వచ్చింది. లాటిన్ అమెరికన్ దేశాల వ్యవహారాలలో యూరోప్ రాజ్యాలేవీ కలుగజేసుకొనటానికి వీలులేదని అమెరికా అంటూ వచ్చింది. 1823 లో 'మన్రో సిద్ధాంతం' అనేది అమెరికా ప్రతిపాదించింది. దానిప్రకారం లాటిన్ అమెరికా దేశాలను 'సంరక్షించే' హక్కు ఒక్క అమెరికాకే (సంయుక్తరాష్ట్రాల ప్రభుత్వం) ఉంది.


ఒక శతాబ్దం పైగా అమెరికా విధానాలలో పెద్ద మార్పు ఏదీ రాలేదు. చివరకు, 1933 తర్వాత, ఫ్రాంక్లిన్ డెలానో రూస్‌వెల్ట్ పరిస్థితులు మరీ విషమించిపోతున్నాయని గ్రహించి 'గుడ్ నైబర్ పాలసీ' (Good neighbour policy) ని ప్రతిపాదించి లాటిన్ అమెరికా దేశాలకు అమెరికా తగినసహాయం చేయాలని నిశ్చయించారు. ఎన్ని నిర్ణయాలు చేసినా ఈ ప్రాంతంలో అమెరికా విధానంలో పెద్ద మార్పులు వచ్చే అవకాశం లేకపోయింది. ప్రపంచయుద్ధానంతరం 'ప్రచ్ఛన్న యుద్ధం' ప్రారంభమవడంతో ఉన్న అవకాశాలు కూడా తగ్గిపోయాయి. తనను ఎదిరించిన ప్రభుత్వాలనూ, ఉద్యమాలనూ, కమ్యూనిస్టులనే మిషతో పతనంచేయటానికి అమెరికా తోడ్పడుతూ వచ్చింది— ఈ సందర్భంలో అమెరికా కూడా చివరవరకు తన విధానం కొద్దిగా మార్చుకుంటూ వచ్చినదన్న విషయం గమనించతగ్గది.

[illegible] బాటిస్టావంటి 'నాయకుల' నే బలపరచేది; వారి సహాయంతో అమెరికన్ వ్యాపారసంస్థలు ఆ దేశాలలో సుస్థిరంగా నిలబడివి కాబట్టి. మొదటిరోజుల్లో కాస్ట్రో అంటే అమెరికాలో కొంత గౌరవంగానే ఉండేది. క్యూబాలో వారిచేతులలో ఉన్న పరిశ్రమలు జాతీయంచేసినప్పుడే ఈ రెండుదేశాలమధ్యా సంబంధాలు చెడిపోవటం ప్రారంభించాయి. ఆ తర్వాత కాస్ట్రో రష్యాతో అతి స్నేహంగా ఉండటం అమెరికాప్రభుత్వానికి ఏ మాత్రం పడలేదు. మధ్యతరగతి వర్గాలలో విప్లవం సాధించిన కాస్ట్రో తన ఉద్యమం కార్మికులదీ, కృషికులదీ అనడంతో కమ్యూనిజం ఈ దేశంలో చొచ్చుకుపోతుందన్న భయం కలిగింది.



ఫీడెల్ కాస్ట్రో

నేటిపరిస్థితులు ఏ పరిణామానికి దారితీస్తాయో చెప్పడం కష్టం. కృశ్చేవ్ క్యూబావిషయంలో యుద్ధానికి దిగరని కొందరి అభిప్రాయం. కమ్యూనిస్టులు లాటిన్ అమెరికా దేశాలకు సహాయం చేసినా, అవి ఎల్లకాలం తమ చేతిక్రింద ఉండవని అమెరికానాయకులు గ్రహించినప్పుడే ఈ సమస్య పరిష్కారమవుతుంది. ★



ఎకనామిక్సు క్లాసు జరుగుతోంది. లెక్చరర్ మూంచి మూడ్‌లో పాఠం చెపుతూన్నారు. చాలా మంది చెవులొక్క పెట్టి వింటున్నారు. పాఠంమీద మనస్సు నిలవనివాడు ఒక్క పార్వతీశమే!

"అబ్బ! ఏం అంతంతా మూర్తి!" పక్కనున్న రామ్మూర్తితో మెల్లిదిగా గొణిగాడు.

"........అతను వినిపించుకోలేదు.

"శ్రద్ధగావింటున్నావట్రా! తప్పుతావ్ జాగ్రత్త'

"ఏమిట్రా నీ సోది!—" మూర్తి విసుక్కున్నాడు.

"ఆ రెండో అమ్మాయిని చూడు ఎంత అందంగా వుందో!"

"ముందు పాఠం వినవోయ్. లెక్చరర్ మన గోల విన్నాడంటే—"

"తలనెరిసినవాడు—వాడికేం తెలుసోయ్ బ్యూటీ"

లెక్చరర్ బల్లమీద చిటికేశాడు. పైగా 'ష్' అని అన్నాడు కూడా.

"పరేయ్! మనల్ని లేపేటట్టున్నాడు జాగ్రత్త" రామ్మూర్తి భయపడ్డాడు.

"ఏడిశాడు" పార్వతీశం యీమాట పూర్తి చేయకముందే—

"ఏమిటి మాట్లాడుతున్నారు?" అనేనే అన్నాడు లెక్చరర్.

పార్వతీశం నీరసంగా లేచి నిలబడ్డాడు. తల నొప్పిగా వుందని ఖొంకాడు. లెక్చరర్ దెబ్బ తిన్నాడు. ఆయన పాఠం అతనికి తలనొప్పా? ఈ భావం లెక్చరర్‌కి స్ఫురించటం ఆలస్యం ఖస్సు మన్నాడు.

"అయితే బయటకు వెళ్ళవచ్చు"

"అలాగేనండి!"

దాంతో మరీ మండిపోయాడు లెక్చరర్. పార్వతీశం వెళ్ళిపోయిన తర్వాత పాఠమాపి అల్లాంటిఆకతాయివాళ్ళను గురించి ఓ పెద్ద లెక్చరిచ్చాడు

అవరు కాస్త యిట్టే అయిపోయింది. ఆయన విసుక్కుంటూనే వెళ్ళిపోయాడు.

"నీ పద్ధతేం నచ్చలేదు. పార్వతీశం" కాలేజినుంచి రూంకెళ్ళేటప్పుడు అన్నాడు మూర్తి. పార్వతీశం చిన్నగా నవ్వాడు.

"నీ గురించి పాఠం చెడడం చాలామందికి నచ్చలేదు."

"అసలీ ప్రపంచమే అంత! మనం కొందరికి నచ్చం. మనవిషయాలు కొందరికి నచ్చవు. ఒదిలెయ్! అంతమాత్రాన మనల్ని మనం మర



[మ]త్తు చేసుకోటం అసంభవం!"

"ఈమధ్య నువ్వు బాగా మారిపోయావ్" మూర్తికిది నచ్చలేదు.

పార్వతీశం సిగరెట్టు ముట్టించాడు.

"ఇదేమిటి? ఇదివరకు సిగరెట్టు పొగంటే వాంతులు చేసుకొనేవాడవు."

"'ఇదివరకు' గుర్తు చెయ్యకు మై డియర్ మూర్తి! అదంతా డార్క్ పీరియడ్! వెధవడి నల్లి లాగా నలిగిపోయాను. ఉక్కిరి బిక్కిరైపోయాను. నాకు స్వేచ్ఛ కావాలి. ఆనందం కావాలి. అందు కోసం మీకు పిచ్చి పనులనిపించే పనులన్నీ చేస్తాను. ఆ మాటకొస్తే చేసితీరాలి గూడా! సారీ! మరచి పోయా! నాకో పని ఉంది. వస్తా—బై బై" కొంత దూరం రామ్మూర్తితోపాటువచ్చి గిరుక్కున వెనక్కు తిరిగి వెళ్ళిపోయాడు పార్వతీశం.

రామ్మూర్తికిది మరీ విడ్డూరంగావుంది. పూర్తిగా మారిపోయాడు పాపం. వాడిదీ తనదీ ఒక వూరు. ఇద్దరూ యిప్పటివరకూ కలసి మెలసి చదువుకొన్నారు. ఇదివరకు పార్వతీశం బాగా చదివే వాడు. మంచి మార్కులొచ్చేవి. ఇప్పుడైతే పరీక్ష లకు గూడా ఎగనామం పెట్టటం నేర్చుకొన్నాడు. —ఇవన్నీ వాళ్ళ అమ్మా, నాన్నతో చెప్పాలనుకున్నాడు మూర్తి. వాడే తెలుసుకుంటాడులే అని ఉపేక్షిం చాడు.

పార్వతీశం వాళ్ళ అమ్మా, నాన్నకు ఒక్కడే! బాగా ఆస్తి వుంది. పల్లెటూళ్ళో చదువు పూర్త యిన తర్వాత కాలేజీ చదువుకోసం బస్తీకొచ్చాడు మూర్తితోపాటు. మొదట్నుంచి పార్వతీశం మన స్తత్వం కాస్త అమాయకంగా వుండేది. ఖర్చు చెయ్యటమన్నా, ఖాళీగా జాలీగా తిరగటమన్నా యిష్టముండేదికాదు. ఇప్పుడు అంతా తారుమార యింది. రెండో ఆటలు, నాటకాలు—నోట్లో ఎప్పుడూకాలే సిగరెట్లు—బడ్డీకొట్లో, హోటళ్ళో ఖాతాలు, ఖరీదైన బట్టలూ, హెయిరాయిల్సూ సెంట్సు—యివన్నీ చూస్తూంటే 'అప్పటి పార్వ తీశమేనా వీడూ!' అనిపిస్తుంది.

సెలవులకి తమ వూరెళ్ళినప్పుడు పార్వతీశం నాన్నగారు తన నడిగారు 'ఏమోయ్ మావాడి ఖర్చు కాస్త జాస్తి అయినట్టుంది"—అని. తనేదో సర్ది చెప్పాడు. పైగా చదివేది కాలేజీలో కాబట్టి ఆమాత్రం ఖర్చుండాలంటూ సమాధానపరిచాడు. "ఏం చదువులో—ఏం మాయో!" పార్వతీశం నాన్న గారు గొణుక్కుంటూ వెళ్ళిపోయారు.

రామ్మూర్తి రూంకొచ్చాడు. ముఖం కడు క్కుని బట్టలు మార్చుకొన్నాడు. ఫ్లాస్కులో కాఫీ తాగి అలా బజారువైపు వెడదామని బయలు దేరాడు. అంతలోనే పార్వతీశం ప్రత్యక్షమయ్యాడు.

"బజారు ప్రయాణమా! ఒక్క నిమిషం! నేనూ వస్తాను. నీతో చాలా విషయాలు మాట్లాడాలి" రామ్మూర్తి జవాబుకైనా నిలుపకుండా దొడ్లో కెళ్ళాడు. అరగంటవరకూ ఆతమ ఘుస్తాబు చేసు



కొన్నాడు. తర్వాత యిద్దరూ బజారు బయలు దేరారు

కాఫీ తాగి పార్కులో బైఠాయించారు.

"ఏవిటో చెప్పాలనుకొన్నావ్‌కదరా? ఏవిటది?" వయ్యారంగా సిగరెట్టు పొగ వదుల్తూన్న పార్వతీశాన్ని కదిపాడు రామ్మూర్తి.

"చాలా చెప్పాల్రా మూర్తీ. నువ్వు నా గురించి అనుకోవచ్చు. 'వీడేవిటీ యిం తలో యిలా ఊసరవెల్లిలా మారిపోవటమేవిటాని. నువ్వేకాదు మనూరు వాళ్ళంతా నీలాగే అనుకుంటారు. అసలు వీడు మన పారూగాడేనా అని ముక్కుమీద వేళ్ళేసుకొంటారు. తెలుసు, కానీ అలా అనుకొనేముందు మీరు నా విషయం కాస్త ఆలోచించాలి. ఎవడైనా ఉత్తినే హఠాత్తుగా మారిపోయాడంటే ఏదో కారణం ఉండాలిగా? నీ కదిచెప్పాలి. లేకపోతే అర్థం కాదు.

"నేనొక అమ్మాయిని ప్రేమించాను. నిజంగా ప్రేమించాను."

రామ్మూర్తి గుటకలు (లెక్కపెట్టుకుంటూ) మింగాడు!

"ఆడపిల్లలంటే ముఖం దాచుకొనే నేను ప్రేమించటమేవిటాని నువ్వు వండరవుతావ్. కాని నేను ప్రేమించాను. అందులోనూ మన క్లాసు మేట్ ఉషాదేవిని మనసారా—"

"ఆఁ—అంటే అగ్గిబరాటా!" మూర్తి ఉలిక్కిపడి పార్వతీశం మాట కడ్డుపడ్డాడు.

"అవును. అగ్గిబరాటా ఉరఫ్ ఉషాదేవినే ప్రేమించాను.

"వరేయ్ కాస్త ఆగరా! వూపిరి పీల్చుకోనివ్వు.'

"ఏడిశావ్. నువ్వెన్ని కోణంగి వేషాలైనా వెయ్యి. అయినాసరే. నా మనస్సులోని నాలుగు మాటలూ చెప్పక తప్పదు. నేను ప్రేమించాను. కాని ఆ అమ్మాయి విషయమే అంతు పట్టడంలా. ఆ మాటకొస్తే 'ఆడది అర్థం కాదన్నారు.' అయినా కొద్దిగా తెలుసుకొన్నాను. నేనంటే ఏకొద్దో అభిమానం ఆ అమ్మాయికుంది. అప్పుడప్పుడు నన్ను చూచి చిన్నగా నవ్వటమే దీనికి కారణం. ఇవన్నీ చెప్పి నీకు బోరెత్తించటం నా కిష్టంలేదు. చెప్పేదేదో టూకీగా చెప్తాను. మనం వెంటనే రూం మార్చేద్దాం."

"అదేవిట్రా పారూ! ఇంత హఠాత్తుగా!"

"నీకు తెలిచ్చావదులే యెంత చెప్పినా! ఇంకా నిన్ను మనూరు వాతావరణం విడిచిపెట్టలేదు."

"వరే పారూ! నువ్వెన్నైనా చెప్పు. నేమాత్రం ఆ గది వదిలిపెట్టి మరోచోట క్షణం వుండలేను. చక్కటిగాలి, దొడ్లో నుయ్యి, కాలేజికి దగ్గర—"

"తెలుసు నాకు. అన్ని సౌకర్యాలూ వున్నాయ్. నా మాట గూడా సాంతం విను మరి. ఉషాదేవి యింటిదగ్గర. అంటే సరిగ్గా ఆయింటిముందే ఒక రూం ఖాళీగా వుందని దర్యాప్తు ద్వారా తెలిసింది. అద్దె కాస్త ఎక్కువే అయినా పర్వాలేదు. ఇక్కడ నీ వంతెంతో అక్కడ కూడా అంతే యివ్వు. నిన్ను బాధ పెట్టను. పోతే, యిక కాలేజీ దూరం గురించి కదూ! ఈనెలాఖరులోగా సైకిలు ఎలగో కొనాలనుకొంటున్నాను. దానవసరంతో యీదూరం పెద్ద భారమనిపించదు."

"ఇప్పటివరకూ నువ్వెన్ని చెప్తూన్నా 'వూ' కొట్టటం నావంతయ్యిందిగాని—నేనొక్కటి అడగనిస్తావ్?" రామ్మూర్తి పార్వతీశానికి అడ్డుపడ్డాడు.

"సరే. తప్పకుండా!" కొత్త సిగరెట్టు ముట్టించాడు పార్వతీశం.

"మనం ఈ పాత రూంలోనే కాలక్షేపంచేస్తే వచ్చే నష్టమేమిటి?"

"వేశావ్! అక్కడే పప్పులో కాలేశావ్! మనమిక్కడే కూపస్థ మండూకంలా పడుంటే—ఉషాదేవితో యిప్పుడున్న ఈ కాస్త పరిచయం గూడా కొద్ది రోజుల్లో హారతి కర్పూరమవుతుంది. ఎవడో తలమాసిన వాడికే 'ఛాన్సు' దొరకొచ్చు. అదీగాక మనం అభిమానిస్తున్న వ్యక్తుల్ని వదిలెట్టి దూరంగా వుండటంకంటె కాస్త అంటిపెట్టుకొని అనుసరించటం చాలా తెలివైన పని."

"అయితే యింకే—చాలా నేర్చుకొన్నావ్!"

ఒకహత్యకేసులో సాక్షిగా వున్న వ్యక్తిని, లాయరు ఇలా అడిగాడు: హత్య జరిగిన రాత్రి మీకు వచ్చిన ఫోనులో వినబడింది ఆడగొంతుకో, మగ గొంతుకో చెప్పగలరా?

సాక్షి-మగగొంతు కండి?

లాయరు-మీ కెలా తెలుసు?

సాక్షి-మా ప్లీడరుగారు చెప్పారండి.

"కాదు! నేర్చుకోటమంటే నేనొప్పుకోను. దానంతటదే పుట్టుకొస్తుంది—ఇటువంటి విషయాల్లో మనకున్న మెదడే మనకు దార్ని చూపుతుంది."

"ఏదైతే నాకేంగానీ, రేపు మన పెద్దాళ్ళు యిదివరకు రూమెందుకు మార్చారంటె యీ ఉషాదేవికోసమేనని చెప్పమంటావా?", రామ్మూర్తి తాలూకు యీ అమాయకత్వానికి నవ్వుకున్నాడు పార్వతీశం.

"ఛా!ఛా! ఇటువంటిచిన్నవిషయాలలో ఆమెపేరెందుకుమధ్య! దోమ లెక్కువని, గాలి లేదని, పక్కింట్లో ఎవరో సంగీతసాధన చేయటంవల్ల చదువు సాగడం లేదని—సోమెనీ— కావలిస్తే యివన్నీ వాడేసేయి" చిన్నగా నవ్వుతూన్నాడు పార్వతీశం.

"మొత్తానికంతా ఆలోచించిపెట్టావన్నమాట."

"అప్పుడే కొత్త రూంకి అడ్వాన్సు కూడా యిచ్చాను. మనం మారటమే తరువాయి."

"సరే ....నాదేం అభ్యంతరంలేదురా పారూ!" రామ్మూర్తి చివరకు వప్పుకోక తప్పిందికాదు.

"గుడ్! మై డియర్ మూర్తీ! నువ్వు చాలా సహృదయుడివి. నన్ను అర్థం చేసుకొన్న ప్రబుద్ధుల్లో నువ్వు మొట్టమొదటివాడివి. 'థేంక్యూ'. అమాంతంగా రామ్మూర్తిని కౌగలించుకొన్నాడు పార్వతీశం."

* * *

కొత్త గదికివచ్చి అప్పుడే వారం రోజులుపైగా అయిపోయింది. ఇదివరకటిగదే నయమనిపించింది. ఇక్కడ దోమలెక్కువ, గాలి రావటానికి మార్గాలు తక్కువ, ఆ చుట్టుపక్కల యిళ్లల్లో ఎప్పుడూ ఏదో కీచులాట.

పాత గది మారటానికి ఏవైతే సాకులు దొరికాయో అచ్చం అవే యిక్కడ నిజమయ్యాయి. సాయంత్ర మయిదు గంటలు.

రామ్మూర్తి బజారువైపు బయలుదేరబోయాడు. ఉషాదేవి యింటిముందు సైకిల్ బెల్లు వుండి వుండి మ్రోగుతోంది. ఎవరాన్నట్టు కిటికీలోనుంచి తొంగిచూశాడు రామ్మూర్తి.

గుర్నాథం!! కాలేజి బెస్ట్ యాక్టర్!

కిందనొక కాలు, సైకిలు పెడలుమీద మరో కాలు వేసి వయ్యారంగా విలబడి సిగరెట్టు కాలుస్తున్నాడు. వంకీల జుట్టు, సన్నటిమీసం, కళ్ళజోడు, పంచె—లాల్చి పైన ఉత్తరీయం క్లుప్తంగా గుర్నాథం అలంకారం యిది.

"వరే పారూ!" రామూర్తి ఖంగారుగా పిలిచాడు. అప్పుడే స్నానం ముగించిన పార్వతీశం తువాలు వంటికి చుట్టుకొని హడావిడిగా వచ్చాడు. ఏమిటన్నట్టు మూర్తివైపు చూశాడు. రామ్మూర్తి కిటికీని చూపించాడు.

పార్వతీశం బిక్కమొగం పెట్టాడు.

"వాడు నాపాలిటి విలన్! ఉత్త నాటకాలరాయుడు. ఉషాదేవంటె పడిచస్తాడు. కథలవీ రాస్తాడుట. వీడి కథలన్నా, నాటకాలన్నా చెవి కోసుకొంటుందిట ఉషాదేవి! బుద్ధిలేకపోతేసరి" విసుక్కున్నాడు పార్వతీశం.

గుర్నాథం మళ్లీ బెల్లు కొట్టాడు. 'ఉషాదేవి గారూ!" పిలిచాడు గూడాను.

"వీడు చచ్చినా బాగుండిపోను!" పార్వతీశం పళ్ళు పటపట కొరికాడు.

ఉషాదేవి బయటకొచ్చింది. అతనితోపాటు అలా నడుచుకొంటూ పోయింది. పార్వతీశం కోపం కొద్దీ కిటికీరెక్క టప్పున మోగించాడు. రామ్మూర్తి వ్రేలు నలిగింది.

"ఛీ! ఛీ! ఇంతకోపమేమిటోయ్. మధ్య నా వ్రేలు నలకొట్టావ్."

"డామిట్—అందరూ వెధవలే! గొణుక్కుంటూ గదిలోకి వెళ్ళాడు పార్వతీశం.

కొన్ని నిమిషాలు గడిచాయి. బజారొస్తావాని అడిగాడు రామ్మూర్తి. 'నేరాను—కావలిస్తేనువ్వెళ్ళు' నీరసంగా జవాబిచ్చాడు. రామ్మూర్తి నవ్వుకొంటూ సైకిలుమీద బజారెళ్లాడు.

పార్వతీశం పైజమా షర్టు వేసుకొన్నాడు. అలా గణపతికొట్టు దగ్గరకెళ్ళి సిగరెట్లు కొన్నాడు. ఆ పక్కనే ఖాళీస్థలంలో ఒక వంతెనమీద కూర్చొని ఆలోచిస్తున్నాడు

ఉషకు గుర్నాధమంటే అభిమాన మెందుకు?

గుర్నాధం నటుడు! తను మాత్ర మెన్నిసార్లనుకో లేదు స్టేజీ ఎక్కాలని. అయితే కాలం కలిసి రాలేదంతే! వాడి మీసాలు ముద్దుగా సన్నగా వుంటాయి—తను మాత్రం మీసాలసలు వుంచుకోడు వాడు కథలు రాస్తాడు—ప్రయత్నిస్తే తనుమాత్రం తక్కువ తిన్నాడా ఏవిటి?—

ఛీ. ఈ ఆడాళ్లంతా పుత్తినే బొందలో పడతారు పైపై మెరుగులుచూస్తే చాలా? హృదయం చూడాలి మరి? ఇంతకీ గుర్నాధమెలాటివాడు? పైలా పచ్చీసు గాడంటారు కాలేజీ అంతా! మరలాటివాడితో యీ ఉషాదేవి తిరగడ మేవిటి?

"ఉష గుర్నాధాన్ని ప్రేమిస్తుందా?"

పార్వతీశం వళ్ళు మండిపోయింది

కాసేపు గుర్నాధంమీద విసుక్కున్నాడు. వాడే గనుక అడ్డు లేకపోతే యెప్పుడో ఉషని తనదాన్నిగా చేసుకొనేవాడు. ఎప్పుడైనా ఉషతో తనివితీరా మాటాడుదామంటె—యీ రోగ్—గుర్నాధం అంటిపెట్టుకొని తిరుగుతాడాయె. ఛీ ఛీ వెధవలంతా! పైగా మూర్తిగాడి కిదంతా నవ్వుగా వుంది. వాడికి తెలియదు తన అవస్థ

చీకటి పడ్డాంటే లేచాడు భోజనం చెయ్యబుద్ధిపుట్టలేదు. కాస్త కాఫీ సేవించి, సిగరెట్టు కాలుస్తూ రూంవైపు నడిచాడు. కొంతదూరం నడిచాడో లేదో తన కళ్లని అభినందించుకోక తప్పలేదు

ఉషాదేవి వంటరిగా వెడుతోంది!

పార్వతీశం వేగంపెంచి ఆమెను చేరుకున్నాడు.

"నమస్కారమండి" ఎంతమాటకారివాడైనా ఆమె ముందు వణకటం జరిగింది.

"నమస్తే"—చిలకలా కులుకుతూ అంది ఉష!

తర్వాత ఏం మాట్లాడాలో తోచిందికాదు పార్వతీశానికి.

ఏమిటి సంగతన్నట్టు ఉష అతనివైపు చూచింది.

"ఇవ్వాళ భోజనం చెయ్యలేదండి. అంచాత" (అయితే).

ఆమె నవ్వింది! ఇంతకీ యితను చెప్పేదేమిటి?

"అసలు చాలా రోజుల్నుంచి అదోలా వుంటున్నానండి"

"ఎందుకు?"

"మరేంలేదు ఏమిటంటే పరీక్షలు దగ్గరకు వడుతున్నాయి గదండి"

"అయితే"

"అయితే — అదేనండి యీమధ్య సరిగ్గా చదవటం గూడా లేదండి"

"మిస్టర్ మీరేం చెప్పదల్చుకొన్నారో టూకీగా చెప్పటం మంచిది."

అబ్బో! ఇలాంటే తనేం చెప్పగలడు???

"చూడండి" నాన్నాడు పార్వతీశం.

"ఏవిటి చూడమంటారూ?"

"అదే. .."

"అదే.....ఏవిటి" చివర్ని హేళనగా నవ్వింది. "నాతో మాటాడటానికే భయపడ్తున్నారల్లే వుంది. ఎందుకంత భయం? నేనూ మీలాటి మనిషినేగదూ! పైగా లెక్చరర్లనే దబాయించే మీరు ఒక ఆడపిల్లముందు, ఆడపిల్లలా వణికిపోటం, సిగ్గుపట్టం నాకేం నచ్చలేదు." మొగబ్బాయిలా మాట్లాడింది. పార్వతీశం తనని ఆడపిల్లకింద జమకట్టిందనకాస్కే అతని గౌరవం దెబ్బ తిన్నట్టు ఫీలయ్యాడు.

"ఏమి లేదండి"

"ఏమిలేకపోతే యిదంతా ఎందుకండీ" దీర్ఘం తీసింది.

"నన్ను చెప్పనిస్తేగా, చెప్పేదాన్ని టక్కున కక్కేస్తూంటే నేనెలా చచ్చేది. నే నిన్నాళ్లూ ఎకనామిక్సును పెద్దగా చదవలేదండి! ఆమాట కొస్తే సరిగ్గా నోట్సు కూడా రాయలేదు. అంచేత మీ నోట్సు"—

"ఇవ్వమంటారు, అంతేగా"

అంతేగాదు యింకా చాలా వుందనే అభిప్రాయాన్ని ప్రస్తుతానికి ఆపుకొని తలాడించాడు పార్వతీశం.

"ఏవండీ! నాకు తెలియ కడుగుతా! మీ మగవాళ్ళలో నోట్సులు రాసుకొనే వాళ్లే లేరటండీ!"

పార్వతీశం దెబ్బతిన్నాడు బేల మొగంపెట్టాడు.

ఒకావిడ (ప్రక్కింటామెతో): "ఏమండీ ఒక 10 నెలలుగా చూస్తున్నాను మీరు ఒక్కరోజైనా ఒక్కరికన్నా బిచ్చం పెట్టలేదు. కారణమేమిటో చెబుదురూ.

ప్రక్కింటామె: "ఆ, ఏముందిలెండి. "పుణ్యం కొద్దీ పురుషులు, దానంకొలదీ బిడ్డలు" అన్నారుగా. ఏజన్మలో ఎంత దానంచేశానో యిప్పటికి డజనుకు ఒకటి తక్కువగా ఉన్నారు. ఈ జన్మలో కూడా దానంచేస్తే పై జన్మకు సంఖ్య పెరుగుతుందని భయంచేత."

పి. అనసూయ (నాయుడుపేట)

"అయినా సరే! నా దగ్గరే తీసుకోవాలనివుంది. కదూ!"

ఆమె తెగింపుకు ఆశ్చర్యపోయి గంగిరెద్దులా తలూపాడు.

"సారీ! నా నోట్సు గుర్నాధానికిచ్చాను అతనిచ్చిన తర్వాత కావలిస్తే యిస్తాను. ఈలోగా మీరెక్కడైనా మగవాళ్ళ దగ్గరే ప్రయత్నిస్తారనుకొంటాను. అంచాత నా నోట్సుతో అంతగా పనుండదేమో . .ఏవంటారు?" తనేమంటాడు. ఈవిడగారి నోట్సే తనకు శరణ్యమా? కాకపోతే నోట్సు ద్వారానైనా కొంత యిది సంపాదించుకొందామంటె యిలా అడుగుతుందేవిటి? ఎవరోగాని మంచిపేరు పెట్టారు, "అగ్గిబరాటా."

"ఏవిటాలోచిస్తున్నారు! నన్నింకా ఏమి అడగాలని ఆలోచిస్తున్నారా?" నవ్వుతూ అడిగింది.

"అబ్బే యేంలేదండి."

"సరే. అయితే వెడతాను. కాని ఒక్కమాట. నా నోట్సుకోసమే మీరు కాసుకున్నార్నుంటె ఆవతల పరీక్షలు ఆగిపోవు! గుడ్‌నైట్" ఆమె వడివడిగా వెళ్ళిపోయింది.

పార్వతీశం రూం కొచ్చాడు నీరసంగా. మూర్తి చదువుకొంటున్నాడు. బట్టలైనా మార్చుకుండా వాలు కుర్చీమీద వాలిపోయేడు పార్వతీశం.

"భోజనం చేశావా?" మూర్తి అడిగాడు.

"లేదు."

"ఎందుకని"

"..............."

"అలా వున్నావే?"

"మూర్తీ! కాస్సేపు నన్ను మాటాడించకు. నా మనస్సేం బాగోలేదు."

ఇదంతా నా కెందుకన్నట్టు రామ్మూర్తి చదువుకోడంలో మునిగిపోయాడు. గంటలు గడిచాయి. రాత్రి పన్నెండయింది.

"లైటాఫ్ చెయ్యమంటావా? వుంచమంటావా?" మూర్తి అడిగాడు.

"ఆఫ్ చెయ్యి. నువ్వు పడుకో."

"మరి నువ్వు."

"నాకు నిద్ర రావటంలేదు"

రామ్మూర్తికిదేం అర్థంగాలా. దీపం ఆర్పి నిద్రపోయడు.

పార్వతీశం ఆలోచనల్తో కుస్తీ పడుతున్నాడు. తన నెంత యీసడింపుగా చూచింది ఉష! బుద్ధి చెప్పాలి ఇంతకీ తనను ప్రేమిస్తుందా? అయితే యీ వెధవ నోట్సు గురించి యింత వ్యాఖ్యానమెందుకూ? అయినా ఆడవాళ్ల ఉద్దేశ్యాలు పోపట్టాన అర్థంకావు.

ఇటువంటి విషయాల్లో జాప్యం పనికిరాదు. తాడో పేడో వెంటనే తేల్చుకోటం మంచిది.

పార్వతీశం ఉషకోసం ఒక ఉత్తరం రాశాడు. రేపు ఉదయానికి అటో యిటో తేల్చుకోవాలని నిశ్చయించుకొన్నాడు.

తెల్లవారింది. రాత్రల్లా నిద్రలేకపోవటంవల్ల పార్వతీశం [illegible] ఎర్రవడ్డాయి. కుర్చీ పక్కనే డజను ఖాళీ బర్కిలీ పాకెట్టులు, రెండు అగ్గిపెట్లు — ఇవన్నీ చూచిన రామ్మూర్తి గుండె పగిలినట్టయింది

"ఇంతకీ నీ ఆలోచనేమిటో చెప్పకూడదా పారూ? ఎందుకిలా మధనపడ్తావ్"


"ఇవ్వాల్టితో అటో యిటోరా మూర్తీ! రేపట్నుంచి మామూలు పార్వతీశాన్నయిపోవటం ఖాయం. సరా!" నవ్వాడు పార్వతీశం.

ఇద్దరూ స్నానాలు వగైరా ముగించుకొని బట్టలేసుకొన్నారు. ఇంతలో గుర్నాధం ఉష గుమ్మం ముందు ప్రత్యక్షమయ్యాడు. సైకిల్ బెల్లు మోగించాడు. ఎందుకన్నట్టు ఉష బయటకొచ్చింది. ఏం జరుగుతుందో చూడ్డానికి మిత్రులిద్దరూ కిటికీ దగ్గర జేరారు.


గుర్నాధం ఉషకి వివరిస్తూ అన్నాడు.

"మనస్సులోంది చెపుతూన్నా ఉషా! నిన్ను

(46-వ పేజీ చూడండి)



పిల్లలందరికీ ఇష్టం
బ్రౌన్ అండ్ పాల్సన్‌వారి బ్లామాంజి



బ్రౌన్ అండ్ పాల్సన్
సువాసనగల కార్న్‌ఫ్లవర్

బ్లామాంజి నోట్లో వేయగానే కరిగిపోయే అత్యుత్తమ ఫలాహారము. దీనిని మీరు బ్రౌన్ అండ్ పాల్సన్‌వారి సువాసనగల కార్న్‌ఫ్లవర్‌తో చేస్తే సర్వదా భోగ్యమైన వవం సిద్ధం. ఎందుచేత ననగా బ్రౌన్ అండ్ పాల్సన్‌వారి కార్న్‌ఫ్లవర్ మెత్తని సమాన చిక్కదనముగా మిశ్రమ మగును. ఏమాత్రమూ ముద్దగా కరుడు కట్టదు. అది 6 రుచికరమైన సువాసనలలో లభించుచున్నది. వనిల్లా, రాస్‌బెర్రీ, కారమెల్, స్ట్రాబెర్రీ, పైనాపిల్



బ్రౌన్ అండ్ పాల్సన్‌వారి ఇతర వివిధ రకములు, పేటెంట్ కార్న్‌ఫ్లవర్, రైన్లీ వెరైటీ కస్టర్డ్స్, కస్టర్డు పౌడరు.

బ్రౌన్ అండ్ పాల్సన్
ఫ్లేవర్డ కార్న్‌ఫ్లవర్

కార్న్ ప్రాడక్ట్స్ కొ., (ఇండియా) ప్రయివేట్ లి.,



ఉచితం: ఉత్సాహకరమైన కొత్త ఫలహారముల ఉచిత పుస్తకము కోసం ఈ కూపన్, పూరించి పంపండి. ఇంగ్లీషు, హిందీ, తమిళం, తెలుగు, గుజరాతీ, మలయాళం, మరాటీ, ఉరుదు. లేక బెంగాలి భాషలలో లభించును. (అక్కర్లేని భాషను కొట్టివేయండి.)

తపాలా ఖర్చుల నిమిత్తం 25 న. పై. తపాలా బిళ్లలను నేను ఇందుతో పంపితిని.

శ్రీ. శ్రీమతి, కుమారి..........................
....
దిరునామా..................................
....

డిపా. నం. APW-5
కార్న్ ప్రాడక్ట్స్ కొ. (ఇండియా)
ప్రైవేట్ లిమిటెడ్.
పోస్టుబాక్సు నం 994, బొంబాయి 1
ఈ బహుమతి భారతదేశంలో మాత్రమే

భారతదేశంలో ఏజెంట్లు: ప్యారి & కం. లి.

కాటుక పుల్లలు

రాధా రాఘవ్

అనాదికాలంనుంచీ అందానికీ, అలంకారానికీ కాటుక ప్రధానవస్తువుగా పరిగణింపబడుతోంది. అందానికి తోడు అలంకరణ ఉన్ననాడే అందం రాణిస్తుంది. అందవిహీనులు తాము అందంగా లేమని బాధపడేకంటే ఉన్న అందాన్నే ఆకర్షణీయంగా కనిపించేలా చేసుకోడానికి ప్రయత్నించాలి. ఆమధ్య కాటుక పెట్టడం కొన్ని రోజులు మానేసినా యీమధ్య మళ్ళీ మొదలుపెట్టారు. కాటుక రేఖలు తీర్చిదిద్దితే కళ్ళు అందంగా కనిపిస్తాయి.

కాటుక అనేకరకాలుగా పెడుతున్నారు. కొంతమంది కంటిచివరనుంచి గీతలా పెడ్తారు. కొంతమంది ఆ గీతను పైకి కనుబొమ్మల దగ్గరకు తీసుకెళ్తారు. మరికొంతమంది క్రిందకు వంచుతారు. కాని కంటి చివరలనుంచి కొంచెం పొడుగే వచ్చేలా తీర్చిదిద్దితే, కళ్ళు సహజంగా పెద్దవిలా కనుపిస్తాయి. కాటుక యిలా గీతలా రావడానికిగాను కొంతమంది చీపురు పుల్లలు, హెయిర్ పిన్సు, సూదులు మొదలైనవి ఉపయోగిస్తూ వుంటారు. కాని యివి చాలా ప్రమాదమైనవి. ఒక్కొక్కసారి కంట్లో గుచ్చుకుని కంటికి హాని కలగొచ్చు. ఇప్పుడు నేను చెప్పే కాటుక పుల్లలు తయారు చేసుకున్నట్లయితే యీ బాధ తప్పుతుంది. కళ్ళకు సులభంగా పెట్టుకోవచ్చు.

కాటుక తయారుచెయ్యడం అందరకూ తెలిసే ఉంటుంది. కాని నాలాంటివాళ్ళు కొంతమంది ఉంటారుగదా అన్న ఉద్దేశ్యంతో మళ్ళీ ఒకసారి చెప్తున్నాను. కాటుకను చాలా రకాలుగా పెడ్తారు. నేను చెప్పేది కరక్కాయ కాటుక. కరక్కాయలు తీసుకొచ్చి పై బెరడుతీసి ఎండబెట్టాలి. బాగా ఎండినతర్వాత మెత్తగా నూరి వస్త్రఖాళితం చెయ్యాలి. ప్రత్తి తీసుకొచ్చి, అందులో యీ కరక్కాయపొడుంపెట్టి, ఆముదముతో వత్తిలా చెయ్యాలి. ఈ వత్తులను ఒకటి రెండు రోజులు ఆముదములో నానబెట్టాలి. ఒక పళ్ళానికి నామ సుద్దరాసి ఆరనివ్వాలి. మూడు రాళ్ళుతెచ్చి వాటిమీద యీ పళ్ళెంపెట్టి, పళ్ళెంలో కాసిని నీళ్ళు పొయ్యాలి. క్రింద ప్రమిదలో ఆముదంపోసి, నానబెట్టిన వత్తివేసి వెలిగించాలి ఆ పళ్ళానికి కాటుకబాగా ఆరిన తర్వాత తీసి జాగ్రత్త పెట్టుకోవాలి. ఆముదము, నీరు అయిపోయినప్పుడల్లా, ఇంకొంచెం పోస్తూ ఉండాలి. ఈవిధాంగా ఎంత కావలిస్తే అంత కాటుక తయారుచేసుకోవాలి.


ఇప్పుడిక కాటుకపుల్లలదగ్గరి కొద్దాం. తాజా వెన్నను తీసుకుని మందంగా గోడమీద పూయాలి. ఒక పది పన్నెండు గంటలు అలా ఉంచేసరికి వెన్నలోని నీరంతా పోతుంది. అప్పుడు పైపై వెన్నను, గోడకు దగ్గరగావున్న వెన్ననూ, తీసిపడేసి మధ్య వెన్నను మాత్రమే ఉపయోగించాలి. (పైపూతమీద దుమ్ము పడటానికి ఆస్కారముంది కనుకనూ, మొదటి పూత సున్నానికి దగ్గరగా ఉంది గాబట్టీ ఆ వెన్నను ఉపయోగించకూడదు)

ఈ వెన్న, పచ్చకర్పూరం, కాటుక పొడుం— మూడూ పళ్ళెంమీదవేసి మెత్తగా నూరాలి. అలా నూరుతూ దానిమీద ఏ పదిపదిహేను చెంబుల నీరో పొయ్యాలి. రెండు మూడు అంగుళాల చీపురు పుల్ల తీసుకుని, దీనికి ఒక చివర ఈ కలిపిన కాటుక ముద్దను ఉండలా నొక్కాలి. కాటుకరేఖ సన్నగా రావాలి అనుకుంటే ఆ ఉండ చివర పెన్సిలు మొనలా షేప్ వచ్చేలా—మనకు కావల్సినవిధంగా నొక్కాలి. ఆరిన తర్వాత ఆ పుల్లను ఏ భరిణిలోనో, సీసాలోనో జాగ్రత్త పెట్టుకోవాలి. ఒకో కాటుకపుల్లా మూడేసి నెలలు వస్తుంది.

కాటుక పెట్టుకున్నప్పుడల్లా, పుల్లచివర ఉన్న కాటుకఉండను కనురెప్ప వెంట్రుకలకు తగలనిస్తే అవి నల్లగా అందంగా కనిపిస్తాయి. కావాలనుకున్నవారు కనుబొమ్మలను కూడ వీనితో దిద్దుకోవచ్చు. బజారులో ఐలేష్ మేకప్ అని, కాటుక పెన్సిల్సు లాంటివి అమ్ముతూ ఉంటారు. బోలెడు ఖరీదుపెట్టి అవి కొనుక్కునేకంటే, కళ్ళకు పెట్టుకునేవి గాబట్టి స్వహస్తాలతో మనం తయారు చేసుకోవడం మంచిది. ★

ఎప్పుడూ ఇంతే 83

శంకర్





రాశిఫలాలు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

10-5-1961 బుధవారము మొదలు
16-5-1961 మంగళవారము వరకు

మేషం :

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ప్రస్తుతం మీ శక్తి యావత్తు క్రొత్తవారిని మెప్పించటానికి వినియోగించవలసి వస్తుంది. సాధారణ విషయాలలో కలహాలు వస్తూ ఉంటవి. ధనాదాయం సమృద్ధిగానే ఉంటుంది. శుభ సంతోష కార్యాలలో ఖర్చుపెట్టవలసి వస్తుంది. కొన్ని విషయాలలో ఆడంబరము, హోదా కొంతవరకు తగ్గినట్లు తోచినా, చీకు చింతలు లేకుండా గడవగలుగుతారు. ప్రయాణాలు చేయవలసి వస్తుంది. మీరు ఎన్నివిధాల మార్పులు జరుపుకుంటున్నా వృత్తిలో శ్రమ మాత్రం తప్పదు. ఎవరు మీతో ఏ విషయం ప్రస్తావించినా తటస్థంగా సమాధానం చెబుతూ మీ గౌరవాన్ని నిలుపుకొనటం అవసరం. కుటుంబ కార్యాలలో మీ బాధ్యతలు చాలావరకు తగ్గుతవి. తూర్పు, ఉత్తర దిక్కుల నుంచి ధనలాభము, సంతోషవార్తలు వస్తవి. 11, 12 తేదులలో అధికారులు మొదలయిన వారితో సమావేశం, విలువగల వస్తువులు కొంటారు.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

ఈ సమయంలో ఒక కార్యం సాధించాలంటే మంచితనంకన్నా పట్టుదల ప్రధానం అవుతుంది. ఖర్చులకు వెనుకాడతగిన సమయంకాదు. మంచి వారితో సహవాసం చేస్తారు. మీ అవసరాన్నిబట్టి ముఖప్రీతిమాటలు చెప్పేవారు ఉంటారు. సమయానుకూలంగా మీ అంతస్థును నిలబెట్టుకుంటూ నిబ్బరంతో వ్యవహారాలలో మెలగటం అవసరం అవుతుంది. బంధువులు మాత్రం పైకి మంచిగానంతో ఉన్నట్లు కనపడినా అభిప్రాయాలు కలువవు. వినోద కాలక్షేపాలలో పాల్గొంటారు. ముఖ్యంగా మీ ఆరోగ్యం సంతృప్తికరంగా ఉంటుంది. వాహనాలు ఎక్కటం, యంత్రాలు ఉపయోగించటం వంటి పనులలో జాగ్రత్తగా ఉండండి. వారాంతంలో ఆందోళనకరమైన వార్తలు తెలుస్తవి. 15, 16 తేదులలో ధనప్రాప్తి, వృత్తిలో గౌరవము, శుభవార్తలు, అధికారుల మైత్రి.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఈ సమయంలో తొందరపడి అధికారాన్ని ప్రయోగించటం మంచిదికాదు. బాధ్యతలు పెరగటంవల్ల విసుగుదల, విరక్తి కలుగుతూ ఉంటుంది. తిరిగి వెంటనే అభిప్రాయం మార్చుకుంటారు. బాహ్య విషయాలలో గౌరవం పొందగలుగుతారు. మీరు ఏ పని నిమిత్తం మీ శక్తిని, డబ్బును కూడబెడతారో అవి అందుకు మాత్రం ఉపయోగపడవు. మొదట్లో ఒక పని ప్రారంభించి మధ్యలో మరొక పనిలో దిగవలసి వస్తూ ఉంటుంది. రావలసిన డబ్బును నమ్ముకుని ముందుగా ఏ కార్యము ప్రారంభించవద్దు. కోర్టు కచేరీలలో అనుకూలత ఉంటుంది. కుటుంబంలో ప్రతి చిన్న విషయము భారంగా ఆలోచించవలసి వస్తుంది. ప్రయాణాలు మార్చుకోవలసి వస్తుంది. లెక్కలు, వ్యవహార పత్రాలు మొదలైన వాటిలో పొరపాట్లు రాకుండా చూచుకోనండి. 12, 13 లలో వస్తువులు పోగొట్టుకొంటారు. పనులలో అతి శ్రమ.

> **గ్రహస్థితి**
>
> మేష, వృషభాలలో సూర్యుడు, వృషభంలో బుధుడు, కర్కాటకంలో అంగారకుడు, సింహంలో రాహువు, మకరంలో గురు, శనులు, కుంభంలో కేతువు, మీనంలో శుక్రుడు, కుంభ మీన, మేష, వృషభాలలో చంద్రుడు.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ఈ వారం ధన సంబంధమైన చిక్కులు తగ్గిపోతవి. దేహశ్రమ మాత్రం ఉంటుంది. కాని, మానసికంగా ప్రశాంతత కనుపిస్తుంది. మిమ్ములను గురించి అపవాదులను లేవతీయగలవారు ఉన్నారనే విషయం మరువవద్దు. వృత్తి ఉద్యోగాలలో అధికారుల ప్రాపకం సంపాదించగలుగుతారు. ఉష్ణ సంబంధమైన బాధలు కనుపిస్తూ ఉంటవి. ఫలితం కోసం ఎదురుచూడకుండా గౌరవం నిలబెట్టుకొనటమే ప్రధానంగా భావించవలసిన సమయం. ఈ సమయంలో యితరుల చేతికి పోయిన డబ్బు కాని, వస్తువులు కాని సక్రమంగా తిరిగి వస్తవని నమ్మవద్దు. వారాంతంలో మీ తొందరపాటు వల్ల మార్గంలో ఉన్న వ్యవహారం చెడిపోతుంది. ప్రయాణాలు చేస్తారు. 10, 11 లలో దైవకార్యాలు, ఇష్టవస్తుప్రాప్తి, అలసట.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

మీ చుట్టు ఉన్నది గొప్పవారు కావటంవల్ల మీరుకూడా కొంతవరకు అంతస్తును నిలబెట్టుకొనవలసి వస్తుంది. ఆలోచించుకునే వ్యవధి లేకుండా కార్యభారం పైన పడుతూ ఉంటుంది. దైవానుగ్రహంవల్ల పదిమందిలో మాట దక్కించుకుంటారు. కుటుంబంలో సుఖం లభిస్తుంది. దూరప్రయాణాలు చేయవలసి వస్తుంది. సాహస కార్యాలు చేసి నిగ్రహించుకొనగలమనే ధైర్యం క్రమంగా తగ్గుతుంది. ఇండ్లు, భూములు మొదలయినవాటికి సంబంధించిన పనులు గాని, వ్యవహారాలు గాని చురుకుగా ఒక పద్ధతిలో జరుగవు. అంచనాకు మించిన ఖర్చులు, శ్రమ కనుపిస్తుంది. అధికారులవల్ల ఆదరాభిమానాలు లభిస్తవి. ఆరోగ్యభంగం ఉండదు. కాని సుఖం కనిపించదు. మీరు అనుకున్నదానికంటె అధికంగా ఫలితం కనుపిస్తుంది. 14, 15 తేదులలో గౌరవ ప్రాప్తి, లాభవార్తలు, ఖర్చులు.

* * *

కన్య :

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా)

అన్నివిధాలా ఉత్తమమైన సమయం. ఏ పనిలో ప్రవేశించినా మీ మాటకు ఎదురు ఉండదు. సంఘంలో పలుకుబడి పెరుగుతుంది. మనోధైర్యం బాగుంటుంది. వ్యవహార రంగంలో ప్రతిబంధకాలు తొలగి ఫలితం పొందగల అవకాశాలున్నవి. వృత్తి వ్యాపారాలలో మీ శక్తిని పరీక్షించే సంఘటనలు కలుగుతవి. బుద్ధిబలంతో మీ పనులను సాగించగలుగుతారు. ఇతరుల మోసాలు మీమీద పనిచేయజాలవు. వారం ఆరంభంలో ఆగిన

పనులు రెండవ భాగంలో చురుకుగా జరుగుతవి. నీచులతో కలహాలు క్రమంగా సర్దుబాటు అవుతవి. ఉత్తర పడమర దిక్కుల నుంచి ఆశ్చర్యకరమైన వార్తలు తెలుస్తవి. పిల్లల ఆరోగ్యం సరిగా ఉండదు. వారాంతంలో స్నేహితులకు సహాయం చేయవలసి వస్తుంది. సంచారం అధికంగా ఉంటుంది. 11, 12 లలో శుభ సూచనలు, అధికారుల ఆదరణ, ధనలాభం

* *

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

మీ వృత్తి వ్యాపారాలలో కొన్ని విషయాలలో మార్పులు కనుపిస్తవి. క్రొత్తవారితో స్నేహ సంబంధాలు ఏర్పరచుకోవలసి వస్తుంది. ఖర్చులు అధికంగా ఉంటవి. శుభ పుణ్యకార్యాలు విశేష ప్రయత్నంతో చేయగలుగుతారు. ఈ సమయంలో మీ మిత్రులు చెప్పే సలహాలు మీ శక్తికి మించినట్లు తోచటంవల్ల వినియోగించుకోలేకపోతారు. మీ సొమ్ము తిని పరోక్షంలో మిమ్ములనే హేళన చేయగలవారు ఉంటారు. వస్త్రాలు, ఆభరణాలు మొదలయినవి కొనే ప్రయత్నాలు విరమించుకోవలసి వస్తుంది. లాటరీ, చట్టా వ్యాపారం వంటి పనులలో దిగటం మంచిదికాదు. ప్రయాణాలు లాభకరంగానే ఉంటవి. కాని, సౌఖ్యం మాత్రం ఉండదు. ఇతరులకు అప్పులు ఈయటం వంటి పనులలో ముందే జాగ్రత్త పడటం అవసరం. 13, 14 లలో దుర్వార్తలు, బంధు విరోధం, యంత్ర సంబంధమైన పనులలో జాగ్రత్త అవసరం

* * *

వృశ్చికం:

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ సమయంలో మీకు కావలసినది ముఖస్తుతి మాటలు కాదనీ, కార్యరంగంలో సాటివారి సహాయం ముఖ్యమనే విషయాన్ని గ్రహించేవారు దొరకరు. ప్రతి విషయంలో స్వశక్తితో నిలబడవలసి వస్తుంది. ముందు ఎప్పుడో జరుగవలసిన పనులకు ఈ సమయంలో ప్రయత్నాలు, డబ్బు పెట్టుబడి పెట్టవలసిన అవసరము కనుపిస్తుంది. బంధు మిత్రులవల్ల లభిస్తుందనుకున్న ధనసహాయం నిరుపయోగం అవుతుంది. కుటుంబంలో శాంతి సుఖం లభిస్తవి. మీ ఆరోగ్యం ఇంతకుముందుకన్నా మేలుగా ఉంటుంది. వృత్తిలో శ్రమపడి అభివృద్ధిని సాధిద్దామనుకుంటారు. కాని సాగకపోవచ్చు. జాగ్రత్తగా ముఖ్యమైన బాధ్యతలను నెరవేర్చుకోగలుగుతారు. 10, 11, 12 తేదులలో శుభవార్తలు, వినోద సంబంధమైన కార్యక్రమాలు, ధనలాభం.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా)

మీ స్వంత విషయాలలో అనేక ప్రతిబంధకాలు ఎదురు వస్తున్నా, ఇతరుల విషయంలో శ్రద్ధతో పనిచేయ గలుగుతారు. నౌకరులు మొదలయినవారిమీద వదలిన కార్యక్రమాలలో పొరపాట్లు రాగల అవకాశా లున్నవి. ఇతరుల వద్దనుంచి రావలసిన ధనం సకాలంలో అందుతుంది. పిల్లల ఆరోగ్యం బాగుండదు. ఇతరులతో జాయింటుగా చేయు పనులలో అవక తవకలు కనుపించి నిదానంగా సర్దుబాటు అవుతవి. పట్టుదలలు అధికం కావచ్చు. సాధారణంగా ఏ విషయంలోను ఒకరిని గురించి మరొకరితో ప్రస్తావించతగిన సమయం కాదు. బంధుమిత్రులతో వచ్చిన తగాదాలు క్రమంగా సర్దుబాటు అయి మనశ్శాంతి లభిస్తుంది. 14, 15, 16 లలో ఆదాయ వృద్ధి, చేస్తున్న పనులలో అకస్మాత్తుగా సందేహాలు, సంచారం.

*

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం ధనిష్ఠ 1, 2 పా)

ఎవరితో ఏ విషయం మాట్లాడినా స్పష్టంగా ఉండటం మంచిది. ఈ సమయంలో మీరు ముందుకు వెళ్లటానికీ, వెనుకకు రావటానికి అవకాశంలేని సలహాలు చెప్పేవా రుంటారు. ఆదాయం సంతృప్తికరంగా ఉంటుంది. ఇంతకుముందు ఏర్పడిన చికాకులు, ఆందోళన క్రమంగా తగ్గిపోయి చురుకుగా కార్యక్రమాలు నిర్వహించుకో గలుగుతారు. మిమ్ములను బలవంతపెట్టి తమ మాట ప్రకారం నడిపించటానికి ప్రయత్నించే మనుష్యులతో జాగ్రత్తగా ఉండండి. వృత్తి వ్యాపారాలలో మీ మాట చెలామణి అవుతుంది. పుణ్యస్థలాలకు ప్రయాణం చేయవలసి వస్తుంది. కార్యభారం తగ్గించుకుని ప్రశాంతంగా ఉండగలుగుతారు. పడమర దిక్కునుంచి లాభవార్తలు తెలుస్తవి. 15, 16 లలో కార్యసిద్ధి, అధికారుల ఆదరాభిమానాలు లభిస్తవి.

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

మీకు ఈ వారం ఉత్సాహవంతంగా ఉంటుంది. కుటుంబ ఆర్థిక స్థితులు క్రమంగా వృద్ధి అవుతవి. ఒకటి, రెండు సందర్భాలలో కార్యభంగ సూచనలు కనుపించినా చింతించవలసిన అవసరం ఉండదు. సంఘంలో గౌరవం పెరుగుతుంది. రకరకాల మనుష్యులతో నిగ్రహంతో వ్యవహరించ గలుగుతారు. స్నేహితులకు సహాయం చేయగలుగు

[illegible]

బంగారు ధర వారం మొదటి భాగంలో పెరిగి 14 పైగ అకస్మాత్తుగా తగ్గవచ్చు. వెండి ధర తేజీలో నిలకడగా ఉంటుంది. పసుపు ధరలో కొంచెం మందీ వస్తుంది. ప్రత్తి ధరలో హెచ్చుతగ్గు లుండవు నూలు ధరలో మందీ వచ్చి పెరుగుతుంది. కందులకు గిరాకీ వస్తుంది. శనగల ధర క్రమక్రమంగా పెరుగుతుంది.

వేరుశనగపప్పు ధరలో ఆరంభంలో తేజీ కనుపించినా వారాంతంలో తగ్గుతుంది. నూనె ధర నిలకడగా ఉంటుంది. నూవులనూనె ధర కొద్దిగా తగ్గినిలుస్తుంది. మిర్చికి గిరాకీ రాగల అవకాశా లున్నవి. చింతపండుకు ధర పెరుగుతుంది. బెల్లం ధరలో కొద్ది మందీ వస్తుంది.

తారు. కుటుంబంలోనివారి ఆరోగ్యం బాగుండదు. వారం రెండవ భాగంలో కుటుంబంలో ఖర్చులు బాగా పెరుగుతవి. నరములయందు శిరస్సుకు సంబంధించిన అవయవములలోను ఉష్ణాధిక్యతవల్ల బాధలు కనుపిస్తవి. చిన్న చిన్న విషయాలలో పోటీలు వస్తవి. ఉద్రేకాన్ని తగ్గించుకుని కార్యసిద్ధి పొందగలుగుతారు.

* *

మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

ఎవరివల్ల ఏవిధంగా పొరపాటు జరిగినా సరిపెట్టుకోవలసినభారం మీమీదనే ఉంటుంది. అనేక పనులు ఒక్కసారిగా చేయవలసి వస్తుంది. మొత్తంమీద ఉత్సాహంతో నెరవేర్చ గలుగుతారు. విరుద్ధ అభిప్రాయాలు గల మనుష్యులను నేర్పుతో ఒక పద్ధతికి తీసుకురాగలుగుతారు. ప్రయాణాలు సుఖంగానే జరుగుతవి. అధికారులతో పేచీలు రాగల సూచనలున్నవి. ఖర్చులు విశేషంగా ఉంటవి. కాని, ఆయాసమయాలకు తగినట్లు ఆదాయం లభించటంవల్ల మొదట్లో కలిగిన ఆదుర్దా తగ్గిపోతుంది. ముందు ముందు జరుగవలసిన పనులను గురించి రకరకాల యోచనలు చేసి ఒక నిర్ణయం చేయగలుగుతారు. సంఘంలో మీ అంతస్తు పెరుగుతుంది. పిల్లల ఆరోగ్యం సరిగా ఉండదు. వారాంతంలో మిత్రులవల్ల నిష్ఠురాలు వస్తవి. ప్రయాణ సూచన లున్నవి. 10, 11 లలో గౌరవప్రాప్తి, బంధు విరోధం, లాభవార్తలు. ★





దూరపు కొండలు

సింగరాజు రామచంద్రమూర్తి

> "ఒక నగ్నసత్యాన్ని గుర్తించాను - పల్లెలు పట్నాలకేమీ తీసిపోవని" అన్నాడు

కాలేజీలో చదువుకునే రోజుల్లోనే వాసుకి బోలెడు ఆశయాలుండేవి. చిన్నతనం నుంచి బస్తీలో పెరిగినవాడవటంవలన పల్లెటూరు వాతావరణం ఎలా ఉంటుందోకూడా తెలియక పోయినప్పటికీ వారూ, వీరూ చెప్పిన మాటలు విని —పుస్తకాలలోనూ, కథల్లోనూ పల్లెపట్టు వర్ణనలు చదివి వాటిమీద మమకారం పెంచుకున్నాడు. ఎలాగయినా కొన్ని రోజులపాటు పల్లెల్లో గడపాలని, అమాయకుల్ని, నిష్కల్మష హృదయులూ అయిన వారి సౌభాగ్యానికి పాటు పడాలని, తను చదువుకున్నది వారికికూడా అందించి ఉడుతాభక్తిగా వారికి తోడ్పడాలన్నది అతని ముఖ్య ఆశయం !

ఈసందర్భంలో వాళ్ల తెలుగు లెక్చరర్‌గారు చెప్పే మాటలు అతనికెప్పుడూ గుర్తుకొస్తుంటాయి .... "మా కాలంలో చదువుకునే కుర్రాళ్లకి, ఉద్యోగస్తులకి — అందరికీకూడా ఎదురుగా ఒక సమస్య కనుపించేది. "ఇంగ్లీషువాళ్లని మన దేశంనుంచి తరిమి స్వరాజ్యం సంపాదించుకోవా" లి. అందువలన ఏమాత్రం ఆవేశంకలవా డయినా ఆలోచన అనేది లేకుండా ఆ సమరం లోకి దూకేసేవాడు.

"ఇప్పుడు మీతరంవారికి సమస్యలు లేవని చాలామంది ఉద్దేశం. కాని మాకన్న ఎక్కువ ఉన్నాయనిమట్టుకు మర్చిపోకు. అయితే అవి కళ్ళెదుట కనబడవు.— పైగా తేలికకూడా కాదు. స్వరాజ్యం సంపాయించడంకన్న అందులోని ప్రతి పౌరుడు దానికి తగిన 'అర్హత' సంపాయించుకోవడం అవసరం. ఇది 'నాది' అన్న భావం కలగాలి ప్రతి వారికి. ఆ భావన కలిగింపచేయటం మీ కర్తవ్యం" అనేవా డాయన.

అందుకనే ఫస్ట్‌క్లాసులో పాసయినవాడికి అంతకన్న మంచి ఉద్యోగం వస్తుందని ఎందరు చెప్పినా, తనకు తెలిసినా 'గ్రామసేవక్' ఉద్యోగం వచ్చేప్పటికి పరమానందభరితుడయ్యాడు.

"బి. ఏ. ఫస్టున పాసయిన వాడివి ఇదేం ఉద్యోగంరా ? అదీగాక నువ్వు సంపాయించాల్సిన అవసరంమట్టుకు ఏముంది ?" అన్న తండ్రి మాటలు—

"ఒక సంవత్సరంపాటు ఆ వాతావరణం కూడా అనుభవించనీయండి నాన్నగారూ" అని ఆయన ఒప్పుకున్నాకనే బయలుదేరాడు.

ఊళ్ళోకి ప్రవేశించినవాడు అక్కడ రావి చెట్టుక్రింద కూర్చున్నవాళ్ళు తనవంక నిశితంగా చూస్తుండటం గమనించి వాళ్ళకు దగ్గరగా వెళ్ళి తను వచ్చినవిషయం చెప్పుకున్నాడు.

"ఓరి—డెవలప్‌మెంట్ శంకరం పోయి ఈయన వచ్చినట్టున్నాడురా ! .... ఏం పంతులూ ఏ ఊరు మంది" అనడిగాడు ఒకాయన చుట్టతీసి రైలింజనులా పొగ వదులుతూ.

"పాపం అమాయకులు—అందరి విషయాలు వీళ్ళకే కావాలి" అనుకుని తన వివరాలు చెప్పాడు వాసు.

"అయితే ఇంతకీ ఆ శంకరయ్య ఎందుకు పోయాడో తెలుసా ?" అనడిగాడు మళ్ళీ ఆయనే.

ఆయన ఎందుకు పోయిందీ చెప్పకుండానే ఆ పక్కనే ఉన్న కుర్రాడు "ఇప్పు డవన్నీ ఎందుకులే బాబాయ్, ఈయన కొత్తవాడుగా—కరణంగారి కాడికి తీసుకుపోదాం" .... "రండి సార్" అంటూ కర్ర పుచ్చుకొని బయలుదేరాడు.

అతనివెనకనే వెళ్ళాడు వాసు.

దూరపుకొండలు

"పుట్ట పగిలినట్టు వస్తుండారు నా సామిరంగా—ఈళ్లంతా మన్ని ఉద్ధరిస్తారుట. ఆ అమ్మాయి——ఏటీ దానిపేరు .... సినిమాపేరు....ఆ సాయిత్రి—అది ఉద్ధరిస్తోంది చాలదూ మునసబు కొడుకుని, ఈయన ఎవరిని బాగుచేయాలో" అని తుపుక్కున ఉమ్మేశాడు.

అంతా ఘల్లున నవ్వారు.

సాగిపోతున్న వాసుకి ఈ మాటలు వినబడి ఒక్కసారి తెల్లబోయాడు. "ఏమిటి వీళ్ల ఉద్దేశం ?" అనుకుని "ప్చ్ సంస్కారం లేక పాపం" అని సమాధానపడ్డాడు.

కరణంగారిది పెద్ద మండువా లోగిడి. "అయిదారు కుటుంబాలు అవలీలగా ఉండచ్చు ఈ ఇంట్లో" అనుకున్నాడు వాసు చూడంగానే. డబ్బు కూడా దానికి తగినట్టుగానే ఉందాయనకి. మంచి ఆస్తిపరుడు.

వాసు చెప్పిన మాటలు విని—

"పాపం చదువుకున్నవారు—మా ఊళ్ళో ఏం తోస్తుందని ? మా అబ్బాయి ఉన్నాడు. బిఎస్సి అవంగానే మానిపించేశాను వ్యవసాయం చూసేందుకు నాకు సాయంగా ఉంటాడని .... వాడికీ ఏమీ తోచక ఏదో రోడ్లనీ, లైబ్రరీలని, చెరువు బాగుచేయించాలనీ అంటుంటాడు. ఊళ్ళో కొందరు కుర్రాళ్లని పోగేసుకుని తిరుగుతాడు..... అరే నాగేశూ, చిన్నబ్బాయిగారిని పిలవరా ! మావాడొచ్చి మీకు అన్ని ఏర్పాట్లు చేస్తాడు. ఈ పక్కగానే మనదే ఒక ఇల్లు ఖాళీగా ఉంది. అందులో ఉందురుగాని .... వెళ్లిపోయిన శంకరయ్యలా కాకుండా తెలివిగలపని చేశారు. నేరుగా—మనింటికి వచ్చేశారు. మరి నే వస్తా అలా పొలం పోయి" అంటూనే వెళ్లిపోయాడాయన.

కూర్చుని ఒక్కసారి చుట్టూ కలయచూశాడ వాసు. ఎక్కడ చూసినా ధనలక్ష్మి కలకల్లాడుతోంది ఆ ఇంట్లో ! ధాన్యపుకొట్లు తాళాలు వేశారు. అవి చాలలేదు కాబోలు పురులున్నాయి ఒక వాలుగుదాకా. కొందరు జీతగాళ్ళు తాళ్ళు పేనుతున్నారు. చూడ ముచ్చటగా ఉంది వాసు కిదంతా.

"నమస్కారమండి. నాపేరు శర్మ" అంటూ వచ్చాడు కరణంగా రబ్బాయి.

సహారా ఎడారిలో మంచినీళ్ళ కనబడినట్లయింది వాసుకి— అంతమంది మధ్యన తనలాంటి ఒక వ్యక్తిని చూసేనరికి.

"నమస్కారమండి—నా పేరు వాసు .... " అని అతను పూర్తిచేయకుండానే,

" .... మీ విషయం మా పాలేరు చెప్పాడులెండి. నాకూ ఏమీ తోచక బాధపడుతున్నాను. మీలాంటి వారు రావడం నిజంగా నా అదృష్టం. "వాసంతీ—వాసంతీ .... " మా అక్కయ్య కూతురులెండి. మా యింట్లోనే ఉంటుంది. పి. యు. సి. పాసయింది. అరే సాంబయ్యా, వసంతమ్మగారిని పిలవరా."

"వచ్చె, వచ్చె—ఎందుకలా గావుకేకలు పెడతావు ? అమ్మమ్మ ఏదో తరగమంటే తరుగుతుంటె గుక్కతిప్పుకోకుండా అరుస్తావబ్బా" అని సణుగుతూ బయటికి వచ్చి శర్మపక్కన కొత్త మనిషిని చూసి గబుక్కున సిగ్గుపడింది.

"ముం దా బుంగమూతి తీసెయ్. ఆఁ కరెక్ట్ ! ఈయనెవరో తెలుసా—వాసుగారని 'విలేజి లెవెల్ వర్కర్.' ఈ అమ్మాయి ఉంది చూశారూ మిస్ వాసంతి. చదువుకి రాజీనామా ఇచ్చి మమ్మల్ని ఉద్ధరిస్తోంది" అని ఫక్కున నవ్వేశాడు !

వాసుకూడా నవ్వాడు. కోపం అంతా పోయి నవ్వుకుంటూ ఇంట్లోకి వెళ్లిపోయింది వాసంతి.

"మీరీ ఊళ్ళో ఉన్నన్నిరోజులు మీతోపాటు నేనూ ఉంటాను. ఇక్కడ కొంతమంది కుర్రాళ్లని పోగుజేసి "యువజనసంఘం" స్థాపించాను. వాళ్లంతా మనకి సాయంగా ఉంటారు. నాక్కూడా చాలా ఆశయా లున్నాయిలెండి. మా వసంత నాకు ముఖ్యమయిన వాలంటీ రనుకోండి.'

మర్నాడు శర్మ కుర్రాళ్లనందరినీ సమావేశపరిచాడు ఇంటి వరండాలో. శర్మపక్కగా కూర్చుంది వాసంతి.

"ఈయన ఎవరయినదీ, ఎందుకు వచ్చిందీ మనకందరికీ తెలుసు. ఇదివరకటి రోజుల్లో ఊళ్ళో ఏపని చేయాలన్నా గవర్నమెంటువారి చుట్టూ తిరగనన్నా తిరగాలి లేకపోతే మొత్తం ఖర్చు మనమయినా భరించాలిసుండేది. ఇప్పుడు ఈ బ్లాకులవలన ప్రభుత్వంకి మనకి మధ్య ఈ గ్రామసేవకులు రాయబారుల్లాంటివా రయారు. ఏదయినా ఒకపని చేయించాలి అంటే వీళ్ల ద్వారా ప్రభుత్వానికి ఒక విజ్ఞప్తి పంపడంతో పాటు మనంకూడా ఆ ఖర్చులో కొంతభాగం భరించేందుకు సిద్ధపడాలి. ఈ విషయాలు మీకందరికీ తెలిసినవే. అందువలన మనం వీరితో సహకరించి మన ఊరు బాగుచేసుకోవాలి" అన్నాడు శర్మ.

అందరికీ నచ్చాయి ఈ మాటలు.

ఇంతలో "నమస్కారమండి వాసుగారు. నేను గ్రామసేవికనండి. నా పేరు సావిత్రి" అంది ఒకమ్మాయి లోపలికి వచ్చి.

సావిత్రి అనగానే ఏదో గుర్తుకొచ్చి ఆమె వంక పరీక్షగా చూశాడు వాసు. సన్నగా నాజూగ్గా అందంగా కడిగినముత్యంలా ఉంది. అందమయిన చేతులు ఇంకా అందంగా జోడించి చిరునవ్వుతో నమస్కరించింది.

అప్రయత్నంగా "నమస్కారమండి" అనేశాడు వాసు.

వాసంతి లేచి "రండి, రండి" అంటూ సావిత్రికి స్వాగతం పలికింది.

కాని ఆమెరాక మిగిలినవా రెవ్వరికీ ఆనందదాయకంగా లేదని గ్రహించాడు వాసు! కొంత సేపు కబుర్లయాక ఎవరిదారిన వాళ్ళు వెళ్ళిపోయారు.

"ఈ అమ్మాయిని ఆ చలపతిగాడు పంపించి ఉంటాడు, మనం మాట్లాడుకునేవి వినేందుకు" అన్నాడు శర్మ ఆమెకూడా వెళ్లిపోయాక.

"చలపతి ఎవరు ?"

"ఉన్నాడులెండి ఒక బేవారుసుడు—మునసబుగా రబ్బాయి. ఈవిడగారు ఉండటం వాళ్లింట్లోనే."

" .... ఒక గదిలో. నువ్వెప్పుడూ ఇంతే మావయ్యా. ఆవిడనిగురించి చాలా తేలికగా మాట్లాడతావు. ఒకరినిగురించి అభిప్రాయపడేముందు కొంచెం ఆలోచించుకోవాలి" అంది వసంత.

"ఓయబ్బో ఆవిడని అంటే ఈవిడముఖం చూడండి—ఎలా ఎఱ్ఱపడిందో !" నవ్వాడు శర్మ.

"అదికాదండీ వాసుగారూ, మా మావయ్య చెప్పడుకాబట్టి నేను చెబుతున్నాను. ఈ ఊళ్ళో రెండు పార్టీలండి. ఒకటి మా తాతయ్యది రెండవది మునసబుది. ఊళ్ళో ఎక్కువమంది మా తాతయ్యపార్టీ. మాలపల్లిలో ఎక్కువమంది ఆయనవైపు. మీ క్రితం ఉండి వెళ్లిన శంకరంగారు ఇవన్నీ తెలియక రాంగానే మునసబు ఇంటికి వెళ్లాడు. ఆయనింట్లోనే ఒకపక్కగా ఉండేవాడు. దాంతో ఆయన్ని ఊళ్ళోనుంచి వెళ్లగొట్టేదాకా మా తాతయ్య నిద్దరపోలేదు. ఈ సావిత్రి ఆయన ఉండగా వచ్చింది. పాపం ఆయన ఈవిడనికూడా మునసబుగారింట్లోనే చేర్చాడు. అందువలన సహజంగా ఆవిడనికూడా మావాళ్ళు వెలివేశారు. తీరా ఏడిస్తే మునసబూ, మా తాతయ్యా ఎదటపడితే ఎంతో ఇదిగా మాట్లాడుకుంటారు.

"అయితే సావిత్రిలో నాకు నచ్చనిదల్లా ఒక్కటండీ—ఆ చలపతికి రౌడీగా పెద్ద పేరుంది ఊళ్ళో. వాడితో ఆవిడ ఎంతో కలుపుగోలుగా తిరుగుతుంది. మరి ఆయనకి భయపడి అలా చేస్తుందేమో !"

"మా మేనకోడలుగారు ఊళ్ళోని రాజకీయాలన్నీ ఎంత సంగ్రహంగా వివరించిందో విన్నారుగా. ఇకపోతే పల్లెటూళ్లతో బాధేవిటంటే ప్రతి పనికీ ఎంత మంచిదయినాసరే ప్రతిఘటన ఉంటుంది. ఒకసారి ఏమయిందనుకున్నారు ....స్వతంత్రం వచ్చిన కొత్తల్లో దేవాలయాల్లోకి హరిజన ప్రవేశం చేయించాలని అన్ని ఊళ్లకి తాఖీదులు పంపించింది గవర్నమెంటు. మా ఊళ్ళో ఆ మహోత్సవం జరిపించేందుకు తాసీల్దారుగారు స్వయంగా వచ్చాడు. సరేనని మా నాన్నగారు మాలపల్లి అంతా సమావేశపరచి "మీరూ, మేమూ ఏకమవాలి కాబట్టి మా దేవాలయంలోకి ప్రవేశించి

కాగితాలను దీక్షగా చదువుతున్న అఫీసర్ గదిలోనికి అప్పుడే వచ్చిన గుమస్తా వినయంగా ఇలా అన్నాడు.

గుమాస్తా: అయ్యా! నమస్కారమండీ.

ఆఫీసరు-(పరధ్యానంగా) అక్కడ పెట్టవయ్యా! తరువాత చూస్తాను.

అక్కడి భావిలో నీళ్ళు తాగండి" అన్నారు.

అందులో ఒకతను లేచి "మీరూ మేమూ ఒక టవ్వాలంటే దేవాలయాల్లోకి వచ్చి ఏం లాభం అండీ—సంబంధాలు కలుపుగోవాలి గాని" అన్నాడు.

మా నాన్నగారుకూడా నవ్వి "అవునవును" అనేప్పటికి అతను "అయితే కరణంగారూ, చిన దొరగారికి మా అమ్మాయి నిస్తాను చేసుకుంటూ రండి ? స్కూల్‌ఫైను పాసయింది. నల్లరూపు వయినా బాగుంటాది" అన్నాడు నవ్వుతూనే.

మా నాన్న మట్టుకు తక్కువ తిన్నాడా "అలాగే చేసుకుందునుగాని — నా మనవరాలు ఒకతి ఉండి పోయిందిరా అబ్బాయి, దాన్ని చేసుకోకపోతే నా కూతురు నా ప్రాణం తీస్తుంది" అన్నాడు అంతా నవ్వేశారు. ఇంతకీ అవ్వాళ గుడిలోకి వెళ్ళేందుకు ఒప్పుకోలేదు. ఆ ప్రశ్న అడిగించింది మునసబుట. కాబట్టి ప్రతిపనికి — మంచిగాని, చెడుగానీ—ఎవరో ఒకరు ఎదిరిస్తారు.

ఈ మాటలన్నీ వింటుంటే పల్లెటూళ్ళ స్వరూపం కొద్దికొద్దిగా అర్థమవుతోంది వాసుకి. ఇక్కడ కూడా వాతావరణం కుళ్ళిపోయిందన్న మాట అని ఆశ్చర్యపోయాడు !

రోజులు గడుస్తున్నాయి.

బ్లాకుద్వారా సెప్టిక్ లెట్రిన్‌లకోసం పింగాణీ సామాను తెప్పించి ఊళ్ళో అందరికి ఇచ్చాడు వాసు ఊరికినే వస్తున్నాయికాబట్టి పుచ్చుకున్నారు. కాని ఒక్కరుకూడా దాన్ని సద్వినియోగపరచలేదు. పొగలేని పొయ్యిలవలన లాభంలేదని తెలిసికూడా పైవాళ్ళు వాటిని ప్రచారంచేయమని తన్ని వేపుకుతింటుంటే అవి కొన్ని తెప్పించి ఇంటి కొకటి ఇద్దామని ప్రయత్నించాడు. కాని వాటికి డబ్బు కట్టాలని అనడంతో ఎవ్వరూ పుచ్చుకోలేదు. నవ్వుకున్నాడు వాసు.

ఆ ఊరివారు మంచినీళ్ళకోసం పడుతున్న ఇబ్బందిని గమనించి చెరువులో మధ్యగా భావి తీయించి దానికి ఇంజనుపెట్టి పంపులు వేయించే పథకాన్ని తయారుచేయించి వాసు శర్మ కలిసి ఇంటింటికి తిరిగి సంతకాలు చేయించి పైకి పంపించాడు. అది వెంటనే శాంక్షనయింది. తీరా డబ్బు వసూళ్ళదగ్గరికి వచ్చేప్పటికి పేచీ వచ్చింది. మునసబుగారి పార్టీవారు ఇవ్వం— మా కక్కరలే దన్నారు. వారు వేయకుండా మేం డబ్బు వదిలించుకుంటే వారుకూడా అనుభవిస్తారా — టట్ వీల్లేదు. మేమూ ఇవ్వం అన్నారు కరణం గారి పార్టీవారు. కరణంగారు మట్టుకు ముసి ముసినవ్వులు నవ్వారు. "కుర్రాళ్ళ వీళ్లకేం తెలుసు — ఈమాత్రం తలుచుకుంటే మేంమటుకు వేయించలేమా" అన్నట్టుగా.

వాసు ఈ అర్థంలేని పేచీలకి ఎంతో బాధ పడ్డాడు. వీరూ, వారూ కలిసి ఊరి ప్రగతికి అడ్డుపడటం అతనికి కష్టం కలిగించింది వెంటనే తానూ ప్లేటు ఫిరాయించి "ఇప్పుడు మీరు స్వయంగా పూనుకుని ఈ కార్యం నెరవేరుస్తే ఆ మునసబుగారు తలెత్తుకోలేడు" అన్నాడు కరణంగారితో రహస్యంగా.

అతనన్న మాట తలకి బాగా ఎక్కినట్టుంది — ఆయన స్వయంగా ఊరిపెద్దలకి కబురుచేసి ముందు డిపాజిట్టు కట్టేందుకు రెండువేలు క్షణాలమీద వసూలుచేశాడు.

మొత్తంమీద వాసుకి కాలం చాలా సరదాగానే గడిచిపోతోంది దానికి కారణం శర్మ, వాసంతి. శర్మ పొలంవెళ్లిన వేళల్లో కూడా మాగజైన్ల కోసం, నవల్స్ కోసం వచ్చి కూర్చుని ఎన్నో కబుర్లు చెపుతుండేది వాసంతి. కాలేజీల్లో జరిగిన విషయాలు, ఆడపిల్లల వెంటపడే మగపిల్లల వెకిలిచేష్టలు మొదలయినవన్నీ వర్ణిస్తుండేది. ఒకసారి వాళ్ల క్లాసుమేటువెనక కూర్చుని ఒక బ్బాయి ఆ అమ్మాయి జడ అల్లడం మొదలెట్టాడుట. ఆ విషయం కనిపెట్టి ఆ అమ్మాయి మాస్టరుకి చెప్పకుండా నెమ్మదిగా రెండుచేతులు వెనక్కి పోనిచ్చి అతని చేయి పుచ్చుకుని చర్మం ఊడి వచ్చేట్టు గట్టిగా గిల్లేసిందిట. అరవలేక, ఎవరితో చెప్పకోలేక నానాయాతనా పడ్డాడుట.

పగలబడి నవ్వా రిద్దరూ. వసంత అమాయకంగా మాట్లాడుతుంటే వాసుకి చిన్నపిల్లల మాటలు వింటున్నట్టు ఉండి ముచ్చట వేసేది. ఒకరోజు—

"మావయ్య పొలం వెళ్లాడు కుప్పదగ్గిర కాపలాకి. రాత్రికి అక్కడే పడక. అందుకని మావయ్యని చూసినట్లూ ఉంటుంది, అలా షికారు వెళ్లినట్టు ఉంటుంది — రండి వెడదాం" అంది వాసంతి.

సరేనని బయలుదేరాడు వాసు. ఇద్దరూ కలిసి నడుస్తుంటే దారిలో సావిత్రి ఇల్లు రాంగానే "సావిత్రిగారిదగ్గరకు వెడదామా ?" అని అతని సమాధానంకోసం చూడకుండానే లోపలికిదారితీసింది.

ఒక వడ్రంగి అతి శ్రమకోర్చి రెండు కఱ్ఱబొమ్మలను చెక్కాడు. అందులో ఒకటి మధ్య వయసులో నున్న స్త్రీది, ఇంకొకటి మంచి వయసులోనున్న స్త్రీది. అందంగా తయారైన ఆ బొమ్మలకు ఏం పేర్లు పెట్టాలా, అనే సమస్య ఎదురైంది, అ కాష్టశిల్పి స్రష్టకు. తికమకపడి చివరకు, అత్తా-కోడలు, అనుకున్నాడు. అంతే! రెండు చెక్కబొమ్మలకు ప్రాణాలొచ్చి సిగపట్ల యుద్ధానికి తలపడినాయట. పాపం వడ్రంగి గుడ్లు తెరచి, చూస్తూ ఊరుకున్నాడు.

టి. తారామనోహర్
(హుజూరాబాదు)

సావిత్రినట్లు ఎటువంటి దురభిప్రాయం లేకపోయినప్పటికీ ఆమెతో ఎక్కువగా మాట్లాడలేదు వాసు. ఏదో వృత్తిరీత్యా అప్పుడప్పుడు కలుసుకోవడం తప్పిస్తే ఎప్పుడూ ఆమె ఇంటికి వచ్చిందిలేదు.

అనుకోకుండా వచ్చిన ఈ అతిథుల్ని చూసి ఎంతో ఆనందపడి అప్పటికప్పుడు కాఫీ అదీ పెట్టింది సావిత్రి. ముగ్గురూ కబుర్లు చెప్పు కుంటూ కూర్చున్నారు చీకటిపడేదాకా—

"నేను ఇక్కడ మునసబుగారింట్లో ఉన్నానని కోపంకొద్దీ చాలామంది ఇక్కడకు రారు. ఆడపిల్లలకి కుట్లు నేర్పుతాను రమ్మన్నాను. మిషను కూడా తెప్పించాం—కాని .... ప్చ్ .... ఇద్దరు ముగ్గురు తప్పిస్తే ఎక్కువగా రారు. పల్లెటూళ్ళు ఇంత అధ్వాన్నంగా ఉంటాయని, మనుష్యుల్ని ఇంతగా అపార్థంచేసుకుంటారని అనుకోలేదు నేను చేసిన తప్పల్లా వీళ్ల ఇంట్లో ఒక భాగంలో ఉండటం! అదికూడా నేను వచ్చేప్పటికి అప్పటి గ్రామసేవక్ శంకరంగారు ఇక్కడ ఉండబట్టి నేనూ ఇక్కడే చేరాను. బయట ఎలా ఉన్నా నాతోమట్టుకు గౌరవంగానే మాట్లాడే చలపతిగారితో చనువుగా మాట్లాడటం రెండవ తప్పు" అని బాధగా అని కాసేపాగి .... "నా గురించి రకరకాల కట్టుకథలు ప్రచారంలో ఉన్నాయని నాకూ తెలుసు. నన్ను అతి నీచంగా చిత్రించి ఉంటారు మీముందు .... హుఁ! నాకూ అనిపిస్తుంటుంది "ఉద్యోగం మానేసి వెళ్ళిపోదాం" అని. కాని నామీద ఆధారపడ్డవాళ్ళు అయిదుగురున్నారు. అమ్మ, ఇద్దరు చెల్లెళ్ళు, ఒక తమ్ముడు. నాన్నగారు పెద్దవారు — రోగిష్టి మనిషి. ఆయన మందులకి చాలదు నా జీతం. పాపం కావలసినప్పుడల్లా చలపతిగారు డబ్బుసాయంకూడా చేస్తారు... అందువలన గతిలేక ఎవరెన్నిమాటలన్నా సహిస్తూ పడిఉన్నాను. ఈ ఊరు నుంచి బదిలీ చేయమని అడిగాను. కాని ఆ ఊరుమట్టుకు ఇందుకు భిన్నంగా ఉంటుందని నమ్మకం ఏమిటి ? ఈమాత్రం అయినా బ్రతకనిస్తారని భరోసా ఏముంది ? .... అసలు ఆడది ఒంటరిగా ఉంటేనే భరించదు లోకం. అందులో ఉద్యోగంకూడా చేస్తుంటే .... " ఇక మాట్లాడలేక ముఖాన్ని చేతుల్లో కప్పేసుకుంది.

వాసు నీరయిపోయాడు ఆమె చరిత్ర విని.

వాసంతికండ్లు నీళ్లతో నిండిపోయాయి. "ఛ, ఛ .... ఊరుకో సావిత్రి! ధైర్యంగా ఎదిరించి నిలబడాలిగాని ఇలా ఏడుస్తారా ఎక్కడయినా ?" అంటూ ఓదార్చిందేగాని తన బుగ్గల మీదుగాకారిపోతున్నకన్నీటిని తాను ఆపుకోలేపోయింది.

"చూశారా, ఇటువంటిదాన్ని పట్టుకుని నానా మాటలూ అని పొడిచి చంపుతున్నారు. పాపం, ఇప్పు డన్నివిషయాలు విడమర్చి చెప్పింది కాబట్టే మనకి నమ్మకం కలిగింది. కాని ఇలా ఎంతమంది కని చెప్పుకేడుస్తుంది—వినేదాకా ఓపిక ఎవరికుంది? ఒంటరిగా బ్రతుకుదామని బయలుదేరిన ఆడదాని జీవితం ఇంతే వాసుగారూ" అంది వాసంతి

(43 వ పేజీ చూడండి)



జూల్స్ వెర్న్ నవల

౮౦ రోజులలో భూప్రదక్షిణం

అనువాదం :

ఎస్. పార్థసారథి

అమెరికన్ ఖండాలకీ, ఓడలకీ మధ్యగా ఓడ వారగా తేలుతూఉంటే బల్లకట్టు తెప్పలను ఉజ్జాయింపుగా అమెరికన్‌ఖండం అనుకుంది కేమీ అభ్యంతరంలేనిపక్షంలో, ఫిలియస్ ఫాగ్, అయుదా, పాస్పార్టూలు డిసెంబరు 3 వ తేదీ ఉదయం 7 గంటలవేళ, పైన చెప్పిన తరహా అమెరికన్‌ఖండం ఒకదానిపైన కాలుమోపి దిగారు. ఓడలకు సరుకెత్తడంలో దింపడంలో ఆటు పోటులవల్ల ఇబ్బంది లేకుండా వాటితో ఈ బల్లకట్టు తెప్పలు పడుతూ లేస్తూ ఉంటాయి. ఫాగ్ బృందం దిగిన రేవునిండా దేశ దేశాల నౌకలు రక రకాలవి ఆగి ఉన్నాయి. శాక్రమెంటుమీద దాని ఉప నదులమీద తిరిగే స్టీమ్‌బోట్లు కొల్లలుగాఉన్నాయి. మెక్సికో, పెరూ, చైలీ, బ్రాజిల్, యూరప్, ఆసియాల మధ్య పసిఫిక్ సముద్రంలోని దీవులమధ్య జరిగే వ్యాపారంఅంతా ఈ రేవులో కనిపిస్తోంది. అందులో తిరిగే సరుకులన్నీ పేర్చివున్నాయి.

మొత్తానికి అమెరికా ఖండంవచ్చి చేరామన్న ఆనందంకొద్దీ, ఉత్సాహం కొద్దీ పాస్పార్టూ సవ్యంగా దిగకుండా తన దగ్గరున్న విద్యనంతా ఉపయోగించి అతి సొగసుగా ఎగిరి దూకాలని సంకల్పించి, ఆ కార్యక్రమం అమలుజరిపాడు. దాదాపు చివర వరకూ బాగానే జరిగినా అతను తీరా కాలుమోపిన ముహూర్తానికి చివికి చివికి, పురుగులు తినిఉన్న ఆ అమెరికన్ ఖండం చితికి పోయింది. పట్టుదల తక్కువైఉంటే పాస్పార్టూ ఆ సందులోంచి జారిపడిపోయేవాడే. ఇంత ముద్దుగా ముచ్చటగా కాలు మోపిన ఉత్సాహం కొద్దీ అతను గావుకేకలాటిది వేశాడు దాని తాత్పర్యం తెలియక, ఆ తెప్పలమీద రివాజుగా కూర్చునే సముద్రపు డేగలూ, పెలికన్‌లూ సకుటుంబ సపరివారంగా లేచిపోయాయి.

ఫిలియాస్‌ఫాగ్ ఓడదిగి దిగుతూనే న్యూయార్కు వెళ్ళే మొట్ట మొదటి రైలు బయల్దేరే వేళ వాకబు చేశాడు. సాయంకాలం ఆరుగంటలకని తెలిసింది. అంటే కాలిఫోర్నియా రాజధాని సందర్శనానికి ఒక పగలంతా వ్యవధి ఉందన్నమాట. వెంటనే 3 డాలర్లకి ఒక బగ్గీ మాట్లాడి అయుదాని వెంటపెట్టుకొని ఇంటర్నేషనల్ హూటల్‌కుబయల్దేరాడు. పాస్పార్టూ ముందు మెత్త మీద కూర్చున్నాడు. అతను కూర్చున్నది ఎత్తయినచోటు కాబట్టి శాన్‌ఫ్రాన్సిస్కో మహా నగరం చక్కగా కనబడుతుంది అతనూ శ్రద్ధగా చూడసాగాడు. విశాలమైన వీధులు, పొట్టిగా కుదురుగా వరసలు తీరిఉన్న ఇళ్ళు, ఆంగ్లో శాక్సన్ గోతిక్ క్రైస్తవాలయాలు, పెద్ద పెద్ద భవంతులలావున్న గిడ్డంగులు, కాలవ రేవులు సందడిగా అటూ యిటూ తిరుగుతున్న రక రకాల బళ్ళూ, దారిపక్క కాలి దారిమీద క్రిక్కిరిసి తిరుగుతున్న నానాజాతి జనులూ, ఆ రద్దీ, సందడి పాస్పార్టూ కన్నార్పకుండా చూడసాగాడు. దారిపక్క నడుస్తున్న జనంలో అమెరికన్‌లు, యూరోపియన్‌లేకాక చైనీయులు, (రెడ్) ఇండియన్‌లూ కూడా దండిగా కనిపించారు. ఆ రోడ్లమీదేకాక, ఆ నగరం జనాభా రెండు లక్షలలోనూ కూడా వీరు పుష్కలంగా ఉన్నారు.

పాస్పార్టూకు చూసినకొద్దీ ఆశ్చర్యంగా ఉంది. అతను విన్న శాన్‌ఫ్రాన్సిస్కో 1849 నాటిది. బందిపోట్లు, హంతకులూ, గృహదహన విద్యా ప్రవీణులు వీధులనిండా క్రిక్కిరిసి ఉంటారని పాస్పార్టూ నమ్మకం. వాళ్లంతా బంగారం కోసం, బంగారపుగనులకోసం తన్నుకుంటూ పొడుచుకుంటూ, ఒక చేత్తో కత్తి ఒక చేత్తో రివాల్వరూ పట్టుకుని వీధుల వెంట పరుగులు పెడుతూ ఉండాలి. ఆ రోజులు పోయాయి కాబోలు. ఇక రావు కాబోలు......ఈ నగరం ఉత్త వ్యాపార కేంద్రంలా ఉంది. వీధులన్నీ సూటిగా, తీరుగా పోతున్నాయి. ఆ వీధుల గళ్ళ మధ్య అంగళ్ళన్నీ అమర్చినట్టున్నాయి. నాలుగు వీధుల చౌకులు విశాలంగా ఉన్నాయి. వాటిమధ్య, ఆకాశమంతా ఎత్తున్న పురమందిర గోపురం ఠీవిగా పర్యవేక్షణ చేస్తున్నట్టు నిలబడి ఉంది. ఈ అంగళ్ళ వాడల తరువాత చైనాపేట ఒకటి ఉంది. సాక్షాత్తూ చైనాలోంచి ఒక పేట తీసి పేటికలోపెట్టి పట్టుకొచ్చి దించినట్టుంది. జనం కూడా పాస్పార్టూ అనుకున్నట్టు పెద్ద పెద్ద సాంబ్రెరోలు పెట్టుకుని ఎర్ర చొక్కాలు తొడుక్కు తిరగటంలేదు. (రెడ్) ఇండియన్‌లు తలనిండా ఈకలు గుచ్చుకు విహరించటంలేదు. అందరూ నల్లటి దుస్తులు వేసుకుని, సిల్కు టోపీలు పెట్టుకున్నారు. చాలమంది పెద్ద మనుషులు ఊపిరిసలపనంత పని తొందరలో ఉన్నట్టున్నారు. విపణి వీధులలో—ముఖ్యంగా మాంట్‌గో మరీస్ట్రీట్, లండన్ రీజెంట్‌స్ట్రీట్, పారిస్ బోలివార్డ్‌డి, ఇటాలియెన్స్, న్యూయార్కు బ్రాడ్వే, చికాగో స్టాట్‌స్ట్రీట్ వగైరాలలో దుకాణాలు

ప్రపంచంలో అన్ని దేశాల వస్తువులూ తెచ్చి పెట్టారనిపించేటంత నిండుగా ఉన్నాయి.

ఇంటర్నేషనల్ హోటలు కూడా చూడడంతో పాస్పార్టూకు మతిపోయింది. అసలు ఇంగ్లాండు వదలి కదిలామా లేదా అని అనుమానం కలిగింది. హోటలులో ప్రవేశించగానే ఒక పెద్ద హాలు వుంది. అది పానీయాలశాల. ఆబార్‌లో ఒక వంక ఫలహారాలశాఖ ఉంది. దారేపోయేవారందరికీ అందులో సరుకులు, మాంసం, బిస్కట్లు, జున్ను అడగని వాడిది పాపం అన్నట్టు అందిస్తున్నారు. వాటికి డబ్బు పుచ్చుకోరు. డబ్బు వసూలుచేసేదల్లా "దాహం" అనగా ఏల్ పోర్టర్, షెర్రీ వగైరాలు కావాలంటేనే. ఇంక అమెరికన్ తరహా ఇదేననిపించింది పాస్పార్టూకు.

హొటల్ లోపలి ఫలహారశాల చాలా బావుంది. ఫాగ్ అయుదాలు కూర్చోగానే, కారు నల్లటి నీగ్రోలువచ్చి చిన్న చిన్న పళ్లెరాలలో పుష్కలంగా ఆహార పదార్థాలుంచి తెచ్చిపెట్టారు. ఆ తరవాత, ఫాగ్, అయుదాను వెంట బెట్టుకొని ఇంగ్లీషు కాన్సల్ కార్యాలయానికి బయల్దేరివెళ్లాడు— తన పాస్‌పోర్టుమీద వీసా వేయించుకుందికి. గుమ్మం దిగగానే పాస్పార్టూ ఎదురై, రైలుబండి ఎక్కే ముందు ఓ పాతికో పరకో ఎన్‌ఫీల్డ్ రైఫిళ్లుకోల్ట్ రివాల్వర్లూ కొని పట్టుకోవడం మంచిదని సూచించాడు. పసిఫిరెక్ రైల్వే భద్రతకు పెట్టిందిపేరు కాదని పాస్పార్టూ విన్నాడు. అక్కడ సియో, పానీ ఇండియన్‌లు— శ్పానిష్ బందిపోట్లకి మల్లేవచ్చి విరుచుకపడి రైళ్ళను ఆపేస్తారట. పాస్పార్టూ సలహావిని, అంత కట్టుదిట్టాలు అనవసరం అని వెళ్ళిపోయాడు ఫాగ్. అప్పైన అవసరం అనుకుంటే మీ యిష్టం అని మాత్రం అన్నాడు. సుమారు ఓ ఫర్లాంగుదూరం వెళ్లేసరికి—"ఎంత చిత్రం! ఎంత అద్భుతం!"—అతనికి ఫిక్స్ ఎదురయ్యాడు. ఎదురై ఇంచుమించు అలాటి మాటలే అని అద్భుతపడిపోయాడు. నిజంగానే ఎంత వింతగా ఉంది. ఈయన తను పసిఫిక్ సముద్రాన్ని ఒకే ఓడమీద దాటటం ఏమిటీ — దారిలో ఒక్కసారి కూడా ఒకరికొకరు తటస్థపడకపోవడం ఏమిటి— భలే చిత్రంగాఉందే! ఏమయితేనేం మొత్తంమీద ఇది చాలా గొప్ప విషయం. కేవలం తన అదృష్టం. తనకి మహోపకారం చేసిన ఫాగ్ మళ్ళీ కనపడడం నిజంగా అదృష్టమే. అనుకోకుండా తనకి యూరప్ వెళ్లాల్సిన పనొకటొచ్చిపడింది. ఆ ప్రయాణానికి ఫాగ్‌వంటి ఉత్తముడి, ఆప్తుడి తోడు దొరికింది. ఎంత సంతోషకరమైన విషయం !....

ఫాగ్ తన సహజ ధోరణిలో ఫిక్స్ ఆనంద నృత్యాన్ని ఆపి ఆ గౌరవం ఆనందం యావత్తూ తనదేనన్నాడు ముక్తసరిగా. ఫిక్స్ ఇటుపై, ఫాగ్‌ని వదల దలచుకోలేదు. ఇంగ్లాండు చేరే వరకూ ఇతను తన దృష్టిలోంచి తప్పకోకుండా కనిపెట్టిఉండడం మంచిదనితోచింది. ఈ మహానగరాన్ని మీతో కలసి దర్శించే మహద్భాగ్యాన్ని ప్రసాదించరా అని వేడుకున్నాడు. ఫాగ్ అనుగ్రహించాడు. ఫాగ్, ఫిక్స్, అయుదాలు పుర విహారం కొనసాగించారు. నెమ్మదిగా మాంట్‌గోమరీ వీధిలో వచ్చేసరికి జనం క్రిక్కిరిసిఉన్నారు. వీధినిండా, పక్కన కాలి బాటలనిండా, కొట్లనిండా వాటి మెట్లనిండా జనం ఉన్నారు. వీలైనవారు నడుస్తున్నారు. లేనివారు ఉన్నచోటే అడుగు తొక్కుతున్నవారిలా అడుగు వేస్తున్నారు. ఈ జనానికితోడు బళ్ళు బగ్గీలు కూడా ఎక్కడలేనివీ ఆ వీధికే చేరాయి. గుర్రబ్బగ్గీల పట్టాలమీద కూడా జనం నడుస్తునే ఉన్నారు. బళ్లమీద బస్సుల పైభాగాన ఎక్కి కూర్చున్నారు. చోటు చాలనివారు కొట్లపైనా, ఇళ్ల కప్పుల పైనా ఎక్కిపోయారు. ఇంత రద్దీ మధ్యన కొందరు పెద్ద పెద్ద అట్టలు పైకెత్తి పట్టుకుని తోసుకు తిరుగుతున్నారు. అక్షరాలు రాసిన గుడ్డలు పతాకాలలా పైన ఎగురుతున్నాయి. వీధుల్లో జనం వాదాలు, జయధ్వానాలూ, పిలుపులు, కేకలూ, బొబ్బలు పెడబొబ్బలూ వాటిని మించి పైన ఎగురుతున్నాయి.

"కామర్‌ఫీల్డ్‌కీ జై !"

"మాండిబాయ్‌కీ జై"

ఇదేదో రాజకీయ సభలాటిది కాబోలు. తీరా తెన్నూ చూశాక ఫిక్స్‌కు అదే అనిపించింది. ఇంకో నిమిషం చూశాక, "అయ్యా మనం ఈ జనంతో కలిసి మెలసి తిరగడం ఒంటికి మంచిదికాదు. ఇక్కడ మన పాలబడేవి తన్నులూ, దెబ్బలూ మటుకే" అన్నాడు.

"మరే. దెబ్బలన్నాక ఏవైనా దెబ్బలే. రాజకీయాల తాలూకు దెబ్బలేం మెత్తగా తగలవుగా" అన్నాడు ఫాగ్.

ఈ మాటవిని ఫిక్స్‌కి నవ్వొచ్చేసింది. రద్దీలో తాము చిక్కుపడిపోకుండా తప్పుకోవాలని, ఒక ఇంటిముందున్న మేడ మెట్లపై కొంచెంపైగా చోటు చేయించాడు. వాళ్ళ నిలబడ్డ చోటుకు ఎదురువైపునే రెండు దుకాణాల మధ్యగా ఒక పెద్ద వేదిక నిర్మించిఉంది. ఆ వీధిలో ఉత్సవాలూ, వూరేగింపులూ అన్నీ అక్కడికే సాగి వస్తున్నాయి.

ఈ సంరభం ఏమిటో, దీని సందర్భం ఏమిటో ఫాగ్‌కు బోధపడలేదు. పెద్ద సైనికాధికారి పదవికి గాని, పౌర పాలక పదవికిగాని నియామకంలేదా ఎన్నికలాటిది జరుగుతోందా? గవర్నరును ఎన్నుకుంటున్నారా? లేపోతే కాంగ్రెసుకు సభ్యుడినా? ఏదో అలాటిదే అయుండాలనిపించింది హడావుడి చూడగా.

అంతలో పెద్ద సంచలనం రేగింది. చేతులు పైకి లేచి ఎగురుతున్నాయి. కొన్ని చేతులు గుప్పిళ్ళు బిగించి పైకిలేచి దిగిపోతున్నాయి — ఎడతెరిపి లేకుండా. ఇది ఓటు వేయడం ముచ్చట అనడానికే సందేహంలేదు. తిరిగి గొడవ బయల్దేరింది. జనం విరుచుకపడ్డారు. అట్టలు, పతాకాలలా ఎగురుతున్న బానర్లు క్షణకాలం వూగిసలాడి జన సముద్రంలో మునిగిపోయాయి. ఇంకోక్షణం తరవాత చీలికలు, పేలికలుగా పైకిలేచాయి. జనం మెట్లమీదికి తోసుకు తోసుకు వచ్చేస్తున్నారు. పెనుగాలితాకిడికింద సముద్రంలా, కెరటాలలా జన సముద్రం పైన తలలు లేస్తూ పడుతూ ఉన్నాయి. నల్ల టోపీల సంఖ్య తగ్గిపోయింది. హఠాత్తుగా మనుషులంతా పొట్టివారయిపోయి రనిపించింది.

"ఇదేదో మీటింగే. ఇంత గొడవ చేయిస్తున్న ఆ విషయం ఏదో చాలా పెద్దదై ఉండాలి. వీళ్లింకా అలబామా వ్యవహారం గురించే కొట్టుకుంటున్నా ఆశ్చర్య పడాల్సిందేంలేదు" అన్నాడు ఫిక్స్.

"కావచ్చు" అన్నాడు ఫాగ్.

"ఏమైనా మొత్తానికి ఇద్దరు వీరాధివీరులు కామర్‌ఫీల్డ్, మాండీబాయ్‌లకి ఇపుడు భేటీ జరుగుతుంది. అది చాలు" అన్నాడు ఫిక్స్.

అయుదా, ఫిలియాస్‌ఫాగ్‌భుజం ఆసరాగా నిలబడి ఈ వింతనివంతగా చూస్తోంది. ఇంతకీ ఏమిటండీ అసలు విషయం అని ఫిక్స్ తన పక్కవాడిని అడగబోతున్నాడు. జనంలో గలభా మరింత విజృంభించింది. జయ ధ్వనాల మధ్య కొద్దిగా కర్తి అయినతిట్లు శాపనార్థాల వాటాఎక్కువై గొడవ శ్రుతిమించింది. పతాకాలను పట్టుకున్న కర్రలు

జరిగిన కథ

80 రోజులలో భూప్రదక్షిణం సాధ్యమని 20 వేల పౌను పందెం వేసి సేవకుడు పాస్పార్టుతో బయలుదేరుతాడు ఫిలియాస్ ఫాగ్. బాంకు దొంగ ఫాగ్ దొరికాడని, అరెస్టుకు బొంబాయికి వారంటు పంపమనీ లండన్‌కు టెలిగ్రామ్ పంపి, ఫాగ్ వెంట సూయజునుంచి బొంబాయికి చేరతాడు డిటెక్టివ్ ఫిక్స్. కాని వారంటు చేరలేదు. బొంబాయినుంచి కలకత్తాకుకు రైలుబండిలో ప్రయాణం అవుతాడు ఫాగ్. దారిలో అయూదాను రక్షించి ఆమెతో కలకత్తా చేరుకొంటాడు ఫాగ్. అక్కడ వారిని నిలపడానికి ఫిక్స్ చేసిన యత్నం విఫలమైంది. ఫాగ్ ప్రభృతులు 'రంగూన్' ఓడలో పయనం ప్రారంభించారు. ఆ ఓడలోనే ఉన్నాడు ఫిక్స్. ఫాగ్‌ను అరెస్టుచేయడానికి భోగట్టా సేకరించాలని పాస్పార్టూను చేరదీశాడు. కాని అంతు చిక్కలేదు. లండన్ విడిచిన36రోజులకు హాంకాంగ్ చేరుకొని, అయూదాతో 'కర్ణాటిక్'లో యోకహామా ప్రయాణానికి ఏర్పాటు చేసుకొన్నారు. కాని ఆ ఓడ తప్పిపోయింది. దానిని షాంగ్‌హైలో అందుకు నేందుకు ఫాగ్ "టాంకిడియర్" అనే పడవను కుదుర్చుకొని బయలుదేరాడు. పడవ ఫోకియన్ జలసంధి ప్రవేశించాక తుఫాను వచ్చింది.పాస్పార్టూ 'కర్ణాటిక్'లో అంతకుమునుపేఎక్కి యోకహామా వెడతాడు ఫాగ్, అయూదా సురక్షితంగాయోకహామా చేరుతారు. అక్కడ వారికి పాస్పార్టూ కనిపిస్తాడు. ముగ్గురూ శాన్ ఫ్రాన్సిస్కోకు బయలుదేరుతారు.

శిరోజాలు నెరిశాయంటే సృష్టిదోషం కాదు



"దైవికంగా నా శిరోజాలు నెరిసిపోయినవి, అది నా ఖర్మయోగం! ఏంచెయ్యాలండీ?" ఇలా అనుకుంటూ చింతించే జనులు అనేక మంది గలరు. నెరిసిన శిరోజాలుగల వారు దానికి కారణం తెలియక సృష్టిదోషం అనుకుంటారు. కాని, తమ శిరోజాలు ఎందుకు నెరిసినవో తెలిసి కొనుట ముఖ్యావశ్యక విషయం. శిరోజాల యెడల అశ్రద్ధ, అనారోగ్య పరిస్థితులు మరియు నిర్లక్ష్యంగా ఏదైనాసరే తక్కువ రకపు తలనూనెలు వాడుట, ఇవి నూటికి 90 మందికి అకాలంలో అపవ్యంగా శిరోజాలు నెరిసిపోవుటకు ముఖ్యకారణములు అని పరిశోధన (రీసెర్చి) వల్ల కనుగొనబడింది.

అహమదాబాద్‌లో అధునాతన ఫేక్టరీయందు, శ్రేష్ఠతను విలిపియుంచే కచ్చితమైన పర్యవేక్షణలో వైజ్ఞానికంగా తయారుచేయబడిన "లోమ" నెరిసిన శిరోజాలను నల్లగాచేసే మంచి ఓషధి పదార్థములన్నిటినీ గలిగియున్నది. "లోమ"ను నేడే వాడనారంభించండి, భారతదేశమంతటా మరియు విదేశాలందు లక్షలాది జనులు "లోమ"ను నమ్మకంగా ఎందుకు వాడుచున్నారో మీకే తెలియగలదు. జ్ఞాపకముంచుకోండి, "లోమ" అంటే—మీరు కోరే వ్యత్పన్నమైన శ్రేష్ఠతా నిరూపణయే.



సొగసుగా వుండుటకు **లోమ**

రాసుకొని తలదువ్వుకోండి!

హోల్ ఏజెంట్లు మరియు ఎగుమతి దార్లు:

ఎమ్. ఎమ్. ఖంబట్ వాలా అహమదాబాద్ 1 (భారతదేశం)

ఏజెంట్లు: పి. నరోత్తమ్ అండ్ కో., బొంబాయి-2

TEL

మద్రాసు ఏజెంట్లు. మెసర్సు ఒలఫాయి & కంపెనీ, మద్రాసు.

ఎగుమతి వివరాల కన్నిటికి మెసర్సు ఎం. ఎం. ఖంబట్ వాలా, అహమ్మదాబాద్ వారిని సంప్రతించండి. స్టాకిస్టులు: శ్రీకృష్ణ మెడికల్ &జనరల్ స్టోర్సు, పాలచెట్టు రోడ్, శ్రీకాకుళం; మె॥ గుండు అక్కిరాజు & సన్సు, భీమవరం.

80 రోజులలో భూప్రదక్షిణం

దండ నాయుధాలుగామారిపోయాయి క్షణంలో. పైకి ఎగురుతూ ఖైజ అంటున్న చేతులు మూసుకుని పిడికెళ్లుగా మారాయి. ఎక్కడి జనం అక్కడే సర్దుకుని అందిన వాడిని తన్ని తన్నించుకోవడం ఆరంభించారు. బస్సులమీద, ఇళ్లమీద, మిద్దెలమీద ఎక్కడ పడితే అక్కడ ప్రచండంగా యుద్ధం సాగుతోంది. అందినంతవరకూ చేతులే విసిరినా, అందని సందర్భాలలో చేతికి అందినదల్లా పుచ్చుకుని విసరవలసి వచ్చింది పౌరులు. బూట్లు, ఇతర ఫాషన్‌ల జోళ్లు ముతకవి సొగసువీ జువ్వల్లా గువ్వల్లా ఎగిరివెళ్లి గమ్యస్థానాలను చేరుకుంటున్నాయి. క్రమంగా రివాల్వర్లు కూడా గొంతెత్తి జనసందోహపు ధ్వానాలలో శ్రుతి కలిపి అందంగా కరిగిపోయాయి.

ఒక తండా జనం మెట్లమీదికి తోసుకువచ్చేసింది. సంబంధంలేని ప్రేక్షకులకు వివరం తెలియకపోయినా, మొత్తంమీద వీధిలోని ఉభయ పక్షాలలోనూ ఒకటే చిత్తుగా దెబ్బలు తింటున్నట్లు కనిపించసాగింది.

"తనవాడు" ఈ జనం పాలిబడడం గిట్టని ఫిక్స్ జాగ్రత్తపడదలచుకున్నాడు. "ఇహ మనం ఇక్కడినుంచి కదలడం మంచిది. కొంపదీసి ఇది ఇంగ్లీషు, అమెరికన్‌ల తగాదా అయితే, మనం ఇంగ్లీషు వాళ్ళమని జనం పసిగడితే అది వదలి మన మీద పడతారు" అన్నాడు.

"అయ్యో ఇంగ్లీషు పౌరుడు ఉన్నాడంటే—" అంటూ ఫాగ్ ఒక జాతీయ సత్యంలాటిదేదో ప్రవచించబోయాడు.

ఆ మహా వాక్యం పూర్తి అయేలోపలే ఉపద్రవం ముంచుకు వచ్చింది. అతని వెనక, మిద్దెమీది జనం హాహారవాలు జయాపజయాల ధ్వానాలు వచ్చి ఫాగ్‌ని అతని వాక్యాన్ని ముంచెత్తివేశాయి. అది మాండిబాయ్ సజ్జు. హుర్రా హుర్రా అంటూ వారు అటునుండి కదలివచ్చి, కామర్‌ఫీల్డ్ జనాన్ని వెనకనుండి తోసేవారికి ఇటువైపు అండగానిలబడితోయసాగారు.

ఈవిధంగా ఫాగ్ బృందం రెండు అగ్ని గుండాల మధ్య చిక్కుపడిపోయింది. ఇక బయట పడేందుకు దారిలేదు. కర్ర కటారి పట్టుకుని కర్కశోరంగా అరుస్తూ వచ్చేస్తున్న ఈ జన ప్రవాహం దుర్భేద్యంగా ఉంది. ఇక్కడనుంచి బయటపడడం అలావుంచి, ఆలోపల ఆయుదా ఈ రద్దీలో చిక్కుపడి దెబ్బ తినకుండా ఉండాలని ఆమెకు అడ్డుపడి నిలుచున్నారు ఫాగ్, ఫిక్స్‌లు ఇద్దరు. రద్దీ దెబ్బ అంతా వారికే తగిలింది. జనం తొక్కితోసి కుమ్మి మరీ మరీ పోతున్నారు. అంత తొక్కిడిలోనూ ఫిలియాస్‌ఫాగ్ ఎప్పటిలాగే తొణుకూ బెణుకూ లేకుండా, కంగారు చిరాకు కనపడకుండా క్లబ్బులో పేపరు చూస్తున్నప్పుడుండేటంత స్థిమితంగానూ ఉన్నాడు. ఎటొచ్చీ ఆత్మ రక్షణకోసం, ప్రతి ఆంగ్లేయుడికి హస్తగానఉండే సహజాయుధాలను మాత్రం యథోచితంగా ఉపయోగిస్తూ వచ్చాడు. కాని అవి చాలిరాలేదు; ప్రాణంచాలొచ్చే పర్యంతం అయినా. ఒక మహాకాయుడు పక్కనే

ప్రత్యక్షం అయ్యాడు. కందగడ్డలాటి మొహం—ఎర్రటి గడ్డం—విశాలమైన భుజాలూ—అతని వాలకం చూడగా ఒక దండుకు దండ నాయకుడిగా కనిపించాడు. భీకరమైన హస్తంఎత్తి భీకరతరంగా పిడికిలి బిగించి ఫిలియాస్ ఫాగ్‌కు గురి చేశాడు. అది బయల్దేరి గమ్యస్థానంచేరిన మీదట కూడా ఫిలియాస్‌ఫాగ్ మొహం చెక్కుచెదరకుండా ఉండేదని గట్టిగా చెప్పలేం. కాని దాని యాత్ర సగంలో ఉండగా డిటెక్టివ్ ఫిక్స్ తలబడ్డాడు. ఆ దెబ్బకి అతని సిల్కు టోపీ చితికి, దానిలోపలి శిరో పరి భాగం ఒక్కమాటు ఉత్సాహంగా పెద్ద గడ్డలా పొంగింది. దానాదీనా "సిల్కుహాట్ సాదా టోపీగా ఆకారం ఫిరాయింపుకుంది.

ఫిలియాస్ ఫాగ్‌కి చాలా కోపం వచ్చేసింది. ఇది మర్యాదస్థుల పద్ధతి ఎంతమాత్రంకాదు.

'యాంకీ!' అన్నాడు కోపంగా ఒక్క చూపు చూసి.

"పోవాయ్ ఇంగ్లీషు మొహవా! ఇప్పుడుకాదులే. కనిపిస్తావుగా అప్పుడు చెప్తా" అన్నాడు మహా కాయుడు.

"మీ దయ. ఎప్పుడో చెప్పవచ్చు."

"నీ పేరేమిటి?"

"ఫిలియాస్ ఫాగ్. మీది?"

"కర్నల్ స్టాంప్‌ప్రాక్టర్"

జనం తోసుకువచ్చారు. ప్రాక్టర్ సజ్జు ముందుకు పోయింది. ఆ తోపిడిలో ఫిక్స్ కిందపడిపోయాడు. కాని దెబ్బలు అట్టే తగలలేదు. అతని ఓవర్

బఠాణీల కొట్టు మీద కూర్చున్న కుఱ్ఱవాడికి దూరంగా జరుగుతున్న గారడీ చూడాలని వుంది. అంతలో అక్కడికి ఒక ముసలమ్మ వచ్చింది. ఆమెతో ఆ కుఱ్ఱ వాడు ఇలా అన్నాడు.

కుఱ్ఱవాడు-అవ్వ బటానీలు తింటావా"

ముసలమ్మ — తినలేను నాయనా పళ్ళులేవు.

కుఱ్ఱవాడు-అయితే కొట్టు మీద కూర్చో!ఇప్పుడేవస్తాను.

* * *

చెప్పినమాట వినక మారాము చేస్తున్న పిల్ల ఎలుగు బంటితో తల్లి యిలా అంది.

తల్లి ఎలుగుబంటి- అల్లరి చేయడం మానకపోతే, నిన్ను కూడా మీ అన్నయ్యలాగే సర్కసు కంపెనీకి పంపేస్తాను.

బషీర్ అహమ్మద్ (రాజమండ్రి)

కోటు రెండు భాగాలుగా చిరిగిపోయింది. అందం చందం లేకుండా ఒకటి పెద్దది ఒకటి చిన్నదిగా చిరిగింది. పాంటు, ఒకజాతి రెడ్ ఇండియన్‌లు వేసు కునే రిబ్బన్ పంట్లాముల ఫాషనులోకి ఫిరాయిం పైంది. మొత్తంమీద ఈ రభసలో అయుదాకేమీ హాని జరగలేదు. దెబ్బ తిన్నదల్లా ఫిక్స్ ఒక్కడే.

"థాంక్స్" అన్నాడు ఫిలియాస్‌ఫాగ్—జనం లోంచి ఇవతల పడగానే.

"థాంక్సేం అక్కరలేదు గాని ముందు నాతో రండి చెబుతా"

"ఎక్కడికి?"

"దర్జీ కొట్టుకి"

నిజానికి చాలా సందర్భోచితమైన కార్యం. ఇద్దరి వేషాలు కూడా తీరూ తెన్నూ లేకుండా చింగి పీలి కలైపోయాయి. తెలీనివాళ్ళు—మాండిబాయ్ కామర్ ఫీల్డ్‌లకోసం ఎక్కువ పోట్లాడుకున్నది ఈ యిద్దరే అనుకునేలా వున్నాయి.

ఓ గంటలో ఇద్దరూ కొత్త బట్టలు కొనుక్కొని పెద్ద మనిషుల్లా ముస్తాబై హోట లుకు చేరుకున్నారు.

పాస్పొర్టూ కాసుకుని కూర్చున్నాడు. ఫాగ్‌ని చూడగానే ఒక అర డజను ఆరుగుళ్ళ రివాల్వర్లు తెచ్చి ముందు పడేశాడు. ఫాగ్ పక్కన డిటెక్టివ్ ఫిక్స్‌ను చూడగానే అతని బొమ ముడివడింది. కాని అయుదా జరిగిన కథ చెప్పి ఫిక్స్ చేసిన ఉపకారం వెల్లడించగానే అతను స్థిమితపడ్డాడు. అయితే ఫిక్స్ నిజంగానే మారాడన్నమాట. మాట నిలబెట్టు కుంటున్నాడన్నమాట. ఇకనుంచి జతగాడేనన్న మాట.

భోజనాలు కాగానే బండి తెప్పించారు. స్టేష నుకు వెళ్ళడానికి.

"మీకు మళ్ళీ కర్నల్ ప్రాక్టర్ కనిపించాడా?" అన్నాడు ఫాగ్.

"లేదు" అన్నాడు ఫిక్స్.

"అయితే నేను మళ్ళీ ఓసారి వస్తాను. వచ్చి ఇతగాణ్ణి కలుసుకోవాలి. ఇంగ్లీషువాడికి ఇంతటి అవమర్యాద జరిగితే దిగమింగి వూరుకోడు" అన్నాడు ఫాగ్.

ఫిక్స్ మందహాసంచేసి వూరుకున్నాడు. ఫాగ్ లాటి పెద్ద మనుషులు స్వదేశంలో ద్వంద్వ యుద్ధాలను సహించరు. సమ్మతించరు. గాని విదే శాలలో గౌరవం ప్రతిష్ఠలకోసం అయితే మాత్రం యుద్ధానికి వెనుకాడరని అతనికి తెలును.

పావు తక్కువ ఆరు గంటలకి స్టేషను జేరారు. రైలు కదలడానికి సిద్ధంగా ఉంది.

ఫాగ్ రైలెక్కుతూ ఒక పోర్టరును పిలిచాడు" ఇవాళ వూళ్లో ఏదో అల్లర్లు జరిగినట్టున్నాయి కదూ?" అన్నాడు.

"అది రాజకీయ సభలెండి"

"అలాగా వీధిలో ఏదో సంభరం అదీ చూసి—"

"అబ్బే గొడవేంలేదు. అది ఎలక్షను మీటింగే లెండి."

"ఓహో. సైనికాధికారి పదవి దేనికో కాబోలు"

"కాదండి. న్యాయాధిపతికి"

ఈ మాట వినగానే ఫిలియాస్‌ఫాగ్ ఒక్కసారిగా పెట్టెలోకి దూకాడు. రైలు కదిలి అంతకన్న జోరుగా పరుగెత్తసాగింది.

[ఇంకా ఉంది]



నారసింహ లేహ్యం

బంగారుతో చేరినది. మేహము, శక్కాశ, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును. 20 తు॥ పబ్బీ రు.3-8-0. పోస్టేజి రు.1-1-0

పి. సి. పి. అండ్ కంపెనీ ఆయుర్వేద సమాజం, పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.

మీరుచదవాలి


జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి అనేక కామ సూత్రాలు:-........రూ 3-50.
యువతి:- స్త్రీలను గురించి అనేక కుతూహల విషయాలు..........రూ. 3-50.
సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన సులభ మార్గాలు..............రూ. 3-50.
పోష్టు ఖర్చులుచితం. క్రింది ఎడ్రస్సుకువ్రాస్తే వి. పి. పోష్టుద్వారా మీయింటికి పంపబడును.

దేశసేవ ప్రచురణలు, ఏలూరు, (ఆంధ్ర)

దుర్గా ప్రాసెస

శ్రీబాలాంజనేయప్రశ్న

మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలము. 2 రూ॥ M. O. చేయండి. నెలలువారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము 2 రూ॥ పూర్తి పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును. హనుమాన్ జ్యోతిషాలయము, 10వలైను, అరండల్ పేట, గుంటూరు-2.



దొంగలనుండి, క్రూరమృగముల నుండి మిమ్ము రక్షించుకోండి. వనభోజనములు, యాత్రలు, నాటకములకు చాలఉపయోగ మైనది ఆటోమేటిక్ ఆరు తూటాలు గలది, తేలికైనది. దీని పెద్ద శబ్దము, ప్రకాశమైనమంట మిమ్ము ఆపదలనుండి రక్షించును.

ధర	నెం.	333	444	555
	రు.	6	8	13

25తూటాలు ఉచితం: ఆపైన ప్రతి100 తూటాలు రు. 3. లెదరుకేసు రు. 4. పోస్టేజిరు. 2. లైసెన్సు అనవసరం. ఒకే ప్యాకింగులో రెండు రివాల్వర్లు తెప్పిం చుకున్న పోస్టేజి,ప్యాకింగుఉచితం.

AMERICAN TRADING COMPANY, (WAP), JULLUNDUR CITY.



వింతదొంగ

కొన్ని వేండ్ల క్రిందట ఒకదొంగ ఉండేవాడు. వాడు సంవత్సరమునకు ఒకే మారు దొంగతనము చేస్తూండేవాడు. ఆసంవత్సరమంతా ఆగ్రాసం, వానికి సరిపోయిన, చాలక పోయిన మరి రెండవమారు చేసే వాడుకాడు. ఒకనాడు వాడు దొంగతనముచేయటానికి వెళ్తూండగా దారిలో నదిఒకటి వానికి కనబడింది. ఆ నదిఒడ్డునుండే ఒక గొప్ప వర్తకుడు ఒకడు వెళ్లూతున్నాడు అతనికి చాల దాహముగా ఉండటంవల్ల నీరు త్రాగదానికని చూస్తున్నాడు. ఇంతలో ఈదొంగను చూచి వర్తకుడు నీరు త్రాగుటమాని భయపడటం మొదలు పెట్టాడు. అప్పుడు దొంగ అతన్నిచూచి, "మరేంపరవా లేదు భయపడవద్దు! కడుపునిండా నీరు త్రాగ"మని చెప్పాడు. కాని అసలే పిరికి, అందులో కాస్త దుడ్డు కూడా వుందేమో, "నాకు ఒక్క నీటి చుక్క కూడా నోటికి పోలేదు," అని భయముతోనే సమాధానమిచ్చాడు, ఆ వర్తకుడు. అప్పుడు దొంగ, "సెట్టిగారూ! నేను మీ సొత్తుని దొంగలించను. నావలన మీరు భయపడకండి. నా మీద నమ్మకముంచి కడుపునిండ నీరు త్రావి మీ దాహము తీర్చుకొండి. నేడు నేను పెద్ద దొంగతనానికి పోవాలి" అని పలికాడు.

అప్పుడు కాని సెట్టిగారు నదిలో నీరు త్రాగలేదు. తరువాత దొంగ, "సెట్టిగారూ! మీ చేతికఱ్ఱ నాకిలా యిచ్చేయండి. నేను దానితాలూకా వెల ఎంతయితే అంతా యిచ్చేస్తాను," అన్నాడు. ఆ మాటతో మన సెట్టిగారు ఒక్క దెబ్బని పాలిపోయాడు. పైకిమాత్రం, "నాయనా! ఈకఱ్ఱలేనిదే నేను నడవలేను ఈకఱ్ఱ సహాయముతోనే నేను నడవకల్గుతున్నాను" అన్నాడు. కాని ఆ దొంగ ఆ మాటలేమియు వినిపించుకోకుండా కఱ్ఱను లాగివేశాడు. అది ఊడిపోయి దానినుండి నాలుగు రత్నములు క్రిందన పడినాయి. దొంగ వాటిని వర్తకుడికి ఇచ్చి, "నేను మొదటనే నీకు అభయహస్తమిచ్చేనుకదా! నీ వెందుకు అబద్ధమాడేవు?" అని అడిగేడు. కాని, ఆ సెట్టి జవాబు చెప్పే పరిస్థితిలోనే లేడు.

మళ్లీ దొంగ, "నీవిప్పుడు ఏవూరు పోతున్నా"వని వర్తకుడిని అడిగాడు. అతను కొంచెం తేరుకొని, "నేను ఉజ్జయినీనగరమునకు పోతున్నా" నని చెప్పాడు.

దొంగ కోపముతో, "నీవుపోయి ఉజ్జయినీరాజయిన వీరవిక్రముతో, నేను ఈ రాత్రికి దొంగతనము చేయటానికి వస్తున్నానని చెప్పు" మనెను. ఆ వర్తకుడు ఉజ్జయినీ నగరానికి వెళ్లి రాజుగారికి ఈ వార్త తెలియజేశాడు. ఇది విని రాజుగారు ఏమీ తోచక ఇటూ, అటూ పచార్లుసాగిస్తూ ఎంత సత్యమైన దొంగ, తనరాక నెరిగిస్తూ మరీ యుద్ధానికి వచ్చినట్టుగ వస్తున్నాడే అని ఆశ్చర్యంగా ఆలోచించసాగారు.

ఇంతలో ఒక ఆలోచన తట్టింది. వెంటనే ఒక చాటింపు వేయించారు: "ఇవాళ రాత్రి ఎవ్వరూకూడా బయటికి పోకూడదు; ఎవరి ఇళ్లల్లో వాళ్లు పడుకోవాలి," అని. సిపాయిలకి కూడ శలవిచ్చి తనే స్వయంగా పట్నమంతా పహారా కాస్తామన్నారు.

సరి ఇంతలో రాత్రయింది. సిపాయిలందరు వారివారి ఇండ్లకు పోయారు. పట్నములో జనులందరుగూడ నిశ్శబ్దంగా నిద్రాదేవికి తలవాల్చారు. కోటతలుపులన్నీ తీసేశారు. తరువాత రాజుగారు దొంగవేషంలో ఊరిలో తిరగడం మొదలెట్టారు. తిరుగుతూ ఉండగా దొంగలు ఏదారినైతే పట్నంలోకి చొరబడతారో, ఆ దారిదగ్గరి కొచ్చేసరికి రాజు నిలబడి నాలుగుదిక్కుల పరిశీలనగా అవలోకనం సాగిస్తున్నారు. ఇంతలో దొంగకూడ అటువేపునుండి వచ్చి నిలబడ్డాడు. ఇద్దరు ఒకరినొకరు చూచుకొన్నారు. ఇతడుకూడా నావలెనే దొంగే కామోలునని అనుకొన్నాడు దొంగ. "ఏంనాయనా, నువ్వుకూడా దొంగతనానికేనా? పద మనిద్దరం కలిసి ఈ రాత్రికి ఎక్కడయినా కన్నంవేద్దాం!" అని దారితీశాడు. నరాసరి వెంబడించారు రాజుగారు. అలా పట్నంలోకెళ్లాక ఒక పెద్ద షాహుకారుమేడ కనబడింది. దానిలోకి దొంగ పోయాడు.

దొంగ అలికిడికి ఆ షాహుకారు భార్యకి తెలివొచ్చింది, ప్రక్కమీద ఇటూ అటూ ఊరికే దొర్లుతూ అన్నతమ్ముల వరసలు పెడుతూ, "ఎవరన్నా అక్కడ?" అని ఒక్క కేకవేసింది.

దానితో దొంగ బయటికివచ్చి, "ఇంకొక ఇంటికి వెళదాం పద ఇక్కడ దొంగతనము చేయొద్దు" అని చెప్పాడు. అది విని రాజుగారు ఆశ్చర్యంతో "ఏమి? ఎందువలన? ఏం జరిగింది?" అని ప్రశ్న పరంపరలతో ఆదొంగని విసుగెత్తించారు. "ఈ సెట్టిగారి భార్య నన్ను అన్నా అని సంబోధించింది. సోదరికి ఏదేనా ఇవ్వాలి

యుక్తి

"రాకాశశాంక"

ప్రయాణ భారమున
పాంథు డొకడు అలసి సొలసి
విశ్రమింప నొక మావి
వృక్షంపు నీడను జేరెను.
క్షుధార్తుడై యాతడు
క్షోభిల్లు నవ్వేళ సుష్టుగ
మావిపండ్లను మెక్కుచు
మర్కట మొకటి గాన్పించె.
మహోన్నత వృక్ష
మధిరోహింపలేకను
ఫలముల నందఁకొనగ
నాలోచించె నుపాయంబు.
వెంటనే యొక రాతితో
వృక్షచరమును గొట్టె
కుపితుడై వానరుండు
కోపదృక్కుల బరపుచు
మావిపండ్లు చేతగొని
మరల పాంథుని గొట్టె
ఇహిహి! యని పండ్లికిలించె
అహహా! కోతిరాజు తెలివి!
తనయుక్తి ఫలియించె
ననుచు సంతసించియు
తృప్తిగ ఫలముల దిని
తుష్టుడై యథేచ్ఛనరిగె.
యుక్తి గలిగిన కార్యంబు
రక్తిగట్టు నిది నిజము.

వింత దొంగ

గాని ఆమె వస్తువులను ముట్టరాదు" అని రాజుగారితో చెప్పి దొంగ వెంటనే లోపలికి పోయి తనవద్ద నున్న బంగారపు ఉంగరమును ఆమె పక్కపై నుంచి బయటికి వచ్చెను. ఇద్దరునుకలసి ఇంకొకచోటికిపోయిరి. ఆ యింటిలో ఇంటి యజమానురాలు నిద్రపోతూ ఉంది. దొంగ ఒక అలమారులో చేయిపెట్టి వెదుకగా అతనిచేతికి ఒక ఉప్పుతొట్టె కనబడెను. ఆ దొంగ దానిని మిశ్రీ అనుకొని నోటిలో వేసుకొనగానే 'ఉప్పు.' వెంటనే బయటికివచ్చేశాడు.

రాజుగారు "ఏమి వచ్చేశావు" అని అడుగగా, "ఈ యింటి తాలూకు ఉప్పు తింటిని. వారి ఉప్పు తిని వారికి కీడు చేయఁకూడదు కదా! పద వేరొకచోటికి పోదా"మన్నాడు. రాజుగారు వానిచర్యను చూసి ఇతడు దొంగా లేక ఎవరేనా 'సాధూ' ఈ వేషములో వచ్చెనా అని ఆలోచించసాగాడు.

కొంతదూరం పోయిన పిమ్మట, "రాజమహల్‌లో దొంగతనము చేద్దాము పద!" అని రాజుగారన్నారు. ఇద్దరును కలసి రాజమహల్ వేపు వెళ్లారు. అక్కడ సింహద్వారమువద్దగాని, ఎక్కడగాని ఒక్క సిపాయి కూడా లేకపోవటం చూడగా దొంగకు చాలఆశ్చర్యమైనది. వాడు రాజుగారితో, "అన్నా ఏమిది? పట్నమంతా ఇంత చీకటి నిశ్శబ్దములకు లోనైనది? రాజమహల్ ద్వారందగ్గిర కూడా ఒక్కసిపాయైనలేడే! వీరవిక్రమమహారాజు జాగరూకులని విన్నానే!" అని ఆశ్చర్యపోయాడు.

దొంగ లోపలికి దూరాడు. మహల్‌లోని వారందరూ నిద్రా

ఒక గదిలో మాత్రము నాలుగు బంగారు బిందెలున్నాయి. అవి తీసుకొని దొంగ బయటికివచ్చి దొంగ రాజుగారికి రెండు, తనకి రెండుగా వంతులు వేసెను.

ఇది చూసి రాజుగారు, "ముందుగా నీవు మహాలులోనికి పోయి ఇవి తెచ్చావు. కనుక నీవే తీసికో. నాకు వంతువద్దు" అని చెప్పాడు.

"నాయనా మహల్‌లోనికి రావడానికి దారి నీవేకదా చూపిస్తివి, అందువలన నీ వంతు కూడా ఇందులో ఉంది," అని దొంగ చెప్పాడు. ఇంతలో ఇదంతా ఒక చెట్టుమీదనుండి చూస్తున్న ఒక పిట్ట అరచింది. దొంగఆశ్చర్యముతోఆపిట్ట వంకచూసి, వెంటనే, "ఇప్పుడు మిమ్మల్ని పోల్చుకున్నాను! తమరు వీరవిక్రమ మహారాజుంగారు!" అని రాజుగారి వేషాన్ని చూసి తన కళ్లని తనే నమ్మలేకపోయాడు. ఆ దొంగమాటలకు రాజుగారు వెంటనే ఘల్లున కరవాలశబ్దమును బోలి గాంభీర్యమైన నవ్వు నవ్వి, "ముందర నీవు నన్ను ఎలాగ పోల్చుకొన్నావో చెప్పు!" అని అడిగారు.

"రాజా నాకు పక్షులభాష తెలుసు. ఈ చెట్టుమీదనున్న పిట్ట ఈ ధనముతాలూకు యజమాని ఇక్కడేనిల్చుని ఉన్నాడనిచెప్పింది." ఆ మాటలు విని రాజుగారు దొంగని చాలా ప్రశంశించారు. తన మహల్ లోకి తీసుకొనిపోయి రుచికరపదార్థములతో భోజనముపెట్టించారు. రెండవదినం పెద్దసభ చేయించి, ఆసభలో ఆ దొంగని పిలిపించి, రాత్రి జరిగినదంతా వారందరకు వినిపించి, గొప్ప బహుమానమిచ్చారు. తన ఆస్థానములో గొ-

దూరపుకొండలు

(35 వ పేజీ తరువాయి)

ఇంటికివెళ్లే దారిలో.

వాసుమనస్సంతా ఆలోచనలతో నిండి పోయింది. ఇంటికి వెళ్లేప్పటికి ఎదురుగా శర్మ కూర్చుని ఉన్నాడు పడకకుర్చీలో.

వచ్చేశావేం మావయ్యా — రానన్నావుగా!" అంది వసంత.

అతన్ని ఇంట్లో చూడగానే ఆమెమనస్సు పడిన ఆనందం ముఖంలో ప్రతిబింబించి వాసు నవ్వుకున్నాడు.

కాస్సేపు మాట్లాడకుండా వాళ్లిద్దరివంక చూసి "అవును వచ్చేశాను" అన్నాడు శర్మ.

అప్పటికే బుర్ర అంతా వేడెక్కిపోయి ఉండటంవలన వాసు తనగదిలోకి వెళ్లిపోయాడు మాట్లాడకుండా.

వసంత లోపలికి వెడుతుంటే శర్మ కూడా వెడుతూ "పొలంనుంచి వచ్చేప్పటికి నువ్వు, వాసు కలిసి నాకోసం వచ్చారని చెప్పింది అమ్మ. నాకు ఆశ్చర్యం వేసింది! .... బహుశ అలా అంటే ఇంకేమీ అడగదనుకుని అలా అన్నావనుకుంటూ!" అన్నాడు శర్మ నవ్వుతూనే ఆమెవంక నిశితంగా చూస్తూ.

"అవును మావయ్యా, నీకోసమే బయలుదేరాం తీరా దారిలో సావిత్రిఇంటికి వెళ్లాం. పాపం ఆ అమ్మాయి తనవిషయం అంతా చెప్పుకుని ఏడ్చింది. చాలా బీదవాళ్లట. కుటుంబపోషణ అంతా ఈ అమ్మాయిమీదనే ఉందిట. "ఊళ్ళోవాళ్లనేమాటలు విని ఉద్యోగం మానేద్దామంటే తరువాత గడవటం ఎలాగన్న భయంవలన అభిమానం చంపుకుని బతుకుతున్నాను వాసంతిగారు" అని ఏడ్చింది. పాపం జాలేసింది మావయ్యా" అంది వాసంతి.

"సర్లే, నువ్వు మళ్లీ ఏడవబోకు! అభిమానం చంపుకున్నానందిగా—ఇక ఎటువంటి భయం లేదులే!" అన్నాడు కసిగా.

అతనివంక తెల్లబోయి చూసింది వాసంతి!

మొత్తంమీద వసంత వాసుతో చనువుగా ఉండటం, కలిసి తిరగడం ఊరికే పోలేదు. ఊళ్ళో గుసగుసలుగా బయలుదేరి రావిచెట్టుకింద రచ్చబండమీద చర్చలుదాకా పెరిగింది ఈ విషయం. ఒకరిద్దరు చనువుని పురస్కరించుకుని శర్మని హెచ్చరించడంకూడా జరిగింది.

కాని అత నంతగా పట్టించుకోకపోయినా కొంచెం జాగ్రత్తపడటం మంచిదని నిశ్చయించుకున్నాడు. తను లేకపోయినా వాసుతో కలిసి వసంత సావిత్రి ఇంటికి తరుచు వెడుతూండటం అతనికి నచ్చకపోగా వీరి స్నేహానికి సావిత్రి దోహదంచేస్తోందేమోనన్న అనుమానం కలిగింది. కాని—ఈ ఊహాగానాలవెనుక ఎంతవరకు సత్యమున్నదని వసంతని అడగలేకపోయాడు. అసలే చిన్నతనంనుంచి గారాబంగా బస్తీలో పెరిగిన పిల్ల—అందులోనూ చదువుకున్నది. ఏమయినా అంటే ఏడుస్తూ కూర్చోవచ్చు లేకపోతే తనమీద మనస్సు పూర్తిగా విరిగిపోవచ్చు. పైగా తల్లి తండ్రి చీవాట్లుకూడా వేస్తారు — ముద్దుల మనవరాలు కాబట్టి. అందువలన వాళ్లమీద ఒక కన్ను వేసి ఉంచటానికి మించి అతను ఏమీ చేయలేకపోయాడు. వాసుతోమట్టుకు చనువుగా మాట్లాడటం మానేశాడు.

సమితి వార్షికోత్సవాలు దగ్గరబస్తీలో జరుగుతాయని, నాటకాలు, పిల్లల ఆటలపోటీలు ఉంటాయి — ఎటూ సావిత్రి కూడా వస్తుంది కాబట్టి వసంతా శర్మా కూడా వస్తే సరదాగా అంతా కలిసి వెళ్లిరావచ్చని ప్రతిపాదించాడు వాసు.

కాని శర్మమట్టుకు ఒప్పుకోలేదు. తనకేవో అర్జంటుపను లున్నాయన్నాడు. ఇదివరలో వసంత తనులేకుండా ఎప్పుడూ బస్తీ వెళ్లలేదు వాసుతో. ఇవ్వాళ వెడుతుందా లేదా అన్నది పరీక్షించాలని నిశ్చయించుకున్నాడు అతను.

పల్లెటూళ్ళో ఉండటంవలన విసిగిపోయిన వసంత వెంటనే ఒప్పుకుంది సావిత్రితోపాటు తనూ వచ్చేందుకు. శర్మనికూడా రమ్మని బతిమాలినా అతను మొండికేయడంతో ముగ్గురూ కలిసి వెళ్లిపోయారు.

శర్మకి ఒళ్లు భగ్గుమంది. వాసుని నిలువునా చంపేయాలన్నంత కోపం వచ్చింది. అతన్ని అణిచివేసే అవకాశం రాకపోతుందా అని సమాధాన పరుచుకొన్నాడు మనస్సుని.

బస్తీకి సినిమాచూసేందుకు వచ్చిన చలపతి కనిపించి వాళ్లతోపాటు తనుకూడా నాటకాలు చూసి నలుగురూ కలిసి ఒక రాత్రివేళ ఊరు చేరుకున్నారు. వసంతా, వాసు లోపలికి వస్తుంటే రెండు ఎర్రటికండ్లు వాళ్లని పరీక్షగా చూడటం వాళ్లకి తెలియదు.

శర్మ తనతో అసలు మాట్లాడటం మానేయడం వాసుకి కష్టంగా ఉంది. ఏమిటి తన దోషం? అని ఆశ్చర్యపోయాడు.

మాలపల్లిలో ప్రస్తుతం ఉంటున్న ఇళ్ళు చాలా ఇరుగ్గా ఉన్నాయని మురుగునీరుతో అనారోగ్యంగా తయారయిందనీ — కొత్తగా ఇండ్లు కట్టుకునే స్థలాలకోసం పక్కనున్న పొలం పూడదోయించి ఇస్తే ఈ ఇరుకుబాధ తప్పి విశాలంగా బతుకుతామని తమకి ఆ సహాయం చేయాలిసిందని అడిగారు వాళ్ళు వాసుని. ఇటువంటి విషయాలు ప్రభుత్వం త్వరగా అమలుపరుస్తుందన్న విషయం తెలిసిన వాసు వాళ్ళు అడిగినప్రకారం ఒక మహజరు రాసి తాసీల్దారుకి పంపించాడు. పంపించాక తెలిసింది అది కరణంగారి పొలం అని.

జరిగినదంతా శర్మకి చెప్పి "మీరూ, నేనూ కలిసి నాన్నగార్ని ఒప్పించాలి అది వాళ్ల కిచ్చేందుకు. గవర్నమెంటు నష్టపరిహారంకూడా ఇస్తుందనుకోండి" అన్నాడు.

"దొరక్క దొరక్క మీకు మా పొలమే దొరకటంలో మీ ఉద్దేశ్యం ఏమిటో?" అన్నాడు కోపంగా శర్మ.

అనుకోని ఈ ప్రశ్నకి ఖంగారుపడిపోయాడు వాసు. "ఉద్దేశం ఏముందండి—ఇది ఊరివైపున ఉన్నది. దీనికి పక్కగా పెద్ద దిబ్బకూడా ఉంది. పైగా మాలపల్లికి రెండవవైపు చెరువుంది కాబట్టి అటు పెరిగేందుకు వీల్లేదు కదా!" అన్నాడు.

"నష్టపరిహారం ఇస్తారుగా మావయ్యా — మనకేం నష్టం?" అంది వసంత వాళ్లమాటలువిని.

"అవును మావయ్యా ప్రతివిషయం నీకే కావాలి. మగాళ్లమాటల్లోకి ఎందుకలా కొరబడతావు? నష్టపరిహారం ఏ రేటున ఇస్తారో నీకేమయినా తెలుసా? ఆ చుట్టుపక్కల క్రయమయినపొలం రేటున. మనవాళ్ళు పొలాలు కొనేప్పుడు అసలు ఖరీదులో నాలుగోవంతుకూడా దస్తావేజులో రాయరు — స్టాంపు ఖర్చు తగ్గుతుందని. మరి ఆనష్టం నువ్విస్తావా, ఆయనిస్తాడా?" అనడిగాడు కోపంగా.

ఇద్దరూ తెల్లపోయారు అతనిలోని ఈ మార్పుకి.

"ఈమధ్య మీరు కొంచెం విసుగ్గా ఉంటున్నారు శర్మగారూ" అన్నాడు వాసు బాధగా.

"అవునవును చేసినవాటికి పశ్చాత్తాపపడుతున్నాను" అని విస్సురుగా లోపలికి వెళ్లిపోయాడు.

వసంత ముఖంవంక అయోమయంగా చూసి వీధిలోకి వెళ్లిపోయాడు వాసు. కొన్నిరోజులుగా శర్మ ప్రవర్తన వాసుకి చాలా బాధ కలిగిస్తోంది. తనతో మాట్లాడటం పూర్తిగా మానేశాడు. తన మాటంటేనే మండిపడుతున్నాడు. ఏమిటి తను చేసిన నేరం? ఒకవేళ పొలం మాలపల్లి కింద ఇవ్వమని మహజరు పెట్టించినందుకా? అది కేవలం వాళ్ల కోరికమీదనే జరిగింది—తను రాయకపోతే మరొకరిచేత రాయించుకునేవాళ్ళు. గవర్నమెంటు ఆసామికి ఇష్టమున్నా, లేకపోయినా, బలవంతంగానయినా లాక్కుంటారు. మధ్య తనమీద కోపమెందుకు?

ఈ విచారంలోనే తనిన్ని రోజులుగా పట్టించుకోని విషయం మరోవిషయం కూడా స్ఫురించింది అతనికి. ఊళ్లో వాళ్ళుకూడా ఇదివరకటిలా గౌరవంగా మాట్లాడటం మానేశారన్నది—ఏదో దొంగని, రౌడీని చూసినట్లు చూస్తున్నారన్నది. .ఏమిటి దీని కంతకూ కారణం? ఎందుకు తనవెనక నవ్వుకుని వాళ్ళు ఆనందిస్తున్నారు.

ఆలోచించుకుంటూ పొలాల్లో రాత్రి బాగా

ఒక ఆఫీసరు చికాకుతో తన గుమస్తాతో యిలా అన్నాడు:

ఆ ఫైలు తెచ్చి యిక్కడ తగలెట్టు.

గుమస్తా: దయచేసి కొద్దిగా అగ్గిపెట్టె యివ్వండి సార్!

షేక్ మాలా సాహెబు
(గిద్దలూరు)



పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన దర్యానుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతి చేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City



అతి త్వరలో

కుదుళ్లను బలపరచుటయే గాక, మనోహరమైన నిడుపాటి నల్లని శిరోజములను పెంపొందించును. దీనిలో చేర్చిన ఔషధి సంపతివల్ల కేశములు ఊడిపోకుండగను, చుండ్రు లేకుండగను, నెరవకుండగను రీటా కాపాడగలదు.

రీటాను కొబ్బరినూనెలోగాని, మంచినూనెలోగాని కలిపి నిత్యం వాడండి. తప్పకుండా మీ కేశములు నల్లబడతాయి. దీనిని మీరు వాడి, మీ స్నేహితులకు కూడ సిఫార్సు చేయండి.



రీటా

అందమైన కేశ సంపదకు

రీటో కంపెనీ, మద్రాసు-1

R-5TG

దూరపు కొండలు

అలస్యమయేదాకా ఉండిపోయాడు. ఒకరకమైన నిస్పృహ, నిరుత్సాహం ఆవరించుకుంది అతని మనస్సుని. ఇక తనా ఊళ్లో ఉండటంలో అర్థం కనబడలే దతనికి. "హాయిగా బస్తీలో పడిఉండక ఎందుకు తనకీ బాధ — ఈ మూర్ఖులమధ్య" అనుకున్నాడు.

ఒక నిర్ణయానికి వచ్చి గబుక్కున లేచి నిలబడ్డాడు. చేతిగడియారం పది దాటిందని చూపించింది. గబగబ అడుగులు వేసుకుంటూ ఊళ్లోకి వచ్చాడు. వీధుల్లో ఎలక్ట్రిక్ దీపాలు వెలుగుతున్నాయి. తను ఈ వూరిలో ఉన్న ఆరు నెలల్లో సాధించకలిగినవాటిలో ఈ దీపాలు ఒకటి. అవి పెట్టించేందుకు తనూ, శర్మ కలిసి ఎంత పాటుపడ్డారు. అటువంటి శర్మ ఎందు కిలా మారిపోయాడు ?

సావిత్రి ఇంటిదాకా వచ్చేప్పటికి అప్రయత్నంగా అటువైపు చూశాడు. అప్పుడే తలుపు తీసుకుని ఎవరో లోపలికి వెడుతున్నారు. అనుమానం కలిగి కిటికీకి దగ్గరపా వెళ్లాడు. లోపలి నుంచి మాటలు వినబడుతున్నాయి.

"మీరా ?" అంది ఆశ్చర్యంగా సావిత్రి.

"అవును నేనే" వెకిలిగా నవ్వాడు చలపతి.

"ఇంత రాత్రిపూట వచ్చారు—ఏమయినా పనుందా ?" బెరుగ్గా అడిగింది సావిత్రి.

"ఆడదానితో మగాడికి ఇంకా ఏం పనుంటుంది" అంటూ దగ్గరగా పోబోయాడు

"ఛీ, ఛీ ఏం మాటలవి – అటువంటిదాన్ని కాదని ఇదివరకే చెప్పాను మీకు. దూరంగా పొండి" ఖంగారుగా అంటూ వెనక్కి వెళ్లింది.

"ఎటువంటిదానివో మరి ? నా దగ్గర డబ్బు పుచ్చుకున్నావు — నాతోపాటు తిరిగావు. ఊరంతా నువ్వు ఎటువంటిదానివో తెలుసుకుంది. ఇంకా భయం దేనికి ?" అంటూ బలవంతంగా ఆమె చేయి పుచ్చుకున్నాడు.

"వదలండి, వదలండి—మంచిగా మాట్లాడుతుంటే మంచివా రనుకున్నాను. ఇంత నీచానికి వడిగడతా రనుకోలేదు ! వదులుతారా అరిచి గోల చేయమంటారా ?" గొంతులో నిస్పృహతో కూడిన కోపం కనుపించింది. చలపతి చలించక పోగా బిగ్గరగా నవ్వాడు. "అరుస్తావా— అరు. నువ్వు అరిచినా నమ్మేవారు లేరు ఈ ఊళ్లో ! నువ్వు నా కేనాడో లొంగిపోయావని వాళ్ల ఉద్దేశం. ఇవ్వాళ నీ అరుపులు వింటే "ఇన్నాళ్లు ఇష్టమయి ఒప్పుకుంది – ఇప్పుడేదో డబ్బుదగ్గర పేచీ వచ్చినట్లుంది. అరుస్తోంది" అని నవ్వుకుంటారు."

"ఒదులు, ఒదులు .... " అంటూ ఏడుపు మొదలెట్టింది సావిత్రి.

ఇక ఆగలేకపోయాడు వాసు. అందుబాటులో ఉన్న రాయి పుచ్చుకుని ఒక్క ఊపున తలుపులు తోసుకుని లోపలికి దూకాడు. "వదుల్తావా — తల బద్దలు కొట్టమంటావా ?" అని అరిచాడు.

వాసు రౌద్రాకారం చూసి బెదిరిపోయి అడుగు

వెనక్కి వేశాడు చలపతి. కుప్పగా కూలబడిపోయి చేతులో ముఖం కప్పుకుని వెక్కివెక్కి ఏడు స్తోంది సావిత్రి.

"పో బయటికి" గద్దించాడు వాసు.

"నా డబ్బియ్యమను పోతా" అన్నాడు భయం గానే.

"ఎంతివ్వాలి ?"

"రెండు వందలు."

"నే నిస్తాను. తీసుకుపో" అని జేబులోంచి తీసిచ్చి "నడు బయటికి" అన్నాడు.

బుసలుకొట్టుకుంటూ పోయాడు చలపతి.

సావిత్రివంక చూ శా డు వాసు. ముడుచుకు పోయి గుండె లవిసిపోయేట్టు ఏడుస్తోంది. అతని మనస్సు కరిగిపోయింది.

"సావిత్రీ — ఆడది ధైర్యంగా ఉద్యోగం చేసే రోజులు రాలేదింకా మన దౌర్భాగ్యపుదేశంలో. అందులో ఈ దరిద్రపు పల్లెటూళ్లలో అసలు లాభంలేదు .... తెల్లవారుఝామున బండికి అన్నీ సర్దుకో. నే ను కూ డా ఈ వూరితో తెగతెంపులు చేసుకుంటున్నాను. కలిసి వెళ్లిపోదాం — ఈ కుళ్లి పోయిన వాతావరణం నుంచి— ఈ మూర్ఖుల మధ్యనుంచి దూ రం గా పోవాలి ! తరువాతి విషయం దారిలో ఆలోచిద్దాం — వస్తావా ?"

వస్తా నన్నట్టుగా తల తిప్పింది సావిత్రి.

"గడియపెట్టుకు పడుకో — ఎవరు పిలిచినా తీయకు. తీసేముందు కిటికీలోంచి ముఖం చూసి మరీ తీయి ! సరిగా మూడింటికి వస్తాను" అని వెళ్ళిపోయాడు. దారిలో ఒంటెద్దుబండి వాడితో "కొంచెం వనుండి ఇంటికి వెడుతున్నాను అయిదు గంటల బండికి కట్టాలని" చెప్పి గదికి జేరు కున్నాడు.

అతని మనస్సంతా కుత కుతలాడిపోతోంది. పడుకున్నాడన్నమాటే గాని నిద్రమట్టుకు పట్ట లేదు. రాత్రి రెండయింది. వీధితలుపు ఎవరో తడితే లేచి వెళ్లి తలుపు తీశాడు. నలుగురు జమాజట్టీల్లాంటి వస్తాదులు కర్రలు పుచ్చుకుని లోపలికి వచ్చారు.


అందులో ఒకడు ముందుకొచ్చి వాసు చొక్కాకాలరు గట్టిగా మెలిపెట్టి పట్టుకుని "ఏం పంతులూ, కరణం అండ ఉందని మహా మిడిసిపడుతున్నావు. ఇక అదికూడా పోయింది మాలపల్లిమహిమవలన. ఇక ఏం చూసుకుని ఎగిరావోయ్ మా చలపతయ్యమీద. ఆయన్ని ఎది రించి నిలిచే మగాడివేనా అంట ! తెల్లారేసరికి ఈ పొలిమేరన కనబడ్డావా సున్నంలోకి ఎముక దొరకదు కాసుకో—దేముడొచ్చినా అడ్డు పడ లేడు !' అన్నాడు.

"ముందు నామీద నుంచి చేయి తీయి .... నేనే ఇవ్వాళ వెళ్లిపోదా మనుకుంటున్నాను. తెల్ల వారాక మొదటిబస్సుకు వెడతాను అని చెప్పండి; కావాలంటే ఆయన్ని వచ్చి చూడమనండి నేను బస్సు ఎక్కడం. మీరుమట్టుకు మీ తోటి మనిషిని చంపేందుకు ఎప్పుడూ ఇలా రాకండి. ఇక మీరు వెళ్లండి" అన్నాడు వాసు చలించ కుండా.

వాళ్ళు కొంచెం ఆశ్చర్యపోయారు—ఇటువంటి ఇంటికి వాసు పోయినప్పుడు సాధారణంగా అవ

కుటుంబ నియంత్రణం
గర్భనిరోధానికి
స్త్రీలు సేవింపదగిన ఔషధము స్పైక్ టేబ్‌లేట్స్ (రిజిష్టర్డ్) గర్భమురాకుండేందుకు తేలికగానోటిలో వేసుకొని మింగే మందు 12 రోజులు ముందు వాడిన యడల గర్భధారణ కాకుండా చేయును.
పూర్తికోర్సు ప్యాకెట్టు 24 మాత్రలు వెల రు 12/- వి.పి. అదనము
ప్రతిచోట దొరుకును
ఇండియాలోను, విదేశాలలోను ఈమందువాడినవారు అయాచితంగా అనేక యోగ్యతాపత్రము లనుపంపియున్నారు...


SEENU & CO.,
28.K.TANDAVARAYA GRAMANI ST - MADRAS-21.
GRAMS: ORCAS. (ESTD 1946), PHONE 55357.
(ADVT. PERMITTED UNDER G.O. MS. NO. 1181 HEALTH.)

PAKCO ప్యాకో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు
—: ప్రత్యేక లక్షణములు :—
* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాస్ క్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు

మద్రాసు, ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు :
Grams: LAMP K. S. SHIVJI & CO, (Estd 1903)
Phone: 3617 పోస్టుబాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1

అజీర్ణం,
అకలి లేకపోవడం మున్నగునవి
పిల్లలలో, అందులోనూ ప్రత్యేకించి ఏడాది మంచి, మూడేళ్లలోపు పిల్లలలో, ఈ చిహ్నాలు కనిపిస్తే అశ్రద్ధ చేయవద్దు. తల్లిపాలు మార్పి, మరొకటి ప్రారంభించడం, తేలికగా అరగని పదార్థాలు తినిపించడంవల్ల పళ్లువచ్చే ముందు కూడా లివర్ చెడి, వ్యాధికి దారి తీయ వచ్చును.
జమ్మివారి లివర్ క్యూర్ మున్మందు లివర్ వ్యాధులు రాకుండా కూడా నిరోధించే టానిక్‌గా పనిచేస్తుంది. లివర్ మామూలుగా పని చేయడానికి ఉపకరిస్తుంది.
మీ బిడ్డ లివర్ పరీక్ష చేయించండి. జమ్మివారి డాక్టర్ మీ సమీపంలోగల పట్టణానికి ప్రతినెలా వస్తారు. ఆయన పర్యటన కార్యక్రమంకోసం వ్రాయండి.

జమ్మివారి
లివర్ క్యూర్
పిల్లల లివర్, స్ప్లీన్ వ్యాధులకు
జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్
బ్రాంచీలు : 17/283-హిందీ వీధి, గాంధీనగర్, బకింగ్‌హాంపేటపోస్టు, విజయవాడ-2. * ఓరుగంటివారి వీధి, విజయనగరం సిటీ.

దూరపు కొండలు

తుంది. అటువంటిది ఇతనిపరిస్థితి అందుకు భిన్నంగా ఉండటం చిత్రంగా ఉంది వాళ్లకి.

తలుపువేసి గబగబ సామాను సర్దుకుని శర్మ కేరిట ఒక ఉత్తరం—చెప్పకుండా వెడుతున్నందుకు క్షమించమని, వసంతకి, శర్మకి వివాహంకి శుభలేఖ తప్పక పంపమని—రాసిపెట్టాడు. ఈ పనులన్నీ అయ్యేప్పటికి మూడయింది. హోల్డాల్ పుచ్చుకుని బయలుదేరాడు.

ఎన్ని ఆశలతో, ఆశయాలతో వచ్చాడు తను ఈ ఊరు. ఇప్పుడు ఏ పరిస్థితుల్లో వదిలి వెళ్ళిపోతున్నాడు ? రేపు తను వెళ్లిపోయినందుకు విచారపడేవారు ఉండరు .... బహుశః వసంత బాధపడుతుందేమో ! .... పాపం అమాయకురాలు. ఆమెని చూస్తే ఎందుకో తనకి తన చిన్నతనంలోనే పోయిన చెల్లెలు గుర్తుకువస్తుంది.

ఆలోచనల్లోనే సావిత్రిఇంటికి వచ్చేశాడు. సావిత్రి కూడా సిద్ధంగా కూర్చునుంది—అతనికోసమే ఎదురుచూస్తూ. ఆమె ఇంటివద్ద చలపతి ఎవరినైనా కాపలా ఉంచుతాడేమోనని భయపడ్డాడు వాసు మొదట. ఆమెసామాను తను కూడా కొంత పుచ్చుకొని "బయల్దేరు సావిత్రీ" అన్నాడు.

ఒక్కసారి వెనక్కి చూసి బావురుమని ఏడ్చింది సావిత్రి.

వాసుకళ్లుకూడా చెమ్మగిల్లాయి. అంతలోనే సర్దుకుని "ఎందుకండీ ఏడుస్తారు? మన అవస్థకి మనం ఏడవాలిసిందేకాని మనకోసం బాధపడేవారెవరూ లేరు ఈ ఊళ్ళో ! పోదాం పదండి" అని ఆమెబుజంమీద చేయివేసి నడిపించుకుంటూ ఊరి బయటికి తీసుకొచ్చాడు. అక్కడ వంటెద్దు బండిఅతన్ని లేపి బండి ఎక్కి కూర్చున్నారు. అంతవరకు ఏ అవాంతరం రానందుకు దేవుడికి మనస్సులోనే నమస్కరించాడు వాసు. ఆ చీకటిలో గంట మోగించుకుంటూ సాగిపోయింది బండి.

స్టేషనుకి వెళ్లేప్పటికి రైళ్లవేళలు మారాయని తెల్లారి అయిదుగంటలకి మొదటి బండి అన్నారు. మాట్లాడేందుకు ఇద్దరి మనస్సులూ బరువెక్కి ఉన్నాయి బండివాడితో మట్టుకు—"వాసుబాబు సావిత్రమ్మని లేవదీసుకుపోయాడని చెప్పుకుని సంతోషపడరా అబ్బీ !" అని చెప్పాడు వాసు.

అందులోని భావం వాడికి అర్థంకాక "అలాగేనండి బాబు" అని దణ్ణంపెట్టి వెళ్లిపోయాడు.

రైలు వచ్చే వేళయింది.

ఇంతలో హడావుడిగా బండిమీద శర్మ, వసంత కలిసి వచ్చారు. వస్తూనే "వాసుగారూ, నన్ను క్షమించాలండి. మిమ్మల్ని అపార్థం చేసుకుని ఇబ్బందిపెట్టాను" అన్నాడు శర్మ.

వాసుకేమీ అర్థంకాక వాసంతివంక చూశాడు.

ఆ అమ్మాయి నవ్వుతూ—"మా పాలేరు ఒకడు రెండవ ఆటకి వెళ్లి వస్తుంటే మీ బండి ఎదురయిందిట. వాడొచ్చి మమ్మల్ని లేపి చెప్పాడు "ఇద్దరూ బండిలో పోతున్నారు. సావిత్రమ్మ ఏడుస్తుంటే ఆయన ఓదారుస్తున్నాడని."

నా కాశ్చర్యమేసి "ఏమిటి మావయ్యా ఇదంతా" అని అడిగాను. అంతక్రితమే పాలేరుద్వారా సావిత్రికి జరిగిన అవమానం, ఆమెని మీరు రక్షించడం, మిమ్మల్ని చలపతి మనుష్యులు బెదిరించడం—అన్నీ విన్నాడుట మావయ్య "పోనీ వెధవ పీడ వదిలింది" అన్నాడు," అని చెప్పి పకపక నవ్వి ఇంతకీ ఈయన కోపానికి కారణం ఏమిటో తెలుసా ? — చెప్పమంటావా మావయ్యా" అంది నవ్వుతూ వసంత.

"నేనే చెపుతాను. అదికాదు మిస్టర్ వాసు, నువ్వు వాసంతి కలిసి తిరిగేప్పటికి అపార్థం చేసుకున్నాను. నువ్వు ఊళ్ళోంచి పోతే పీడ విరగడయిపోయిందని చెప్పి — అన్నీ తెలిసీకూడా కల్పించుకోలేదు ! తీరా ఇందాక చెప్పింది వాసంతి —మీరు సావిత్రిని పెళ్లిచేసుకోబోతున్నారని. సరే—అపోహలన్నీ పోయిన సినిమా హీరోలాగా ఆఘమేఘాలమీద పరుగెత్తించాను బండీని. మీ వివాహానికి నిన్ను అభినందిస్తున్నాను వాసు" అన్నాడు నవ్వుతూ.

వాసు సావిత్రివంక చూశాడు సాభిప్రాయంగా ! ఇంతవరకు ఆమెను ఈ విషయం ఎలా అడగటమా అని తటపటాయిస్తున్నాడు. అసలు ఆమెను వాసు చేసుకోవాలన్న ప్రతిపాదన వసంతది.

సావిత్రి సిగ్గుపడి తల వంచుకుంది. "మేం చాలా బీదవాళ్లం వాసుగారూ" అంది మెల్లిగా.

"బుద్ధిలోమట్టుకు గొప్పవారు" అన్నాడు శర్మ.

"పదండి ఇంటికి వెడదాం. భోజనాలయాక అందరం కలిసి సావిత్రివాళ్ల ఊరు వెళ్లటం, అక్కడినుంచి వాసుగారి ఊరికి అప్పైన మంగళం మహత్ శ్రీ శ్రీ శ్రీ" అని ఫక్కున నవ్వింది వాసంతి.

"మరి మనం చందన తాంబూలాలెప్పుడో ?" అడిగాడు శర్మ.

"పోవోయ్, నిన్ను నేను చేసుకుంటానేమిటి ?" చిలిపిగా నవ్వుతూ అంది వాసంతి.

"అసలు పుట్టడమే అందుకు పుట్టింది కానీ" అని కలిపింది సావిత్రి.

నలుగురూ నవ్వారు.

"శర్మగారూ, మొత్తానికి నాకున్న కొన్ని భ్రమలు తొలిగాయి. ఒక నగ్నసత్యాన్ని గుర్తించాను—పల్లెలు పట్నాలకి తీసిపోవని ! పదండి పోదాం" అని సావిత్రిచేయి పుచ్చుకుని ఊరి వైపుకు నడిచాడు వారి పక్కనే వాసంతీ, శర్మ కూడా బయల్దేరారు.

ఆకాశం అంతా ఎరుపు చేస్తూ సూర్యుడు ఉదయిస్తున్నాడు ★

అగ్గిబరాటా

(27-పేజీ తరువాయి)

మనసారా ప్రేమిస్తున్నా—ఇది చదివితే అంతా అర్థమవుతుంది."

ఉషకు కోపం వచ్చింది. చుట్టుప్రక్కలు మరచింది.

"ఏమిటి? ప్రేమలేఖ" కవరుచించి చూచింది. ఉత్తరాన్ని ముక్కలు ముక్కలుగా చేసింది. ఆ ముక్కల్ని గుర్నాథం ముఖంమీద కొట్టింది. ఈ హఠాత్పరిణామానికి కిటికీ దగ్గర మిత్రులిద్దరూ తెల్లబోయారు.

గుర్నాథం తల నరికినట్టయింది!

"ఉషా!"

"వెళ్ళిపో! నాముందు నిలవకు. క్షణంలో నా చెయ్యి కూడా వాడవలసి వస్తుంది పో" అరిచింది. గేటు తలుపు ముఖాన్న కొట్టినట్టు గట్టిగా కొట్టి లోనికి వెళ్ళింది.

గుర్నాథం అవమానభారంతో వెళ్ళిపోయాడు.

"అమ్మబాబో ! అగ్గిబరాటాని వుత్తినే అనలేదురా పారూ!" కిటికీదగ్గర మిత్రులిద్దరూ యిప్పుడిప్పుడే తేరుకొంటున్నారు.

"మరిదేవిట్రా మొదట్నుంచి అభిమానిస్తున్న గుర్నాథాన్ని హడలు గొట్టేసింది" పార్వతీశం అడిగాడు.

"నువ్వే అన్నావుగా ఆడాళ్ల అర్థం కారని" నవ్వాడు రామ్మూర్తి.

కొన్ని నిమిషాలు జరిగాయో లేదో బయట తలుపు చప్పుడయింది. పార్వతీశం తలుపుతీశాడు.

ఉషాదేవి ఉరఫ్ అగ్గిబరాటా !!

ఇద్దరబ్బాయిలు చెంపలు సరిచూచుకొన్నారు.

ఉష యింకా భద్రకాళీ రూపంలోనే వుంది.

"చూశారా! గుర్నాథం నాకు ప్రేమలేఖ నిచ్చాడు. కులాసాకోసం కలిసి తిరిగితే యింత వరకూ వచ్చాడు. వెధవ మనుషులు. అవతలివాళ్ళ నర్థం చేసుకోలేరు. ఏమిటి మీ ఉద్దేశ్యం ? ఖబడ్దార్! మీరిటువంటి పిచ్చిపనులు ముందు ముందు చేశారంటే మీకూ యిదే శాస్తి జరిగితీరుతుంది."

ఉష యింకా చెపుతుంది.

"ఈ విషయం ప్రిన్సిపాల్‌కు రిపోర్టుచేస్తే యేమవుతాడు పూర్‌ఫెలో! కామన్సెన్స్ బొత్తిగా లేని జంతువు. సారీ! నే నొచ్చిన సంగతి మరచి ఆవేశంలో యేదో చెపుతూన్నా—రేపు సెవెంటీంతు నా మేరేజి వీలైతే మీరూ రండి" అంటూ శుభలేఖ లిచ్చి జారుకుంది ఉష.

"ఓర్నాయనో!" గుండె బాదుకొని మంచినీళ్ళు తాగాడు రామ్మూర్తి రాత్రి రాసిన లెటరు చాటుగా గుట్టుగా చించిపారేశాడు పారు!

"అయినా యిటువంటమ్మాయిల్ని పెళ్ళి చేసుకొని జీవితంలో సుఖపడ్డమనేది కల్లరా మూర్తీ" అందని ద్రాక్షపళ్ళు చేదనిపించాయి.

"రేపే మనం పాత గదికి పోదాం" ఇంత హఠాత్తుగా మారిపోయిన పార్వతీశాన్ని చూస్తూ రామ్మూర్తి మనసారా నవ్వుకొన్నాడు. ★



వనితా వాణి

సన్నిహిత బంధువర్గంలో...

26—4—61 తేదీ పత్రికలో 'సన్నిహిత బంధు వర్గంలో వివాహాలు' అన్న వ్యాసం రచయిత్రి చాలా బాగా వ్రాశారు. నేటికీ మన పెద్దలు పలు పురు ఫలానా సుబ్బరాయుడుకు, ఫలానా సూర్య కాంతం అంటూ బంధువుల్లో ఒకరి కొకరికి బాల్యం లోనే సంబంధాలు స్థిరపరచి, వయసు వచ్చాక ఆ యువతీ యువకుల మనస్తత్వాలు, ఇష్టా యిష్టాలతో ప్రమేయం లేక తాము అనుకున్న రీతిగా ముడిపెట్టడం, తరువాత వారు ఆశించిన పరిణామాలు తారుమారు కావటం మనం చాలా చోట్ల చూస్తూనే ఉన్నాం. ఈ వ్యాసం చూసి ఈ తరహా పెద్దలు కనీసం కొందరైనా తమ బాధ్యత గుర్తెరిగి, తమ పిల్లల అభిరుచులకు అనుకూలముగా వివాహములు జరిపిస్తారని ఆశి స్తున్నాను. రచయిత్రి శ్రీమతి సి. అన్నపూర్ణ గారికి నా ధన్యవాదాలు.

వక్కలంక సక్కుమాంబ, (అయినవిల్లి)

*　　*　　*

26—4—61 తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో సి. అన్నపూర్ణగారు వ్రాసిన సన్నిహిత బంధువర్గంలో వివాహాలు అను వ్యాసంతో నేను పూర్తిగా ఏకీభవించలేను. ఎందుకంటే వారు దగ్గర బంధువుల సంబంధాలు త్రోసివేయరాదని చెప్పారు. కాని నా అభిప్రాయం, దగ్గర సంబం ధాలవల్ల ఉన్న అభిమానాలు పోయి మరింత క్రోధాలు, కావేశాలు పెరుగుతాయి. మనసులు కలసిన దాంపత్యం అన్యోన్యంగా ఉంటుంది.

ఎం. సత్యవాణి, (విశాఖపట్టణం)

*　　*　　*

స్త్రీలు—చిరునవ్వు

26—4—61 తేదీ వార పత్రికలో ఎస్. సి. జానకిగారి "స్త్రీలు — చిరునవ్వు" అనే వ్యాసం చాలా బాగుంది.

జానకిగారు చిరునవ్వు విశిష్టతను క్లుప్తంగా చక్కగా విశదీకరించారు.

వారన్నట్టు చిరునవ్వు మొహం అందర్నీ ఆక ర్షిస్తుంది. జానకిగారికి పత్రిక ద్వారా నా అభి వందనలు.

వి. సరోజినీదేవి, (ఉయ్యూరు)

*　　*　　*

19—4—61 తేదీ ఆంధ్ర సచిత్ర వార పత్రికలో పి. కనకదుర్గగారు వ్రాసిన "ప్రేమా పెళ్లి" అన్న వ్యాసం ఒకమాదిరిగా ఉంది. పురు షుని ఆశ్రయంలేక ఏ స్త్రీ జీవించలేదు, అన్న వాక్యం బాగుంది. చాలామంది పురుషుని ఆసరా లేకుండా జీవిస్తామని, చదువుకుని ఉద్యోగం చేసు కుంటే హాయిగా గడపగలమని అంటారు. కాని, అలా గడిపేవారు చాల తక్కువ. అలాగే స్త్రీ తోడ్పాటులేక పురుషుడు కూడా ఉండలేడు.

సి. కమల పట్టాభి (చింతపల్లి)

*　　*　　*

ఐకమత్యం స్త్రీలకేనా లేనిది?

స్త్రీజాతికే ఐకమత్యం లేదనటం నేను ఎంత మాత్రము ఒప్పుకోను. జయశ్రీగారు వ్రాసిన వ్యాస ములో స్త్రీలకు [illegible]రుషులు'అని చదువుకున్నా అతికిపోతుంది. స్త్రీలలో ఎంతమంది కుళ్ళూ, కపటము గలవాళ్ళున్నారో పురుషులలో గూడ అంతేమంది ఉన్నారు. పైగా పురుషులలో క్రోధాలు హతమారుస్తవి. స్త్రీలవి వేడిగాలిని పుట్టిస్తాయి. అంతే!

ప్రపంచములో అనేక రకాల విపరీతపు మనుష్యు లుంటారని కొత్తగా తెలుసుకున్నారు కాబోలు సోదరి జయశ్రీగారు. ధన్యులం!

అయినా యీలాటి పని లేని సుబ్బలక్కల అలకా ఆలోచనలనే లక్ష్యంగా పెట్టుకొని వారి రచనా పాండిత్యము ప్రదర్శించినందుకు 'నెత్తి, నోరూ బాదుకొని నేను వాపోతున్నాను.'

కంచెర్ల సుందరి, (రూర్కేలా—3)

*　　*　　*

జయశ్రీగారు వ్రాసిన 'ఆడవారు—ఐకమత్యం' అనే వ్యాసం చదివాను. అందులోని ప్రతి విష యమూ నూటికి నూరుపాళ్లు యధార్థమే? నిజంగా 'పోనీలే' అని సర్దుకుపోయేవాళ్ళు అరుదు. ఒకటికి రెండనుకోకపోతే సరి. సరిపెట్టుకుపోయే వాళ్లే నిజంగా స్త్రీరత్నాలు. మరి అలాంటి 'స్త్రీరత్నాలు' ప్రస్తుత కాలంలో (ముఖ్యంగా) రత్నాల లాగానే చాలా అరుదు. కన్నులకు కట్టి నట్లు జరిగే సంఘటనలను వివరించి వ్రాసిన జయశ్రీ గారికి నా అభివందనా లంద జేయగోర్తాను.

'మనోర', (నంద్యాల)

*　　*　　*

19-4-61 తేదీ వారపత్రికలో శ్రీమతి జయశ్రీ గారు వ్రాసిన ఆడవారు ఐకమత్యం వ్యాసం బాగుంది. మా ప్రక్క వాటాలో ఒకావిడ ఉంది. ప్రతి నిమిషము ఎవరినో ఒకరిని ఎత్తిపొడవటం, ఆక్షేపించటం ఎక్కువ. ఎవరైనా ఇది కొను క్కున్నామండి అని చూపిస్తే "చూశాను ఇది వరకు నాకు ఎన్ని ఉండేవి అనుకొన్నావు. అన్నీ పోయాయి" అని తాంభో చదివి అసూయంతా వెళ్లబోస్తుంది. ఏమమ్మోయి లక్ష్మి ఆ సత్యవతి నిన్ను ఇలా అంది అని చెబుతుంది. ఆవిడ దగ్గ రకు వెళ్లి లక్ష్మి నిన్ను ఇలా అంది అని రెండు కల్పించి చెబుతుంది. తెల్లవారిలేస్తే ఇదే ఆవిడ పని, స్నేహితులు మధ్య కలతలు పెట్టటమే. ఇలాంటి స్త్రీలకు జయశ్రీగారు వ్రాసిన వ్యాసం ఆదర్శంగా ఉంది. ఆమెకు నా ధన్యవాదాలు.

పి. ఎస్. టి. వి. విజయలక్ష్మి (కాకినాడ)

★

ఒక ఊళ్లో బ్రాహ్మడి కొక్కడే కొడుకు. ఆ కొడు కేమో ఉత్త వెఱ్ఱివాడు. ఒక సారి పెళ్ళికూతుర్ని చూసు కుందుకు వెళ్తున్నాడు ఆ బ్రాహ్మడికొడుకు. సాయంగా మేనమామ వెళ్తున్నాడు. ఆ పూట భోజనాల దగ్గర... దబ్బకాయంతేసి ఉండలుచేసి అన్నం నోట్లో కుక్కుకొంటు న్నాడు వెఱ్ఱి పెళ్ళికొడుకు... మామచూచి, అంతలేసిచేసి తినకూడదనీ, పెళ్ళివారింట్లో నైనా అథమం నిమ్మకా యంతేసి కళ్ళుచేసుకు తినమనీ చెప్పాడు...

పెళ్ళిచూపులయి,భోజనాల దగ్గర కూర్చున్నారు...నిమ్మ కాయంత కడిచేసి 'మామా ఇది పాళమేనా? ఇంకా చిన్నదా?' అనడిగాడు మేన మామని గట్టిగాపిల్చి! చుట్టు ప్రక్కలవాళ్లతోపాటు మామ కూడా తెల్లపోయాడు!


పి. యల్. ఎన్. మూర్తి, (నాగపూర్)

మల్లెలతో చక్రాల జడ


బొమ్మలు: దేవిక




6




1




2



3



5



4

[illegible]

గుండె నిబ్బరం

(10వ పేజీ తరువాయి)

"మాట్లాడవేమిటోయ్ భగవాన్లూ !" అన్నాడు సారధి గట్టిగా.

రెండోసారి ఉలిక్కిపడ్డాడు మూర్తి.

"పోనీ సరళ క్లాసు ఎక్కడోనన్నా తెలుసా ?" అన్నాడు సారధి కాఫీ కప్పు కింద పెట్టేస్తూ.

"ఆ !" అన్నాడు నీరసంగా మూర్తి.

"పద వెళ్దాం !" అన్నాడు సారధి లేచి దారితీస్తూ. మూర్తి అయోమయంగా అతన్ని అనుసరించాడు. వాళ్ళు గుమ్మం దాటుతూండగా "ఎవర్రా వీరు ?" అన్న మాట వెనకాల నుంచి వినపడింది.

"ఏమో ?" అని సమాధానం.

సారధి మూర్తితో సహా తిరిగి కాలేజీ ఆవరణలోకి ప్రవేశించాడు. అతను నిజంగానే సరళను కలుసుకోవా లనుకున్నాడు. ఆమె ఎలా ఉంటుందో కూడా తెలుసుకోకపోతే తన ప్లాను ఫెయిలవడం ఖాయం. అందుకే అతను మూర్తి సాయంతో ఆమె క్లాసుకి వెళ్ళాడు. క్లాసులో పాఠాలు చెబుతున్న లెక్చరరు నాగేశ్వరరావు సారధిని గుర్తుపట్టి "ఏమిటోయ్ ?" అన్నాడు.

"సరళను పంపిస్తారా ?" అన్నాడు సారధి.

ఆ పేరు వినంగానే క్లాసంతా ఒక్కసారి ఉలిక్కిపడింది ఆపేరుగల శాల్తీ మీద జరుగుతున్న ప్రచారకాండ ఎంతస్థాయిలో ఉందో తెలుసుకోడానికి అది చాలు.

నాగేశ్వరరావు సరళవంక చూసి "నిన్ను పిలుస్తున్నారు !" అన్నాడు ముభావంగా.

సరళ బయటికి ఒచ్చింది.

క్లాసుకి కొంత దూరంగా నడిచి "మీతో కొన్ని విషయాలు మాట్లాడాలమ్మా" అన్నాడు సారధి.

అతనెవరో ఏమిటో తెలియక పోయినా "అడగండి" అన్నది సరళ.

"నాపేరు విజయసారధి. ఏథయి ఎనిమిది స్టూడెంటును. మీ లెక్చరరు లక్ష్మీనారాయణ గారి బావమరిదిని. మీకు అభ్యంతరంలేకపోతే ఈ జనార్ధనరావుసంగతంతా పూసగుచ్చినట్లు చెప్పు" అన్నాడు సారధి. "ఆ రూము ఖాళీగా ఉంది అక్కడికి పోయి మాట్లాడుకుందాం" అన్నాడు మూర్తి.

ముగ్గురూ అక్కడ కూర్చున్నారు. సారధి సరళనయనాలు అశ్రుసిక్తాలవటం గమనించాడు. గుండెనిబ్బరమూ, నిశ్చలతా లేని మరో వ్యక్తి అయితే ఆ క్షణాన పరిణామాలు దేముడికొదిలేసి పోయి జనార్ధనరావుదవడ వాయగొట్టి ఉండేవాడు. మూర్తిలో అదేభావన కలిగింది. సారధిమాత్రం "విచారించకమ్మా ! జరిగిందేమిటో చెప్పు" అన్నాడు వాత్సల్యంగా.

ఆమె కళ్ళు తుడుచుకుంది.

జనార్ధనరావు కాలేజీలో ఆ ఏడే చేరాడుట. మిగతా వివరాలన్నీ మనకు తెలిసినవే. చేరిన రెండు నెలల తరువాత ఒకరోజున సరళ కాలేజీనుండి ఇంటికి నడిచి వెడుతూండగా అతనూ మరొక [illegible] ఆమెవెంటే ఇంటిదాకా ఒచ్చారుట. అప్పటినుంచీ ఆ కార్యక్రమం రెగ్యులర్‌గా కొనసాగుతూనేఉన్నదట.

అలా వెనక వొస్తూ ఆమెను రకరకాల దుర్భాషలతో గాయపరుస్తూండేవాడట. ఒకరోజున సహించలేక ఆ విషయం ప్రిన్సిపాలుతో రిపోర్టుచేస్తానని బెదిరించిందట. అతను రెచ్చిపోయి ఇంకా అసహ్యంగా మాట్లాడడం సాగించాడుట.

ఆ తరువాత ఈ ప్రేమలేఖ వచ్చింది. "నా అన్న లాంటివారుగనుక సిగ్గు విడిచి చెబుతున్నాను సారధిగారూ ! ఆ ఉత్తరం ఒక బోగందానికి రాసిందానిలా ఉంది. తల బద్దలుకొట్టుకు చచ్చిపోదామనిపిస్తుంది దాన్ని తల్చుకున్నప్పుడల్లా !" అన్నది సరళ.

మూర్తి కళ్ళు నత్తుకోవటం క్రీగంట గమనించాడు సారధి.

ఇవాళ్టితో నీకాపీడ విరగడ అయ్యేట్లు చేస్తాను. నిశ్చింతగా .... " అంటుండగా కాలేజీబెల్ మోగింది.

"వెళ్లమ్మా" అన్నాడు సారధి. సరళ అతని వంక కృతజ్ఞతతో చూసి తన క్లాసువేపు నడిచింది.

సారధి సరాసరి స్టాఫ్ రూమ్‌కి చేరుకున్నాడు మూర్తితో సహా. అప్పటికే నాగేశ్వరరావు మరో ముగ్గురు, నలుగురు లెక్చరర్లూ స్టాఫ్ రూమ్‌కి వచ్చివున్నారు. సారధి బావ—గురువుగార్ని బయటికి పిల్చి "ఆ రిపోర్టులు ఏవీ ?" అన్నాడు.

"దేనికి ?" అన్నారు లక్ష్మీనారాయణగారు.

"చెబుతానుగా ఇవ్వండి" అన్నాడు సారధి.

ఆయన లోపలికి వెళ్లి డ్రాయరు తెరచి ఆ రెండు కవర్లూ తీశాడు. సాటి అధ్యాపకులు వాటివంకా ఆమెవంకా చూస్తూండటం గమనించి ఆయన వాటిని తీసుకొచ్చి సారధిచేతికి అందిచ్చాడు. అవి తీసుకుని "మీరు పదినిముషాలు పోయాక గేటుదగ్గరకు రండి ! .... పదవోయ్ మూర్తి !" అంటూ వెళ్లిపోయాడు సారధి.

లక్ష్మీనారాయణగారు లోపలికి రాంగానే "ఏమిటోయ్ హడావుడి ?" అన్నాడు నాగేశ్వరరావు.

"మీకు తెలీం దేముంది ?"

"పది నిముషాలుపోయాక రమ్మంటా డేమిటి?"

"ఏమో ?"

"జనార్ధనరావ్‌మీద సాధిద్దామని కాదుగదా ?"

"అదే" అన్నాడు లక్ష్మీనారాయణగారు కోటు తొడుక్కొంటూ. అందరికీ ఈ వ్యవహారం ఆసక్తికరంగానే కనపడింది ....

సారధి బయటికి రావటంతోటే జనార్ధనరావు తాలూకు బలగం ఒకటినుంచి మూడుకి పెరగడం గమనించాడు. వాళ్ళు నలుగురూ సిగరెట్లు కాలుస్తూ కాలేజీకి ఎదురుగా ఉన్న బడ్డీకొట్టు దగ్గర ముంచునిఉన్నారు విలాసంగా. సారధి సరాసరి అదే కొట్టుదగ్గరకు వెళ్ళి ఒక సిగరెట్ల, వక్కపొడిపొట్లామూ కొన్నాడు. అంతకుముందెన్నడూ అతను సిగరెట్టు కాల్చగా చూడని మూర్తి తెల్లబోయాడు. సారధి అతని భుజం మీద చేయివేసి "పదవోయ్ మూర్తి ! హోటల్లో కూచుని ఈ రిపోర్టులు సరిగ్గా ఉన్నాయో లేదో చూద్దాం" అన్నాడు అటు దారితీస్తూ. వాళ్ళు వెడుతూండగా "బిఫోర్ లాస్ట్ ఇయర్ అతను యూనియన్ సెక్రటరీరా" అని వినపడింది.

సారధి పోయి కుర్చీలో కూర్చున్నాడు.

అయిదు నిముషాలతరువాత వాళ్ళు నలుగురూ ఒకరి తరువాత ఒకరు వచ్చి కూర్చున్నారు. సారధి కవర్లోంచి కాయితాలు తీసి "లక్ష్మీనారాయణగారు బాగానేరాశాడు మూర్తీ !" అన్నాడు.

ఇందాక సరళతో మాట్లాడి వచ్చినప్పటినుంచీ మూర్తిలో అధైర్యం నశించింది. అతనికి సారధి అంటే గౌరవం. అతను ప్రైనలియరు చదువుతూండగా, అతను సెక్రటరీగా పోటీ చేసినప్పుడు తాను అతనితో తిరిగాడు. అతని నిబ్బరం అతనికి తెలియనిది కాదు. ప్రస్తుతపరిస్థితిలో కూడా అతని విధానాలు అపజయంపొందే అవకాశంగాని, అతను అవమానింపబడే ప్రాబబులిటీగాని ఉండదు. అమాయకురాలయిన సరళకు ఈమాత్రం సహాయము పరోక్షంగానయినా చెయ్యగలుగుతున్నాడు తాను. జనార్ధనరావు అతనిమిత్రులు ఎంతకయినా తెగించినవాళ్ళు. పలుకుబడి ఉన్నవాళ్ళు. అందుకని పిరికిగా వెనక్కి తగ్గటం—అందులో సారధివంటివాడి అండ ఉండగా—ఏమంత గౌరవప్రదం ? ఏమయినా కానియ్యి. దీని సంగతి అమీ తుమీ తేలేదాకా తాను అతనితోపాటే ఉంటాడు. వీలయితే తనమిత్రుల్ని కూడా తీసుకువస్తాడు. అంతేగాని ......

"డి. పి. ఐ ఉత్తరం పోస్టుచేసేద్దాం. రిజిస్ట్రారుగారి ఉత్తరం నేను పర్సనల్‌గానే తీసుకువెళ్లి యిస్తాను" అన్నాడు సారధి.

"ఏం రాశారో చెప్పలేదే ?" అన్నాడు మూర్తి.

"ఏముంది ? ఇలా జనార్ధనరావు అనే కుర్ర

ఒక పల్లెటూరిలో నాటకం జోరుగా సాగుతోంది. ఆఖరి ఘట్టం దగ్గర పడింది. హీరో విలన్ పోట్లాట జోరుగా సాగింది. చూచుటకు ఎంతో భయంకరంగా వుంది. విలన్ చచ్చాడు. వెనుకనుంచి ఒన్స్‌మోర్ అని ప్రేక్షకుని గొంతు వినబడింది.

వెంటనే విలన్ పాత్రధారి ఇలా పలికాడు.

చచ్చినవాడు, బ్రతికితే ప్రేక్షకులు చనిపోయిన నన్ను చనిపోలేదనుకుంటారు.

జి. వి. శ్రీధర్ (మద్రాసు)

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాను-17


అబలసుధ
స్త్రీలసమస్తవ్యాధులకుగ్యారంటీ:
ప్రదరము, ఋతుశూల, అకాల
బహిష్టు, అత్యుష్ణము, గుండె
దడ, నడుము నొప్పులు మొ॥
హరించి బలము నిచ్చును.
ధర. రు 3
ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ - 2

RATNAM'S N-OIL
అంగసరములం బలహీనత చెంది, చిన్న
తనతో తిరిగి యథాప్రకారం అను
పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥
ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ. 10 లు
వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా
1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం
అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.
డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904)
ములక పేటబిల్డింగ్స్, ఆజంపూరామార్కెట్
వద్ద, హైదాబాద్-24 (ఆంధ్రప్రదేశ్)

మీ అందానికి

గ్లోరియా అనేసౌందర్యపోషక
ద్రవం, ముదిరూపును పోగొట్టి మీ
ముఖానికి, చక్కని లేతదనాన్ని కాంతిని తెచ్చును మొటి
మలు, మచ్చలు ముడుతలు, ఎండకువచ్చిననలుపును పోగొ
ట్టి, ముఖాన్ని తెలుపుచేసి మీఅందాన్ని రోజు రోజుకీ
ఎక్కువ చేయును మొదటి పూతలోనే కొంత అందము
వచ్చును. వాడిచూస్తే విడువరు అన్నిషాపులలోను దొరకును
జనితా ప్రొడక్ట్సు, ఏలూరు, (ఆంధ్ర)
దుర్గా ప్రాసెస్

కుటుంబంలోని
ప్రతి ఒక్కరికీ చాలా మంచిది

క్రిమిదోషాన్ని నివారించగల వేప నూనెతో ఇంపైన సుగంధంతో తయారు చేయబడిన మార్గో సబ్బు అతి లేత చర్మానికి కూడా వాడతగినది. మార్గో సబ్బుతో నిత్యం స్నానం చేస్తే సురక్షిత చర్మ రంధ్రాలలోనికి పోయి చర్మాన్ని అన్ని దోషాలనుండి శుభ్రపరచగలదు. [illegible]


మార్గో సబ్బు
కుటుంబం మొత్తం వాడతగిన సబ్బు
ది కలకత్తా కెమికల్ కంపెనీ లిమిటెడ్, కలకత్తా-29.
CMC 14 TE
[illegible] 1 కి, టాబ్లెట్లు [illegible], చిల్లర ధర 60 న. పై. లు.
[illegible] 5/149 [illegible]-1.

గుండెజబ్బు

వాడు ఇన్‌డిసిప్లిన్‌డ్‌గా ప్రవర్తిస్తున్నాడని, అతని మీద అవసరమైన చర్య తీసుకోమనీ !"

"అలా ఒక లెక్చరర్ రాయొచ్చా ! ప్రిన్సిపాల్ గారిద్వారా వెళ్లాలేమో ?"

"అవసరం లేదు. ఇది వ్యక్తిగతంగా తనకు జరిగిన అవమానానికి రిపోర్టు. కాపీ ఒకటి ప్రిన్సిపాల్‌గారికి ఇస్తున్నారు కదా ?" అన్నాడు సారధి.

"పోస్టుచేసి రమ్మంటారా ?"

"ఎందుకు ? లక్ష్మీనారాయణగా రిప్పుడు బయటికి వస్తాడు. అంతా కలిసి వెళ్లేటప్పుడే వేద్దాం !" అన్నాడు సారధి క్రీగంట 'మిత్రుల్ని' చూస్తూ.

నిప్పులమీద కూర్చున్నట్లుగావుంది వాళ్లకి. అతన్ని ఏం చెయ్యాలి? అతనికి జనార్దనరావు ఫలానా అని తెలిసినట్లు లేదు. అలా తెలిసే అంటే ఏమంటునా చెయ్యొచ్చు. ఇప్పుడెలా ?

సారధి లేచాడు. "మాష్టారుగారు వస్తున్నట్లున్నారు పద మూర్తీ" అన్నాడు కవర్ను జేబులో పెట్టుకుని బయటికి నడవబోతూ. "మిస్టర్" అని వెనకనుంచి కేక వినపడింది. వినపడనట్లు సారధి హాలులు మెట్లు దిగాడు.

"మిస్టర్" కేక ఈసారి అంగుళందూరంగా గట్టిగా వినబడింది.

సారధి ఆగి వెనక్కి తిరిగాడు.

"ఆ కవర్నలా ఇస్తావా ?" అన్నాడు గణపతి.

"ఎందుకు ?" అన్నాడు సారధి.

"పోస్టు చేద్దామని !"

"థాంక్స్ ! ఆ పని నేను చేసుకోగలను లెండి!" అని వెనుదిరగబోయాడు సారధి. అతని బుజం మీద చెయ్యి పడింది. "ఇచ్చెయ్యి బ్రదర్ !" అన్నాడు గణపతి. మరుక్షణాన అతని చెయ్యి విరిగినంతపనయి విలవిల్లాడింది.

"వేషాలెయ్యకు మిస్టర్ ! .... జాగ్రత్త."

గణపతిచెయ్యి తిరిగి సారధి కాలర్‌దగ్గరకు రాబోయింది.

అంతే !

గణపతి మూడు పిల్లి మంత్రాలు కొట్టి నేల మీదపడ్డాడు. మొహమూ, మోకాళ్లూ గీరుకు పోయాయి. జనార్దనరావుతాలూకు మిగతా హంగుదార్లు స్థాణువుల్లా నిలబడ్డారు. సారధి సరాసరి జనార్దనరావుని పిలిచాడు.

కాలేజీనుంచి విద్యార్థులు, అధ్యాపకులు బయటకు వస్తున్నారు. అంతా ఈ యుద్ధాకాండ చూసి ఆగి గుమికూడారు.

"ఇప్పటికయినా అపాలజీ ఇస్తావా ?" అన్నాడు సారధి తాపీగా.

అనుయాన జనార్దనరావును చూసినవాళ్లకు అంతలో గుండెజబ్బు ఎందుకు పెరుగుతోందో అర్థంకావటానికి అవకాశం ఉన్నాయి. అతని మొహం పాలిపోయింది. ముచ్చెమటలు పోశాయి.

అతని ఆకలిస్నీ గణపతిమీద పెట్టుకున్నాడు. అతనికే లేకానా లేకుండాపోయింది. తానేం చెయ్యాలి ? అతని ప్రోద్బలంతో, మిగతామిత్రుల ప్రోత్సాహంతో తాను ఈ పనికి పడిగట్టాడు. ఈ సమయంలో వాళ్లు సహాయపడకపోవటాలేమి అంతని తేలిపోయింది.

గణపతి లేచాడు. విజృంభించిన కసితో సారధి మీదికి రాబోయాడు. తిరిగి నేల కరుచుకున్నాడు.

"చెప్పు మిష్టర్" అన్నాడు సారధి రొప్పు అణుచుకుంటూ.

"రాసిస్తాను" అన్నాడు హీనస్వరంతో జనార్దన రావు.

*　　　*　　　*

స్టాఫ్ రూమ్‌లో కూచుని అపాలజీ రాయించి పుచ్చుకున్నాడు సారధి. అది లక్ష్మీనారాయణ గారిచేతికి అందించాడు. కృంగిపోయి దీనంగా కూచునివున్న జనార్దనరావుభుజం తట్టి "విచార పడకు బ్రదర్. ఇహ నీకొచ్చిన నష్టం ఏమీ లేదు. ఒక్క మాట మాత్రం గుర్తుంచుకో. ఆడ పిల్లకంట నీరుపెట్టించినవా డెవడూ ఇంత వరకూ సుఖపడలేదు. చెప్పుడుమాటలు విని ఈ చేటు తెచ్చుకున్నావు. ఆ స్నేహాలు మానెయ్యి. ఈ కాయితాలు ఆనాటిదాకా చించను. గుర్తుంచుకో" అన్నాడు.

జనార్దనరావు మాట్లాడలేదు.

సారధి రిక్షాలు కేకేశాడు.

సరళ, పద్మ ఒక రిక్షాలో లక్ష్మీనారాయణ, మూర్తి ఒక రిక్షాలో ఎక్కారు.

"వస్తాం జనార్దనరావు .... నాగేశ్వరరావుగారికి జరిగిందంతా అయోమయంగా ఉందల్లే ఉంది' ఆయనకి కూడా చెప్పివుంచు" అన్నాడు సారధి రిక్షా ఎక్కుతూ.

జనార్దనరావుమొహంలోకి చిరునవ్వు ప్రవేశించింది. రిక్షాలు కదిలాయి. ★

ఒక నగల వర్తకుడి గుమాస్తాకు పరధ్యానంగా ఉండటం అలవాటు. ఆ రోజు అతని వివాహం. గుమాస్తా తన కాబోయే భార్య వ్రేలికి ఉంగరం ఉంచుతూ 'ఇది కల్తీ బంగారమని రుజువు పర్చిన డబ్బు వాపస్ చేయబడును'... అని కసిక్కున నాలుక కరచుకొన్నాడు.

పి. గోపాలకృష్ణ (చేబ్రోలు)

సిద్ధమకరధ్వజము.
నరములకు పటుత్వము, కండపుష్టి, బలము కలుగజేయును.
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము
ఆలమూరు పోస్టు, చింతలూరు, తూర్పుగోదావరి జిల్లా.
బి జె న్ని 1-2, ర త న్ బ జా రు, మ ద్రా సు-8

ఎటువంటి ప్రదేశానికైనా
చమత్కారంగా పెయింటు వేయుటకు
షాలిమార్
సూపర్‌లాక్
సింథెటిక్ ఎనామెల్


- త్వరగా ఆరి, గట్టిగా పట్టివుండే మంచి నిగారింపుగల సింథెటిక్ ఎనామెల్
- లోపట, బయట వాడుటకు
- బ్రష్‌తోను, స్ప్రేతోను లేక వస్తువును ముంచివేయవచ్చును.
- ఒక దానితో ఒకటి కలుపుటకు వీలైన 33 రంగులున్నాయి.

SHALIMAR
SHALIMAR PAINT, COLOUR & VARNISH COMPANY LIMITED.,
Calcutta • Bombay • Madras • New Delhi • Kanpur
(ఇర్మా, సిలోనులకు ఏజెంటుదారులు)

హరి వంశము

సాందీపనిపర్వం - 14

రామకృష్ణులు వసుదేవుడు చెబుతున్న కథను సావధానులై వింటున్నారు. వసుదేవుడు ముందు కథను ఈవిధంగా కొనసాగించినాడు. "తండ్రీ ! రామ ! నాయనా ! శ్రీకృష్ణ ! శివధర్మం అతిసూక్ష్మ మైంది. శివధర్మం ఏ లేశమైనా సిద్ధించిందో, వివిధ మహాపాపోపద్రవములు ఆ ధన్యుణ్ణి ఎంత మాత్రము చేరగా రావు. నాయనా ! ఇందులో ఉన్న రహస్య మిది. కృతాంతకింకరులు ఈ విషయం తెలియలేకపోయినారు. అందువల్ల అభవుని కింకరులను అట్లా ప్రశ్నించినారు. మరి ఆ అభవుని కింకరులు వారికి ఏమి సమాధానం చెప్పినారు ? అదే ఇప్పుడు చెబుతాను. :

శివకింకరులు, యమకింకరులకు, తండ్రీ ! రామ ! నాయనా ! శ్రీకృష్ణ !, ఇట్లా అన్నారు :

> 'శివధర్మం బతిసూక్ష్మము
> శివధర్మము లేశమైన సిద్ధించినచో
> వివిధమహాపాపోప
> ద్రవములు చేరంగరావు ధన్యుని నతనిన్.'

"ఓయి ! యముని కింకరులార ! స్థూల దృష్టిని చూస్తే రహస్యం పట్టుపడదు. సూక్ష్మ దృష్టితో చూడండి. అప్పుడు ఇందులో ఉన్న రహస్యం ఏమిటో విశదం అవుతుంది. శివభక్తి ధర్మం ఉన్నదే, అది అగాధమహిమకల్గింది. అది కానవచ్చినట్లే ఉండి, కానరాకపోతూ ఉంటుంది. శివధర్మాచారము సూక్ష్మమై వర్తిల్లుతూ ఉన్నప్పుడు, అందులో ఇది ఆచారము, ఇది అనాచారము 'అని తెలియుడము బ్రహ్మకు కూడా సాధ్యపడే విషయం కాదు. ఇప్పుడు ఈ యాజ్ఞదత్తియే ఉన్నాడు. వీడు మహా పాపి అని, కులాచారవిహీనుడు అని, పితృవాక్యపరాఙ్ముఖుడు అని, సత్యశౌచ పరిభ్రష్టుడు అని, సంధ్యాస్నానవర్జితుడు అని, శివనిర్మాల్యాపహర్త అని, మీరు అంటున్నారు. "వీనియందు ఒక్క ధర్మ లేశం అంటూ ఉంటే అవతి ఇయ్యవలసిందిగా" గూడా మీరు కోరుతున్నారు. "వీని పుణ్యాపుణ్య వివేకమునకు మీర ప్రమాణం" అని మమ్మల్ని మధ్యస్థులను గూడా చేసినారు. సరే. వినండి. వీని చేసిన పుణ్యకార్యం ఏమో వివరిస్తాము :

> "అశన మబ్బకయున్న నైనను శివరాత్రి
> యోరంతప్రొద్దును నుపవసించె
> నోగిరంబు హరింప నొనవెట్టుకొనియైన
> వేగునంతకు జేసె జాగరంబు
> పాత్రావలోకనోపాయంబునకు నైన
> వెలయించె దీపంబు వెలుగబార
> జూడనొల్లకయైన జూచె నీశ్వరమౌళి
> ఖరులు చేసిన యట్టి ప్రసవపూజ
> జచ్చె విధి మూడియైనను జంద్రధరుని
> నగరి మోసాల జెంద్రోవ నట్టనడుమ
> సూక్ష్మదృష్టి విచారించి చూచినప్పు
> డింతకంటెను ధర్మంబు లెవ్వి గలవు ?"

పారిషదుల ఈ వాదమును విని యమదూత లేమియు ననలేక పోయినారు. అవును. అంతయు వారు చెప్పిన విధముగనే జరిగినది. వారికి ఏమి చేయను తోచలేదు. యాజ్ఞదత్తిని పారిషదులకు వదిలిపోక తప్పలేదు. శివదూతలును యాజ్ఞదత్తియైన గుణనిధిని దివ్యవిమానారూఢుని చేసి, శివలోకమునకు తీసుకొని పోయినారు. శివుని సన్నిధిని పెట్టినారు. ప్రదీపతేజస్సందుక్షలక్షణాదిక పుణ్యానురూపమైన ఫలం వానియందు ఉన్నది. ఆ కారణమువలన పరమశివుడు వానిని కళింగ దేశాధిపతియైన ఆ అరిందమునకు తనయుడై దముడనే పేర ఆ దేశానికి రాజుగా అనుగ్రహించి పుత్రించినాడు. ఈశ్వరుని అనుగ్రహంచేత దముడు పట్టాభిషిక్తుడై, కళింగాధిపతి అయినాడు. అదముని రాజ్యం శంభువేశ్మ ప్రదీపతేజస్సంధుక్షలక్షణాదికంగా సాగిపోయింది. తన రాజ్యంలో ప్రతి వీటను శంభువేశ్మములలా పాటించి దీపకళికాకోటులు అసంఖ్యములు మెండుకొనియుండుటకుగా దేశం అంతటాదముడు చాటబంచినాడు. ఇలువరునగా చంద్రశేఖరుని నిలయములలో దీపకళికలను నిలుపనివారిని, తలత్రెవ్వగా వేయవలసినదని కళింగాధిపతి తన దేశములో తలవరులను ఆజ్ఞాపించినాడు. ఈవిధంగా ఆ రాజు దీపికాదాన పుణ్యప్రభావుడై జన్మాంతరంలో కుబేరుడై ఈశ్వరునకు సఖుడై జన్మించినాడు. ఆ కథను ఇప్పుడు విన్పిస్తాను. తండ్రీ ! రామ ! నాయనా ! శ్రీకృష్ణ ! మీరు సావధానులరై ఆ వృత్తాంతం వినండి :

పద్మకల్పంలో బ్రహ్మమానససరోజంనుండి పులస్త్యుడు ప్రభవ మందినాడు. ఆ పులస్త్యునకు మహామునిప్రవరుడు, విశ్రవస్సు ఆవిర్భావం చెందినాడు. ఆ విశ్రవస్సునకు, తపశ్శ్రీసనాథుడు, వైశ్రవణుడు సముద్భవము చెందినాడు. ఆ వైశ్రవణుడు పరమ శివభక్తుడు. సర్వజ్ఞునికి కూర్చిన నెచ్చెలి కాడు. తన ఏలుబడి తొలిరోజులలో వైశ్రవణుడు లంకను పాలిస్తూ ఉండేవాడు. మరి విశ్రవస్సుకు రావణుడు గూడ సంతానము. ఆ రావణుడు వైశ్రవణుణ్ణి లంకలో నిల్వనీయలేదు. ఉద్ధతుడై అతని పట్టణాన్ని ఆక్రమించుకున్నాడు. నీకు దిక్కుఉన్నచోట చెప్పుకోమన్నాడు. అతడు ఎంత శివభక్తుడో ఇతడును అంతటి శివభక్తుడు. మరి శక్తి విషయమున వైశ్రవణుని కన్న రావణుడు సంపన్నుడు. వైశ్రవణునకు చేయునది లేక పోయినది. అతనికి అవిముక్తసీమ గతి అయినది. వైశ్రవణుడు ఒంటరియై అవిముక్తమును చేరుకొని నీహారాద్రిరాట్కన్యకాధవుణ్ణి గూర్చి తపస్సు ప్రారంభంచేసినాడు. ఆ తపస్సు అయుతాబ్దముల పాటు కొనసాగినది. మూడులోకాలు అతని తపస్సును అభినందించాయి. అభివర్ణించాయి. నీహారాద్రిరాట్కన్యకాధవుణ్ణి నిమేషక్రియా వ్యవహారస్పృహలేని నేత్రములతో చూస్తూ, చర్మము, అస్థులు, సిరావల్లరులు పరిశుష్కముగా యాజ్ఞదత్తి తపస్సు కొనసాగించినాడు. అతని మనస్సులో గజదైత్య దమనుడు కార్పాసఫలతూలవర్తిప్రరోహభావమున్న భజించినాడు. పడకుగుబ్బలిరాచవారికూరిమి, కన్య ఆలంబనస్తంభయష్టి అయినది. పరవిశ్వాస తాత్పర్యనిర్భరభక్తిసంపద్విశేషం చమురుగా రూపుపొందింది. ప్రవితతధ్యానధారాసముచ్ఛ్రియము సమధికోజ్జ్వలతరజ్వాల అయినది. కామము, క్రోధము, మదము, మాత్సర్యము ఆదిగా గల శత్రువులు, పాతకములయిన శలభములు, ఆ మహాజ్వాలలో శలభములై పోయినాయి. అప్రతిమ ధైర్యసంపత్తితో యాజ్ఞదత్తి తనలో విమల సుజ్ఞాన దీపాన్ని వెలుగజేసినాడు. తన హృదయము అనే దేవాయతనంలో ఇట్లా విమల విజ్ఞాన


[illegible]

దీపాన్ని వెళ్లించి, కాంతిధారాజలములతో భవుణ్ణి జలకమార్చి, భావ పుష్పములతో భవుణ్ణి భక్తితో పూజించి, అతివిశుద్ధ మనోవృత్తితో యాజ్ఞదత్తి అలరారినాడు. విజాతీయ ప్రత్యయాన్యరహిత సజాతీయప్రత్యయసంతానానువృత్తిరూపమైన నిధిధ్యాసమున నివాతనిష్కంపదీపము పోతె పెద్ద కాలం కాలకంఠుని మంగళ జ్యోతిర్లింగమూర్తిని అంతరంగంలో వెలుంగగా చేసినాడు. ఖండేందుమౌళి అతనియందు ప్రసన్నుడైనాడు. వైశ్రవణుని ముందు ఆవిర్భావం చెందినాడు. “నాయనా నీ తపస్సుకు సంతోషించినాను. ఏమి వరము కావాలో వేడుకో” అన్నాడు. అంతవరకు యజ్ఞదత్తి లోచనములు అర్ధనిమీలితములై ఉన్నాయి. ఇప్పుడు అతడు ఆ నేత్రములను పూర్తిగా విచ్చినాడు. ఎదుట ఏమి సాక్షాత్కారము! శత సహస్ర కోటి సూర్యమండలప్రభాభాసురమైన తేజోమండలం. ఆ మండలం మధ్యను ఫణికుండలుడు, తప్తరకూటపాటల జటాజూట కోటీనిబద్ధముగ్ధేందుడు, దుగ్ధధారాధవళస్నిగ్ధ భసితదిగ్ధశుద్ధదేహుడు, అంధకారాతి, అర్ధాంగలక్ష్మితో గూడి కొడచూపినాడు. విధూమధూమకేతన జ్వాలాజాలంతో మృడిని ఒడలి దీప్తమేలమాడుతున్నది. మిరుమిట్లు గొల్పుతున్నది. వైశ్రవణుడు ఆ కాంతిని భరించలేక పోయినాడు. అతని కన్నులకు ఆ కాంతి భారం ప్రేగైపోయింది. అతని కన్నులశక్తి కడతేరి పోయింది. అతడు అంధుడైనాడు అంధకారాతిని ఛాందోగ్య ముండక ఐతరేయ బృహదారణ్యక శ్వేతాశ్వతరాద్యుపనిషత్తుల చేత, పంచబ్రహ్మపంచాక్షరప్రణవాది మంత్రములచేత ఆరాధించినాడు అంజలి పుటమును లలాటతటమున ఘటియించి పరమశివుణ్ణి ప్రార్థించినాడు. “హేశివా! నీవు నిర్నిరోధ నిరవగాథ కరుణసుధాపూర పూరితాంతఃకరణుడవు! నీకు శరణు. హే అభవా! నీ శ్రీపాదములు దేవతాకోటికోటీరకోటీఘటితమణి మయూఖరేఖా పుంజకింజల్కితములు. త్రయ్యంత విద్యా సీమంతినీ సీమంతసీమా సింధూరపరాగపాటలములు. కుటిలకృతాంత దంతతాడ క్రీడానిష్కృపములు. ఆ పాదములను సందర్శించగల సామర్థ్యాన్ని నాకు ప్రసాదించవా! తండ్రీ! నీవు నాకు వరం ఇస్తాను అన్నావు నేను కోరుకుంటున్న వరం ఇదే” అన్నాడు.

భగవంతుడైన పరమశివునకు వాని ఆ ప్రార్థనమును వినగా నవ్వు వచ్చింది. త్ర్యంబకుని బింబఫలారుణారుణమైన అధరమునందు చిరునవ్వు చిగురుకొన్నది. ఆయన యజ్ఞదత్తుని కరుణాతరంగితమైన దృక్కులతో వీక్షించి, ఇటా, అన్నాడు :

“ఓయి! తపస్వీ! వోయి! వైశ్రవణ! నీకు దివ్యదృష్టిని ఇస్తున్నాను.”

పరమశివుడు ఆమాట అన్నంతలో అతని చూపులు మేలుకొన్నాయి. ★



అనుకుంటుంది. తిర్లి స్థానాలు గెల్చుకోవాలని కాంగ్రెసుకు నిజంగా కోరికే ఉంటే, తమ నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచకునే ఉత్తమ అభ్యర్థులను ఎన్నికచేసి నిలబెట్టటం కనీస ధర్మం.

*   *   *

మద్రాసు దగ్గర ఉన్న రెండు లఘు పరిశ్రమలు ఒక భారీ పరిశ్రమకు అనుబంధ పరిశ్రమలుగా ఉండేందుకు సంస్థలను స్థాపించుకో గల్గాయి. ఈ రెండు సంస్థలూ భారీ పరిశ్రమల సంస్థ నుంచి రు. 1,465 — ల



తయారు చేయువారు :
ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్
విజయవాడ.

న్యూఢిల్లీ లేఖ

(7-పేజీ తరువాయి)

విలువ ఇంపెల్లర్లు, పంపుల నమూనాలు, (రెండవ సంస్థకు) రు. 47552 — ల విలువ, మోటార్ల భాగాల సరఫరాలకు ఆర్డరు పొందాయి.

పునలూరు లో ఉన్న ఇంకొక సంస్థ ఇది వరలో ఆన్సిలరీస్ మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ సిఫార్సు వల్ల మదురైలో ఉన్న నూలు పరిశ్రమకు నూలు కండెల గొట్టాలు సరఫరా చేస్తూ ఉండేది. ఇంకొక మిల్లు అవసరాలు కూడా తీర్చగల స్తోమతు దీని కుండటంవల్ల, ఇంకొక భారీ పరిశ్రమకు (ప్రాంతంలోదే) కూడా దారపు కండెల గొట్టాలు అందజేసేందుకు సిఫార్సు చేయటం జరిగింది. ఈ ఇన్‌స్టిట్యూట్ చేసిన ప్రయత్నాల మూలంగా ఈ చిన్న తరహా సంస్థకు చాలా మిల్లుల నుంచి కావలసిన ఆర్డర్లు లభించాయి. 6 వివిధ రకాల పరిశ్రమలు నుంచి రు. 48,000 — ల విలువ గల ఆర్డరు ఈ సంస్థకు లభించాయి.

సరఫరా అయిన ఇత్తడిపోత వస్తువులు పని చేసే విధానం చూసుకొనేందుకు మద్రాసులోని ఒక చిన్న తరహా సంస్థకు ఆర్డర్లు ఇచ్చేందుకు ఇన్‌స్టిట్యూట్ సిఫార్సు చేసింది. ఈ ఇన్‌స్టిట్యూటు చేసిన సిఫార్సుల ఆధారాలపై ఈ చిన్నతరహా సంస్థకు రు. 40,000 — విలువగల (పనిచేసే విధానం చూచుకునే పద్ధతి) ఆర్డర్లు లభించాయి.

యునైటెడ్ ఎలక్ట్రిక్ ఇండస్ట్రీస్ (క్విలన్) అధికార్లు తమ సంస్థలు తయారుచేసే ఎలక్ట్రిక్ పవర్ మీటర్ల భాగాలు అందజేసేందుకు చిన్న తరహా సంస్థలకు సిఫార్సు చేయాల్సిందని చేసిన అభ్యర్థనపై ఇన్‌స్టిట్యూట్ రెండు చిన్నతరహా సంస్థలను సిఫార్సుచేసి వాటికి ఆర్డర్లు ఇప్పించటం జరిగింది. ఈ పరిశ్రమల వస్తువులు సంతృప్తికరంగా ఉన్నందున ఈ సంస్థలకు మళ్లీ ఆర్డర్లు ఇవ్వటం జరిగింది ఈవిధంగా సిఫార్సులు పొందిన ఈ రెండు సంస్థలు భారీ పరిశ్రమలకు విడి సామాన్లు సక్రమంగా సరఫరా చేసే అనుబంధ సంస్థలుగా పరిశ్రమలు నెలకొల్పుకో గలిగాయి. ఈ సంస్థలకు భారీ పరిశ్రమ ఇంతవరకు రు. 1.17 లక్షల విలువ ఆర్డర్లు ఇచ్చింది.

విద్యుద్దీపాల అమర్పు వస్తువులు భారీయెత్తున ఉత్పత్తి చేసుకున్న మద్రాసు ఒకటి సంస్థ తమ తయారీలను ఇండియన్ టెలిఫోనుల పరిశ్రమ (బెంగుళూరు), హిందూస్థాన్ యంత్ర పని ముట్ల కర్మాగారం (బెంగుళూరు) లకు ఈ సామగ్రి కావలసినందువల్ల, వీటిని సరఫరా చేయటంలో సహాయపడమని ఈ సంస్థను కోరింది. ఈ తయారీ సంస్థపై పరిశ్రమలకు కావలసినంతగా ఉత్తమరకం సరఫరా చేయగల శక్తిమంతం గనుక ఇన్‌స్టిట్యూటు పై పరిశ్రమలకు దీన్ని సిఫార్సు చేసింది. ఈ సిఫార్సుపై హిందూస్థాన్ పనిముట్ల సంస్థ తాత్కాలికంగా రు. 1,125 — విలువతో 3 వ తరగతి 25 నంబర్ల దీపాల అమర్పు సామగ్రికి ఆర్డర్లు ఇచ్చింది. త్వరలో పెద్ద మొత్తంలో ఆర్డర్లు రాగలవని తెలుస్తోంది.

ఉషా:ఓ రెయ్ రంగా నిలబడు.

రంగా-ఏమండి?

ఉషా-రోడ్ స్క్రిల్లింగ్ ఏమిట్రా చెప్పరా?

రంగా-ఆర్. ఒ. ఎ. అండి.

ఉషా-డి. ఏమైయిందిరా.

రంగా-అందరూ నడవడం వల్ల అరిగిపోయిందండి.

మళ్ల నరసింహామూర్తి (వాడ్రాపల్లి)


గిండీ పారిశ్రామిక ఎస్టేటులో వున్న లఘు పరిశ్రమల సంస్థ రైలుపెట్టెల కర్మాగారానికి కావలసిన తలుపు బందులు సరఫరా చేయటంలో చాలా యిబ్బంది పడుతోంది. వీటికి కావలసిన సరుకులోపం కారణం. ఒకవేళ ఏమైన సరుకు లభ్యమవుతున్నా దాంతో రోజుకు 6—7 బందులు మాత్రమే తయారు చేయగల్గుతున్నారు. ఈ పరిశ్రమ సంస్థ తయారుచేసే పథకాన్ని పరిశీలించిన పిదప ఆన్సిలరీస్ ఇన్‌స్టిట్యూటు, ఉత్పత్తిని పెంపు చేసేందుకు ఈ క్రింది సూచనలు చేసింది.

(1) తయారీ చివరిఘట్టంలో ఈ బందులను పరీక్షించేందుకుగాను కొలతలు తయారు చేయటం, (2) ఒరపిడి పెట్టేపని రెండు మూడు భాగాలుగా విభజించ ముగ్గురు ఫిట్టర్లకు (అమర్చి వారికి) అప్పజెప్పటం, (3) ఒరపిడి ద్వారా కొలతలతో బందులను సమపరిమాణానికి ఏర్పాటుచేసే ఫిట్టరుకే తుది పనులు అప్పజెప్పాలి. (4) ఒకే తడవ వస్తువులు కొలిమిలో పెట్టి పోత, కోత పనులు ఒకదాని వెంట ఇంకొకటి చేయటంద్వారా కమ్మరి ఈ బందుల ఉత్పత్తిని పెంచవచ్చు.

ఈ సూచనలను అమలులో పెట్టటంవల్ల ఈ పరిశ్రమవారు రోజుకు 25 బందులదాక తయారుచేయగల్గుతున్నారు.

దీని ఆసరాతో ఈ పరిశ్రమవారు రైలు పెట్టెల కర్మాగారం స్టోరు డిప్యూటీ కంట్రోలరు దగ్గరికి పోయి ఈ తయారీ ప్రారంభంలోతమకు గల్గిన సాధక బాధకాలు వివరించి, తగిన ఆర్డరును మళ్లీ యిప్పించవలసిందిగా అభ్యర్థించటం జరిగింది.

రైలుపెట్టెల కర్మాగారం స్టోరు డిప్యూటీ కంట్రోలరు తాత్కాలికంగా 1000 బందులకు ఆర్డరు ఇవ్వటం జరిగింది. ఈ పరిశ్రమ అప్పుడు తన తయారీల నాణ్యతను పెంచుకొని మంచి ధరలు సంపాయించుకుందంటే ఇదంతా ఇన్‌స్టిట్యూటు చేసిన సహాయం ఫలితమే.



"కృష్ణప్రేమ"లో జమున

వార్తాభరణం

చలనచిత్రాల సెన్సారు

చలనచిత్రాలను సెన్సారు చేసేముందు ప్రముఖ సాహితీవేత్తల సలహా పొందాలని చలనచిత్ర నిర్మాతలసంఘాధ్యక్షులు శ్రీ బిమాల్ రాయ్ సూచించారు.

శ్రీ బిమల్ రాయ్ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, చలనచిత్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలలో 'సెన్సార్ షిప్' ఒకటని అన్నారు. 1961 ఫిబ్రవరినుంచి ఈ 'క తిరింపు'లో చాలా జాప్యం జరుగుతోందనీ అందువలన పరిశ్రమలో తీవ్ర సంకట పరిస్థితి ఏర్పడిందని ప్రజల్లో నీతిని రక్షించవలసిన బాధ్యతను ఫిలిం పారిశ్రామికులు కూడా గుర్తించినందున వారిని విశ్వసించి వారిని కూడా ఈ సెన్సారు పనిలో సహాకరించనీయాలనీ కోరారు.

* * *

విశ్వకవి రవీంద్రుని రచనలు 'పోస్టుమాస్టరు', 'మణిహార', 'సమాప్తి'' ఆధారంగా దర్శక నిర్మాత శ్రీ సత్యజిత్ రాయ్ నిర్మించిన "తీన్ కన్యా" మే 3 వ తేదీన లండన్ నేషనల్ థియేటరులో ప్రిమియర్ ఇస్తారు. సత్యజిత్ రాయ్ స్వయంగా రచించిన యింగ్లీషు సబ్ టైటిల్సుతో ఈ చిత్రం ప్రిమియర్ జరుగుతుంది.

అలాగే మే 5 వ తేదీన భారతదేశంలోని ఢిల్లీ, కలకత్తా, బొంబాయి, మద్రాసులాంటి పెద్ద పట్నాల్లో కూడా ప్రిమియర్ ఏర్పాటు చేస్తారు. ఢిల్లీలో జరిగే ప్రిమియర్‌కు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ, ప్రారంభోత్సవం చేసే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయనీ, రాష్ట్రాల్లో ఆయా ముఖ్యమంత్రులు ప్రారంభిస్తారని తెలుస్తోంది.

టాగూర్‌పైన డాక్యుమెంటరీగా నిర్మించిన ఈ చిత్రం ప్రారంభసమయంలో నిర్మాత హాజరైతే బాగుంటుందన్న సూచనకు జవాబుగా శ్రీ సత్యజిత్ రాయ్ ఢిల్లీలో జరిగే ప్రారంభోత్సవానికి హాజరవుతారట.

సమీక్ష :

హం హిందుస్థానీ

హిందూదేశం స్వీయ సభ్యతకు, ప్రేమకు, సత్యాహింసలకు బలిదానానికి ప్రసిద్ధిచెందింది. అనేక మహాపురుషుల జన్మస్థానమైంది. అలాంటి వ్యక్తులకు సంబంధించిన కథావస్తువు గలది. "హం హిందూస్థానీ.'' ఫిల్మాలయావారు ఈస్ట్‌మన్ కలర్‌లో తయారుచేసిన ఈ చిత్రాన్ని ఇటీవల పత్రికల వారికి అశోక్ టాకీస్‌లో చూపించారు.

ఒకప్పుడు బాగా బతికిన సత్సాంప్రదాయిక కుటుంబంలోని ఇద్దరన్నదమ్ముల చుట్టూ ఈ కథజరుగుతుంది. సుఖేన్ (సునీల్ దత్) సత్యేన్ (జాయ్ ముఖర్జీ) ఈ ఇద్దరు. తల్లిదండ్రులపైన అపార గౌరవం, సోదరీ సోదరుల పట్ల అభిమానం గలవారు ఇద్దరూను.

లేమివల్ల తన చదువుకు భంగం వాటిల్లినా కలతపడని ఆశావాది సుఖేన్. కష్టాలలో కూడా చలించని గంభీరహృదయుడు. ఇతని తమ్ముడు సత్యేన్ (జాయ్ ముఖర్జీ) ఇందుకు పూర్తిగా భిన్నమైన మనస్తత్వం. కుర్రతనపు ఆవేశం పరుగులెత్తే చంచల మనస్సు అతనిది. అయితే వంశానుగతంగా తండ్రినుంచి వచ్చిన సిద్ధాంతాలు వంటబట్టాయి.

తన తండ్రి అమరనాథ్ (ముబారక్)కి స్నేహితులు దివాన్ బహద్దూర్ (హరిశివదాసాని) తన కూతుర్ని (ఆశాపరేఖ్) ఇంత లేమి కుటుంబంలో పుట్టిన సుఖేన్‌కు ఇవ్వనని ప్రధానాన్ని చెడగొట్టటంతో సత్యేన్ కోపం తెచ్చిపోయి, తన అవ



'కృష్ణప్రేమ' సెట్టుమీద జమున, గిరిజ.



'భార్యాభర్తలు'లో సంధ్య, రమణారెడ్డి.

హం హిందూస్థానీ

పోయుత, ఇంట్లో లేమి, అక్క వివాహం చెడి పోయిందని తల్లిదండ్రుల బాధ కలిసి నిరాశా వాదిని చేస్తాయి. తన ప్రేయసి కల్పన (హెలెన్) తోడి సంబంధం కూడా ఇలాగే కావచ్చునే భయం పట్టుకుంటుంది. ఏ పరిస్థితులలో సంబంధం ఆగి పోదని కల్పన తండ్రి చెప్పటం, సుఖేన్ తమ తండ్రి మిత్రుడి దగ్గరతో సత్యేన్‌కు ఉద్యోగం యిప్పించటంతో అతనిలో గూడుకట్టుకున్న నిరాశావాదం సిర్లై పోతుంది.

ఈలోగా సుఖేన్ నిజాయితీగా ఆర్జించగల ప్రతి పైసా సంపాదించేందుకు చాలా ఉద్యోగాలు చేసి, రాత్రింబగళ్లు కష్టపడి సంపాదిస్తూంటాడు.

తనకు పెళ్లిసంబంధం తప్పిపోయిందని తల్లి దండ్రులు బాధపడ్డా, తనకు నిశ్చయమైన యువతిని తాను చూడకపోవటంచేత సుఖేన్ అంతగా బాధపడడు. అయితే దివాన్‌బహదూర్ కుమార్తె మాత్రం అతనికి తెలియకుండా బీద యువతిగా నటించి సన్నిహితమవుతుంది. క్రమేపి సుఖేన్ తాను ప్రేమిస్తున్నట్లు చెప్పక పోయినా ఆమె స్నేహాన్ని ఆకాంక్షిస్తూంటాడు.

ఈలోగా చాలా ఘట్టాలు జరుగుతాయి. దివాన్‌బహదూర్ తనకుమార్తెను శంకర్ అనే వ్యక్తికి వాగ్దానం చేయటం, ఆమె నిరాకరించటం, కాదామనుకున్న మామా అల్లుళ్ల మధ్య సత్సంబంధాలు తొలగిపోవటం లాంటివి జరుగుతాయి.

తన అధికారి తనకు అప్పజెప్పిన ధనం బీరువా లోంచి మాయం కావటం, పరిస్థితుల ప్రభావం వల్ల సత్యేన్ అన్నను అనుమానించటం జరిగి అన్నకు బదులు తానే దోషిగా జైలెక్కటం న్యాయ స్థానం సత్యేన్‌ను నిర్దోషిగా భావించి వదలివేసినా కల్పన తండ్రి తనతో కల్పన వివాహం జరగదని దని చెప్పటంతో సత్యేన్ తన అన్నను దూషించి తన నీవు ఎర్రబడేసుకోటం జరుగుతుంది. సరిగ్గా ఇదే సమయానికి శంకర్ దొంగగా తేలాడని సత్యేన్‌తో యజమాని చెప్పటంతో సత్యేన్ ఉద్రిక్తుడై దివాన్‌బహదూర్ ఇంటికి పోయి శంకర్ చేతులో అవమానం పొంద సిద్ధంగా వున్న వది నను రక్షించి శంకర్‌తో దెబ్బలాడి విడిపించే సమయంలో శంకర్ అనుచరులు ఇంటికి నిప్పంటించటం, ఇంతలో (అనగా శంకర్ మరణం తర్వాత) సుఖేన్ సత్యేన్‌ను, తన ప్రేయసిని రక్షించుకోటంతో కథ సుఖాంత మవుతుంది.

నటీనటు లందరు బాగానే నటించారు. జాయ్ ముఖర్జీ నటనకు, భావానికి జోడు కుదరలేదు. ఆగా, ముబారక్ వగైరా నటులు యథోచితంగా నటించారు.

ఛాయాగ్రహణం నిర్దుష్టంగా ఉంది. సంగీతం, వినసొంపుగా ఉంది.

బాక్సాఫీసు సూత్రాలేమీ పాటించకుండ విజయ వంతంగా నిర్మించిన ఈ చిత్రానికి నిర్మాత ఎస్. ముఖర్జీ, . ఛాయ: ప్రతాప్‌సిన్హా. సంభాషణ: ఆనందవర్తా, పాటలు:సంగీతం: ఉషాఖన్నా, ప్లేబాక్: లతా, రఫీ, ఆశా. "నాగరాజ్



గిరీశం లెక్చర్లు

గిరీశం లెక్చర్లు

అథాతో చల్ల జిజ్ఞాసా

అథాతో చల్ల జిజ్ఞాసా

లేక గొప్ప గొప్ప డైలాగులు

లేక గొప్ప గొప్ప డైలాగులు

అయ్యా వెయ్యేల. మొన్నిమధ్య నా క్లాస్కి వచ్చి విట చెప్మా-అందులో ఆయొక్క నారదులవారూ ముక్కోటి దేవతలూ విష్ణుమూర్తితో అప్పట్నుగా చల్లకొచ్చి కొంత దాచనేం. వచ్చిన పని చెబుతా..... చెబుతా చెబుతాయూవన్నారూ నారదులవారికి విష్ణుమూర్తి ఇంటికి చల్లకెళ్ళడం రివాజా? అంటారా. చెబుతా చెబుతా. ఇది చాలా లోతైన విషయం. లేదా పైపాద గొడవ కాబట్టి ఎత్తైన విషయం అనుకుందాం. తొందరపడకండి. ఇందులోనే పెద్ద ప్రశ్నోపనిషత్తు ఉంది. విష్ణుమూర్తికి చల్లపొయ్యడం రివాజా. విష్ణువు దగ్గరే కొనడం రివాజా. ఇలా ఎన్నో ముందు మనం తెల్సుకోవలసింది నారదుల వారికి చల్లకోసం విష్ణుమూర్తి ఇంటికి వెళ్ళడం రివాజా, మరోచోరింటికెళ్ళడం రివాజా అనేదికాదు. దానికేముంది. రోజూ రివాజుగా ఆయన చిక్కటిమజ్జిగ పోస్తుంటే ఈయన రివాజుగానే వెళ్ళి తెచ్చుకో వచ్చు. ప్రొద్దుటే ఈ పూట చల్లకుండ పిల్లి పడ దోసినట్టుందయ్యాఅనో, తోడుకోలేదనో, లేదా యాద మరచి పొరుగింటి చల్ల అనుకుని నేనే దాహం పుచ్చుకున్నానయ్యా అనో ఆయన చెబితే అప్పుడు మరో ఇంటికి పోతారు. లేదా రోజు విడిచి రోజు ఒక్కొక్క ఇంటికో, రోజూ ఓ కొంపకో పోతారు. దానికేముంది.


ఆయన బ్రహ్మచారికదా. కొంపలో 'తోడా? పాడా?' అంటేట ఎక్కడో అక్కడ ముంతెడు చల్ల తెచ్చుకోక తప్పదు. ఇంతకీ అసలు నారదులవారు ఆయొక్క దేవతలూ మరి దేవతలుగదా—అనగా మానవులు కారుగదా. మరి అట్టివారు చల్లంటో చల్లపోసుకుంటారా? దానికోసం ఒకరింటికి ముంత పట్టుకువెళ్తారా అనేది తేలాలి. చల్లకెళ్ళి ముంత దాచే గడుసుదనం లోకం—లోకంగాదు పరలోకం లేదా స్వర్గలోకం గనుక ఇక్క—ఉంధాయూ అక్కడి, వేరే విషయం. అది అలా వుంచండి. అలా అంటే అక్కడకాదు. ఇంకొంచెం అనుంచా వుంచండి. అసలు నిజానికి ముంత పట్టుకు ఒకరింటి కెళ్ళక్కరలేదు వన్నడిగితే. అందరికీ కలిసి కామధేను వుండనే ఉంది గదా. కావలసినంత పాడి.

మనక్కావలసింది నారదుడూ వాళ్ళూ చల్ల పోసుకుంటారాఅనేదే.అంటేత అథాతో చల్లజిజ్ఞాసా... ఏం ఎందుకు పోసుకోరు?పోసుకోకపోతే వేడిచెయ్యదూ? అదన్నిగాక చల్ల "దివ్య—పానీయానికి" విరుగుడు అని మనక్కూడా అనుభవంమీద తెలిసిందే. వాళ్ళు పుచ్చుగునేది 'అదే' గదండి. నామటుకింగాపోతే దీనికి పెద్ద లాజిక్కేమిటి. ఎంత దేవతలయినా కాఫో పులుసో అఘోరించాక, చివర్న మజ్జిగేసుకోకుండా యలా లేచిపోతారు బంతిలోంచి? అసలు వారంతా చల్లం తింటారంటారా? అని గదూ మీ సందేహం? ఎందుకు తినరు? తింటారు. కంచాలక్కంచాలు లాగేస్తారుస ఒహ పట్టుబడితే. దీనికి దాఖలాలు ఎక్కడో ఎందుకు? ఇందాక చెప్పిన క్లాస్కొవులోనే ఇమిడ్చిపారేశారు. మధ్య మన్నాంటివాళ్ళు ఎప్పుడూ నావకుండా 'దేవతలందరిని అన్నపానాలు లేకుండా మాడ్చిపారెయ్యాల్సిందని ఒహ విలవైన ముక్క ఉంది. ఇంతకన్నింకేం దాఖలా కావాలి. దేవతలకి తిండి తిప్పలూ ఉండేవనటానికంట. అసలు మనవూ లేదా—మేంవూ వాళ్ళా ఒహాళ్ళవేంగద. వారు వేలుపులైన వీరు తెరవేల్పులు. 'అలాక్కాదు,వారు యున్నటికిన్ని మానవులుకారు మనలా తిండితిప్పలూ ఉండవు. అంటారా? అనండి. వాళ్ళు మానవులు కాకపోయినా మనం దేవతలంగదా. దిగిరాను దిగిరాను దివినుండి భువికి అనటాంటే, అయితే పట్టునేనే పైకి వస్తా అన్నాం.... భగవతి యమునామురేగా భుగభుగమని పొంగి 'దుక్క' భూమిని దాటగా అది స్వర్గ ముట్టడి అన్పించగ..... అన్నాడు కవి. మనం అవి కాళ్ళ నారి పాయాలోకి వెళ్ళి సందువల్ల అంతా యూరాస్తి పూరుకున్నాం. అందువల్ల మన అలవాట్లు మట్టుకూ వారికి ఉండితీరాలి. లేకపోతే అబ్బితీరాలి.పాటలు డైలాగుల స్థాయికి దిగొచ్చినట్టు.

ఇంతవిచ్చినాడు కూడదని కొట్టి పారేసినప్పటికిన్ని, నారదులవారికి చల్ల—ముంతల సామెతలు తెలిసని విస్తారంగా చెప్పిందికి పిల్లేదు. యూవంటారా—ఆయన త్రికాలజ్ఞుడు. ఆయొక్క విష్ణుమూర్తివారు రేపుగావలె 'మాశైనా కృష్ణావతారం ఎత్తి గొల్లవారింట పల్లపిల్లవాడై 'చల్లటి' వన్నలు వన్నలూ తిరుగుతాడని ఆయనకి ముందే తెలుసు. ఉండబట్టలేక, అందులో గుట్టు సూదనగా రామావతారం ముందరే చెప్పాలన్న ఉబలాటంకొద్దీ, మున్ముందు చేయదలచుకున్న పన్నన్నీ నాకు తెలుసులేవోయ్ అని గడుసుగా తెలియచెప్పాలన్న ఆశకొద్దీ నారదులవారు ఆ సామెత వేసుంటారు. కృష్ణావతారంలో, మరి గొల్లభామలంతా యశోదమ్మ ఇంటికి చల్లకొచ్చి అక్కడ నల్లటి అల్లరి పిల్లడినిచూసి, తల్లి చల్లతెచ్చిపోసేలోగా ఈ పిల్లాడు ఈ ముంత బద్దలుగొడితే ఏమి జేతువమ్మ దైవమా అని, అది దాస్తారుగదా. ఇదీ తాత్పర్యం.

అయ్యా! మూరెడు తీగ లాగితే డొంకంతా కదుల్తుంది. మీరు ఒక్క డైలాగు ముక్క అడిగితే ఇంత భాగవతం బయటపడింది. మరి ముక్కలనుకున్నారా మజాకా అనుకున్నారా? తెలుగు సినిమాలు—ముఖ్యంగా డైలాగుల ఛాట్ ప్రవోకింగ్‌కావన్న చెపలాయి ఎవరయ్యా అంట. ఇంత విద్యద్దోష్టిని అది కొచ్చగొట్టిందే ఇంత ఎద్యుకేషనను ఇచ్చిందే—అసలు నాతో మాటాడ్డమే ఎద్యుకేషననుకోండి. నాతో ఐదు మాటాడినా, నేనెవడితో మాటాడినా ఏదేదో డిస్కషనంతా హైక్లాసు విషయాలమీదనే వడుస్తుంది. ఎప్పుడూ లాగాపథంలోనే ఉంటుంది. వింటేస్తాం. అదలా ఉంచండి. నే నిక్కడ లేకపోయినా ఈయొక్క విలవైన ముక్క పట్టుకువెళ్ళడితే పామరులక్కూడా ఇంత పాండిత్యం వెంగుత అబ్బి పూరుకునేది.

ఇది కామక్కోక డైలాగుల్ని డైలాగు లాడిపోసుకుంటున్నారు పండితజనం. ఒక్కొక్క డైలాగుని ఏం తెంతమంది ఎన్నెన్ని విధాల తెగలాగి మూస్తున్నారో పిల్ల కనలేవేనా తెలుసా అంట. ఇలా పదిమంది పరిపరి విధాల కాచి వడబోసి వస్త్రకాలితం చేసిన ముక్కలు కాబట్టి—సినిమాలు కొత్తవైనా, కథలు మారినా డైలాగు ముక్కలు యువర్స్ మార్చ సాహసించరు. ఏదో కాస్త వ్యాఖ్యానించి చకచక వది పుస్తకాలు రాసి అమ్ముకొని పేరూ డబ్బూ చాపుకుంటామని కూచుని మూముమ్మమంలోనే డైఘంటా అయిపోయుట్టుందని నాపోయిన పెద్ద మనిషిని ఇటుకేసిపాదితే ఒక్క ముక్క కూడా పూర్తి చెయ్యలేదు నిజానికి లావుపాటి



చిత్రకారుడు : కలువకొలను సదానంద (పాకాల)

ఇక్కపాటి వ్యాఖ్యానాలు ఒరిజినల్ రైటరే రాసి పేర్చేస్తాడు డైలాగు కేడా పెడా. అయినప్పటికీ ఇంకా ఎంతో ఉంటుంది రాసి రాశిపోసుకుందికి.

అబ్బెబ్బె. అన్నీ అలా టీకా తాత్పర్యాలతో బట్టీపట్టి చెప్పినట్టు రాసుకకుంటూ వస్తుంటున్నారా? యంత మాట. అసలామాటకొస్తే టీకాతాత్పర్యాలు రాస్తామని ప్రకటించుకున్నవాళ్లే కొన్ని పెద్దమాటల గుట్టుమాటుపెట్టి దాచెయ్యడంలేదూ? అలాగే మేంవున్నా. అవసరమైన విషయాలు ఓసేస్తే బయట పెట్టం. అలా చేస్తే కథాగిపోదూ. ఒక్కటెక్కట్టు కాల్తీకిందపడిపోతే డైలాగాలని గొలుసులాగినట్టు, కథవదిలి ఒక్క డైలాగు ముక్కకోసంఅని కథని ఆపిపారేస్తావుటుండి—ఏవో పాటలూ, కామిడీ డాన్సులూ పెట్టి దంచుకున్నపుడు తప్పా? మచ్చుక్కావాలంటే మనపిక్చరులో ఓ సీను చూడండి. హీరోయిను హాల్లో కూచుని పేపరు చదువుతోంది. కారు డ్రైవరొచ్చి అటూ యిటూ తిరిగి (ఈవిణ్ణి బలాత్కరిస్తాడా? తించకపోయినా ముగుడు కిటికీ చిల్లులోంచి చూసి ఆశ్చర్యపడి లేచి చట్ట విరిగేలా అపోహపడతాడా 20 వ రీలుదాకా? సస్పెన్సు)—వి వన్నామూ—అదే అటూ యిటూ తిరిగి బీరువామీద అగ్గిపెట్టె తీసుకు పక్కాపోతాడు బీడీ కాల్చుకుందామని. హీరోయిను చూస్తుంది. నవ్వుకుంటుంది క్లోజప్పులో—ఆ నవ్వుమీంచి కార్మికులు—శ్రమపడి పనిచేసి అలసిబీడీ కాల్చుకోవడం కమామిషు ఒక డాన్సు—అంతా ఇమాజినేషనన్నమాట లాగెయ్యచ్చు మనకి డబ్బు సందర్భపడితే. ప్రోగ్రెసివుగా ఉంటుంది కూడా— ఏం? ఆ డ్రైవరు అలా అగ్గిపెట్టె పట్టుకుపోతాడా? తరవాత షాటులో మదరిల్లా వస్తుంది—హాల్లో అగ్గిపెట్టె వెతుకుతుంది. కనబడదు....ఆవిడకెందుకంటారా?.....మీది ఖలే చురుకైన బుద్ధిమ్మండి. ఇక్కె పట్టుగున్నారు లొసుగు.....దాన్ని కప్పుకుందికి ఓ డైలాగు పెడదాంలెండి. వంటింటో అగ్గిపెట్టె పోయింది అవి. ఇలాటివెన్నిపెడితే అన్నీ మంచిది. ఎందుకంటే మనం పెట్టుకున్న కవిగారు బిజీరైటరు చూడండి. ధర్మరాజులాటివాడు. అందరికీ ఒకే డైలాగులు రాసిస్తాడు. అందికే అజ్ఞాతవాసం చేస్తాడనుకోండి. ఆయనకి తీరిక లేనందువల్ల కొరక్కా, చాలాముంది ప్రొడ్యూసర్ డైరెక్టర్లం మేమే రాసేసుకుంటున్నాం ఆ వద్దర్మవు డైలాగులన్నీ. ఈమధ్య ఒక ఎగ్రిమెంటు కూడా అయింది. పిక్చరులో మొత్తం డైలాగుల్లో కవిగారు స్వహస్తంతోగాని, శిష్యహస్తంతోగాని వ్రాయించి ఇచ్చినవి తీసేసి మిగతావి—అనగా మేము రాసుకున్నవాటికి మాట కటా చొప్పున లెక్కకట్టి వారి ఫీజులో మినహాయిస్తున్నాం. ఇపుడు మన పిక్చరుకి ఎగ్రిమెంటులో ఇంకో క్లాజు కూడా ఉంది. డిటో డైలాగుల గురించి అబ్బెబ్బే డిటో డైలాగులంటే క్రితం పిక్చరులో రాసిన వాటికి డిటో అనికాదు. అవి ఎలాగా ఉండేవే. ఈ పిక్చర్లోనే రెండేసిమార్లొచ్చేవి. అంటే—"అమ్మమ్మా కొంచెం చింతకాయపచ్చడి వెయ్యి—కొంచెం చింతకాయ పచ్చడి వెయ్యి" అనీ, "సుశీ! నేనిం కావకాయ వేసుకోను నేనిం కావకాయ వేసుకోను" అని ఉంటాయే అవన్నమాట. ఇపుడవి ఫాషనులెండి. ముందాంటోమూడేసి సార్లొస్తాయి. "నీరా! నీరాక కోసం నే నెదురు చూస్తున్నాను. నే నెదురు చూస్తున్నాను. చూస్తున్నాను" ఇలా వుంటాయన్నమాట. ఈరకం వాటన్నిటికీ ఒకటే డైలాగుచొప్పున లెక్క కడతామనీ, ఇవీ, కవిగారికి టైములేక, షాటు వేళకి డైలాగురాక (బట్వాడాకాకలెండి) మనమే రాసుకునే, లేదా ఆర్టిస్టులు నన్నయిచేసే డైలాగులకీ రేటుకట్టి ఫీజులు మినహాయిస్తాం. తరవాత్తరవాత వారు, ఫలానా గిరీశంగారు నా డైలాగులకి ఇవ్వవలసిన నాలుగువేలు ఇంతవరకూ ఇవ్వలేదు అని చెప్పుకున్నపుడు—అందులో ఇవి మినహాయించి మరీ మాటాడుకోవాలన్న మాట.

ఇంతకీ చెప్పొచ్చిందేవిటి చెప్మా? అగ్గిపెట్టె సీనుగదూ? అదే హీరోయిను హాల్లో కూచుంటుంది. డ్రైవరు బీరువామీద అగ్గిపెట్టె పట్టుకుపోయి బీడీకాల్చి తెచ్చి బల్లమీద పడేసిపోతాడు. హాల్లోకి మదరిల్లా—అనగా అత్తగారు—అదే సూర్యకాంతం లెండి వస్తుంది. ఇందాక ఇక్కడ అగ్గిపెట్టె పెట్టాను ఏదీ అంటూ. .....ఏవంటారు? సహజత్వం లేదంటారా? దానికేముంది. ఆవిడకి చిన్నప్పటినుంచీ అగ్గిపెట్టెలు హాల్లో బీరువాలమీద దాచడం అలవాటని ముందురీళ్ళలో ఎస్టాబ్లిష్ చేస్తాం. కాపోతే ఫ్లాష్‌బాక్ పెడదాం—గ్లామరు కూడాను. కాదంటారా. చుట్ట కాల్చుకుంది కొచ్చినట్టు— అయిమీన్ మదరిల్లాకదూ. పోనీ ఫాదరిల్లా చేసేదాంలెండి— మీ యిష్టం. మీ లాజిక్కుమీద నాకెంచేతో ఒక గురి పడిపోయింది. ఏం. సరే ఫాదరిల్లా. మామగారు. మీసాలూ కళ్ళజోడు కేను, హోవరుకోటు ఆయన వస్తాడు చుట్టపట్టుకుని. వేరీజ్ ద మాచ్ బాక్స్? అగ్గిపెట్టేది? ఇంగ్లీషు డైలాగులు పడాల్లెండి....

ఒకరు: మీరుండి అదేమిటో గాని-మా అమ్మాయిని చూడ్డానికి వచ్చిన ప్రతివాళ్ళూ, పెళ్ళిచూపులు సాంతం ముగియక ముందే గాబరాగా లేచి వెళ్ళిపోతున్నారెందుకో!

ఇంకొకరు: అయితే పెళ్ళిచూపుల్లో మీరు చేస్తున్న ఏర్పాట్లేమిటి?

ఒకరు: మామూలుగా అల్పాహారవిందైన తర్వాత అమ్మాయిచేత మచ్చుకు ఒక పాట... పాడిస్తూ...

(మధ్యలోనే అందుకొని)

ఇంకొకరు: ఆ పనే మానిపించమంటాను. వేరే ఏమీ చేయనక్కరలా...! అంతే!!

కోట్నూరి రాజారావు (మాచ్ ఖండ్)

పక్కనే తెలుగు పడేస్తేసరి. ఏది? అగ్గిపెట్టె వెతుకుతాడు బీరువామీద. క్లోజ్ షాట్ అగ్గిపెట్టె లేదు. ఆయన వేలు పక్క తేలు. కుడుతుందా....సస్పెన్స్.... కోడలు మిడ్‌షాట్. కట్. మావగారి క్లోజప్. గిర్రున తిరుగుతాడు. ఏది అగ్గిపెట్టె అని గర్జించి అతి యన్స్ హడలిపోతార్లెండి. ఐకెన్ సీయిట్. జవాబుగా అగ్గిపెట్టె బల్లమీదఉంటుంది క్లోజ్ షాట్. మావగారు కోడల్ని చూస్తాడు. ఫుల్ షాట్ ట్రాలీ బాక్ వర్డ్....ఏదమ్మా అగ్గిపెట్టె అంటాడు విద్యుత్పూరిత నయనాలతో అర్ నాగెవ రిటీక్.

కోడలు లేస్తుంది. జారిన పైట సవరించుకుంటుంది.

"మాటాడవేం?" అని మావగారికంఠం. ఫ్రేములో ఆయనుండడులెండి. షాట్లు ఈవిడమీద తీస్తాం. ఆవిడ ముందరే చెప్పింది నన్ను బుక్ చేసుకుంటే, కాంట్రాక్టుకోసం తప్ప తన ఫ్రేములో ఇంకో ఆర్టిస్టు ఉండకూడదని. మిగతా వాళ్ళ డైలాగులు అవి అవుట్‌ఫీల్డులోంచి రావాలి. ఈవిడ రియాక్షను ఇస్తుందన్నమాట.

"మాటాడవేం?" మావగారి కంఠం.

"అది కాదు మావగారూ?" అంటుంది కోడలు.

"ఇంత నీచాని కొడిగడతావనుకోలేదు"

"మావగారూ తొందర పడుతున్నారు" అంటుంది కోడలు దీనంగా.

"తొందర ఇప్పుడేం. ఎప్పుడో పడ్డాను. నిన్ను యింటి కోడల్ని చేసుకోడమే తొందర పని"

"మావగారూ ఇది న్యాయంకాదు......కాదు"

ఏది న్యాయమో నువ్వు నాకు చెప్పనక్కరలేదు. నీకీ యింట్లో ఏం తక్కువైందని ఇలాటి దొంగ బుద్ధులు?"

"మావగారూ!"

"అవును. ఇందాక బీరువామీద అగ్గిపెట్టె ఇంతలో ఎక్కడికి పోయింది......ఛీ!"

"మావగారూ నా మాట వినండి....వినండి"

బల్లమీది అగ్గిపెట్టె క్లోజప్. సస్పెన్స్.

"పో ఈ యింటోంచి. అగ్గిపెట్టె దొంగతనం చేసి పైగా—నీ మాట వినాలేం—"

"అదికాదు మావగారూ... మావగారూ"

"ఏదికాదు. అసలు నువ్వే యింట్లోంచి పో. ఈ గుమ్మం తొక్కకు"

"మావగారూ!" క్లోజప్.

"మా వాడికి మరో పెళ్ళి చేస్తాను. మరో మరో పెళ్ళి పెళ్ళి చేస్తా చేస్తా"

కట్. ఆ హాలు తాలూకు మొగలి అజాంమాట్కా కిటికీ చిల్లులోంచి రఘు చూస్తాడు. ఈ దృశ్యాన్ని అతని హృదయం దహించుకుపోతుంది... పాపి డైలాగులు వస్తాయిలెండి.....ఛీ....బాబాయి ఎంత అఘాయిత్యానికి పడిగట్టాడు? తనకి మరో మనువు చేస్తాడట. తన భార్యను.....అబ్బ....ఛిఛి.....తాను యింట లేనివేళ ఇద్దరూ ఇలా కులుకుతున్నారన్న మాట. అతను మెలి తిరిగిపోతాడు.....టైం లాగ్.... కొంతసేపటికి మెలివిడి వచ్చినదారినే బయటికివెళ్ళి పోతాడు. నేపథ్యపాట ....కట్. ఇంట్లో

"మావగారూ" అంటూ కోడలు ఆయన కాళ్ళ

గిరీశం లెక్చర్లు

మీద పడుతుంది. లేచి మళ్ళీ కాళ్ళమీద పడుతుంది.

"ఛీ ఛీ. నేను నిన్ను క్షమించలేను. నేను నిన్ను క్షమించలేను" అంటుంది. మావగారి పాదంపైన కంఠం.

"మావగారు నే చెప్పేది వినండి. నా భర్తను నన్ను దూరం చెయ్యకండి. చెయ్యకండి'

మావగారు ఆమెను ఒక్కతాపు తన్ని తోసి తలుపేసి వంటింట్లోకి పోతాడు "జానే అగ్గిపెట్టెక్కడే" అంటూ. లోపలెవరూ? సూర్యకాంతం. తన్ని తన్ని తగిలేశారు. ఇప్పుడు వంటెవర్తి చేస్తుంది అంట్లెవరు తోముతారు అంటుంది. ఫాదరిల్లా నవ్వుతాడు. "నోనో మైడియర్... డోంటెటాల్ ఫియర్....." అంటూ డ్యూయెట్ తొలి చరణం ఆరంభించి డాన్సు చేస్తాడు. కామిడీ డ్యూయెట్ అన్నమాట. చూస్కోండి. రంగరావు సూర్యకాంతం గుమ్మడి సూర్యకాంతం డ్యూయెట్స్ కాంబినేషన్ డ్యూయెట్. దీనిమీద ఇంటర్‌కట్ చేస్తూ—అనగా ఇదో చరణం—అదో చరణంగా అటు హీరో హీరోయిన్‌లకి సేపరేషన్పాట.....ఎపిడీసార్. ఎలా వుంది ?

ఇంతకీ చెప్పొచ్చింది అగ్గిపెట్టె సీనుకదూ? అక్కడ డైలాగులు చూశారా? ఎంత గంభీరంగా ఆలోచనలు రెచ్చగొట్టేవిగా ఉన్నాయో! "అదిగో నయ్యా నీ అగ్గిపెట్టె బల్లమీద. అదేం....కనిపట్టంలా?" అనేసిందనుకోండి కోడలు. గుట్టు బయటపడిపోలా? కొంప మునిగిపోలా? ఎంత డ్రామా మిస్సయిపోతాం దానిమీద కథంతా ఆధారపడివుంది. హీరో తూర్పుకి, హీరోయిన్ పడమటికీ పోతారు. పోయి పోయి మళ్ళీ 260 వ అక్షాంశందగ్గిరే కలుసుకుంటారు......

ఎలా వున్నాయి? డైలాగులు? నేనే టెంపరరీగా కంపోజ్ చేశాలెండి. ఇదే ఫైనలు కూడాను. కావా అంటే నేనే మొత్తం రాస్తాలెండి. దానికేం. ఆల్వేజ్ ఎట్ యువర్ సర్వీస్......

హలో! హలో హల్లో.....వింటున్నారా?....... డామిట్ ఫోను పడేసిపోయాడే. వీడి తస్సాదియ్యా! వీడి తస్సాదియ్యా డామిట్........డామిట్....మిట్.... ట్..........

ఎస్. పార్థసారథి

పెంపుడు జంతువులు

(12 వ పేజీ తరువాయి)

పనువు టంగుళాల నీరు అవసరమని ఉజ్జాయింపుగా లెక్క వేసుకోవచ్చును.

వృక్ష విశేషం : నీటిలో ఉండే చిన్న మొక్కలను ఎక్వేరియంలో ఉంచా లనుకుంటే ముందుగా పొటాకిసియం పర్మాంగనేట్ కలిపిన నీటితో కడిగి, మళ్ళీ మంచినీటితో శుభ్రంగా కడిగి మరీ వాడాలి.

ఆహారం : తెలియక అతిగా ఆహారం వేయటం వల్లనే చేపలు చనిపోతాయంటారు.

చేపలకు కావలసిన ఆహారం కొన్ని అంగళ్ళలో దొరుకుతాయి. దొరకనప్పుడు (1) నూక, (2) సన్నగా తరిగిన వానపాములు, కాలేయం ఉపయోగించవచ్చు

రోజుకి రెండుసార్లు మాత్రమే ఆహారం వెయ్యాలి. ఎంత తక్కువ వేస్తే అంత మంచిది. లేకపోతే మిగిలిపోయిన ఆహార వస్తువులు కుళ్ళి నీటిని చెడగొడ్తాయి.

ఒకటి, రెండు వారాల వరకూ ఆహారం ఏదీ వెయ్యకపోయినా చేపలు బ్రతుకగలవు.

కొన్ని ప్రమాదాలు : (1) డి. డి. టి. గనుక ఈ ఎక్వేరియం ఉన్న గదిలో వాడినట్లయితే నీటిలో కొంత పడి చేపలు చనిపోతాయి. అందుచేత ఇది వాడేముందు 'ఎక్వేరియం' ను ఒక మూతతో కప్పి తర్వాత తీసివెయ్యాలి.

(2) చీడ : కొన్ని చేపలకు నోటిలో పసుపు రంగు చీడ వస్తుంది. అప్పుడు నీటిలో సల్ఫాథయాజోల్ (Sulpha thiazol) మాత్రను పొడిచేసి వెయ్యాలి. ఒక గాలన్ నీటికి ఒక అగ్గిపుల్ల మొనపైన పట్టే అంత పొడి కలిపితే చాలు. (3) చెడిన నీరు : ఇది అన్నిటి కన్నా పెద్ద ప్రమాదం. నీరు ఏమాత్రం మలినంగా కనిపించినా మార్చివేయాలి.

కుందేళ్లు

కుందేళ్లను 'బోనుల' వంటి వాటిలో ఉంచకపోతే కుక్కలు చంపివేసే అవకాశం ఉంది. ఈ ప్రమాదం లేదనుకుంటే స్వేచ్ఛగా తిరగటానికి వదలివేయవచ్చు.

ఆహారం : సాధారణంగా వాడే ధాన్య విశేషాలతో ఎండు గడ్డి, వేరుశనగ మొదలైనవి కొంచెం కలిపి యిస్తే మంచిది. ఉప్పు వాటికి ఇష్టమే కాక అవసరం కనుక ఉప్పు అందుబాటులో ఉండేటట్లు ఉంచితే ఇవి అప్పుడప్పుడూ రుచిచూస్తూ ఉంటాయంటారు. పచ్చిగడ్డి చాలా తక్కువ పెట్టాలి. ఇది గమనించతగ్గ విషయం. కావలసినంత మంచినీరు అందుబాటులో ఉంచాలి.

అస్వస్థత : (1) చెవులపైన పచ్చ చీడ వస్తే వెంటనే డాక్టరు వద్దకు తీసుకుపోవడం ఉత్తమం. (2) ఒంటిమీద చీడ పట్టినప్పుడు గంధకంతో చేసిన ఆయింట్‌మెంట్ వాడతారు. (3) ఒకనుక కాళ్ల పాదాలు వాచి చీము పట్టడం జరుగుతూ ఉంటుంది. కాలికి కొబ్బరినూనె పూస్తే కొంచెం తగ్గుతుంది. బాగా చీము పడితే సల్ఫాథయోజోల్ ఆయింట్‌మెంట్ వాడాలి. (4) కళ్లజబ్బు : కళ్లలో పుసికపడితే సల్ఫాథయాజోల్ ఆయింట్‌మెంట్ వాడాలి.

మనసు

క్రమము తప్పినచో

అదే పిచ్చి

* వస్త్రధారణలోను, అలవాట్లలోను క్రొత్తదనము

* వెర్రిచూపులు

* విచారము, పరధ్యానము

* మతిమరపు

* అస్పష్ట తీర్మానములు

* స్వాధీనము తప్పిపోవుట

* భ్రమ, భయము, విభ్రాంతి

మతిభ్రమకు

యివన్నీ చిహ్నములు

ప్రారంభములోనే

దీన్ని హతమార్చండి

స్వయంగా లేక ఉత్తరాలద్వారా

కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ వైద్యవాచస్పతి గారిని సంప్రదించండి.



Navratna Kalpa Pharmacy
Jullundur City (India)

రవీంద్రుడు

(11 వ పేజీ తరువాయి)

బహుమతి అందుకొన్న తరవాత ఒక్క భారత దేశమే కాదు, ఆసియా ఖండమే ఆనందావేశంతో ఉర్రూత లూగింది. నాటికి నేటికి సాహిత్యంలో నోబెలు బహుమతి అందుకొన్న మహా రచయిత లెవరు ఆసియా ఖండంలో అవతరించలేదు.

టాగూరు రచన లన్నిటిలోను విశాల విశ్వ సౌభ్రాత్ర సందేశం ప్రతిధ్వనిస్తున్నది. పాశ్చాత్య సంస్కృతి ఆయన ఎంతగా గౌరవించినా ప్రాచీన భారతీయ సంస్కృతిలో గల ప్రధాన సూత్రాలెన్నడు విస్మరించలేదు. అలాగని పట్టి సంకుచిత ఛాందస ధోరణిలో పడి తనచుట్టూ గోడలు కట్టుకొని "మా భారతీయులకన్న మరి మహత్తరమైన దేది లేదని" వెర్రి ఆవేశంతో విర్రవీగలేదు. ప్రాచ్య పాశ్చాత్య సంస్కృతుల పరస్పర సమన్వయమే, సమ్మేళనమే ఆ మహాకవి పరమాదర్శము. ఆధ్యాత్మికలక్ష్యంలేని పాశ్చాత్య సంస్కృతిలో గల లోపాలాయన నిష్పక్ష వాగ్ధోరణిలో హెచ్చరించాడు. అలాగే సంకుచిత కుల తత్వాలు, వర్ణాభినివేశాలు భారత జాతియోన్నతికి వేరు పురుగులవంటివని నిశితంగా అధిక్షేపించాడు. రవీంద్రుని గోరా నవల దీనికొక చక్కని తార్కాణ.

అంతేకాదు. చాలాకాలం క్రితమే వేర్వేరు దృక్పథాలతో, నాగరకతలతో విశిష్టములయిన ప్రపంచదేశాలసౌభ్రాత్రం అత్యావశ్యకమని ఆ మహాకవి నొక్కి వక్కాణించాడు. నేడు కాకపోయినా రేపయినా ప్రపంచానికా ద్రష్ట సదుపదేశ మొక్కటే పరమ శరణ్యమని మన అణుయుగం అడుగడుగునా నిరూపిస్తున్నది.

శాంతినికేతన శ్రీ నికేతనాలు

గొప్ప జమీందారుల ఇంట జన్మించినా రవికవి జనజీవుల సమస్య లెన్నడు విస్మరించలేదు. పోస్టుమాష్టరు మొదలయిన ఆయన కథానికలు, నవలలు చాలాచోట్ల అభాగ్యుల నీరవార్తనాదాలతో ప్రతిధ్వనిస్తున్నాయి. ఇదే విషయం గీతాంజలిలో ఈ క్రింది కావ్యఖండం చక్కగా వ్యక్తీకరిస్తున్నది.

"ఈ తావళాలు, ఈ జపతపాలు, ఇవన్నీ విడిచి లేచిరా ! నీ పరమేశ్వరు డీ శిథిల దేవాలయంలో లేడు! జనజీవి కటిక రాతినేల దున్నుతున్న చోట, బాట కోసం కూలీ రాళ్ళు పగలగొట్టే చోట దేవాధి దేవుడున్నాడు. మండుటెండలలో, జడివానలలో ఆ అభాగ్యులతోబాటే అలమటిస్తున్నాడు ! ఆతని వసనాంచలం ధూళిధూసరితమై భూతలాన్నే జీరాడుతున్నది."

1919 లో జలియన్‌వాలాబాగ్ దారుణ దురంతాల వార్త చెవిని పడగానే రవీంద్రకవి తన సర్ బిరుదాన్ని త్యజించాడు. బెంగాల్ గవర్నరు లిట్టన్ ప్రభువు ఒకప్పుడు భారతీయ మహిళలనుగురించి అమర్యాదగా ప్రసంగించాడు. దాని మీద కలకత్తా నగరంలో అంతట ఆగ్రహాగ్నిజ్వాల చెలరేగింది. ఆ సమయంలో రవీంద్రుని హెచ్చరిక భారతదేశంలో అంతట ప్రతిధ్వనించింది. లార్డ్ లిట్టన్ తన పశ్చాత్తాపం వ్యక్తీకరిస్తూ రవీంద్రునికి లేఖ వ్రాసిన తరవాతగాని ఆ కల్లోలం ఉపశమించలేదు

టాగూరు గ్రామ పునరుద్ధరణకోసం పల్లెపట్టులలో నివసించాడు. గ్రామీణుల కష్టసుఖాలలో పాలు పంచుకొన్నాడు. అనేకవిధాల వారి నాదుకొన్నాడు. ప్రత్యేకంగా గ్రామోద్ధరణకోసం శాంతినికేతనాని కనతిదూరంలో శ్రీ నికేతనం సంస్థాపించాడు.

రవీంద్రుడు కలకత్తా సమీపంలో బోల్‌పూర్‌లో నెలకొల్పిన శాంతినికేతనం సామాన్య విశ్వవిద్యాలయాల వంటి సంస్థ కాదు. ప్రపంచ మానవజాతి సౌభ్రాత్రమే దాని పరమాదర్శం. ప్రపంచంలో గల ఆయా దేశాల విశిష్ట సంస్కృతుల బోధన కక్కడ ప్రత్యేకావకాశా లున్నాయి. భారతదేశంలో ఆయారాష్ట్రాలనించి వచ్చిన అంతేవాసులే కాక వివిధ విదేశాల విద్యార్థులు కూడా అక్కడ ఆవిద్య అభ్యసిస్తున్నారు. చిత్రకళ, సంగీతము, నృత్యము మొదలుగాగల లలితకళల శిక్షణలో కిక్కడ చక్కని అవకాశా లున్నాయి. విద్యార్థులకు ఆచార్యులకు మధ్యన ఆత్మీయమయిన గౌరవాదరదృష్టి ఏర్పడినపుడే విద్యాబోధన సార్థకం కాగలదని రవీంద్రుని దృఢ విశ్వాసము. ఈ దృష్టితోనే ఆయన శాంతినికేతనంలో విశాలవటవృక్షచ్ఛాయలో సమాసీనుడై అంతేవాసుల కాయా విషయా లుపదేశించేవాడు. విద్యార్థులతో నాటకాల ప్రదర్శనలలో పాల్గొనేవాడు. ప్రస్తుతం శాంతినికేతన నిర్వహణభారం చాలావరకు భారత ప్రభుత్వమే వహిస్తున్నది. కాని స్వాతంత్ర్యం రాకపూర్వం ఈ సంస్థ నిర్వహణకోసం రవీంద్రుడు అహోరాత్రాలు ఏకాగ్రదృష్టితో పరిశ్రమించాడు.

కళామూర్తి

ఆయావాఙ్మయ శాఖల సృష్టిలోనే కాక అనేక శిల్పాలలో ఆయన ఆరితేరిన మనీషి. రవీంద్రుడు సంగీతవేత్త. స్వయంగా గొప్ప గాయకుడు. నటుడు. బ్రహ్మసమాజ మందిరాలలో ఆయన గొంతెత్తి గీతిక లాలపిస్తున్నప్పుడు కలకత్తా నగరవీథులలో గుమిగూడిన జనసమూహాలవల్ల రాకపోకలకే అడ్డంకు లేర్పడేదట ! రవీంద్రుడు కొన్నివేల గీతికలు రచించి స్వయంగా స్వర లిపి కల్పించాడు. వంగదేశంలో మారుమూల పల్లెపట్టులలో కూడా గ్రామీణు లా మహాకవి గీతికలానందావేశంతో పాడుకొంటారట ! ప్రస్తుతం మన జాతీయగీతిక 'జనగణమన' రవీంద్రుని రచన అని పాఠకు లందరికి తెలిసిన విషయమే.

టాగూరు విదేశాలలో కూడా పేరెన్నికగన్న చిత్రకారుడని చాలామందికి తెలిసిఉండక పోవచ్చును. ఆయన చిత్రాలలో అత్యాధునిక పాశ్చాత్య పద్ధతుల ప్రభావం విశేషంగా గోచరిస్తుంది. ఈ చిత్రాలలో కొన్ని పారిస్ మొదలయిన మహా నగరాలలో ప్రదర్శించినప్పుడు పాశ్చాత్య విమర్శకుల మన్నన లందుకొన్నాయి.

రచనా వైవిధ్యము

రవీంద్రుని కవితలో, కథలలో, నాటికలో వ్యాసాలలో విమర్శకవ్యాసపరంపరలలో అనన్యసామాన్యమయిన వివిధ వైవిధ్యం గోచరిస్తున్నది. ప్రకృతివర్ణన, ఖండికలు, కథాకావ్యాలు, భక్తినివేదనాలు మొదలయినవి ఆ మహాకవియొక్క అనితరసాధారణమయిన సృజనశక్తికి తార్కాణాలు. టాగూరు రచనలన్నీ వంగ భాషలో ఇంచుమించుగా ఇరవైయేడు పెద్దపెద్ద సంపుటాలుగా వెలువడ్డాయి. మన దేశంలో వ్యావహారికోద్యమం తలఎత్తినట్టే రవీంద్రుని రచనలతో వంగ వాఙ్మయంలో వ్యావహారికోద్యమం విజృంభించింది. మొట్టమొదటి రోజులలో వంగపండితు లనేకులు ఆయన వాఙ్మయ విన్యాసం నోరారా దూర్పారబట్టి అధిక్షేపించారు. విశ్వవిద్యాలయాల ప్రశ్న పత్రాలలో రవీంద్రుని రచన ఉదాహరించి తప్పు లెన్ని చూపవలసినదని ప్రశ్నించేవారట. కాని క్రమ క్రమంగా ప్రత్యర్థు లందరు తమ తప్పిదాలు గుర్తించి ఆ కవీశ్వరుని కతి వినీతులై జోహారు లర్పించారు.

గాంధీ రవీంద్రులు

1914 లోనే ఆక్సుఫర్డు విశ్వవిద్యాలయం డాక్టరు బిరుదంతో రవీంద్రుని గౌరవించింది. ఆ స్నాతకోత్సవం శాంతినికేతనంలో జరిగింది. క్రమ క్రమంగా ఆయన సారస్వత కీర్తి ప్రపంచంలో అంతట వ్యాపించింది. ఇంచుమించుగా ప్రఖ్యాత ప్రపంచభాష లన్నిటిలోను రవీంద్రుని గ్రంథావళి అనువాదాలు వెలువడ్డాయి. ఆంధ్ర సారస్వతంలోనే కాక భారతీయ వాఙ్మయా లన్నిటిలోను రవీంద్రుని రచనల ప్రభావచ్ఛాయ వ్యాపించింది.

1861 మే 6 వ తేదీన రవీంద్రుడు కలకత్తా నగరంలో జోరాశంకో భవనంలో అవతరించాడు. 1961 మే 6 వ తేదీనాడు భారతదేశంలోనే గాక ప్రపంచంలో చాలాచోట్ల ఆ మహాకవి శతవార్షిక జయంతి జరుపుతున్నారు.

19 వ శతాబ్ద అంతిమభాగంలో మన దేశంలో హిమగిరి శిఖరాల వంటి మహాపురుషు లిద్దరావిర్భవించారు. వారిలో మొదటి వ్యక్తి నిద్రాణమైన భారతజాతిని మేలుకొలిపి స్వాతంత్ర్య కిరీటంతో అలంకరించాడు. రెండవ వ్యక్తి అవతరణతో భారతీయ సారస్వత జ్యోతి జాజ్వల్యమానమై నలువైపులా తరళించింది. ఈ మహనీయులలో ప్రథముడు గాంధిజీ. ద్వితీయుడు రవీంద్రనాథుడు. భారతీయ వ్యక్తిత్వము వీ రిద్దరిలోను ప్రతిఫలించినంత మహనీయతతో మరెవ్వరిలోను అభివ్యక్తం కాలేదంటే అతిశయోక్తి కాజాలదు.

విశ్వకవి వ్యాస, వాల్మీకి, కాళిదాస మహాకవుల కోవలోనివాడు. ఆయనే ఒకచోట—

'అమిజది జన్మ నితేమ్
కాళిదాసేర్ కాలే
దైబె హోతేమ్ దశమరత్న
నబరత్నేర్ మాలే !'

'నేనే కాళిదాస మహాకవి కాలంలో జన్మించి ఉంటే నవరత్నమాలికలో దశమరత్నమూర్తితో తరళించి ఉండేవాడను !' అని దీని తాత్పర్యము. నూరు సంవత్సరాలు నిండినా రవీంద్రుని అమర వాణి అజరామరము. నిత్యనూతనము ! ఆ మహా సాహిత్యమూర్తికి ఇవే మా జేజేలు. ★

వర్గం" వరకూ భారత కమ్యూనిస్టులు దాదాపు పదేళ్ళ తమ కార్యక్రమంలో సందిగ్ధస్థితిని మిగిల్చారు.

కేవలం దేశీయ సమస్యల్లోనే కాదు. అంత ర్జాతీయంగా కూడా కమ్యూనిస్టు మతగురువుల్లో సందిగ్ధం వచ్చింది. రష్యాలో స్టాలిన్ మరణంతో పాతకమ్యూనిస్టు వ్యూహాలు నిరుపయోగమైనాయి. కార్మిక — కర్షక విప్లవం ద్వారానే కాక ప్రజాస్వామ్యంలో పార్లమెంటరీ పద్ధతుల్లో కూడా సోషలిజం సుసాధ్యమనే నినాదాన్ని సోవియట్ కొత్తనాయకుడు కృశ్చేవ్ ఇచ్చాడు. ఇది కమ్యూనిస్టుల నమ్మకాలను తల క్రిందులుగా మార్చింది. ఇంతగా మార్పు అవసరం లేదన్న పిలుపు కమ్యూనిస్టు చైనానుంచి వచ్చింది. దీనితో కమ్యూనిస్టు గురుపీఠం చీలింది. కమ్యూనిస్టులూ చీలిపోయారు. అయితే ఇది చీలిక కాదని, పరిస్థితులను అంచనా వేయడంలోను, అవగాహనం చేసుకొనడంలోను వ్యత్యాసం కలదని, విభిన్నత్వం కలదని కమ్యూనిస్టు నాయకులు స్వయంగా చెప్పుకొంటున్నారు.

ఇదే సామాన్య ప్రజలకు మాత్రం అర్థం కావడంలేదు. దేశంలో గత పదేళ్ళుగా ఎన్నో మార్పులు వచ్చాయి. ఆ మార్పులు ఎవ్వరి కోసం? ఈ మార్పుల్లో రైతులు, కూలీలు, మధ్యమ తరగతులు రకరకాలుగా కష్టనష్టాలు అనుభవిస్తున్నారు. చివరకు ధనిక వర్గాలకు కూడా దేశాభివృద్ధికి కృషిచేయాలంటే తగిన అవకాశం ఉండడం లేదు. ఎందువల్ల? బెంగాల్, బీహార్ వంటి చోట్ల పారిశ్రామికాభివృద్ధి జరుగుతున్నది. కాని ఆంధ్రలో జరగదేమి? ఆహారధాన్యాలలో, చక్కెరలో, సిమెంటులో, మైకాలో ఆంధ్రప్రదేశ్ అధికోత్పత్తి సాధిస్తున్నా ప్రజలజీవనస్థాయి హెచ్చదేమి? కిందటి నెలలో సరిపోయిన వంద రూపాయల జీతం ఈ నెలలో నన్న కుటుంబాలకు సరిపోదేమి? కమ్యూనిస్టు పరిణామ సూత్రాలు అజేయమైనప్పుడు, భారత కమ్యూనిస్టులకు వీని అవగాహనశక్తి ఎందుకు లోపించింది. విజయవాడ కమ్యూనిస్టు మహాసభలో ఈ సంగతి ఎందువల్ల వినిపించలేదు?

క్యూబాలో అమెరికా జోక్యాన్ని నిముషాలమీద ఖండించడం, వ్యతిరేక ప్రదర్శనాలు జరిపించడం

విజయవాడ సభ

(13-వ పేజీ తరువాయి)

కమ్యూనిస్టులకు సులువుగా ఉంది. కాని భారత భూభాగాన్ని 12000 మైళ్ళ చైనా దురాక్రమణ చేసినా పల్లెత్తుమాట అన రెందువల్ల? పాకిస్తాన్‌తో చైనా నేస్తంకట్టి లడక్‌లో తల పెట్టిన కుతంత్రాన్ని ఖండించ రెందుకని? మార్క్సిస్టు సిద్ధాంతం తిరుగులేని దైనప్పుడు ఈమాత్రపు అవగాహన శక్తి భారత కమ్యూనిస్టుల్లో ఎందుకు లోపించాలి?

ఒకటి కాదు. రెండు కాదు. పదేళ్ళుగా భారత కమ్యూనిస్టులు స్వతంత్రంగా నిర్దుష్టమైన విధానాలను రూపొందించుకొనలేక పోతున్నారు. క్రమక్రమంగా పార్టీలోని నిర్మాణశక్తిని, క్రమశిక్షణను కోల్పోయి మామూలు "బూర్జువా పార్టీల" స్థితికి వస్తున్నారు. ఎందుకు ఇలా జరుగుతున్నదన్న ప్రశ్నకు రెండు సమాధానాలున్నాయి. ఒకటి: ఆ సిద్ధాంతంలో అంతర్గతంగా ఉన్న బలహీనత. మానవుణ్ని కేవలం ఆర్థిక యంత్రంగా అంచనా కట్టే తత్వంలో ఆ లోపం ఉంది. ఆ తత్వం ప్రకారమే కమ్యూనిస్టు నాయకుల వర్గస్వభావంలో కూడా బలహీనత ఉంది.


డాంగే, నంబూద్రిపాద్, సుందరయ్య ప్రభృతులు జన్మించింది పెద్ద కుటుంబాలలో. యువకులుగా మునిగి తేలింది జాతీయోద్యమంలో. చివరకు దానినుంచి చీలిపోయింది సోషలిస్టులుగా. ఒక పార్టీగా నిలిచింది కమ్యూనిస్టు పతాకచ్ఛాయను. ఇలా వారు చెందిన రాజకీయమైన పరిణామాల్లో మానసికమైన మార్పు, వర్గ స్వభావం (మధ్యమ తరగతి) పాలునాటికీ హెచ్చింది. వారెంతగా కమ్యూనిస్టుమతం చేపట్టినా ఆ వర్గతత్వమే వారిని తబ్బిబ్బులు చేస్తున్నది.

నేటి కమ్యూనిస్టు నాయకుల్లో ఉన్న ఈ వర్గ స్వభావంలో మరొక విశేషం కూడా ఉంది. అది పల్లెలకు—పట్టణాలకు సంబంధించినది. కొందరు కమ్యూనిస్టు నాయకులు ముమ్మూర్తులా పల్లీయులు. వారి జీవితం, వారి అనుభవం, వారి మనస్సును ఆవరించిఉండే సమస్యలు గ్రామీణమైనవి. కనక వారి అవగాహన శక్తిలో భూస్వామి—కూలి భూస్వాముల్లో చిన్న, పెద్ద, మధ్య రకం వ్యత్యాసాలు కానవస్తాయి గ్రామ జీవితంలో వారు నిర్వహించే పాత్రలు వాస్తవికతకు దగ్గరగా ఉంటాయి. ఆ సంగతులు, ఆ అనుభవం పొందిన కమ్యూనిస్టుల వర్గతత్వం కమ్యూనిస్టు పార్టీని వారు నడిపే తీరు ఒక రకంగా ఉంటుంది.

కొందరు కమ్యూనిస్టు నాయకులు పూర్తిగా పట్టణవాసులు. పుస్తకాల పురుగులు. వారికి పట్టణ కార్మికులతో సంబంధం రకరకాల ధనవంతులతో అనుబంధం ఉండవచ్చు. కాని వారి జీవితానికి, ఈ సంబంధాలకు సాన్నిహిత్య ఉండదు. వారు కార్మికుల తరపున కొనసాగించే పోరాటాలకు చట్టబద్ధమైన హద్దులు ఉన్నాయి. పట్టణ జీవితంలో ధనిక — కార్మిక వర్గాలు నిర్వహించే పాత్ర వాస్తవికతకు దగ్గరగా ఉండదు. ఆవిధంగా పట్టణాలలో పెరిగిన కమ్యూనిస్టుల అనుభవం, అవకాశాలు, వర్గస్వభావం, పార్టీని వారు నడిపించే పద్ధతి మరొక రకంగా ఉంటుంది.


ఇలా కమ్యూనిస్టు నాయకుల్లో జన్మతహా ఉన్న వర్గలక్షణాలు, పల్లె, పట్టణ జీవితాల్లో వారికి గల అనుబంధాలవల్ల వారి స్వభావంలో మార్పులు సహజం. ఆ మార్పు కేవలం వారిలోనే కాదు, భారతదేశంలో కూడా వచ్చింది. పల్లె పట్టణ ప్రజాజీవితం మంచిగానో, చెడ్డగానో మారుతున్నది. ఆ మార్పు ఎంతవరకో ఎప్పటికి ఎలా కొత్త రూపం పొందగలదో ఎవ్వరూ చెప్పలేని పరిస్థితులు దేశంలో ఉన్నాయి. కనుక గతంలో జాతీయోద్యమం వలెనే వర్తమానంలో దేశాభ్యుదయ పరిణామాలను కూడా భారత కమ్యూనిస్టులు అవగాహన చేసుకోలేక పోవడంలో ఆశ్చర్యంలేదు. నేడు కాకపోతే, రేపైనా ఇంకా చీలికలు కావడంలో అబ్బురంలేదు. ★

ఈ మధ్య ఒలింపిక్ పోటీలలో పాల్గొన్న ఒక హంగేరియన్ ఆటకాడు సుత్తిని చాలా దూరం విసిరివేశాడు. ఇది పోటీలలో ఒకటని చూడటానికి వచ్చిన ఒక పత్రికావిలేఖరితో, "ఇంతదూరం విసరగలిగినందుకు నాకే సంతోషంగా ఉంది." అన్నాడు. "దాని తర్వాత కొడవలి వెయ్యాలనిస్తే నేనేం చెయ్యగలనో చెప్తే మీరు నమ్మరు." అని రహస్యంగా అన్నాడుట. అదే విలేఖరితో.



సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ . సికిందరాబాదు

గళ్ళనుడికట్టు-51




అడ్డం

2. రాశి వచ్చినా లోపలి మంగళసూత్రమ్మే వది ఉంది.
3. మీ సంగతి నాకు తెలియా ? మెలిపెట్టేస్తూ ఉంటారు.
6. పెళ్ళి పనులలో కొంతభాగం చూపాయలో పెట్టు!
7. పాము తర్వాత వస్తూ ఉంటుంది.
8.1 నిలువులో ఉండేదే !
9. అగ్ని దీనికొరకే నంటారు—అటునుండి చదవండి.
11 ప్రేమతోపాటు సన్యాసినంటేవాడు ఉండాలా ?
12 ప్రతివాది విజయం మధ్యలో ఎక్కడో స్వర్గం.
14. బరువు.
15. తల్లక్రిందులైన సర్పము.
17. వాని పొలములో కొంచెం తీసివేసి చదరత్న అనుకోండి.
18. పారేది ?
20. పండుకాదు !
21. పండిన యుకుట, మధ్య కొండకు సంబంధించిన ప్రదేశమా ?
22. పూర్వ నివాసిని.
23. తే ! పదిసార్లు కాకపోతే ఒకసారే వమకో.
24. ఆముక్తమాల్యదలో అదే ! ముఖ్యం !
26. కళ్ళ.
27. గడియ కాలములో వరకు—అలా ఉక్కడే ఉంది.
29. అకాల మృత్యుంచేను, కాని మధ్యలో ఎక్కడో తిక్క.
30. తనములో తోకుసయిన అడ పిడుగు !
32. కప్రవముమధ్యదానిలో వరు చేరిస్తే చలి పండితే.
33. చూడు !
35. వంటలో కొంకు సంబంధించినది.
36. కుంచెకి అక్షరం చేరిస్తే తిప్పతీగ !
37. వాడు కుడుటపడినా మొదటి భాగంలో తొందర
38. తెప్పుల చప్పుడు !
39. వధం తీసుకురావా ?

నిలువు

1. మేనత్రమా ?
2. కాళ్ళ.
4. విక్రయం.
5. వెరె ఉండేచోటు.
8. నీటిని వెళ్ళకుండా ఆగుసనము.
10. ముల్లు.
11. గంగలో కలిసిన ఒక నది.
13. తడియ సంటితి.
16. వడ, పొడుచేర్చి వృక్షం వెయ్యి.
17. సహాయము.
19. విధియలో తీసం.
20. కుండలు మోసేది.
23. ధైర్యం తీసుకురాదు.
25. బాగా మాట్లాడే తల్లక్రిందు అయినవాడు !
26. మళ్ళీ తల్లక్రిందులుగా చూడుమా !
28. ముక్కు.
31. కుంతీకుమారుడు మొదటిదానితో కలిస్తే పక్షి.
32. మాట్లాడి.
34. అరవు కదురులో అటాట ముందంటారు !
35. పడుకుపోతూ అందులోనే పాడి.

50-వ గళ్ళనుడికట్టుకు జవాబు



ఒకడు - ఏమయ్యా! రాశి ఫలితాలలో నీ నక్షత్రం చూడు కోక ఇంకోళ్ళది చూస్తావేం !

మరొకడు - నేను చూసేది మన స్నేహితుడు సుబ్బారావుది. వాడికి ధనయోగం ఉంటేనే అప్పు యిచ్చేది.

* * *

ఉపా — దేవునికి కోపం ఎప్పుడు వస్తుందిరా?

విద్యార్థి - పుణ్యాత్ములు పాపం చేస్తేను, పాపాత్ములు పుణ్యం చేస్తేను.

* * *

భార్య-ఏమండీ! పండుగకు మీ అత్తగారు వస్తే ఏమి పెడ్తారండీ?

భర్త-మీ ఇద్దరకు పోట్లాట పెడ్తాగా.

దాక్షి. ?. (రేపల్లె)

జీవితమంతా కృషి చేసిన పెద్ద సంగీత విద్వాంసుడు ఒకాయన వయొలిన్ చేత్తో పట్టుకుని అడవికి బయలుదేరాడు. అక్కడ తన కచ్చేరీ ప్రారంభించాడు. అతని సంగీతంలోని మాధుర్యానికి అడవిలోని జంతువులన్నీ ఒక్కొక్కటిగా వచ్చి వినడం మొదలు పెట్టాయి. సభ నిండిపోయింది. విద్వాంసుడు పోనుపోను ఇంకా బాగా వయొలిన్ వాయించాడు. జంతువుల కళ్లలో నీళ్ళునిండాయి.

విద్వాంసుడు ఆఖరిపాటగా ఒక త్యాగరాజకీర్తన వాయిద్దామనుకున్నాడు. 'ఎందరో మహానుభావు'లని ప్రారంభించాడు. ఇంతలో ఒక చెట్టు మీద పొంచివున్న చిరుతపులి అతన్ని తినేసింది! తక్కిన జంతువులు అదిరిపోయి నిశ్చేతనంగా ఉండిపోయాయి. చివరకొక పులి ఎలాగో కోలుకుని "ఎంతపని చేశావ్! నీ కిటువంటి బుద్ధి ఎలా పుట్టింది!" అనగలిగింది.

"దయచేసి కొంచెం గట్టిగా మాట్లాడండి. ఈ మధ్య నాకు సరిగ్గా వినపడడం లేదు." అంది చిరుతపులి.

* * *

డ్రిల్లుమాష్టరు: ఏయ్ మీరు ఓ ఎక్సరసైజు కూడా చెయ్యలేకపోతున్నారు. అంచేత ఈ రోజంతా బెంచీఎక్కి నుంచోండి.

విద్యార్థులు చెప్పినవే చెయ్యలేకపోతుంటే ఎప్పుడూ చెప్పని

పొట్టికథలు

ఆ ఎక్సరసైజెలాగండీ చేయటం!

—ఎం. వెంకట్రామయ్య

* * *

అవిత: ఏమండీ! నేను ఇప్పుడు మీ దృష్టిలో అంత హీనంగా వున్నానూ? అయితే ఆ రోజుల్లో నేనొక అందమైన సినిమాతారలా ఉండేదాన్నని అనేవారుగా!



"నిన్న మీ ఉపన్యాసం బ్రహ్మాండంగా ఉంది. మర్చిపోయా...దేన్ని గురించి మాట్లాడారు?

అతను: అది సైలెంట్ చిత్రాల నాటిమాటే!

కుంజేటి. వెంకటస్వామి (అనంతపురం)

* * *

జడ్జి-(ఎలక్ట్రిక్ చైర్ లో శిక్ష అనుభవించబోతున్న నేరస్థునితో) నీ ఆఖరు కోరిక ఏమిటో చెప్పు. నీవు ఇప్పుడు చావబోతున్నావు.

నేరస్థుడు-పెద్దలు మీ రిలా కూర్చోండి. (అన్నాడు వైర్ చూస్తూ.)

కొండ వరహానంద్ స్వామి (విజయవాడ)

* * *

ఇద్దరు కోతలరాయుళ్ళు సాయంత్రం ఒక చోట చేరారు. అందులో

మొదటివ్యక్తి: ఒరేయ్ నాకు యీ వేళ దారిలో వంద రూపాయలు దొరికాయిరా.

రెండవవ్యక్తి: అయితే ఏవిటా అవి! చూపించు

మొదటివ్యక్తి: నాకు దొరికాయని చెబితే కోతలంటారేమో అని తీసుకోకుండా వదిలేశానురా.

వాసు, సింహం (ద్రాక్షారాము)

* * *

టీచరు: 'శివాజీ' ని గూర్చి రెండు వాక్యాలు చెప్పరా వేణూ.

వేణు: ఇది ఒక ప్రసిద్ధమైన పళ్ళపొడి; అన్ని కిల్లీకొట్లలోను, చిల్లర దుకాణాలలోను విరివిగా లభించును.

* * *

ఒకడు: మర్యాదకోసం వ్యక్తి ఏం చేయాలి?

రెండవవాడు: ఎదుటివాణ్ణి అమర్యాద పరచాలి.

* * *

టీచరు: 'మనిషికో మాట-గొడ్డుకో దెబ్బ' అంటే అర్థమేమిటరా శ్యామూ!

శ్యాము: ముందు మనిషితో మాట్లాడిన తర్వాత గొడ్డును ఒక దెబ్బ వెయ్యాలి సార్!

వి. ఆర్. శేఖర్ (చేబ్రోలు)

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambuchetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

స్నానానంతరపు తాజాదనముతో రోజంతా ఉండుటకు

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం వాడండి



నవోత్సాహము చేకూర్చే మరియు సువాసనగల పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం పౌడరు వాడితే మీరు రోహిణీకార్తె ఎండ వంటి ఎండగల రోజులైనా, చల్లదనము మరియు తాజాదనము కలిగి ఉండగలరు. ఈ సున్నితమైన పౌడరును ఒళ్లంతా జల్లుకొని యిది చెమటను ఎంత త్వరగా పీలుస్తుందో చూడండి. ఇది మిమ్మల్ని ప్రొద్దున్న ఉండే తాజాదనముతో మరియు సువాసనతో రోజంతా ఉంచుతుంది. చాలసేపు తాజాదనముతో ఉండుటకు ఎల్లప్పుడూ పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం పౌడరును వాడండి.

చీస్‌బ్రో- పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు. ఎస్. ఎ. లో స్థాపింపబడినది)


త్వరలో వస్తూంది!
మెడ్రాస్ సినీ లేబొరేటరీ వారు సమర్పించు.... జూపిటర్ వారి......
కత్తిపట్టిన రైతు
దర్శకత్వం..A.S.A.స్వామి
మాటలు..పాటలు.. శ్రీ శ్రీ
సంగీతం..పామర్తి
ఆంధ్ర
మహాలక్ష్మి పిక్చర్సు
సీడెడ్
భాస్కర్ పిక్చర్సు
నైజాం
అన్నపూర్ణ పిక్చర్సు
REVATHI
STUDIO Ketha